www.andhrajyothy.com

విజయవాడ సిటీ

ఆంధ్రజ్యోతి

శనివారం | 6-1-2018 | పేజీలు: 18 + 20 | వెల: రూ. 5.00 | సంపుటి: 58 | సంచిక: 262

శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతరుతువు, పుష్యమాసం, బహుళపక్షం; తిథి: పంచమి సా. 5.10 వరకు తదుపరి షష్ఠి; నక్షత్రం: పుబ్బ రా. 1.20 వరకు తదుపరి ఉత్తర; వర్జ్యం: ఉ. 9.57-11.29; దుర్ముహూర్తం: ఉ. 6.51-7.35; అమృతఘడియలు: రా. 7.11-8.44; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.51; సూర్యాస్తమయం: 5.52

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

డోన్ట్ వర్రీ!

నవ్యాంధ్రకు నేనున్నా: ప్రధాని మోదీ

- విభజన సమస్యలకు పరిష్కారం
- త్వరలో మీ సీఎంతో సమావేశం
- టీడీపీ ఎంపీలకు ప్రధాని హామీ
- సమస్యలు ఏకరవు పెట్టిన ఎంపీలు
- ఇప్పటికే మూడున్నరేళ్లు ముగిశాయి
- ఇక ఏడాదిన్నరలోపే ఎన్నికలు
- అయినా కాగితాలపైనే హామీలు
- ఇలాగైతే ప్రజల్లోకి ఎలా వెళ్లాలి?
- టాస్క్‌ఫోర్స్ వేసి మీరే సమీక్షించండి
- మోదీకి టీడీపీ ఎంపీల వినతి



శుక్రవారం ఢిల్లీలో ప్రధాని మోదీతో టీడీపీ ఎంపీలు

న్యూఢిల్లీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'ఆందోళన చెందవద్దు. నేను ఆంధ్రప్రదేశ్‌కు తోడుగా ఉంటాను'... అని ప్రధాని నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని అన్ని హామీలనూ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అపాయింట్‌మెంట్ అడిగారు. రెండుమూడు రోజుల్లో ఆయనతో సమావేశమవుతాను. అపరిష్కృత అంశాల పరిష్కారంపై చర్యలు తీసుకుంటాను" అని రాష్ట్ర ఎంపీలకు ప్రధాని హామీ ఇచ్చారు. శుక్రవారం తెలుగుదేశం ఎంపీలు ఢిల్లీలో ప్రధానమంత్రిని కలిశారు. రాష్ట్ర సమస్యలను ఏకరవు పెట్టారు. "కేంద్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటిపోయింది. ఇప్పటికీ విభజన చట్టం కింద ఇచ్చిన అనేక హామీలు నెరవేరలేదు. దీనివల్ల

మిగతా 2వ పేజీలో...

2019కి అక్షరాంధ్ర!

- సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తాం.. పేదరిక నిర్మూలనకు విద్యే ఆధారం
- కష్టాలు కాదు చదువే శాశ్వతం.. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా చేస్తాం
- 5 వేల కోట్లతో బడులకు మౌలిక వసతులు.. జన్మభూమిలో సీఎం

6



కష్టాలకు ఎదురొడ్డే శక్తి నవ్యాంధ్రకు ఉంది

అభివృద్ధిని బేరీజు వేసుకొని సహకరించండి.. ప్రజలకు సీఎం పిలుపు

కాఫర్ డ్యాం.. రైట్ రైట్!

- డీడీఆర్‌సీ పచ్చజెండా.. ఎన్‌హెచ్‌పీసీ నివేదికకు నో
- 40 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే ఆనకట్ట భద్రతకు ముప్పు
- పాత డిజైన్ మేరకు 42.5 మీటర్ల ఎత్తున కట్టాల్సిందే
- తక్షణం డిజైన్లు పంపాలని రాష్ట్ర అధికారులకు సూచన
- వెంటనే గ్రౌటింగ్ పనులకు ఆదేశం.. 8న ప్రారంభం!

6

కేటగిరీ వారీగా కటాఫ్ మార్కులు

2

యూపీఎస్సీ దారిలో ఏపీపీఎస్సీ!.. స్ర్కీనింగ్ లేదా ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ వరకు గ్రూప్-1 సహా అన్ని పరీక్షలకూ వర్తింపు.. ఏపీపీఎస్సీ ప్రతిపాదనకు ప్రభుత్వం ఓకే

టెట్‌కు 3 లక్షల దరఖాస్తులు 2

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక



రేపటి సంచికతో పాటు ఆదివారం అనుబంధానికి బదులుగా 2018 పంచాంగం క్యాలెండర్ ఉచితంగా అందుకోండి
- మేనేజింగ్ డైరెక్టర్



కృష్ణుడు రథాన్ని అక్కడే ఎందుకు నిలిపాడంటే..

వ్యక్తికి తన బలం, బలహీనతల పట్ల సరైన అవగాహన ఉండాలి. కనీస అవగాహన లేకుండా, 'లేడికి లేచిందే పరుగు' అన్నట్లు పరుగులు తీస్తే వైఫల్యాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే భారత యుద్ధం ఆరంభించడానికి ముందు అర్జునుడి అర్హతను పరిశీలించే సన్నివేశాన్ని చూడవచ్చు. అతిరథమహారథులెందరో మోహరించి ఉన్న కురుక్షేత్రంలో ప్రప్రథమంగా ఇరు సేనలనూ చూడాలనుకున్నాడు అర్జునుడు. అందుకే శ్రీకృష్ణుడు రథాన్ని ఎక్కడ నిలిపితే అర్జునుడి అంతరంగంలో దాగున్న బలహీనతలు వ్యక్తమవుతాయో సరిగ్గా అక్కడే నిలిపాడు. కర్తవ్య నిర్వహణలో అర్జునుడు తడబడిన విధానాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే ఏ రంగంలోని వారికైనా ఇది కనువిప్పు.

వర్తమానాన్ని విడిచి, కేవలం గతంలో బతికే వారు కొందరు. కర్తవ్యాన్ని మరచి భవిష్యత్తుపై ఊహాలోకంలో విహరిస్తుంటారు మరికొందరు. ఈ రెండు రకాల మనస్తత్వాలూ వ్యక్తిని వాస్తవానికి దూరం చేస్తాయి. అందుకే భగవద్గీత అటువంటి ప్రమాదాలను మనకు తెలియజేసి సరళమైన పరిష్కారాలను చూపుతుంది.

గతాన్ని గుర్తుంచుకోవాలి గానీ అందులో కూరుకుపోతే భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరిస్తుంది. పేరొందిన వైద్యుడి కొడుకు ప్రమాదానికి గురైనప్పుడు.. అత్యవసర పరిస్థితిలో తానే చికిత్స చేయవలసి వస్తే తండ్రిగా బాధపడుతూ కూర్చోకుండా నైపుణ్యంతో తన కర్తవ్యాన్ని నిర్వహించాలి. అప్పుడే తన కొడుకుని ప్రమాదం నుంచి కాపాడుకోవచ్చు. అయితే, ఇది చెప్పినంత తేలిక కాదు. ఇందుకు గుండె నిబ్బరం కావాలి. తనలో పొంగుకొచ్చే పుత్రవ్యామోహంతో గుండె బరువెక్కుతుంది. కర్తవ్యానికి ఇది తప్పక అడ్డు తగులుతుంది. ఇక్కడే గీత సరళమైన ఉపాయాన్ని బోధించి వ్యక్తిలో కర్తవ్య నిష్ఠను పెంచుతుంది.

స్వామి పరిపూర్ణానంద



Paramjyothi
పరంజ్యోతి

కేటగిరీ వారీగా కటాఫ్ మార్కులు

- యూపీఎస్సీ దారిలో ఏపీపీఎస్సీ!
- గ్రూప్-1 సహా అన్ని పరీక్షలకూ వర్తింపు
- ఏపీపీఎస్సీ ప్రతిపాదనకు ప్రభుత్వం ఓకే

అమరావతి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ చేపట్టే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్లకు సంబంధించి నిర్వహించే స్ర్కీనింగ్ టెస్ట్ లేదా ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసేందుకు ఇకపై కేటగిరీ వారీగా కటాఫ్ మార్కుల పద్ధతి అమలు కానుంది. తద్వారా కేటగిరీల వారీగా క్వాలిఫైయింగ్ మార్కులు మారే అవకాశం ఉంటుంది. గ్రూప్-1 సర్వీసెస్‌తో పాటు స్ర్కీనింగ్ టెస్ట్ నిర్వహించే అన్ని ఇతర ఉద్యోగాలకూ ఈ విధానం వర్తింపజేస్తారు. ఏ కేటగిరీ అభ్యర్థులకు ఎంత కటాఫ్ మార్కు అనేది ఏపీపీఎస్సీ విచక్షణ ప్రకారం నిర్ణయిస్తారు. ఈ మేరకు ఏపీపీఎస్సీ చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అంటే, యూపీఎస్సీ అనుసరిస్తున్న పద్ధతినే ఇకపై ఏపీపీఎస్సీ కూడా అమలు చేయనుంది. ప్రస్తుతం ఒక్కో పోస్టుకు 50 మంది అభ్యర్థుల చొప్పున స్ర్కీనింగ్ టెస్ట్ లేదా ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్‌కు ఎంపిక చేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందిరి నుంచి వాళ్ల రిజర్వుడ్ కేటగిరీ ఏది అనేది చూడకుండా ఎంపిక చేస్తున్నారు. 2017 మార్చి 8న ప్రభుత్వం జారీచేసిన జీ.వో 570 ప్రకారం ఏపీపీఎస్సీ ఈ పద్ధతిని అమలు చేస్తోంది. ఇలా చేయడం వల్ల ఓపెన్ కాంపిటీషన్ (ఓసీ)లోని పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయడంలో ఇబ్బంది లేకున్నా.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్.. తదితర రిజర్వుడ్ కేటగిరీల్లో 1:50 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కొన్ని రిజర్వుడ్ కేటగిరీల్లో పోస్టుల సంఖ్యకు.. సదరు నిష్పత్తిని అమలు చేయడం వల్ల తగినంత మంది అభ్యర్థులు దొరకటం లేదు. ఈ విషయాన్ని పలువురు ఏపీపీఎస్సీ దృష్టికి తెచ్చారు. యూపీఎస్సీ తరహాలోనే ఏపీపీఎస్సీ కూడా కేటగిరీ వారీగా కటాఫ్ మార్కు విధానాన్ని అమలు చేయాలని కోరారు. కమిషన్ చేసిన ప్రతిపాదనకు అనుమతి ఇస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

'టెట్'కు 3 లక్షల దరఖాస్తులు

అమరావతి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి నిర్వహించనున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు శుక్రవారం వరకు 3 లక్షల దరఖాస్తులు అందాయి. పేపర్-1 రాసేందుకు 1.10 లక్షలు, పేపర్-2 రాసేందుకు 1.70 లక్షలు, రెండు పేపర్లు రాసేందుకు 10 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. డిసెంబరు 18న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కాగా ఈ నెల 15 వరకు గడువు ఉంది.

గోప్యతకు మంగళం!

- 210 ప్రభుత్వ వెబ్ సైట్లలో ఆధార్ డేటా
- పార్లమెంటు సాక్షిగా కేంద్రం అంగీకారం

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అత్యంత సురక్షితమైన సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తున్న ఆధార్ సర్వర్ డేటా బహిర్గతమైంది. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రైవేటు ఏజెన్సీలు ఆధార్ డేటాతోపాటు బయోమెట్రిక్స్‌ను కూడా సంగ్రహించాయి. వ్యక్తిగత గోప్యతకు నీళ్లొదిలేసి వ్యక్తుల ఆధార్ నంబర్, అడ్రస్, ఇతర సమగ్ర సమాచారాన్ని (డెమోగ్రఫీ డేటా) బహిరంగంగా అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చాయి. అత్యంత ఆందోళన కలిగించే ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే పార్లమెంటు సాక్షిగా వెల్లడించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన 210 వెబ్‌సైట్లలో ఆధార్ డేటా ఇప్పటికీ అందరికీ అందుబాటులో ఉంది. వాటిని తొలగించాలని రెండు నెలల క్రితమే ఆదేశాలిచ్చామని కేంద్రం చెబుతున్నా అది కార్యరూపం దాల్చలేదు. దీంతో ఆధార్ డేటా సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే ఎలాంటి ఉపద్రవాలు ముంచుకొస్తాయో.. ఎలాంటి ఆర్థిక నేరాలు జరుగుతాయోనని సైబర్ నిపుణులు ఆందోళ న వ్యక్తం చేస్తున్నారు.

పార్లమెంటు సాక్షిగా..

ఎంపీలు అజయ్‌మిశ్రా, జేసీ దివాకర్‌రెడ్డి, కొత్తపల్లి గీత జనవరి 3న లోక్‌సభలో ఆధార్‌డేటా లీక్ గురించిన ప్రశ్నలను లేవనెత్తారు. ఆధార్ డేటా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వెబ్‌సైట్లలో బహిరంగ పరిచిన విషయం వాస్తవమేనా? దీనికి సంబంధించి తీసుకున్న చర్యలేమిటి? అంటూ వారు ప్రశ్నలు లేవ నెత్తారు. కేంద్ర ఐటీ, ఎలక్ర్టానిక్స్ శాఖ సహాయ మంత్రి కేజే ఆల్ఫోన్స్ వారి ప్రశ్నలకు బదులిచ్చారు. 'విద్యాసంస్థలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 210 వెబ్‌సైట్లు ఆధార్ డేటాను ప్రదర్శిస్తున్నాయి. అందులో లబ్ధిదారుల పేరు, అడ్రస్, ఆధార్ నంబర్, ఇతర సమాచారం ఉన్నాయి. వ్యక్తుల ఆధార్, వ్యక్తిగత సమాచారాన్ని వెంటనే తొలగించాలని ఆయా ప్రభుత్వ సంస్థలను ఆదేశించాం. ఇంకా ఆధార్ చట్టం 2016, ఐటీ చట్టం 2000 మేరకు, వ్యక్తులు, లబ్ధిదారుల సమాచారాన్ని బహిరంగపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించాం' అని మంత్రి చెప్పారు. ఆధార్ డేటాను పబ్లిక్ డొమైన్ నుంచి తొలగించమని ఆదేశించామని చెబుతున్న కేంద్రం ఆ డేటాను తొలగించారన్న భరోసా మాత్రం ఇవ్వలేదు.



అధికారిక సైట్లలో ఆధార్ డేటా

జాతీయ బ్యాంకులు, పోస్టాఫీసులు, ఉపాధిహామీ పథకాన్ని అమలు చేసే గ్రామీణాభివృద్ధి శాఖలు, ప్రముఖ విద్యాసంస్థలు, యూనివర్సిటీల వద్ద ఆధార్ డేటా లభ్యమవుతోంది. ఆయా సంస్థలు ఆధార్ డేటాను వాటి అధికారిక వెబ్‌సైట్లలో అందరికీ అందుబాటులో ఉంచాయి. కొన్ని వెబ్‌సైట్లు వ్యక్తుల 12 అంకెల ఆధార్ నంబర్‌తోపాటు అడ్రస్, సెల్‌ఫోన్ నంబర్, బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డు వివరాలనూ బహిరంగపరిచాయి. వ్యక్తిగత గోప్యత(ప్రైవసీ) హక్కును ఇది హరించేలా ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అతి సురక్షితమైనదని చెబుతున్న ఆధార్ సర్వర్ నుంచి లక్షల మంది వ్యక్తిగత వివరాలున్న డేటాను ఎలా కాపీ చేశారు? అన్నది తేలాల్సి ఉంది. ఆధార్ డేటాను వాడుకునేందుకు ప్రభుత్వ సంస్థలకు అనుమతి ఇవ్వడం వల్లే అవి వ్యక్తుల డేటాను చాలా సులువుగా పొందాయని సైబర్ నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు, బ్యాంకులు, ప్రైవేటు కంపెనీలకు కేవైసీ (నో యువర్ కస్టమర్) అనుసంధానం ఇచ్చారు. ఇవి వినియోగించే సంస్థలకు యూఐడీఏఐ అనుమతులున్నాయి. ఈ సంస్థల సామర్థ్యం, డేటా నిర్వహణ మీద అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం చెబుతున్నట్లుగా నేరుగా ఆధార్ సర్వర్‌ను హ్యాక్ చేయలేకపోవచ్చని, కానీ ఆ సర్వర్లను అధికారికంగా ఉపయోగించే వెబ్‌సైట్లు, వాటి సర్వర్లను హ్యాక్ చేయవచ్చని సైబర్ నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో బ్యాంకు ఖాతాలు, పాన్‌కార్డుతో విధిగా ఆధార్ అనుసంధానం చేయాలని కేంద్రం ఆదేశాలు ఇచ్చింది. మొబైల్, టెలిఫోన్ కనెక్షన్లకు ఆధార్ తప్పనిసరి చేశారు. పెద్ద నోట్ల రద్దు తర్వాత కేంద్రం డిజిటల్ లావాదేవీలకు ప్రాధాన్యమిస్తోంది. ఇందుకోసం భీమ్ యాప్‌ను తయారు చేశారు. భీమ్‌కు కూడా ఆధార్ అనుసంధానం చేస్తున్నారు.

సెల్‌ఫోన్ లేదా ఆధార్ నెంబర్ ఆధారంగా జరిగే లావాదేవీలు అమల్లోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆధార్ డేటా బహిరంగమవ్వడం అందరినీ తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో ఆధార్‌డేటాను యూఐడీఏఐ సర్వర్‌కే పరిమితం చేసేలా కేంద్రం కఠినచర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ శాఖలతోపాటు ప్రైవేటు సంస్థలను డేటా పరిశీలన, ధ్రువీకరణ కోసమే వినియోగించుకునేలా కఠినమైన సైబర్ సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని నిపుణులు కోరుతున్నారు. ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలే ఆధార్ చట్టాన్ని, ప్రైవసీ హక్కును ఉల్లంఘించాయని, దీనిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోరని సైబర్ నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఇదే తప్పు చేసిన ప్రైవేటువారిపై ఆధార్ చట్టం 2016 మేరకు కేసులు నమోదు చేసినపుడు, ప్రభుత్వ శాఖలపై ఎందుకు కేసులు పెట్టరని వారు ప్రశ్నిస్తున్నారు.

అగ్రి వర్సిటీలు మూసేయాలి!

[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]

- వాటితో రైతులకు పైసా ప్రయోజనం లేదు
- ఆర్గానిక్ ఫార్మింగ్ విదేశీ సంస్కృతి
- దాని కన్నా ప్రకృతి సేద్యమే మిన్న
- దీనిపై చంద్రబాబు కృషి భేష్
- 'ఏబీఎన్- ఆంధ్రజ్యోతి'తో సుభాష్ పాలేకర్

గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'దేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, వ్యవసాయ పరిశోధనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతియేటా లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. వాటి వల్ల రైతులకు నయా పైసా ప్రయోజనం ఉండటం లేదు. ఎందుకూ ఉపయోగం లేని వ్యవసాయ వర్సిటీలను, కళాశాలను మూసివేస్తే, ప్రభుత్వాలకు లక్షల కోట్లు మిగులుతుంది.' అని ప్రకృతి సేద్యం సృష్టికర్త.. పెట్టుబడి లేని సేద్యం పితామహుడు సుభాష్ పాలేకర్ కుండబద్దలు కొట్టారు. వ్యవసాయ రంగంలో లోపాలు.. ప్రకృతి సేద్యంతో ఉపయోగాలపై ఆయన 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

పరిశోధనలను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ కళాశాలలతో ఇన్నేళ్లలో రైతులకు జరిగిన మేలు ఏమిటి? వ్యవసాయ ఉత్పత్తులు పెరగలేదు, పైగా రసాయనిక ఎరువుల వాడకం పెరిగింది. రైతులకు మేలు చేయని పరిశోధనలు, కళాశాలలతో ఉపయోగం ఏమిటి? వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు కొనసాగాలంటే ప్రస్తుతం ఉన్న సిలబస్ మార్చాలి. పూర్తిగా పెట్టుబడి లేని వ్యవసాయం, ప్రకృతి సేద్యంపై సిలబస్ పెట్టాలి. దానిపైనే పరిశోధనలు చేయాలి. అప్పుడే రైతులకు మేలు జరుగుతుంది. వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల వల్ల రైతులకు మేలు జరిగినట్లు రుజువు చేయగలరా? సీఎం చంద్రబాబు సమక్షంలో ఆదివారం శాస్త్రవేత్తలతో మాట్లాడబోతున్నా.

హైబ్రిడ్ విత్తనాలను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?

శాస్త్రవేత్తలు కొన్ని కంపెనీలకు మేలు చేయడం కోసం ప్రభుత్వాలను తప్పు దారి పట్టించి వీటిని తెరపైకి తెచ్చారు. హైబ్రిడ్ విత్తనాలతో అధిక దిగుబడులు వచ్చినట్లు ఎక్కడైనా రుజువు చేస్తారా? పాశ్చాత్య దేశాలు తమ ఉత్పత్తులను భారతదేశంలో అమ్ముకోవడానికి రసాయనిక ఎరువులను తెరపైకి తెచ్చాయి. హరిత విప్లవం పేరుతో తెరపైకి వచ్చిన రసాయనిక సేద్యం వల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువ ఉన్నాయి. ఎటువంటి పెట్టుబడులు లేకుండా అందుబాటులో ఉన్న సహజ వనరులను ఉపయోగించుకొని వ్యవసాయం చేయడమే జీరో బడ్జెట్ వ్యవసాయం. దీనిపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు పని చేయాలి. ఇది పూర్తిగా గో ఆధారిత వ్యవసాయం. ఒక ఆవు మన వద్ద ఉంటే 30 ఎకరాలు సాగు చేసే అవకాశం ఉంది.



జీరో బడ్జెట్ సేద్యానికి సరిపడా ఆవులున్నాయా?

దేశంలో 35 కోట్ల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. వాటిని సాగు చేయాలంటే 4 కోట్ల ఆవులు సరిపోతాయి. దేశవ్యాప్తంగా 8 కోట్లు ఆవులు ఉన్నాయి. గుజరాత్, సౌరాష్ట్ర, బుందేల్‌ఖండ్, రాజస్థాన్, తెలంగాణ, కర్ణాటకలో దేశీయ ఆవులు ఎక్కువగా ఉన్నాయి. రైతులకు వీటిని సరఫరా చేస్తే సరిపోతుంది.

ప్రకృతి సేద్యానికి శాస్త్రీయత ఉందా?

పెట్టుబడి లేని సేద్యం సైన్స్‌లో భాగమే. దీనిపై నేను 10-15 ఏళ్ల పరిశోధనలు చేసి, వాటితో మంచి ఫలితాలు ఉన్నాయని రుజువు చేశా. వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వెళుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. వాస్తవానికి వ్యవసాయ రంగంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉన్నాయి. 2050 నాటికి భారత జనాభా 165 కోట్లకు చేరుతుంది. 50 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార ఉత్పత్తులు అవసరం ఉంది. ప్రకృతి సేద్యం ద్వారా పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు అధిక ఉత్పత్తులను సాధించవచ్చు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని, వ్యవసాయ వృద్ధి రేటును రెండెంకెలకు పెంచాలని కృషి చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ ప్రభుత్వం కూడా చంద్రబాబు తరహాలో ప్రకృతి సేద్యానికి మద్దతు ఇవ్వడం లేదు. ఏపీలో ఇప్పటికే మూడు ప్రాంతాల్లో సుమారు 6-8వేల మంది రైతులతో ప్రత్యక్షంగా సదస్సులు పెట్టారు. క్షేత్ర స్థాయిలో ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.

ఆర్గానిక్ ఫార్మింగ్‌కు.. ప్రకృతి సేద్యానికి వ్యత్యాసం ఏమిటి?

ఆర్గానిక్ ఫార్మింగ్ ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న విధానం. ఆర్గానిక్ ఫార్మింగ్‌లో తయారయ్యే వర్మీ కంపోస్టులో ఎసిఫినిటిడా అనే విష పూరిత బ్యాక్టీరియా ఉంది. అది వానపాము కాదు. అసలైన వానపాములు భూమి లోపల ఉంటాయి. వర్మీకంపోస్టులో ఉండే వానపాములు భూమి లోపలకు వెళితే చనిపోతున్నాయి. అక్కడ ఈ వానపాములు వదిలిన అవశేషాలు మొక్కలకు హాని చేస్తున్నాయి. ప్రకృతి సేద్యం అంటే పెట్టుబడి లేని సేద్యం. పర్యావరణానికి మేలు జరుగుతుంది.



'ఆంధ్రజ్యోతి' కథనంపై పరువు నష్టం కేసు కొట్టివేత

- వారెంట్లు రద్దుచేసిన హైకోర్టు.. ఎమ్మెల్యే ఆళ్లకుచుక్కెదురు

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనంపై ఆయన వేసిన పరువునష్టం కేసును శుక్రవారం కొట్టివేసింది. జగన్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఇచ్చిన వినతి పత్రంపై.. 'అమ్మ జగనా...' అనే కథనాన్ని గత ఏడాది మే 15న 'ఆంధ్రజ్యోతి' ప్రచురించింది. ఈ కథనం తమ పార్టీ నాయకుడికి, పార్టీకి నష్టం చేకూర్చేలా ఉందని, అసత్య కథనాలు ప్రచురించారని ఆరోపిస్తూ ఆళ్ల రామకృష్ణారెడ్డి నాంపల్లి క్రిమినల్ కోర్టులో పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసును కొట్టి వేయాలని 'ఆంధ్రజ్యోతి' యాజమాన్యం హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యాజ్యాన్ని లోతుగా విచారించిన హైకోర్టు శుక్రవారం 69 పేజీలు సుదీర్ఘమైన తీర్పును వెలువరించింది. వేర్వేరు సందర్భాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన పలు తీర్పులను న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి ఉటంకించారు. ఆ కథనంతో మీకేం సంబంధం ఉందని పిటిషనర్‌ను నిలదీశారు. సంబంధంలేని అంశంపై కోర్టును ఎలా ఆశ్రయిస్తారని ప్రశ్నించారు. పిటిషనర్‌కు ఎలాంటి అర్హతా లేదని స్పష్టం చేశారు. రామకృష్ణారెడ్డి కింది కోర్టులో దాఖలు చేసిన పరువు నష్టం కేసును కొట్టి వేశారు. ఈ కేసులో నాంపల్లి క్రిమినల్ కోర్టు జారీచేసిన వారెంట్లు రద్దువుతాయని స్పష్టం చేశారు. ఆ కథనాలతో 'ఆంధ్రజ్యోతి' మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణకు, బ్యూరో చీఫ్‌కు సంబంధం ఉన్నట్లు పిటిషర్ ఎటువంటి ఆధారాలు చూపలేదని తెలిపారు. అభ్యంతరకరమైన కథనం ప్రచురిస్తే... బాధితులే కోర్టును ఆశ్రయించాలని, ఈ కేసుతో పిటిషనర్‌కు ఎటువంటి సంబంధం లేదని న్యాయమూర్తి తేల్చిచెప్పారు.

'ఎమ్మార్'లో కోనేరు మధుకు ఊరట

- సీబీఐ కేసును కొట్టేసిన హైకోర్టు

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు సంబంధించిన కేసులో ట్రైమెక్స్ గ్రూప్ అధినేత కోనేరు రాజేంద్రప్రసాద్ కుమారుడు కోనేరు మధుకు ఉమ్మడి హైకోర్టులో ఊరట లభించింది. ఎమ్మార్ ప్రాపర్టీస్‌లో విల్లాల విక్రయానికి సంబంధించిన డబ్బు దుబాయ్‌లో ఉండే కోనేరు మధు బ్యాంకు ఖాతాల్లో జమ అయిందని, కుట్రలో మధు పాత్ర కూడా ఉందంటూ ఎమ్మార్ కేసులో మధును సీబీఐ నిందితునిగా చేర్చింది. అయితే దీనిపై సీబీఐ ఎలాంటి ఆధారాలను చూపలేదని న్యాయమూర్తి జస్టిస్ శివశంకర్‌రావు తన తీర్పులో పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఎమ్మార్ ప్రాపర్టీస్‌కు కారుచౌకగా, నిబంధనలకు విరుద్ధంగా భూములు కట్టబెట్టారని, ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే శంకర్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారించిన హైకోర్టు ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది.

డోన్ట్ వర్రీ!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రం తీవ్ర కష్టాలు ఎదుర్కొంటోంది" అని తెలిపారు. మరో ఏడాదిన్నరలోపే ఎన్నికలు వస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికీ ప్రత్యేక సహాయం, రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన, రైల్వేజోన్‌తో సహా విభజన చట్టంలో పేర్కొన్న అనేక హామీలు నెరవేర్చలేదని ప్రధాని దృష్టికి తీసుకొచ్చారు. ప్రత్యేక సహాయం కింద రాష్ట్రానికి 20,010 కోట్లు రావాల్సి ఉందన్నారు. నియోజకవర్గాల పెంపుపైనా నిర్ణయం తీసుకోలేదని గుర్తు చేశారు. "ఇలాంటి పరిస్థితుల్లో మేం ప్రజల్లోకి వెళ్లేదెలా? సమస్యలను పరిష్కరించేందుకు ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయండి" అని కోరారు. ఆయా అంశాలతో ప్రధానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక వినతిపత్రం సమర్పించారు. ఎంపీలు చెప్పిన అంశాలను సావధానంగా విన్న ప్రధాని చిరునవ్వు నవ్వుతూ "ఐ యామ్ ఫర్ ఆంధ్ర.. డోన్ట్ వర్రీ" (నేను ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటాను. ఆందోళన వద్దు) అని జవాబిచ్చారు. ఆ తర్వాత కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత సుజనా చౌదరి, రాజ్యసభలో డిప్యూటీ నేత సీఎం రమేశ్ ప్రత్యేకంగా ప్రధానితో చర్చించారు. శుక్రవారం తాము కోరిన వెంటనే ప్రధాని అప్పాయింట్‌మెంట్ ఇచ్చారని టీడీపీ ఎంపీలు తెలిపారు. టీడీపీ ఎంపీలతోపాటు బీజేపీ ఎంపీ హరిబాబు కూడా ప్రధానిని కలిశారు.

విన్నపాలు వినవలె...

- నవ్యాంధ్రకు ప్రత్యేక సహాయంపై సత్వర చర్యలు తీసుకోవాలి. రెవెన్యూలోటును 16,079.76 కోట్లుగా నిర్ధారించినా... దానిని 7500 కోట్లకు తగ్గించారు. అందులోనూ 3979 కోట్లు మాత్రమే చెల్లించారు. ఆ లెక్కప్రకారం చూసినా మరో 3500 కోట్లకుపైగా రావాలి. కానీ, ఇక 138.39 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉందని ఇప్పుడు చెబుతున్నారు.
- రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నుంచి విజయవాడకు అన్ని కార్యాలయాలను తరలించింది. అయితే, మౌలిక సదుపాయాలు లేక ప్రజలు, అధికారులు ఇబ్బందులకు గురవుతున్నారు. విదేశీ సహాయ ప్రాజెక్టుల (ఈఏపీ) కింద రూ.7911 కోట్ల విలువైన ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విభాగం కింద కేంద్రం నుంచి రూ.20,010 కోట్ల మేరకు ప్రత్యేక సహాయం అందాలి. విదేశీ ప్రాజెక్టుల కోసం తీసుకున్న రుణాలు చెల్లించాల్సిన బాధ్యత పూర్తిగా కేంద్రమే తీసుకోవాలి. ఈ ఐదేళ్లలో విదేశీ ప్రాజెక్టులకోసం తీసుకున్న రుణాలు వడ్డీ చెల్లింపులకు మాత్రమే ప్రత్యేక సహాయం లభిస్తుందని, పాత బాకీలను చెల్లించేందుకు కాదని, ప్రస్తుత రుణాలు ఎఫ్‌ఆర్‌బీఎం ప,రిమితులకు మాత్రమే లోబడి విడుదలవుతాయని కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ పేర్కొనడం అభ్యంతరకరం.
- విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం... విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి. గడువులోపు పోలవరం పూర్తయ్యేలా నిరంతరం నిధులు విడుదల చేస్తూ ఉండాలి.
- కేంద్రం మంజూరు చేసిన విద్యాసంస్థలకు రూ.11,673 కోట్లు అవసరంకాగా రూ.421 కోట్లు మాత్రమే ఇచ్చారు.
- కాకినాడలో 32,900 కోట్లతో గెయిల్ -హెచ్‌పీసీఎల్ కన్సార్షియంతో ప్రాజెక్టు ఏర్పాటు చేయాలంటే... తొలుత దాని మనుగడకు అవసరమైన నిధుల లోటును భర్తీ చేయాల్సి ఉంటుంది. ఆ మేరకు కేంద్రం రూ.5615 కోట్లు పెట్టుబడి గ్రాంట్ మంజూరు చేయాలి.
- విశాఖపట్నం - చెన్నై కారిడార్, రాజధానిలో ర్యాపిడ్ రోడ్ - రైలు అనుసంధానం, విశాఖ, విజయవాడలో మెట్రో రైలు... తదితర హామీలు నెరవేర్చాలి. ఇందుకోసం తయారు చేసిన కార్యాచరణ ప్రణాళికను ప్రధానిగా మీరు స్వయంగా ఉన్నతస్థాయిలో తరచూ సమీక్షించాలి.
- విభజన జరిగిన మూడున్నరేళ్ల తర్వాత కూడా 89 కార్పొరేషన్లు, కంపెనీల ఆస్తులు-అప్పులు, ఉద్యోగుల విభజన జరగలేదు. షీలా భిడే కమిటీ కాలపరిమితి 2018 ఫిబ్రవరిలో ముగిసిపోతోంది. ప్రధానమంత్రి జోక్యం చేసుకుని దీనిపై తగిన ఆదేశాలు ఇవ్వాలి.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	13.3	29.4
గుంటూరు	16.0	31.0
విశాఖపట్నం	15.0	28.6
కడప	15.0	32.0
ఏలూరు	17.0	27.0
శ్రీకాకుళం	13.0	24.0
అనంతపురం	15.0	31.0
రాజమండ్రి	18.0	32.0
విజయవాడ	18.5	29.7
చిత్తూరు	14.2	29.9
కర్నూలు	18.1	31.3
ఒంగోలు	21.1	31.3
నెల్లూరు	20.8	30.6

పెరగనున్న చలిగాలులు

విశాఖపట్నం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని పలు జిల్లాల్లో తీవ్రమైన చలిగాలులు వీస్తున్నాయి. ఉత్తరాది నుంచి పొడిగాలులు తెలంగాణ మీదుగా రాయలసీమ వరకు వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది. ఇంకా కోస్తాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఇదే మాదిరి చలి నెలకొంది. రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఆరు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. విశాఖ ఏజెన్సీలోని లంబసింగిలో 4, తెలంగాణలోని ఆదిలాబాద్‌లో ఆరు డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు రోజుల్లో తెలంగాణలో పలు చోట్ల తీవ్రమైన చలిగాలులు వీస్తాయని, రెండు రాష్ట్రాల్లో మిగిలినచోట్ల చలి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది.

జగన్ ఎప్పటికీ సీఎం కాలేరు



వైసీపీ అధినేత జగన్ ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నారు. ఆయన ఎప్పటికీ సీఎం కాలేరు. అహనా పెళ్లంట సినిమాలో కోటా శ్రీనివాసరావులాగా హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో కుర్చీలో కూర్చొని ఇదే సీఎం కుర్చీ అని ఊగుతూ ఉండాల్సిందే. ఇప్పుడే ముఖ్యమంత్రిని నడిరోడ్డు మీద చంపమంటున్న జగన్ అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో ప్రజలు ఊహించుకోగలరు. కలలు కనడం మినహా ఆయనకు సీఎం అయ్యే యోగం లేదు.

- తులసిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు

నాలుగేళ్లయినా.. లోక్‌పాల్ జాడేది?



2013 లోక్‌పాల్ చట్టంలో మార్పులు అనివార్యం. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేతను లోక్‌పాల్ ఎంపిక కమిటీలో సభ్యుడిగా చేర్చాల్సి ఉంది. దీనిపై సవరణలు తప్పనిసరి. లోక్‌పాల్ చట్టం రూపొంది నాలుగేళ్లవుతున్నా.. ఇంకా ఎందుకు చైర్మన్‌ను నియమించలేదు? ఇంకెంతకాలం సమయం తీసుకుంటారు.

- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు

ఆ గర్భ నిరోధక ఔషధంతో హెచ్ఐవీ!

జోహన్నెస్‌బర్గ్: సాధారణంగా వాడే గర్భ నిరోధక ఔషధం 'డిపో-మెడ్రోక్సిప్రొజెస్టిరాన్ ఎసిటేట్(డీఎమ్‌పీఏ)'తో హెచ్ఐవీ వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ ఔషధం రోగ నిరోధక శక్తిని తగ్గించడమే కాకుండా, స్త్రీ జననేంద్రియ వ్యవస్థ పనితీరుకు రక్షణగా నిలిచే కవచాన్ని దెబ్బతీస్తుందని దక్షిణాఫ్రికాలోని యూనివర్సిటీ ఆఫ్ కేప్‌టౌన్ పరిశోధకులు తెలిపారు. రోగ నిరోధక శక్తి తగ్గడం వల్ల హెచ్ఐవీ సంక్రమించే ప్రమాదం ఉందని వివరించారు. అయితే, గర్భనిరోధానికి వాడే వేరే ఔషధాలూ ఇదే ప్రభావాన్ని చూపుతాయా? అన్నది తెలీదని వెల్లడించారు.

రాత్రి పూట నిద్రలేమితో కుంగుబాటు!

న్యూయార్క్: రాత్రి పూట నిద్రలేమితో బాధపడేవాళ్లు కుంగుబాటుకు లోనయ్యే ప్రమాదం ఉందని, వాళ్లలో ఆరాటం, బెంగ ఎక్కువయ్యే అవకాశం ఉందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. రాత్రి వేళల్లో ఎనిమిది గంటల పాటు కచ్చితంగా నిద్రపోవాలని అమెరికాలోని బింఘంటన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు తెలిపారు. నిద్రకు, నిద్రపోయే వ్యవధికి, సమయానికి సంబంధం ఉన్నట్లు తమ పరిశోధనల్లో తేలిందని వెల్లడించారు.



అసలేం జరిగింది?

- దుర్గగుడిలో తంతుపై విచారణ షురూ
- రంగంలోకి శ్రీరామశర్మ, రఘునాథ్
- ప్రధానార్చకుడితోపాటు పలువురికి ప్రశ్నలు
- సీసీటీవీ ఫుటేజీ, రికార్డులు స్వాధీనం

విజయవాడ, జనవరి 5(ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో డిసెంబరు 26వ తేదీ రాత్రి జరిగిన రహస్య పూజలపై విచారణ మొదలైంది. రాష్ట్ర ఆగమ కమిటీ చైర్మన్ శ్రీరామశర్మ, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ రఘునాథ్‌లతో ప్రభుత్వం నియమించిన కమిటీ శుక్రవారం ఉదయమే రంగంలోకి దిగింది. ఇద్దరు అధికారులు తొలుత దుర్గమ్మను దర్శించుకుని... ఆపై పరిపాలనా భవనానికి చేరుకున్నారు. ఆలయాన్ని ఎప్పుడు తెరుస్తారు? ఎప్పుడు మూస్తారు? మూసే సమయంలో ఎవరెవరు విధులు నిర్వహిస్తారు? ఆలయం మూసిన తరువాత ఎవరెవరు ఉంటారు? ఆలయం మూశాక మళ్లీ తెరిచి అలంకారాలు, పూజలు చేయడం జరిగిందా? 26వ తేదీ రాత్రి ఆలయంలోకి ఎవరెవరు వచ్చారు? ఎందుకు వచ్చారు? ప్రత్యేకంగా అనుమతి తీసుకున్నారా? అనధికారిక వ్యక్తి ఎందుకు వచ్చినట్లు? పూజలకు ఏయే సామాగ్రిని వినియోగించారు? అనే అంశాలపై ఆరా తీసినట్లు తెలిసింది. పూజలు నిర్వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధానార్చకుడు బద్రీనాథ్ బాబు, ఆయనకు సహకరించిన పార్థసారథి, సుజన్‌లను విడివిడిగా ప్రశ్నించారు. దాదాపు గంటకు పైగా మాట్లాడి వివరాలు రాబట్టారు. అనంతరం వైదిక కమిటీ సభ్యులు కూడా విచారణ జరుగుతున్న కార్యాలయానికి వచ్చారు. రఘునాథ్, శ్రీరామశర్మ వీరితో కూడా మాట్లాడి... వాంగ్మూలాలు తీసుకున్నారు. పూజలు జరిగిన సమయంలో విధులలో ఉన్న పరిచారికలు, ఎస్‌పీఎఫ్ సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. అమ్మవారికి పూజలు జరిగిన సమయంలో కదంబం వండిన మాధవ్‌ను విచారించారు. ఆ రోజున సెలవులో ఉన్నవారిని సైతం పిలిపించి మాట్లాడారు. ఆలయాన్ని మూసి వేసిన తరువాత తిరిగి వెంటనే తెరవడం తప్పని పలువురు అర్చకులు కమిటీకి చెప్పినట్లు సమాచారం. విచారణ అనంతరం... ప్రధానార్చకుడు బద్రీనాథ్ మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు. మరోవైపు.. విచారణ కమిటీ సభ్యులు పరిపాలనా భవనానికి చేరుకోక ముందు ఈవో సూర్యకుమారి వైదిక కమిటీ సభ్యులు, అంతరాలయ అర్చకులను పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడటం గమనార్హం.



విచారణకు వచ్చి వేచి ఉన్న అర్చకులు, పరిచారకులు

నిజానిజాలు తేలుస్తాం

దుర్గగుడిలో ఏం జరిగిందన్న అంశంపై దేవాదాయ శాఖ కమిషనర్‌కు నివేదిక ఇస్తామని కమిటీ సభ్యుడు రఘునాథ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. ఆ రోజు రాత్రి ఏమి జరిగింది, ఎందుకు జరిగిందన్న దానిపై మాత్రమే తాము విచారణ చేస్తున్నామని తెలిపారు. శనివారం నివేదికను సమర్పిస్తారు.

పోలీసుల స్పెషల్ ఫోకస్

డిసెంబరు 26వ తేదీ రాత్రి జరిగిన తంతుపై పోలీసులు పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. గురువారం రాత్రి 11 గంటల నుంచి వేకువజామున 5 గంటల వరకు నలుగురు ఏసీపీలు, నలుగురు సీఐలు ఇంద్రకీలాద్రి చేరుకుని విచారణ జరిపారు. సీసీ టీవీ ఫుటేజీని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఉదయం కూడా టాస్క్‌ఫోర్స్ పోలీసులు, పశ్చిమ ఏసీపీ కొండమీదకు వచ్చి కొన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వానికి పోలీసుల తరఫున నివేదిక ఇవ్వాల్సి ఉండటంతో... కమిషనర్ గౌతమ్ సవాంగ్ పోలీసు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై ఈ అంశంపై సమీక్షించారు.

9 నుంచి నిరహారదీక్షలు

విజయవాడ దుర్గగుడిలో తాంత్రిక పూజలు, వాటిపై సర్కారు వైఖరిని నిరసిస్తూ9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిరాహార దీక్షలు చేయనున్నట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకటించింది. దీనికి సంబంధించిన న్యాయవాది, ప్రచార పరిషత్ ప్రతినిధి కోటంరాజు వెంకటేశ్ శర్మ పోలీసులకు శుక్రవారం దరఖాస్తు చేశారు. మరోవైపు... దసరా నవరాత్రులలో ప్రత్యేకమైన మహిషాసుర మర్దినికి ఇప్పుడెందుకు పూజలు చేశారో అర్థం కావడంలేదని తాళ్ళాయపాలెం శైవ పీఠాధిపతి శివస్వామి పేర్కొన్నారు. డిసెంబరు 26వ తేదీ రాత్రి జరిగిన ఘటనకు దోషమని, దీనికి పరిహారంగా ఆలయ సంప్రోక్షణ, కుంబాభిషేకాలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దుర్గమ్మకు అలంకారాలు చేయడానికి రమేష్ అనే వ్యక్తిని నియమించుకున్నారని, ఆయనను కాదని ప్రత్యేకంగా అనధికారికంగా మరో వ్యక్తిని ఎలా పిలిపించారని ప్రశ్నించారు.

బావతో కలసి భర్తను చంపేసింది!

- వివాహేతర బంధానికి అడ్డొస్తున్నాడని హత్య

నాదెండ్ల, జనవరి 5: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న బావతో కలసి భర్తను హత్య చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం పొనుగుబాడుకు చెందిన నలబోతు నరేంద్ర(27)కు అదే గ్రామానికి చెందిన అతడి మేనమామ కుమార్తె శ్రీవిద్యతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. నరేంద్ర పేరేచర్లలోని ఆంధ్ర షుగర్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. శ్రీవిద్య నరసరావుపేటలో ఓ ప్రైవేటు స్కూలులో పనిచేస్తోంది. పెళ్లికి ముందే ఆమెకు ప్రకాశం జిల్లా కురిచేడు మండలం ఆవులమంద గ్రామానికి చెందిన తన అక్క భర్త గొట్టిపాటి వీరయ్య చౌదరితో వివాహేతర సంబంధం ఉంది. వీరయ్య చౌదరి ప్రస్తుతం నరసరావుపేటలో నివాసం ఉంటున్నాడు. శ్రీవిద్య వివాహం తరువాత కూడా బావతో వివాహేతర సంబంధం కొనసాగించింది. భర్త నరేంద్ర తమ సంబంధానికి అడ్డుగా ఉండటంతో శ్రీవిద్య వీరయ్య చౌదరితో కలసి అతడిని అంతమొందించేందుకు పథకం రచించింది. గత ఏడాది డిసెంబరు 19న వీరయ్య చౌదరి తన స్నేహితులు గుంజి బాలరాజు, పూజల చౌడయ్యతో కలిసి మద్యం తాగుదామని నరేంద్రను కారులో తీసుకెళ్లారు. మద్యంలో సైనేడ్ కలిపి నరేంద్రతో తాగించడంతో అతను మృతి చెందాడు. నరేంద్ర మృతదేహాన్ని కారులో తీసుకెళ్లి నాదెండ్ల మండలం సాతులూరు గ్రామ పరిధిలోని కాల్వగట్టుపై పడవేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడికి చెందిన ఒక చెప్పు మాత్రమే సంఘటన స్థలంలో లభ్యమైంది. విచారణ చేపట్టిన పోలీసులు మరో చెప్పును వీరయ్య చౌదరి కారులో గుర్తించడంతో నరేంద్ర హత్య కేసు మిస్టరీ వీడింది. దీంతో వీరయ్య చౌదరి, అతడికి సహకరించిన గుంజి బాలరాజు, పూజల చౌడయ్యను పోలీసులు అరెస్టు చేశారు. శ్రీవిద్య పరారీలో ఉంది.

ప్రియుడితో కలిసి భర్తను...



జ్యోతి, ప్రియుడు కార్తీక్

చౌటుప్పల్ టౌన్, జనవరి 5: వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను వదిలించుకోవాలనుకున్న భార్య ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన ఉదంతం హైదరాబాద్ లో వెలుగు చూసింది. హైదరాబాద్ నాచారానికి చెందిన కమ్మరి నాగరాజు (40) వారం క్రితం హత్యకు గురయ్యాడు. ఈ కేసును పోలీసులు ఛేదించారు. నాగరాజు హత్యలో అతడి భార్య జ్యోతి (20) ప్రధాన నిందితురాలు అని తేలింది. ఈ కేసులో జ్యోతి, ఆమె ప్రియుడు మహాంకాళి కార్తీక్ సహా ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజు-జ్యోతిలకు ఐదేళ్ల క్రితం వీరికి వివాహమైంది. కర్మన్ ఘాట్‌లో ఉంటున్న ఈ దంపతులకు పాప (4), బాబు (1) ఉన్నారు. జ్యోతికి పెళ్లికి ముందే నాచారానికే చెందిన కార్తీక్ అనే వ్యక్తితో పరిచయం ఉంది. కార్తీక్‌తో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్న జ్యోతి తన భర్త నాగరాజును అడ్డు తొలగించుకోవాలని భావించింది. ఇద్దరూ కలిసి నాగరాజు హత్యకు పథకం రూపొందించుకున్నారు. గత నెల 30న రాత్రి భోజనం చేసిన తర్వాత నాగరాజుకు జ్యోతి మత్తు మాత్రలు కలిపిన పాలను ఇచ్చింది. జ్యోతి ఫోన్ చేయడంతో కార్తీక్ తన స్నేహితులైన బిస్మిల్లా ఖాన్, నదియాల్ గౌరవ్, సిర్రప్ప నరేశ్ ను తీసుకొని నాగరాజు ఇంటికి చేరుకున్నారు. గాఢనిద్రలో ఉన్న నాగరాజును ముఖంపై దిండుతో గట్టిగా అదిమి చంపేశారు. నాగరాజు శవాన్ని చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం శివారులో పడేశారు.

మినీ బస్సు బోల్తా... ఇద్దరి మృతి

- మరో ఇద్దరి పరిస్థితి విషమం

భీమవరం క్రైం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మినీ బస్సు బోల్తా కొట్టిన ఘటనలో ఇద్దరు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... భీమవరం శివార్లలో ఉన్న ఓ రొయ్యల కంపెనీలో ప్రాసెసింగ్ పని నిమిత్తం కొన్నేళ్ల క్రితం ఒడిశా రాష్ట్రం బరంపురం నుంచి కొందరు మహిళలు వలస వచ్చారు. వీరంతా కంపెనీకి చెందిన హాస్టల్‌లోనే ఉంటూ విధులకు హాజరవుతున్నారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత వీరు మినీబస్సులో డ్యూటీ నుంచి హాస్టల్‌కు తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో అది బోల్తా పడింది. ఈ ఘటనలో లిజా(22), సుందరి(23) అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరో 15మందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను భీమవరం ఒకటో పట్టణ పోలీసులు ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ జయరాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తిరుమలలో రోడ్డు ప్రమాదం

- ముగ్గురు భక్తులకు తీవ్రగాయాలు

తిరుమల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు, జీపు ఢీకొన్న ఘటనలో ముగ్గురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మరో ఎనిమిది మందికి స్వల్ప గాయాలయ్యాయి. మైసూరులోని కేజీకుప్పానికి చెందిన పదిమంది శ్రీవారి దర్శనార్థం శుక్రవారం తిరుమలకు వచ్చారు. వీరంతా జీపులో వెళ్లి పాపవినాశనం సందర్శించారు. అక్కడినుంచి తిరిగి వస్తుండగా ఆకాశగంగ వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును వీరి జీపు ఢీకొంది. దీంతో జీపులోని సతీష్, కుమార్, రవికి తీవ్రగాయాలయ్యాయి. డ్రైవర్‌తో పాటు మరో ఏడుగురు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో స్థానిక అశ్విని ఆస్పత్రికి తరలించారు. జీపులో ఓవర్‌లోడ్ ఉండటంతో పాటు మితిమీరిన వేగంతో రావటంతో ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. గాయపడిన వారిలో కుమార్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్షణికావేశం.. జీవితం నాశనం!

- రౌడీషీటర్ హత్యకేసులో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు

గాజువాక/గాజువాక టౌన్, జనవరి 5: క్షణికావేశం ఉన్నత చదువులు చదివినవారి జీవితాలను నాశనం చేసింది. ఒక హత్య కేసులో నిందితులుగా మార్చింది. విశాఖ పరిధిలోని అక్కిరెడ్డిపాలెంలో జరిగిన రౌడీషీటర్ షేక్‌కుమార్ హత్యకేసులో ఏడుగురిని పోలీసులు అరెస్టుచేశారు. నిందితుల్లో ఇద్దరు బీటెక్ చదివిన వారున్నారు. ఈ కేసుక్షు సంబంధించి వివరాలను సౌత్ ఏసీపీ రామమోహనరావు వెల్లడించారు. డిసెంబరు 31న అర్ధరాత్రి పెదఅక్కిరెడ్డిపాలెం మల్లమ్మ పేరంటాలు మండపం వద్ద జరిగిన గొడవలో కొందరు యువకులు రౌడీషీటర్ షేక్ కుమార్‌ను తీవ్రంగాకొట్టి, కిందకు తోశారు. మొనదేలిన రాయికి తల తగిలి తీవ్ర రక్తస్రావమైన అతడ్ని కేజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు... కె.సురేష్, వై.సునీల్ కుమార్(బీటెక్), వై.రాజ్‌కుమార్ (బీటెక్), కె.హరినాథ్, బి.ప్రదీప్, బి.శ్రీకాంత్, కె.నూకరాజును అరెస్ట్ చేశారు.

ట్రాన్స్‌కో, జెన్కో డిస్కమ్‌లలో అదనపు పోస్టులు!

అమరావతి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): ఏపీజెన్కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో త్వరలోనే అదనపు పోస్టులు మంజూరు చేసే వీలుందని, తమ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసే అవకాశముందని ట్రాన్స్‌కో జేఎండీ దినేశ్ పరుచూరి ప్రకటించారు. గుణదలలోని ఓ హోటల్‌లో రాష్ట్ర విద్యుత్ గణాంక అధికారుల సంఘం డైరీని దినేశ్ శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ టీవీఎస్ చంద్రశేఖర్, జెన్కో ఫైనాన్స్ డైరెక్టర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

గజల్ శ్రీనివాస్‌కు బెయిల్ తిరస్కృతి



హైదరాబాద్ సిటీ/హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): లైంగిక వేధింపుల కేసులో జైలుపాలైన గజల్ శ్రీనివాస్‌కు బెయిల్ మంజూరు చేయడానికి నాంపల్లి కోర్టు తిరస్కరించింది. నాంపల్లి 14వ అదనపు మెట్రోపాలిటన్ కోర్టులో గజల్ బెయిల్ గురించి సుదీర్ఘంగా వాదనలు జరిగినప్పటికీ.. బెయిల్ మాత్రం మంజూరు కాలేదు. బెయిల్ కోసం శ్రీనివాస్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. స్టింగ్ ఆపరేషన్ జరిపి కుట్రపూరిత కేసులు ఎలా పెడతారని.. ఆధారాల సేకరణ పూర్తవడంతో పాటు శ్రీనివాస్‌కు సెక్షన్ 354 వర్తించదని... అందుచేత వెంటనే బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ వాదనకు సంబంధించి పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయమూర్తి కోరగా.. పబ్లిక్ ప్రాసిక్యూటర్(పీపీ) రేపటి వరకు గడువు కోరారు. అరగంట మాత్రమే కేటాయిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. శ్రీనివాస్‌కు బెయిలిస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశమున్నందున బెయిల్ ఇవ్వరాదని పీపీ గట్టి వాదనలు చేశారు. ప్రస్తుతం ఫిర్యాదు చేసిన బాధితురాలితో పాటు ఇంకా బాధితుల సంఖ్య పెరిగే ఇరువురి వాదనలు విన్న కోర్టు శ్రీనివాస్‌కు బెయిల్ తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది.

విద్యుత్ పీపీఏల రద్దు సబబే: కేంద్రం

అమరావతి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలను రద్దు చేసుకోవడంలో తప్పేమీ లేదని.. ఏపీ తీసుకున్న నిర్ణయం సబబేనని కేంద్ర ఇంధన మంత్రిత్వశాఖ పేర్కొంది. రాష్ట్ర విభజన తర్వాత భౌగోళికంగా తమ ప్రాంతాల్లో ఉన్న విద్యుదుత్పత్తి కేంద్రాలతో చేసుకున్న కొన్ని ఒప్పందాలను ఏపీ ఇంధన సంస్థలు రద్దు చేసుకున్నాయి. దీనిపై తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖను ఆశ్రయించగా... ఏపీ తీసుకున్న నిర్ణయం సరైనదేనని కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ పేర్కొంది.

ఆంధ్రజ్యోతి
శనివారం 6 జనవరి 2018
4
తమసోమా జ్యోతిర్గమయ

వైద్య విద్యను నియంత్రించే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) సర్వంచిదాలా భ్రష్టు పట్టిపోయింది కనుక, దాని స్థానంలో ప్రభుత్వంజేజి వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అనుకున్నది. ఇలా ముందడుగు వేసేటప్పుడు సహజంగానే గతంలో ఉన్న లోటుపాట్లను సవరించుకుంటూ మరింత ప్రామాణికమైన విధివిధానాలతో జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) ఏర్పాటు కావాలి. సోమవారం ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడు దేశవ్యాప్తంగా వైద్యులు సమ్మెకు దిగడంతోపాటు, చర్చ పెద్దగా జరగకుండానే విపక్షాలు మండిపడ్డాయి. గత ఏడాది ఈ బిల్లు ముసాయిదా చూసినప్పుడే దీనిపై వైద్యులు, నిపుణులు, పలు సంఘాలు అభ్యంతరం వ్యక్తంచేశాయి. ఏర్పడబోయే ఎన్ఎంసీ వైద్య రంగం మరింత దిగజారిపోవడానికి దోహదపడుతుందని నిపుణుల అభ్యంతరం. ప్రభుత్వం ఈ బిల్లును సెలక్ట్ కమిటీకి నివేదించి మంచిపని చేసింది.

ఎంసీఐ పనితీరు ఎలా ఉన్నదో కాస్తంత తెలిసిన ఉన్నవారికి కూడా తెలుసు. కళాశాలల ఏర్పాటు, గుర్తింపు, కొత్త కోర్సుల మంజూరు, విద్యార్థుల సంఖ్య ఇత్యాది సర్వవిషయాలూ దాని అనుమతిమీదే ఆధారపడ్డాయి. కళాశాలల్లో ఉన్న సదుపాయాలు, బోధనాసిబ్బంది నైపుణ్యాలు బట్టి కాక, ముడుపుల ఆధారంగానే అన్ని అనుమతులూ దక్కుతున్నాయన్న అప్రదిష్టను ఈ సంస్థ మూటగట్టుకుంది. ఏడేళ్ళ క్రితం ఈ సంస్థ అధ్యక్షుడిగా ఉన్న కేతన్ దేశాయ్ లంచం తీసుకొని దొరికిపోయినప్పుడు అంతవరకూ సామాన్య జనానికి పెద్దగా పట్టని ఈ దుర్మార్గం దుమారాన్ని రేపింది. ప్రమాణాలు లేకున్నా, సిబ్బంది కనిపించకున్నా వైద్యకళాశాలలు డాక్టర్లను తయారుచేసి దేశంమీదకు వదిలేస్తున్న దారుణాన్ని చూసి సుప్రీంకోర్టు బాధపడి ఎంసీఐని గాడిలో పెట్టడానికి రిటైరయిన న్యాయమూర్తితో ఒక కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రతిపాదనలు ఆచరణలోకి రాకుండా పోయి చివరకు ఈ సంస్థను ప్రక్షాళించడం అసాధ్యమన్న భావన మిగిలింది. అనంతరం నీతి ఆయోగ్ ఈ బాధ్యతను నెత్తికెత్తుకోవడం, అది తెచ్చిన బిల్లు ముసాయిదా చూసి నిపుణులు అభ్యంతరాలు వెలిబుచ్చడం జరిగిపోయింది. చివరకు ఎన్ని మార్పు చేర్పులతో ఈ బిల్లు రూపకల్పన జరిగిందో తెలియదు కానీ, ఇలా కనుక కొత్త సంస్థ ఏర్పడితే అది గత కలపు ఎంసీఐ కంటే మరింత అప్రదిష్టపాలు కావడం ఖాయమని నిపుణుల వాదన. ఎన్ఎంసీలో ఉండే మొత్తం పాతికమంది

వైద్య బిల్లు

సభ్యులలో 20మందిని ప్రభుత్వమే నియమించబూనడం అనేకులకు ప్రధాన అభ్యంతరం. ఇక అన్నీ రాజకీయ నియామకాలే తప్ప అసలు సిసలు నిపుణులకు చోటుండదన్నది వారి బాధ. వైద్యులు ఎన్నుకున్న ప్రతినిధులు ఐదుగురు మాత్రమే ఉంటూ, మిగతా 20మందిలో 15మంది ఈ రంగంతో సంబంధం లేని వారు కావచ్చన్న ప్రతిపాదన అభ్యంతరాలకు కారణమైంది. పూర్తిగా వైద్యుల నిర్వహణలో ఉండవలసిన సంస్థలో ప్రభుత్వం ఇలా వృత్తికి సంబంధంలేని వారిని కూడా ప్రవేశపెట్టి తన పెత్తనాన్ని పెంచుకుంటున్నదని వైద్యసంఘాల ఆరోపణ.

సామాన్యులను అత్యధికంగా భయపెడుతున్నది ప్రైవేటు కళాశాలలకు ఈ కొత్త బిల్లు ఇచ్చిన స్వేచ్ఛ. వైద్యకళాశాలలు ప్రస్తుతం 15శాతం సీట్లకు మాత్రమే లక్షల్లో ఫీజు గుంజగలుగుతున్నాయి. వైద్యకళాశాల ఏర్పాటుకు వందలకోట్ల పెట్టుబడి అవసరం కనుక, ఆ పెట్టుబడి తిరిగిరాని స్థితిలో కళాశాలలు ఉన్నందున ఈ బిల్లు యాజమాన్యాలను నచ్చింది చేసుకోమని వదిలేసింది. సీట్లు పెంచుకోవడానికి, కొత్త కోర్సులను ఆరంభించడానికి అనుమతి తీసుకోనవసరం లేదు. 60శాతం సీట్లకు నచ్చిన ధర నిర్ణయించుకోవచ్చు. వైద్యవిద్యను ఇలా అమ్మకానికి పెట్టేసి కొనగలిగే శక్తి ఉన్నవారికి మాత్రమే దానిని పరిమితం చేయడంతో పాటు, సీట్లసంఖ్య, కోర్సుల విషయంలో ఎటువంటి నియంత్రణలు లేకపోవడం విద్యను భ్రష్టుపట్టించడానికి దారితీస్తుందని నిపుణుల బాధ. ఇంతటి స్వేచ్ఛ ఉన్న తరువాత కళాశాలలు అక్రమాలకు పాల్పడే అవకాశాలుండవని కూడా ప్రభుత్వం అనుకున్నట్టుంది. కాలేజీలను దారికితెచ్చేందుకు ఉద్దేశించిన పెనాల్టీల విషయంలో చూసీచూడనట్టుగా పోయింది. ఈ కారణాలన్నే, ఈ బిల్లు ఇప్పటికే అధోగతిలో ఉన్న వైద్యవిద్యను పూర్తిగా ప్రైవేటు శక్తుల పరం చేయడానికి తయారైందని పలువురు నమ్ముతున్నారు. సంప్రదాయ, ఆధునిక వైద్యవిధానాలను మేళవించే ప్రయత్నమంటూ చేసిన కొన్ని ప్రతిపాదనలు కూడా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నాయి. ఒక కోర్సును వివిధ వైద్యవిధానాలు ఒకే తీరుగా చూడవద్దని, ఒక బ్రిడ్జికోర్సు ద్వారా ఆయుర్వేద, యునానీ, హోమియో వైద్యులకు శిక్షణనిచ్చి వారు కూడా ఎల్లోపతీ మందులు రాసేందుకు అనుమతిస్తానని ఈ బిల్లు అంటున్నది. ఇది ఇంగ్లిష్ వైద్యులకు ఆగ్రహం కలిగిస్తున్నది. ఎంతో ఖర్చుచేసి చదివితే కానీ సులువుగా అబ్బని విద్య బ్రిడ్జికోర్సుతో ఎలా వస్తుందని వారి ప్రశ్న. ఈ ప్రతిపాదన వల్ల నేరుగా ఎల్లోపతి చదివిన వారు మిగతా కోర్సులతో చెలామణి అవుతుందని వారి వాదన. ఎంబీబీఎస్ చేసిన వారిలోనే ప్రమాణాలు లేనందున పట్టా ఇచ్చే ముందు మరోపరీక్ష పెట్టాలని అనుకుంటున్నప్పుడు ఈ అడ్డుతోవలు సరికాదన్న మాట సరైనదే. దేశంలో వైద్యవిద్య ప్రమాణాలు దిగజారిపోయి, చక్కని వైద్యుల కొరత అత్యధికంగా ఉన్న తరుణంలో కొత్త బిల్లు వైద్యరంగాన్ని ప్రక్షాళించాల్సింది పోయి మరింత సంక్షోభంలో నెట్టేదిగా దోహదపడుతున్నది. మూడులక్షల మంది వైద్యులు, నిపుణులు, వివిధ సంఘాలు సమ్మెకు దిగడం వల్లనో, విపక్షాల ఆరోపణల వల్లనో ప్రభుత్వం వెనక్కు తగ్గి మంచిపని చేసింది.

కరపత్రం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

యానాం ప్రజా ఉత్సవాలు

యానాం 16వ ప్రజాఉత్సవాలు నేడు మధ్యాహ్నం 3–30కి జి.ఎం.సి బాలయోగి క్రీడా ప్రాంగణంలో పుదుచ్చేరి పర్యాటక శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు అధ్యక్షతన పలుపుష్ప ప్రదర్శనతో ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి వి. నారాయణస్వామి ముఖ్యఅతిథిగా హాజరవుతారు. సాయంత్రం 4 గంటలకు సినీ గాయకులు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె. శ్రీనివాస్, భరతనాట్య కళాకారిణి పార్వతి రవి ఘంటసాల, చలనచిత్ర దర్శకులు బి.గోపాల్, కవి డాక్టర్ కత్తి పద్మారావు, యానాం ఓల్డేజ్ హోమ్ కోఆర్డినేటర్ పెసల గంగయ్య, వికలాంగుల సేవకులు సున్నా వి. రామకృష్ణారావు, ఐఆర్ఎస్ అధికారి మల్లిపూడి ఉదయ శ్రీరామ వినయ్, లెఫ్టినెంట్ కల్నల్ ఓలేటి లక్ష్మీవరప్రసాద్‌లకు సన్మాన కార్యక్రమం ఉంటుంది. అనంతరం శ్రీమతి పార్వతి రవి ఘంటశాల బృందంచే భరతనాట్యం, ఒరిస్సా కళాకారులచే శాస్త్రీయ నృత్యం, అక్తర్‌చే మ్యాజిక్ షో తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

నిర్వాహక కమిటీ

కన్నడిగులూ కాషాయవాదులూ



■ రామచంద్ర గుహ

గతానుగతం

ఈ ఏడాది శాసనసభా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలలో (నా సొంత రాష్ట్రం) కర్ణాటక ఒకటి. కాంగ్రెస్, బీజేపీలు రెండిటికీ ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. తమ పాలనలో ఉన్న రాష్ట్రాలలో కర్ణాటకే పెద్ద రాష్ట్రం గనుక కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. దక్షిణాదిన తమకు చెప్పుకోదగిన ఉనికి ఉన్న రాష్ట్రం కర్ణాటకే గనుక బీజేపీ సైతం రాబోయే ఎన్నికలకు అమిత ప్రాధాన్యమిస్తోంది. ఈ పార్టీకి కేరళలో ఒకరు, ఆంధ్రలో నలుగురు, తెలంగాణలో ఐదుగురు ఎమ్మెల్యేలు ఉండగా తమిళనాడులో ఒక్కరు కూడా లేరు. అయితే కర్ణాటకలో నలభైమందికి పైగా ఎమ్మెల్యేలు ఉన్నారు. అంతేగాక 2008–13 సంవత్సరాల మధ్య ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున ఈ ఏడాది మళ్ళీ అధికారానికి రాగలనని బీజేపీ ఆశిస్తోంది.

2017 సంవత్సరాంతంలో బీజేపీ కర్ణాటక విభాగం 'పరివర్తన్ యాత్ర' ప్రారంభించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఓటర్లను సమీకరించడం ఈ యాత్ర లక్ష్యం. బీజేపీలో ప్రధాని మోదీ తర్వాత పలుకుబడి గల నాయకుడుగా ఆవిర్భవిస్తోన్న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఈ 'పరివర్తన్ యాత్ర'ను ప్రారంభించారు. ఆ సందర్భంగా ఆదిత్యనాథ్ మాట్లాడుతూ 'సీఎం సిద్దరామయ్య నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం హనుమంతుడిని, విజయనగర సామ్రాజ్యాన్ని ఆరాధించడానికి బదులుగా టిప్పు సుల్తాన్‌ను పూజిస్తుందని' విమర్శించారు. 'కాంగ్రెస్‌ను కర్ణాటక ప్రజలు తిరస్కరిస్తే టిప్పుసుల్తాన్‌ను గౌరవించేవారు ఎవరూ ఉండరని' ఆయన పేర్కొన్నారు. గొడ్డు మాంసాన్ని తినడానికి కన్నడ ప్రజలను అనుమతిస్తున్నారని, తద్వారా హిందువుల మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరింతగా గాయపరుస్తుందని ఆదిత్యనాథ్ ఆరోపించారు.

కర్ణాటకలో కాంగ్రెస్‌ను విమర్శించడంలో ఆదిత్యనాథ్ స్పష్టంగా మతతత్వ నుడికారాన్ని ఉపయోగించడం గమనార్హం. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో అత్యధిక భాగాన్ని సమకూరుస్తున్న రాష్ట్ర రాజధాని బెంగళూరులో పౌర సదుపాయాలను సిద్దరామయ్య ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న తీరుతెన్నుల గురించి ఆదిత్యనాథ్ మాట్లాడి వుండవలసింది. ఆయన అసలు ఆ విషయాన్నే పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ' కన్నడమే ముందు ' విధానం వల్ల ఐటి, ఉన్నత విద్యారంగాలకు జరుగుతున్న హాని గురించి ఆదిత్యనాథ్ మాట్లాడారా? లేదు. మరి కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి సిద్దరామయ్యతో పాటు, పలువురు మంత్రుల వంశపారంపర్య రాజకీయాలను విమర్శించారా? ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇటీవలి దశాబ్దాలలో ముఖ్యమంత్రులందరూ నిర్లక్ష్యం చేస్తున్న గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని ఆదిత్యనాథ్ విజ్ఞప్తి చేశారా?సమాధానం స్పష్టమే. ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రభుత్వ పాలనపై సహేతుకమైన విమర్శలు చేయడానికి బదులు ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టడానికే ఆదిత్యనాథ్ ప్రయత్నించారు.

ఈ ఏడాది కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ తరఫున యూపీ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఎటువంటి పాత్ర వహిస్తారన్నది ఆసక్తికరమైన విషయం. సమున్నత సాంస్కృతిక వారసత్వానికి విశ్వవ్యాప్తంగా పేరు పొందిన కర్ణాటక హిందుత్వ ద్వేష భావాలు, మత సంకుచితత్వంతో అప్రతిష్ఠపాలు కాకూడదు. ఆదిత్యనాథ్, కర్ణాటకలో ఆయనను అనుసరించేవారి రాజకీయాలను కన్నడ ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి.

'పరివర్తన్ యాత్ర' ప్రారంభోత్సవ సభలో బీజేపీ భావి ముఖ్యమంత్రి అభ్యర్థి బి.ఎస్. యెడ్యూరప్ప, ఆదిత్యనాథ్‌కు పక్కనే కూర్చున్నారు. యెడ్యూరప్ప ఆ సభలో ఏమీ మాట్లాడలేదు. అయితే కొద్ది రోజుల అనంతరం ఒక ప్రముఖ జాతీయ ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అభివృద్ధి నినాదంతో బీజేపీ అసెంబ్లీ ఎన్నికలలో పోరాడుతుందని చెప్పారు. బీజేపీకి చెందిన ఇద్దరు ఎంపీలు ఇటీవల మైనారిటీలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ 'కలహశీల తరహా హిందుత్వను అనుసరించవద్దని, మైనారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీసే ప్రకటనలు చేయవద్దని కేంద్ర మంత్రి అనంత్‌కుమార్ హెగ్డే, మైసూరు ఎంపి ప్రతాప్ సింహాలతో సహా పార్టీలోని యువ నాయకులందరీ తాను పలుమార్లు సలహా ఇచ్చానని' ఆ ఇంటర్వ్యూలో యెడ్యూరప్ప పేర్కొన్నారు.

యెడ్యూరప్ప పేరు పెట్టి ప్రస్తావించని ఎంపీలు ఇరువురూ కర్ణాటక ఆదిత్యనాథ్‌లే సుమా! యూపీ ముఖ్యమంత్రి వలే వీరిరువురు కూడా పురుషాహంకార ధోరణితో , వివాదాత్మకంగా , అంతేగాక దుర్నీతితో కూడా మాట్లాడడం కద్దు. చట్టబద్ధ పాలనకు ఇవ్వవలసిన గౌరవం ఇవ్వకపోవడంకూడా వీరికి అలవాటే. రాజ్యాంగాన్ని మార్చడానికే ఢిల్లీలో తమ పార్టీ అధికారంలోకి వచ్చిందని అనంతకుమార్ ఇటీవల వ్యాఖ్యానించారు (దీనిపై పార్లమెంటు, సామాజిక మాధ్యమాలలో తీవ్ర విమర్శలు రావడంతో ఆయన ఆ వ్యాఖ్యను ఉపసంహరించుకున్నారు). నేటి దిగజారిన ప్రమాణాల ప్రకారం చూసినా హెగ్డే, సింహాల ప్రవర్తన ప్రజాప్రతినిధులకు తగని రీతిలో ఉంటుంది.

ఆదిత్యనాథ్ ఇంతకంటే హుందాగా ప్రవర్తించే నాయకుడా? ఊహూc. దాడులు, దౌర్జన్యాలకు పాల్పడినట్టు ఆయనపై పలు ఆరోపణలున్నాయి. విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తుంటారు. ఒక ప్రైవేట్ నిఘా సైన్యాన్ని కూడా నిర్వహిస్తున్నారు. మరి వేర్పాటువాద, విచ్ఛిన్నకర రాజకీయాలకు వ్యతిరేకంగామాట్లాడినప్పుడు ఆదిత్యనాథ్ గురించి యెడ్యూరప్ప ఎందుకు ప్రస్తావించలేదు? బీజేపీ నాయకత్వ శ్రేణులలో ఆదిత్యనాథ్ తనకంటే ఉన్నతస్థాయిలో ఉండడమే అందుకు కారణం కావచ్చు. దేశంలోనే అతి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన ఆదిత్యనాథ్‌కు వ్యతిరేకంగా మాట్లాడడానికి యెడ్యూరప్ప సాహసించలేదు. అయితే రాష్ట్ర రాజకీయాలలో తన కంటే జూనియర్లు అయిన ఎంపీలను మాత్రం మందలించారు.

దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ ప్రభావ ప్రాబల్యాలను విస్తృతం చేసే ప్రయత్నాలలో భాగంగా కేరళలో గత ఏడాది పార్టీ నిర్వహించిన ఒక యాత్రకు ఆదిత్యనాథ్‌తో పాటు జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నేతృత్వం వహించారు. అయితే మలయాళీలు బీజేపీ యాత్రను ఏమాత్రం పట్టించుకోలేదు. దేశంలోనే అత్యుత్తమ ఆరోగ్యభద్రతా సదుపాయాలున్న రాష్ట్రంగా పేరుపొందిన కేరళ, ఆదిత్యనాథ్ నుంచి పాఠాలు నేర్చుకోదలచుకోలేదు మరి.

సమీప భవిష్యత్తులో ఆదిత్యనాథ్ మళ్ళీ కేరళలో పర్యటించే అవకాశంలేదనే చెప్పవచ్చు. అలాగే తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణలలో కూడా పర్యటించి ప్రసంగాలు చేసే అవకాశం లేదు. అయితే కర్ణాటకలో మళ్ళీ పర్యటించే అవకాశం ఎంతైనా ఉన్నది. ఎందుకంటే రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్, బీజేపీలకు ఈ రాష్ట్రంలో సుస్థాపిత సంస్థాగత బలం ఉన్నది. మతతత్వ ఉద్రిక్తతలు, అల్లర్లను రెచ్చగొట్టి లబ్ధి పొందడానికి వీలయ్యే వివాదాలూ ఉన్నాయి. ఆర్థికాభివృద్ధి, సామాజిక సామరస్యం, విద్యా, వైద్య సదుపాయాలు, మహిళా సాధికారత విషయాలలో ఉత్తరప్రదేశ్ దేశంలోనే అత్యంత వెనుకబడిన రాష్ట్రాలలో ఒకటి . ఆదిత్యనాథ్ తన పాలనతో ఆ రాష్ట్రాన్ని మరింత వెనుకకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నిస్తున్నారు! మరి కర్ణాటకవాసులు– ఏ భాష మాట్లాడేవారయినా, ఏ మతాన్ని అనుసరించేవారయినా– తమ సొంత వ్యవహారాలను ఎలా నిర్వహించుకోవాలనే విషయమై ఆదిత్యనాథ్ లాంటి నాయకుడి నుంచి పాఠాలు నేర్చుకోవాలా?


ఈ ఏడాది కర్ణాటక శాసనసభా ఎన్నికలకు తుది సన్నాహాలు ఆరంభమయ్యాయి. ఈ ఎన్నికలలో బీజేపీ తరఫున ప్రచారంలో ఆదిత్యనాథ్ ఎటువంటి పాత్ర నిర్వహిస్తారనే విషయం చాలా ఆసక్తికరమైనది. రాష్ట్ర బీజేపీలోని ఆదిత్యనాథ్‌లకు ఎటువంటి బాధ్యతలు అప్పగిస్తారన్నది కూడా వేచి చూడవల్సిందే. ఎన్నికల ప్రచారంలో వారు తమ అలవాటు ప్రకారం మాట్లాడితే యెడ్యూరప్ప ఎలా స్పందిస్తారు? ఈ ప్రశ్నకు యెడ్యూరప్పే సమాధానం చెప్పవలసివున్నది. అయితే వివేకశీలురూ, శాంతిప్రియులు అయిన కర్ణాటక ప్రజలు బీజేపీ ప్రచార వ్యూహాలకు సముచితరీతిలో స్పందించాల్సిన అవసరమున్నది. పక్షపాతరహిత ఆలోచనా ధోరణులకు, ఏ నేపథ్యం నుంచి వచ్చినా కష్టపడి పనిచేసే వారిని ఆదరించే ఉదార గుణానికి , నవకల్పనా స్ఫూర్తికి, వ్యవస్థాపనా సామర్థ్యం, సమున్నత సాంస్కృతిక వారసత్వానికి , గొప్ప సాహిత్య సంపదకు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన కర్ణాటక హిందూత్వ ద్వేష భావాలు, మత సంకుచితత్వంతో అప్రతిష్ఠ పాలుకాకూడదు. ఆదిత్యనాథ్ , కర్ణాటకలోని ఆయన అనుయాయుల రాజకీయాలను కర్ణాటక ప్రజలు నిర్ద్వంద్వంగా తిరస్కరించాలి. ■

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం

పల్లెటూరికి సేవ చేస్తే పరమాత్ముడుకి సేవ చేసినట్టే అని పెద్దలు చెప్పిన మాటను నేను అనుక్షణం గుర్తుచేసుకొంటుంటాను. జనవరి 1న ప్రారంభమై 11వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమాల సందర్భంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు తమ విధ్యుక్త ధర్మ నిర్వహణలో గత మూడున్నర సంవత్సరాలుగా సాధించిన ప్రగతి, పొందిన విజయాలను ఆ శాఖా మంత్రిగా ప్రజలకు నివేదిస్తున్నాను.

స్వాతంత్ర్యం వచ్చాక నిరుపేద గ్రామీణులకు పనిని హక్కుగా ఇచ్చిన చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ఏడాదికి ఒక కుటుంబానికి నైపుణ్యం అవసరం లేని పనిని 100 రోజుల పాటు కల్పించడమే కాకుండా వారికి సుస్థిర ఆస్తులను ఏర్పాటు చేసి, స్థిర ఆదాయం కల్పించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. పథకంలో ఖర్చు చేసే ప్రతి 100 రూపాయిల్లో 60 రూపాయిలు వేతనాల కోసం వెచ్చిస్తే, మిగిలిన 40 రూపాయిలు మెటీరియల్ కోసం అంటే గ్రామాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు, పండ్ల తోటలు పెంపకం తదితర మెటీరియల్ ఆధారిత పనుల కోసం ఖర్చు చేసే వెసులుబాటును ఈ చట్టం ఇచ్చింది.

సమైక్య ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. నిధులు లేవు,సమయం లేదు అలాంటి పరిస్థితిలో నవ్యాంధ్రప్రదేశ్ ప్రస్థానం మొదలయ్యింది. గ్రామాల సంపూర్ణ అభివృద్దే లక్ష్యంగా, పాలనాపరంగా అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అనుసంధాన ప్రక్రియకు నాంది పలికారు. ఇతర ప్రభుత్వ శాఖల అనుసంధానంతో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నాం. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, సహజ వనరులు, నీటి బడ్జెట్, నీటి పారుదల, గ్రీన్ కవర్ వంటి పనులు చేపట్టి గతంలో ఎన్నడూ లేని విధంగా దేశానికే ఆదర్శ ప్రాయంగా నిలబడ్డాం.



గత మూడున్నరేళ్ళలో గ్రామ పంచాయతీలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం. విభజనకు పూర్వం, ప్రస్తుతం మన గ్రామాల్లో వచ్చిన పరిస్థితుల మార్పును ఇక్కడ వివరించాల్సిన అవసరం ఉంది. ఆర్థిక సమస్యలు, నిధుల కొరతతో ప్రభుత్వం ఇబ్బంది పడుతున్న తరుణంలో అనుసంధానం గ్రామాల అభివృద్ధి వరంగా మారింది. ఉపాధిహామీ పథకం నిధులను 22 శాఖలతో అనుసంధానం చేసి ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో అనేక పనులు చేపట్టి పట్టణాలకు దీటుగా గ్రామాలను అభివృద్ధిపరచడంలో దేశంలోనే ముందంజలో నిలిచాం.

పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి, గ్రామ పంచాయతీ కార్యకలాపాల నిర్వహణకు ప్రతి గ్రామంలో ఆధునిక వసతులతో ఒక శాశ్వత భవనాన్ని నిర్మిస్తున్నాం. గ్రామస్తులు సమస్యలను నివేదించుకోవడానికి, ఈ నివేదనలు తీసుకోవడానికి కానీ గ్రామ సర్పంచులకు స్థిరమైన కార్యాలయాలు దశాబ్దాలుగా లేవు. ఆ లోటును భర్తీ చెయ్యడానికి రాష్ట్ర విభజన తరువాత 129.9 కోట్ల ఖర్చుతో 1628 సొంత భవనాలను నిర్మించాం. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషకాహార సేవలు అందించడంతో పాటు పిల్లలకు కార్పొరేట్ ప్లే స్కూల్ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. అద్దె గృహాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఆరోగ్యకర వాతావరణం ఉన్న సొంత భవనాల్లోకి మారుస్తున్నాం. ఇందులో భాగంగా 2014–15 నుంచి ఇప్పటి వరకూ రూ. 70.45 కోట్ల వ్యయంతో 4,138 కేంద్రాలను స్త్రీ శిశు సంక్షేమ శాఖ అనుసంధానంతో నిర్మించి దేశంలోనే ముందు ఉన్నాం. మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకోవడానికి మండల స్థాయిలో స్త్రీశక్తి భవనాలను నిర్మిస్తున్నాం. విభజనకు పూర్వం కేవలం 31 కేంద్రాలు ఉంటే,మా ప్రభుత్వం వచ్చాక రూ. 38.65 కోట్ల నిధులతో 584 భవనాలను నిర్మించాం.

దశాబ్దాలుగా గ్రామాల్లో సరైన రోడ్లు లేక ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. అలాంటిది ఎవరూ కలలో కూడా ఊహించని విధంగా గ్రామీణ అంతర్గత రహదారులను సిమెంట్ రహదారులుగా మార్చాం. ఈ మూడున్నర సంవత్సరాల్లో రూ. 3,314.5 కోట్ల ఉపాధిహామీ నిధులతో దేశంలో ఎక్కడా లేని విధంగా 14,143 కిలోమీటర్ల పొడవైన సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి చరిత్ర సృష్టించాము. 2019 నాటికి అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను పూర్తి చెయ్యాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వీటితో పాటు పంట పొలాలను గ్రామాలతో కలిపే దారులను గ్రావెల్ రోడ్లగా మార్చి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకెళ్లడానికి చక్కటి వసతి కల్పించాము. రాష్ట్ర విభజనకు పూర్వం 383.62 కోట్ల ఖర్చుతో 7,672 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్లను నిర్మిస్తే, మా ప్రభుత్వం వచ్చాక 570 కోట్లు ఖర్చు చేసి 11,401 కిలోమీటర్ల రోడ్డును నిర్మించాం. ఈ సూచికలో మనం దేశంలోనే ప్రప్రథమ స్థానంలో ఉన్నామని గర్వంగా చెబుతున్నాను.

గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ఆదేశాలతో స్టార్ రేటింగ్ ఇవ్వబోతున్నాం. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి, విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు; కుళాయి ద్వారా తాగునీరు, ఫైబర్ నెట్ కనెక్షన్, ప్రతి కుటుంబానికి 10వేల ఆదాయం కల్పించడం; అందరికి విద్య, ఆరోగ్యం,పౌష్టికాహారం మొదలైన ప్రమాణాల ఆధారంగా గ్రామాలకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ రేటింగ్ ఇస్తాము. 2022 సంవత్సరం నాటికి అన్ని గ్రామాలు టెన్ స్టార్ రేటింగ్ సాధించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నాం.

రహదారులు నిర్మించడమే కాదు గ్రామాల్లో రహదారులపై పొంగి పొర్లే మురుగు కాల్వలు, మలేరియా, డెంగ్యూ లాంటి అంటువ్యాధుల వ్యాప్తికి కారణం అవుతున్న మురుగుకాలువుల స్థానంలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం. మొదటి దశలో భాగంగా 157 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే రెండేళ్లలో 594 కోట్ల వ్యయంతో 2,376 కిలోమీటర్ల భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చెయ్యబోతున్నాం.

గ్రామాలను కాంతుల్లో నింపడానికి, తక్కువ ఖర్చుతో ఎక్కువ వెలుగు, తక్కువ కరెంట్ ఖర్చు,ప్రజలకు భద్రత లక్ష్యంగా 2018 నాటికి 12,918 పంచాయతీల్లో 30 లక్షల ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చెయ్యబోతున్నాం. ఇప్పటికే నాలుగు లక్షల బల్బుల ఏర్పాటు పూర్తయ్యింది. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పెంపొందించి, చెత్త నుంచి సంపద సృష్టించాలి అనే ఉద్దేశంతో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మిస్తున్నాం.ఇప్పటి వరకూ 805 కేంద్రాలు ఏర్పాటు చేసాం. 2019 నాటికి అన్ని గ్రామాల్లో వెర్మికంపోస్ట్ కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా రూ. 300 కోట్ల ఆదాయాన్ని గ్రామ పంచాయతీలకు కల్పించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాం.

2018 మార్చి నాటికి నవ్యాంధ్రను బహిరంగ మల, మూత్ర రహిత రాష్ట్రంగా ప్రకటించనున్న తరుణంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మిస్తున్నాం. గత మూడున్నర సంవత్సరాల్లో 3,200 కోట్ల రూపాయిల వ్యయంతో 27 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాం. 2014కు ముందు గ్రామాల్లో 36 శాతం మందికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండగా, ఇప్పుడు 80 శాతం మందికి వ్యక్తిగత మరుగుదొడ్లను ఏర్పాటు చేశాము. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా భావించి వచ్చే మార్చి నాటికి మరో 16లక్షల మరుగుదొడ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాం. మరుగుదొడ్ల నిర్మాణంలో దేశంలో మనం ప్రథమ స్థానంలో ఉన్నాం. ప్రభుత్వ భవనాల పై కప్పుల నుండి వచ్చే ప్రతి వర్షపు చినుకుని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చేసేందుకు 2,481 ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసాం. మరో 2,537 ఇంకుడు గుంతల నిర్మాణం ప్రారంభం అయ్యింది. రాష్ట్రంలో ఉన్న 12,918 పంచాయతీల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించాలి అని తాగునీటి కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. ప్రతి వ్యక్తికి రోజుకి 70 ఎల్ పి సి డి నీటిని అందించాలని ప్రణాళిక సిద్ధం చేసాం. 22 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్ట్ చేపట్టబోతున్నాం. నీరు, గాలి, నేల, చెట్లు ప్రకృతి సిద్ధంగా లభించే సహజ వనరులు. సమస్త ప్రాణకోటి మనుగడకు ఇవే ఆధారం. వీటిని సంరక్షించుకోకపోతే ప్రాణకోటి మనుగడే కష్టంగా మారుతుంది. ప్రస్తుతమున్న 10శాతం భూగర్భ జలాలను 15 శాతానికి పెంచడం, 2019 నాటికి అడవుల విస్తీర్ణాన్నీ 50 శాతానికి పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామానికి వాటర్ బడ్జెట్ తయారుచేస్తున్నాం.పరిగెత్తే నీటిని నడిపించి, నడిచే నీటిని భూమిలోకి ఇంకెలా చెయ్యగలుగుతున్నాం.12,918 గ్రామాలకు గాను 11,491 గ్రామాల్లో ప్రవాహ రూపంలో వృధాగా పోతున్న నీటిని ఆదా చెయ్యడానికి నీటి నిల్వ కట్టడాలను ఉపాధి హామీ, వాటర్ షెడ్ నిధులతో చేపడుతున్నాం. భూగర్భ జలాలు పెంచి అదనంగా భూమిని సాగులోకి తీసుకొచ్చేందుకు 2014–15 నుంచి ఇప్పటి వరకూ రూ. 204.11 కోట్ల ఖర్చుతో 8,943 చెక్ డ్యాంలను నిర్మించాం.రైతులకు బోర్లు,బావులున్న చోట్ల 11,968 ఊట కుంటలను 114.40 కోట్ల వ్యయంతో నిర్మించాం. ముఖ్యమంత్రి గారి ప్రత్యేక దృష్టి సారించడం వలన 1,165.22 కోట్లు వెచ్చించి 4,76,659 ఫార్మ్ పాండ్స్ ఏర్పాటు చేసి ఈ సూచికలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచాం.



■ నారా లోకేష్

పరిసరాల పచ్చదనాన్ని పెంచి కాలుష్యాన్ని నివారించి,భావితరాలకు ఆదాయాన్ని,ఆరోగ్యాన్ని ఆస్తులుగా ఇచ్చేందుకు పండ్ల తోటల పంపకం, రోడ్డుకు ఇరువైపులా మొక్కల పెంపకం,బోడి కొండల పై మొక్కల పెంపకం వంటి పనులు చేపడుతున్నాం.గడిచిన మూడున్నర సంవత్సరాల్లో 2,67,461 ఎకరాల్లో రూ. 408 కోట్లతో పండ్ల తోటలు వేయించిరైతు కూలీలను యజమానులుగా మార్చాం. 2014 తరువాత19,665 కిలోమీటర్ల పొడవైన రోడ్డుకు ఇరువైపులా 100 కోట్ల వ్యయంతో మొక్కలు నాటాం. 2,350 హెక్టార్లలో బోడికొండల పై వేలాది మొక్కలను నాటాం. పెరటి తోటల్లో భాగంగా ఇంటికి ఐదు రకాల పండ్ల మొక్కల చొప్పున 10,96,144 కుటుంబాలకు ఉచితంగా ఇచ్చాం. 2029 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం ఉండే విధంగా నర్సరీలు ఏర్పాటు చేస్తున్నాం. ఊరికో చెరువు అన్న భావనతో 2,368 కోట్లతో 80,773 చెరువులను బాగుచేశాం. వీటి కింద వేలాది ఎకరాల భూమిని సాగులోకి తీసుకొచ్చాం.

2006–7 నుంచి 2013–14 మధ్య ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధిహామీ పథకంలో వేతన వాటా కు అనుగుణంగా మెటీరియల్ వాటాగా రూ. 6,512 కోట్లు వినియోగించుకోవడానికి అవకాశం ఉన్నా అప్పటి పాలకుల నిర్లక్ష్యం వలన 3,296.2 కోట్లు మనం నష్ట పోయాం. కానీ మా ప్రభుత్వం వచ్చిన తరువాత అందుకు భిన్నంగా గత మూడున్నర ఏళ్లుగా తీసుకున్న చర్యల వలన మెటీరియల్ వాటాను గరిష్ఠంగా వినియోగించుకొని 6,216 కోట్లు మెటీరియల్ కిందఖర్చు చేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాం. రానున్న కాలంలో 250 మంది కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాలకు 4,300 కోట్లు ఖర్చు చేసి లింక్ రోడ్లు ఏర్పాటు చెయ్యబోతున్నాం. ఎన్టీఆర్ జలసిరి కార్యక్రమంలో భాగంగా 35,000 వేల బోర్ వెల్స్ తవ్వాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాం.ఇప్పటి వరకూ 17,749 బోర్ వెల్స్ తవ్వడం జరిగింది. అందులో 3644 బోర్ వెల్స్ కు సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసాం.

త్వరలోనే గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ఆదేశాలతో 10 స్టార్ రేటింగ్ ఇవ్వబోతున్నాం ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఏర్పాటు విద్యుత్, గ్యాస్ కనెక్షన్లు; ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు; గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు డంప్ యార్డ్‌ల నిర్మాణం, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం; ప్రతి ఇంటికి ఫైబర్ నెట్ కనెక్షన్; ప్రతి కుటుంబానికి 10 వేల ఆదాయం కల్పించడం; అందరికి విద్య, ఆరోగ్యం, పౌష్టిక ఆహారం– వీటి ఆధారంగా గ్రామాలకు ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ రేటింగ్ ఇవ్వబోతున్నాం. 2022 సంవత్సరం నాటికి అన్ని గ్రామాలు టెన్ స్టార్ రేటింగ్ సాధించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. ఇటీవల కాలంలో మిషన్ అంత్యోదయ దేశ వ్యాప్తంగా 83 ఉత్తమ గ్రామాలను ప్రకటిస్తే అందులో 33 గ్రామాలు ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలే ఉత్తమ గ్రామలుగా నిలిచాయి. అంతే కాకుండా 11 స్కోచ్ అవార్డులను పంచాయతీ రాజ్ శాఖ కైవసం చేసుకుంది. గ్రామాల సంపూర్ణ అభివృద్ధి కి ప్రధాన కారణం అయిన ఉపాధిహామీ వేతనదారులకు, అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న రాష్ట్ర ప్రజలకు, క్షేత్ర స్థాయిలో కార్యక్రమాలను అమలు చేస్తున్న అధికారులకు నా కృతజ్ఞతలు.

■ నారా లోకేష్

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి

పోలవరం కోసం మహాపాదయాత్ర

పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో తెలుగు దేశం పార్టీ, భారతీయ జనతా పార్టీల మధ్య కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు ఆంధ్రప్రదేశ్ ప్రజల్లో పోలవరం పట్ల ఆందోళన కలిగిస్తున్నాయి. అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. రాజకీయ ఆధిపత్యం కోసమో, కమీషన్లలో వాటాల కోసమో తెలియదు కానీ పోలవరం విషయంలో టిడిపి, బిజెపిల మధ్య విబేధాలు బాహటంగానే బయటపడ్డాయి. ఈ నేపథ్యంలోనే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి పెంచిన అంచనా వ్యయాల (16,010 కోట్ల నుండి 58,319 కోట్లకు) లెక్కలు నిబంధనలకు అనుగుణంగా లేవని కేంద్రం జలవనరుల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిప్పిపంపింది.

చంద్రబాబు ప్రభుత్వం ఇష్టానుసారం పోలవరం ఖర్చు అంచనాలను పెంచేసిందని, కేంద్రానికి ఏమాత్రం క్రెడిట్ ఇవ్వకుండా చంద్రబాబు తన స్వంత క్రెడిట్ కోసం ప్రచార ఆర్భాటం చేస్తున్నారని, కనుక రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న లెక్కలను నమ్మవద్దని కొందరు బిజెపి నేతలే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఫిర్యాదు చేసినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన అసెంబ్లీలో మాట్లాడుతూ అవసరమైతే పోలవరం పనులను కేంద్రానికి అప్పగించడానికి సిద్ధమని ప్రకటిస్తూ తన అసహనాన్ని బయటపెట్టారు.



2018–19 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులన్నీ పూర్తిచేయాలి. రాష్ట్రానికి ఆర్థికభారం లేకుండా కేంద్రమే పోలవరాన్ని పూర్తిచేయాలి. పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలి. పోలవరం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత పాటించాలి. ఈ డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 'పోలవరం కోసం మహా పాదయాత్ర'ను రేపటి నుంచి చేపట్టనున్నది.

పోలవరం ప్రాజెక్టు విషయంలో ఎలాంటి కృషీ, చరిత్రా లేని టిడిపి, బిజెపిలు ఇప్పుడు లేని చరిత్రను చెప్పుకునేందుకు ఎగిరెగిరిపడుతున్నాయి. కనుక వాస్తవాలను మరోసారి ప్రజల దృష్టికి తేవాల్సిన అవసరం వుంది.

కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా స్వర్గీయ టి.అంజయ్య పోలవరం ప్రాజెక్టుకు 1981లో శంకుస్థాపన చేసారు. 2004–2014 మధ్య రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు 'జలయజ్ఞం' ద్వారా ఒక విధాన నిర్ణయం తీసుకుని బడ్జెట్‌లలో అధికప్రాధాన్యంతో నిధులు కేటాయిస్తూ వచ్చింది. దీనిలో భాగంగా పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు అయినందున ప్రాజెక్టుకు అన్ని అనుమతులను దఫదఫాలుగా కేంద్రం నుంచి సాధించింది. అంతర్రాష్ట్ర వివాదాలు ఉన్న ఈ ప్రాజెక్టు విషయంలో అనుమతులు తీసుకురావడం ఎంతో ప్రాధాన్యతతో కూడిన విషయం. ఇక్కడే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకోసం ఎంత చిత్తశుద్ధితో పనిచేసిందో అర్థం చేసుకోవచ్చు.

కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో 'ఇందిరా సాగర్ పోలవరం ప్రాజెక్టు'గా నామకరణంచేసి రాష్ట్ర ఖజానా నుండి పోలవరం ప్రాజెక్టు పనులకు 5,135 కోట్లను ఖర్చుచేయడం జరిగింది. యుపిఎ చైర్మన్‌గా సోనియాగాంధీ కూడా పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించి ప్రాజెక్టుకు కేంద్రం పూర్తిగా సహకరిస్తుందనే భరోసా ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజన అంశం రావడం, రాష్ట్రానికి అన్ని విధాల మేలు జరిగేందుకు పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి మొత్తం నిర్మాణ ఖర్చులను కేంద్రమే భరించే విధంగా చట్టం చేయడంలో నాటి కాంగ్రెస్ కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, నాయకులు తీవ్రంగా కృషిచేసారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడంతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని ముంపు మండలాలను కూడా కలిపేందుకు ఆనాటి యుపిఎ కేబినెట్ ఆర్డినెన్స్‌ను రూపొందించింది. ఈలోగా పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ రావడం, రాష్ట్రంలో అసెంబ్లీ పనిచేయకుండా రాష్ట్రపతి పాలనరావడంతో ఆ ఆర్డినెన్స్‌పైన నిర్ణయాన్ని రాష్ట్రపతి వాయిదా వేయడం జరిగింది. ఆ తర్వాత మే 1, 2014న జరిగిన యుపిఎ కేబినెట్ కూడా పోలవరం ప్రాజెక్టు విషయంలో భవిష్యత్తులో పెరిగే అంచనా వ్యయం మొత్తాన్నీ కేంద్రమే భరించాలంటూ స్పష్టంగా నిర్ణయం చేసింది. ఇదీ వాస్తవ చరిత్ర. 2014 మే తర్వాత కేంద్రంలో బిజెపి, టిడిపి (ఎన్డీయే) ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

ఇక పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఖర్చు విషయానికి వస్తే రాష్ట్రప్రభుత్వం పెంచిన అంచానాలకు (58,319 కోట్లను) కేంద్రం నుంచి ఇంతవరకూ స్పష్టమైన ఆమోదం లభించలేదు. పోలవరం నిర్మాణ పనులను కేంద్రమే చేపట్టాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పజెప్పడం చట్టవిరుద్ధమని కాంగ్రెస్‌పార్టీ భావిస్తున్నది. ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, విభజన చట్టంలోని అన్ని అంశాల అమలు కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రజల పక్షాన రాజీలేకుండా పోరాడుతున్నది. ఈ పోరాటంలో భాగంగా 2018 జనవరి 7న 'పోలవరం కోసం కాంగ్రెస్ మహా పాదయాత్ర' తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం నుండి ప్రారంభిస్తున్నది. 8, 9 తేదీల్లో పోలవరం వరకూ పాదయాత్ర కొనసాతుంది. 10న పోలవరంలో 'సామూహిక సత్యాగ్రహం' జరుపుతున్నది. ఈ సందర్భంగా: కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు. :1) 2018–19 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులన్నీ పూర్తిచేయాలి. 2) రాష్ట్రానికి ఆర్థికభారం లేకుండా కేంద్రమే పోలవరాన్ని పూర్తిచేయాలి. 3) పోలవరం నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలి. 4) పోలవరం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత పాటించాలి. ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడానికి తొలిరోజు జనవరి 7న పాండిచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.నారాయణ స్వామి, ముగింపురోజు 10న లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు మల్లిఖార్జున్ ఖర్గేలు ముఖ్య అతిథులుగా వస్తున్నారు. ఈ మహా ఉద్యమానికి రాష్ట్ర ప్రజలంతా మద్దతుగా నిలవాలని కోరుతున్నాను.

■ ఎన్. రఘువీరారెడ్డి

అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

మేం చేస్తే గవర్నర్ అయ్యావ్?

- టీఆర్‌ఎస్ ఏజెంటులా మాట్లాడుతున్నావ్
- మొక్కిమొక్కి, దండాలు పెట్టి కొనసాగుతున్నావ్
- నరసింహన్‌పై టీ-కాంగ్రెస్ నేతల ఫైర్
- నన్ను టీఆర్‌ఎస్ ఏజెంట్ అంటారా?
- ప్రతి దానికి కేసీఆర్, ఆయన కొడుకేనా?
- కాంగ్రెస్ నేతలతో గవర్నర్ వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలిసింది. వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించేందుకు పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్, ఇతర ముఖ్య నేతలు శుక్రవారం మధ్యాహ్నం రాజ్‌భవన్‌కు వెళ్లారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం అక్కడేం జరిగిందంటే...

గవర్నర్: వెల్‌కమ్. కొత్త సంవత్సర శుభాకాంక్షలు. ఈ సంవత్సరమైనా అందరం కలిసి పని చేద్దాం. అన్ని పార్టీలను ఇదే రిక్వెస్ట్ చేస్తున్నా.

ఉత్తమ్: రాష్ట్రంలో ఇసుక మాఫియా బాగా చెలరేగిపోతోంది. ప్రభుత్వం దీన్ని కంట్రోల్ చేయడం లేదు. కామారెడ్డి జిల్లాలో ఒక వీఆర్‌ఏను ట్రాక్టర్లతో తొక్కించి హత్య చేశారు. ఇసుక మాఫియాతో సీఎం, కేటీఆర్ బంధువులకు సంబంధం ఉంది. లేకపోతే ఎందుకు చర్యలు తీసుకోలేదు? వర్గీకరణపై మంద కృష్ణ గాంధేయ పద్ధతిలో దీక్ష చేస్తే అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టారు. వీటిపై మీరు దృష్టి సారించాలి. చర్యలు చేపట్టేలా చూడాలి.

గవర్నర్: చనిపోయిన వ్యక్తి వీఆర్‌ఏ కాదు. ప్రభుత్వ ఉద్యోగి కూడా కాదు. ఆయన వేరే కారణాలతో చనిపోయినట్లు నాకు తెలిసింది. ట్రాక్టర్‌తో గుద్దించి చంపింది వాస్తవం కాదు. అయినా, మీ రాజకీయ నాయకులకు అక్కడేం పని? ఇసుక మాఫియా ఇంతకు ముందు లేదా?

ఉత్తమ్: ప్రజల సమస్యలపై స్పందించడం మా పని. మేం ఎక్కడికైనా పోతాం. మేం ప్రజల వద్దకు వెళ్లాల్సిందే. మీరు శాంతి భద్రతలను చూడాల్సిందే.

గవర్నర్: సీఎం, ఆయన కుమారుడిపై మీరు ఆరోపణలు చేయకూడదు

ఉత్తమ్: అయాం సారీ. మేమేం చేయాలో మీరు మాకు చెప్పలేరు. మేం మాట్లాడతాం. వినడం మీ బాధ్యత.

(ఈ సందర్భంలో సర్వే సత్యనారాయణ జోక్యం చేసుకొని మాట్లాడబోగా గవర్నర్ వారించారు. దాంతో సర్వే ఆగ్రహం చెందారు)

సర్వే: మేం పిల్లలం.. మీరు టీచరా? హెడ్ మాస్టర్‌లా బిహేవ్ చేస్తున్నారు. మీరు గవర్నర్. మీ హోదాకు ఈ మాటలు తగవు. సీఎంను, ఆయన కొడుకును ఎట్లా వెనకేసుకొస్తారు? టీఆర్‌ఎస్ ఏజెంటులా మాట్లాడుతున్నారు? సీఎంకు పక్షపాతిలా వ్యవహరిస్తున్నారు?

గవర్నర్: నన్ను సీఎం పక్షపాతి అంటారా? మరి ఇక్కడ నేనెందుకు!? వెళ్లిపోతున్నా (అంటూ గవర్నర్ లేవబోయారు)

సర్వే: ఏం అనుకొని పోతానంటున్నావ్? మంద కృష్ణను అరెస్టు చేస్తే ఏం చేస్తున్నారు?

గవర్నర్: మంద కృష్ణ దీక్షతో శాంతి భద్రతల సమస్య వస్తుందని రిపోర్టులున్నాయి. అందుకే అరెస్టు చేసి ఉంటారు. అయినా ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా దీక్ష చేస్తున్నాడు కదా? ఓకే.. నేను రిపోర్టు తెప్పించుకుంటా. ఉద్యమ సమయంలో మీరు కూడా నేను అసెంబ్లీలో మాట్లాడుతుంటే నా మీదికి వచ్చిన వారిని కంట్రోల్ చేయలేదు.

ఉత్తమ్: ఎప్పుడో జరిగిపోయిన విషయాలు ఇప్పుడెందుకు? వాటిని మనసులో పెట్టుకొనే మా పట్ల ఇప్పుడు ఇలా వ్యవహరిస్తున్నారా!?

సర్వే: గవర్నర్ సాబ్! మర్చిపోతున్నారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్‌లు నిన్ను ఈ కుర్చీలో కూర్చోబెట్టిండ్రు. మా గురించే అట్ల మాట్లాడుతున్నావ్. మొక్కి మొక్కి దండాలు పెట్టి కుర్చీలో కొనసాగుతున్నవ్. ఇంకెందుకు.. నీ దగ్గరికి వచ్చుడు కూడా వేస్ట్!!

గవర్నర్: మీరెందుకు ఆయన్ను అదుపులో పెట్టడం లేదు?

మల్లు రవి: సర్వేను 'ఫెలో' అని మీరు ఎలా అంటారు? దళితులంటే అంత చిన్న చూపా?



గవర్నర్ నరసింహన్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీపీసీసీ నేతలు

మాది ప్రజాపక్షమే: రాజ్ భవన్

"తెలుగు రాష్ట్రాల ప్రజల సంక్షేమమే మాకు ముఖ్యం. రెండు ప్రభుత్వాల పట్ల తటస్థ వైఖరిని కలిగి ఉన్నాం. గౌరవ మర్యాదలకు భంగం కలగని రీతిలో వ్యవహరిస్తున్నాం" అని రాజ్‌భవన్ కార్యాలయ వర్గాలు తెలిపాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్‌కు వినతిపత్రం అందించడానికి వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రతినిధులకు, గవర్నర్‌కు మధ్య వివాదం జరిగిన నేపథ్యంలో రాజ్‌భవన్ వర్గాలు ఈ మేరకు స్పందించాయి. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు ఇచ్చిన వినతి పత్రాన్ని గవర్నర్ పరిశీలిస్తున్నారని పేర్కొంటూ.. గౌరవం, తటస్థ వైఖరికి కట్టుబడి ఉన్నామని, ఎవరి పక్షంలో లేమని పేర్కొన్నాయి.

వైభవంగా కలశయాత్ర

మంగళగిరి, జనవరి 5: ఎన్‌ఆర్‌ఐ వైద్యకళాశాల ఆవరణలో శ్రీ అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం ప్రారంభాన్ని పురస్కరించుకుని గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు జిల్లా మంగళగిరిలో కలశ యాత్రను అద్భుతంగా నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న టీటీడీ కల్యాణ మండపం వద్ద.. మంత్రి శిద్దారాఘవరావు సతీమణి లక్ష్మీపద్మావతి అఖండాన్ని వెలిగించి కలశ యాత్రను ఆరంభించారు. ఈ యాత్ర గాలిగోపురం సెంటర్, అంబేద్కర్ సెంటర్, గౌతమబుద్ధ రోడ్డు మీదుగా యాగ ప్రాంగణం ఎన్‌ఆర్‌ఐ వైద్యకళాశాల చేరుకుంది.





మంత్రికి 900 కిలోల గజమాల

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలంలోని గెణిగెర గ్రామస్థులు మంత్రి కాల్వ శ్రీనివాసులుకు వినూత్న రీతిలో స్వాగతం పలికారు. శుక్రవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమానికి మంత్రితో పాటు మాజీ ఎమ్మెల్సీ మెట్టు గోవిందరెడ్డి హాజరుకాగా.. దాదాపు 900 కిలోల పూలమాలతో వారికి స్వాగతం పలికి అందరినీ ఆశ్చర్యపరిచారు. సర్పంచ్ యర్రమ్మ, టీడీపీ నాయకులు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బళ్లారి నుంచి ప్రత్యేకంగా 900 కిలోల గజమాలను తయారు చేయించారు. శుక్రవారం గ్రామానికి వచ్చి న మంత్రికి పొక్లెయిన్ సహాయంతో పూలమాలను వేశారు.

- కణేకల్లు (అనంతపురం)

మద్యం లెక్క పక్కా!

- ఇకపై బిల్లు ఇస్తేనే సరుకు
- హెచ్‌పీఎఫ్‌ఎస్ ద్వారానే అమ్మకాలు
- లైసెన్సీలకు 20వరకు గడువు

అమరావతి/గుంటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): 'విక్రయించే ప్రతి సీసా లెక్క ఆన్‌లైన్‌లో నమోదు కావాలి. ప్రతి వినియోగదారునికీ బిల్లు ఇవ్వాలి. అలా చేస్తేనే ఇకపై సరుకు ఇస్తాం. లేదంటే అమ్మకాలు ఆపేయాల్సిందే' అని ఎక్సైజ్ శాఖ మద్యం వ్యాపారులకు స్పష్టం చేసింది. మద్యం అమ్మకాల్లో అక్రమాలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన హెడోనిక్ పాత్ ఫైండర్ సిస్టమ్(హెచ్‌పీఎఫ్‌ఎస్)ను ఇకపై కచ్చితంగా అమలు చేయాల్సిందేనని తేల్చి చెప్పింది. హెచ్‌పీఎఫ్‌ఎస్ అమలు చేయని కారణంగా బుధవారం రాష్ట్రవ్యాప్తంగా దుకాణాలకు సరఫరా నిలిపివేసిన ఎక్సైజ్‌శాఖ గురువారం దానిపై వెసులుబాటు ఇచ్చింది. కొంత గడువు ఇవ్వాలని లైసెన్సీలు విజ్ఞప్తి చేయడంతో ఈనెల 20 వరకు అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత హెచ్‌పీఎఫ్‌ఎస్ అమలు చేసి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 4380 మద్యం షాపులుంటే అందులో సుమారు 3800 షాపుల్లో హెచ్‌పీఎఫ్‌ఎస్‌ను ఇన్‌స్టాల్ చేశారు. బార్లలో చాలా వరకు ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. అయితే మద్యం షాపుల వారు కంప్యూటర్లు ఏర్పాటు చేసుకున్నప్పటికీ అమలును మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ విధానాన్ని మద్యం వ్యాపారులు తొలి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. వాస్తవానికి ఆరు నెలల క్రితమే ఈ విధానాన్ని అమలల్లో తెచ్చి, హెచ్‌పీఎఫ్‌ఎస్ లేని కారణంగా కొత్త లైసెన్సీలకు మద్యం నిలిపిశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మద్యం కోసం వ్యాపారులు మద్యం డిపోల వద్ద బారులు తీరారు. ఈ నేపథ్యంలో చాలా చోట్ల గందరగోళం ఏర్పడింది. దాన్ని అధిగమించేందుకు కొంతకాలం వెసులుబాటు ఇచ్చి, మాన్యువల్ పద్ధతిలోనే సరుకు తీసుకునే అవకాశం ఇచ్చారు. అప్పటి నుంచి ఆరు నెలలు గడిచినా లైసెన్సీలు మాత్రం కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ఆసక్తి కనబరచడం లేదు.

హెచ్‌పీఎఫ్‌ఎస్ ఎందుకు?

మద్యం అమ్మకాల్లో అక్రమాలను నియంత్రించడం కోసం ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. మాన్యువల్ విధానంలో అక్రమాలు జరుగుతున్నాయని ప్రతిదాన్నీ ఆన్‌లైన్ చేస్తే వీటికి అవకాశం ఉండదని ఎక్సైజ్ ఉన్నతాధికారులు భావించారు. మద్యం ఉత్పత్తి జరిగే డిస్టిలరీలు, మద్యం నిల్వ చేసే డిపోలు, విక్రయించే షాపుల్లో ఈ విధానం అమలు చేయాలని నిర్ణయించారు. ఈ విధానం అమల్లోకి వస్తే మద్యం సీసా ఎక్కడ తయారైంది, ఏ డిపోకు వెళ్లింది, ఏ దుకాణానికి వెళ్లింది, ఆ సీసాను ఎప్పుడు అమ్మారు అనే సమగ్ర వివరాలు అధికారులు ఆన్‌లైన్‌లోనే చూసుకునే అవకాశం ఏర్పడుతుంది. ముఖ్యంగా షాపుల్లో సమయ ఉల్లంఘనలను పూర్తిగా అరికట్టవచ్చు. రాత్రి 10 తర్వాత మద్యం అమ్మినా, ఉదయం 10కి ముందు అమ్మినా అధికారులకు తెలిసిపోతుంది. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అమ్మడానికి అవకాశం ఉండదు. దీంతోపాటు వినియోగదారులకు బిల్లు ఇవ్వాలనేది ప్రధాన ఉద్దేశం. తద్వారా ఎమ్మార్పీ ఉల్లంఘనలు ఆగిపోతాయని భావించారు. అలాగే బెల్టు షాపులకు ఒకేసారి పెద్దమొత్తంలో సరుకు విక్రయించాలన్నా కుదరదు. ఇలా పలు కోణాల్లో ఆలోచన చేసి ఈ విధానాన్ని తీసుకొచ్చారు. కానీ డిస్టిలరీలు, డిపోలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నా వ్యాపారులు మాత్రం ససేమిరా అంటున్నారు.

హెచ్‌పీఎఫ్‌ఎస్‌కు వినియోగించే కంప్యూటర్లను కార్వే సంస్థ సరఫరా చేస్తోంది. వాటిని షాపులకు ఇచ్చి ప్రతినెలా నిర్వహణ ఖర్చుల కింద రూ.5 వేలు తీసుకుంటున్నారు. వారే చాలావరకు షాపుల్లో కంప్యూటర్లు, స్కానర్లు ఇన్‌స్టాల్ చేశారు. అయితే కార్వే సంస్థ వల్లే తాము ఈ విధానం అమలు చేయలేకపోతున్నామని లైసెన్సీలు ఆరోపిస్తున్నారు. తామే సొంతంగా కంప్యూటర్లు కొనుగోలు చేసుకుంటామని అంటున్నారు. కాగా కార్వే నుంచే కంప్యూటర్లు తీసుకోవాలని తామేం నిబంధన పెట్టలేదని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. అమలు చేయడం ఇష్టంలేకే వ్యాపారులు సాకులు చెబుతున్నారని అంటున్నారు. అయితే హెచ్‌పీఎఫ్‌ఎస్‌కు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను మాత్రం సీటెల్ నుంచి తీసుకోవాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కాగా, కొత్త విధానంలో ఒకసారి దిగుమతి చేసుకున్న సరుకులో 75శాతం సరుకు అమ్మిన తర్వాతే తదుపరి ఇండెంట్ పెట్టాలని ఎక్సైజ్‌శాఖ నిబంధన విధించింది. అది కూడా హెచ్‌పీఎఫ్‌ఎస్ విధానాన్ని 100 శాతం అమలు చేస్తేనే సరుకు ఇస్తామని చెబుతున్నారు. ఇప్పటి వరకు మద్యం దిగుమతులపై లైసెన్సీలకు ఎలాంటి నిబంధనలు లేవు.


పోలీసు స్టేషన్‌లో యువకుడి ఆత్మహత్య

రేపల్లె, జనవరి 5: ప్రేమించి పెళ్లి చేసుకున్న బాలిక వెళ్లిపోగా, తన తల్లిదండ్రులను పోలీసులు ఏమైనా చేస్తారేమోనని భయపడిన ఓ యువకుడు గురువారం అర్ధరాత్రి గుంటూరు జిల్లా రేపల్లె పట్టణ పోలీసుస్టేషన్ బాత్‌రూమ్‌లో ఉరేసుకుని మృతిచెందాడు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు కథనం మేరకు.. గుడ్డికాయలంకకు చెందిన యరగళ్ల శ్రీనివాసరావు(21) పట్టణంలోని 16వ వార్డుకు చెందిన బాలికను తీసుకెళ్లి ప్రేమ వివాహం చేసుకున్నాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఇరువర్గాలను స్టేషన్‌కు పిలిపించి, ఆ బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. 4న రాత్రి 7గంటల సమయంలో శ్రీనివాసరావు, మరికొందరు పెద్దలు స్టేషన్‌కు వచ్చారు. అప్పటికే శ్రీనివాసరావు మానసికస్థితి కోల్పోయి ఉన్నాడని, మలవిసర్జనకు అనిచెప్పి స్టేషన్ ఆవరణలోని బాత్రూమ్‌కు వెళ్లి ఉరి వేసుకుని మృతి చెందాడని ఆయన పేర్కొన్నారు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన్నట్లు తెలిపారు.

బాలుడి కిడ్నాప్.. విముక్తి

- 12 గంటల్లో కేసు ఛేదించిన పోలీసులు

ఒంగోలు క్రైం, జనవరి 5: ప్రకాశం జిల్లా ఒంగోలులో బాలుడు కిడ్నాప్, 12 గంటల్లోనే తిరిగిఇంటికి చేరిన సంఘటన సంచలనం సృష్టించింది. ఎస్సీ సత్య ఏసుబాబు కథనం మేరకు... ఒంగోలులోని లాయర్‌పేటకు చెందిన గుర్రం ప్రసాద్ వద్ద గతంలో డ్రైవర్‌గా పనిచే సిన ఒంగోలు ఇస్లాంపేటకు చెందిన షేక్ వసీంఅక్రం ఈ కిడ్నాప్‌నకు పథ కం రచించాడు. గురువారం కారులో వచ్చి బాలుడు స్కూలు బస్సు దిగిన వెంటనే కిడ్నాప్‌చేశారు. ఆ తర్వాత ఈశ్వరాచారి అనే వ్యక్తి బాలుడి తండ్రి కి ఫోన్ చేసి రూ.70లక్షలు డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోయినా, పోలీసులకు ఫిర్యాదు చేసినా ప్రణవ్‌ను చంపేస్తామని హెచ్చరించారు. ప్రసాద్ ఫిర్యాదుతో కిడ్నాపర్‌ల నుంచి వచ్చిన ఫోన్ నెంబర్‌ను పోలీసులు టాపింగ్ చేశారు. గుంటూరు సమీపంలోని ఓ ఫ్లై ఓవర్ వద్ద తమ వ్యక్తి ఉన్నాడని, అతనికి డబ్బులు ఇవ్వాలని ఈశ్వరాచారి చెప్పాడు. దీంతో బాలుడి తండ్రి కారులో గుంటూరుకు బయల్దేరగా పోలీసులు కూడా సాధారణ దుస్తుల్లో మరో వాహనంలో అనుసరించారు. అక్కడ పవన్ సాయి కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో కిడ్నాపర్లు ప్రణవ్‌ను శుక్రవారం తెల్లవారుజామున అతని ఇంటి సమీపంలో వదిలి వెళ్లారు.



నర్సీపట్నంలో రచ్చబండపై జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబు

2019కి అక్షరాంధ్ర!

సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తాం.. పేదరిక నిర్మూలనకు విద్యే ఆధారం.. కష్టాలు కాదు చదువే శాశ్వతం

విజయనగరం జిల్లా జన్మభూమిలో సీఎం

విజయనగరం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 2019 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తమ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తోందని, రెండేళ్లలో రాష్ట్రంలో సంపూర్ణ అక్షర్యాసత సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు రూ.5 వేల కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్రా న్ని నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, విదేశీయులు మనదేశానికి వచ్చి అమరావతిలో చదువుకునే రోజులు వస్తాయన్నారు. పేదరిక నిర్మూలనకు విద్యే ఆధారమని. విద్య ద్వారా అన్ని రంగాల్లో వృద్ధి సాధించవచ్చని సీఎం స్పష్టం చేశారు. కష్టాలు శాశ్వతం కాదని, విద్య శాశ్వతమన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. ఓ లంబాడ విద్యార్థిని బాల్యవివాహం చేసుకున్నప్పటికీ చదువుపై కోరికతో ఉన్నత చదువులు చదివి లా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉన్నతోద్యోగం చేస్తోందని చంద్రబాబు ఉదహరించారు.

గురుకులాలుగా వసతి గృహాలు

పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రస్తుతం ఉన్న వసతి గృహాలను గురుకులాలుగా మారుస్తున్నట్లు సీఎం ప్రకటించారు. నిరుపేద విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదవుకోవడానికి ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. విదేశీ విద్యకు ప్రోత్సహిస్తు న్న రాష్ట్రం ఏపీ ఒక్కటేనన్నారు. పిల్లలను ప్రోత్సహించేందుకు ప్రతిభ అవార్డులను ప్రవేశపెట్టామన్నారు. టెన్త్‌లో ప్రతిభ చూపిన వారికి ఇంటర్‌లోను, ఇంటర్‌లో ప్రతిభ చాటి న వారికి భవిష్యత్తులో వారు కోరుకునే కోర్సు చదివేందుకు ఐదేళ్ల పాటు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. తాను విదేశీ పర్యటనలకు వెళ్లినపుడు తన పాలనా కాలంలో ప్రతిభా అవార్డులు పొందిన విద్యార్థులు తనకు తారసపడి ప్రతిభా అవార్డుల కారణంగానే తాము ఇంతటి వారమయ్యామని చెబుతుంటే ఎంతో ఆనందం కలుగుతోందని సీఎం గుర్తు చేసుకున్నారు. అనేక ఐటీ కంపెనీల్లో మహిళలు కీలకంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. జన్మభూమిలో చిన్నారులు కూడా భాగస్వాములు కావడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తోందన్నారు.



సీఎం ప్రసంగానికి హర్షామోదాలు తెలుపుతున్న మహిళలు

కొనసాగిన నిరసనలు

అక్కడక్కడా వివిధ అంశాలపై జన్మభూమి గ్రామసభల్లో ప్రజలు నిరసన వ్యక్తంచేస్తున్నారు. శుక్రవారం ప్రకాశంజిల్లా వినోదరాయునిపాలెంలో జరిగిన గ్రామసభ రసాభాస అయింది. రెవెన్యూ అధికారుల తీరుపై గ్రామస్థులు ధ్వజమెత్తారు. విజయనగరం జిల్లా గంట్యాడ మండలం బుడతానపల్లి సర్పంచ్ జన్మభూమిని బహిష్కరించారు. పూసపాటిరేగ జన్మభూమి సభలోనూ నిరసనలు వెల్లువెత్తాయి. తూర్పుగోదావరి జిల్లా ఎటపాక మండలం గన్నవరం జన్మభూమి-మా ఊరు గ్రామసభను గ్రామస్థులు బహిష్కరించారు. తమ గ్రామానికి పోలవరం ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని రోడ్డుపై బైఠాయించారు.

ప్రపంచం చూపు.. జన్మభూమి వైపు

- 80 శాతం సంతృప్తి సాధనే ధ్యేయం
- టెలికాన్ఫరెన్స్‌లో సీఎం దిశానిర్దేశం

అమరావతి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మన జన్మభూమి కార్యక్రమం ప్రపంచం మొత్తాన్నీ ఆకర్షిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్నం నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత 3 రోజులుగా జన్మభూమి అద్భుతంగా జరుగుతోందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ప్రజల్లో 80% సంతృప్తి రావాలని, సానుకూలత సాధించాలని దిశానిర్దేశం చేశారు. 15% వృద్ధిరేటు రాబోయే 15 ఏళ్లు కొనసాగించాలన్నారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదునూ పరిష్కరించాలని, ఒక్కటైనా పెండింగ్ ఉండకూడదన్నారు. 11వ తేదీనాటికి అన్ని ఫిర్యాదులు రియల్‌టైమ్‌లో పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగుల్లో అవగాహన పెరగాలన్నారు. 7,78,422 ఫిర్యాదులు పెండింగ్ ఉండగా.. జన్మభూమి 3 రోజుల్లో 3,77,863 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పింఛన్ల అర్జీలను త్వరగా అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామసభల్లో మాట్లాడుతున్న చిన్నారులను చూస్తే ముచ్చటేస్తోందని చెప్పారు.

జన్మభూమిలో పాల్గొనేవారు పెరిగారు

జన్మభూమిలో పాలుపంచుకునేవారి సంఖ్య పెరిగిందని, అధికారులు కూడా ఆసక్తిగా పాల్గొంటున్నారని సీఎం చెప్పారు. మూడోరోజు ప్రజాభిప్రాయ సేకరణ వివరాలను తెలియజేశారు. 'జన్మభూమిలో మీరు పాల్గొన్నారా అన్న ప్రశ్నకు 56% అవునని.. 29% లేదని.. 15% తెలియదన్నారు. అధికారులు పాల్గొన్నారని 93% అవునని, 7% లేదని జవాబిచ్చారు. అధికారులు తమకు అవగాహన కల్పించారని 83% లేదని 17% చెప్పారు. సమస్యలపై అధికారుల స్పందన బాగుందని 75%, లేదని 25% మంది అభిప్రాయపడ్డారు. సాధికార మిత్రలు జన్మభూమిలో పాల్గొన్నారని 52%, లేదని 48 % జవాబిచ్చారు. చర్చించిన అంశం అర్థమైందని 88 శాతం, కాలేదని 12 శాతం మంది తెలిపారు.

'బడికొస్తా'తో నెరవేరిన కల!

- సీఎంకి ధన్యవాదాలు చెప్పిన విద్యార్థిని

ధర్మసాగరం/బొబ్బిలి: 'చదువంటే నాకెంతో ఇష్టం. కానీ మా ఊరి నుంచి స్కూల్‌కు 3 కిలోమీటర్ల దూరం. ప్రతి రోజూ నాన్న స్వామినాయుడును కానీ.. చిన్నాన్న రమణను కానీ పాఠశాల వద్ద దిగబెట్టమని బతిమిలాడుకోవాల్సి వచ్చేది. అయితే సీఎం చంద్రబాబు 'బడికొస్తా పథకం' ద్వారా ఇచ్చిన సైకిల్ నా కష్టాలను తీర్చింది' అని పదో తరగతి విద్యార్థిని సబ్బవరపు పద్మ విశాఖ జిల్లా ధర్మసాగరంలో జరిగిన జన్మభూమి సభలో వివరించింది. ఆమె మాటలు విన్న చంద్రబాబు ఆనందపరవశులయ్యారు. విద్యా వికాసంపై పద్మ అనర్గళంగా మాట్లాడుతుంటే సీఎం ఆసక్తిగా వింటుండిపోయారు. ఆమె మాట్లాడటం పూర్తయిన వెంటనే... తన దగ్గరకు పిలిచి పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. ఫొటో తీయించుకున్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలిలో ఐదో విడత జన్మభూమిలో పాల్గొన్న సీఎం చంద్రబాబు ముందు...ఆ మండలంలోని కొండదేవుపల్లికి చెందిన బొత్స పూర్ణ...చంద్రన్న బీమాతో తన కుటుంబం తిరిగి నిలబడిందని చెబుతూ కన్నీరుపెట్టింది.

మహిళా సాధికారత దిశగా జన్మభూమి

- రాష్ట్రాభివృద్ధి చూసి ప్రపంచమే అబ్బురపడబోతోంది : మంత్రులు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

పలు జిల్లాల్లో మంత్రులు జన్మభూమి గ్రామసభల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సారథ్యంలో మహిళా సాధికారత దిశగా జన్మభూమి దూసుకుపోతోందని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా తుగ్గలి మండలం బొందిమడుగుల, రాంపల్లి గ్రామాల్లో ఆయన పాల్గొన్నారు. నవ్యాంధ్ర అభివృద్ధి చూసి ప్రపంచమే అబ్బురపడబోతుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు రూరల్ పంచాయతీ యాళ్లవాని గరువులో జరిగిన జన్మభూమి ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. 2014కు ముందు రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు ఉండేవన్న ఆయన, ఇప్పుడు మహిళలు టివి సీరియళ్ల కోసం బెంగపెట్టుకునే అవసరం పోయిందని చమత్కరించారు.



జన్మభూమి ర్యాలీలో పాల్గొన్న మంత్రి లోకేశ్

రేయింబవళ్లు కష్టపడతా!

- బేరీజు వేసుకొని సహకరించండి: సీఎం పిలుపు

ధర్మసాగరం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు రేయింబవళ్లు కష్టపడేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, దీనికి ప్రజలూ సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని ధర్మసాగరం గ్రామంలో శుక్రవారం జరిగిన 'జన్మభూమి -మాఊరు' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి పథంలో అడుగులు వేస్తోందని, ఎన్ని కష్టాలు ఎదురైనా నిలబడే శక్తి నవ్యాంధ్రకు ఉందన్నారు. రాష్ట్రం కోసం ఎంత శ్రమకైనా తాను సిద్ధంగా ఉన్నానన్నారు. గడిచిన మూడున్నరేళ్లలో రాష్ట్రం వివిధ రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. రాష్ట్రంలో మూడున్నరేళ్ల నాటి పరిస్థితులను, ఇప్పటి అభివృద్ధితో బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. గతంలో ఎప్పుడూ ఇటువంటి అభివృద్ధిని చూసి ఉండరని సీఎం వ్యాఖ్యానించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు

'అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా పక్కా ఇంటి సౌకర్యం కల్పిస్తాం. ఏడాదిన్నర కాలంలో రూ.50 వేల కోట్లతో 19 లక్షల గృహాలను నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం' అని సీఎం ప్రకటించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన లక్ష ఇళ్లలో గృహ ప్రవేశాలు జరిగాయని, సంక్రాంతి తర్వాత మరో 2.5 లక్షల ఇళ్లలో ఒకే రోజు గృహప్రవేశాలు జరిగేలా చూస్తామన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన వారందరికీ తిరిగి రుణం చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉచితంగా పక్కాగృహ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. సంక్రాంతి పండుగ మరో పది రోజులు ఉన్నప్పటికీ జన్మభూమి కారణంగా గ్రామాల్లో పండుగ శోభ ముందే వచ్చిందని అన్నారు. 'మహిళలు ఏపని చేసినా స్ఫూర్తిదాయకంగా చేస్తారు. అందుకే సాధికార మిత్రలుగా నియమించాం. వారి పనితీరు బ్రహ్మాండంగా ఉంది.' అని ప్రశంసించారు. డ్వాక్రా సంఘాలు తన మానసపుత్రికలని సీఎం ప్రకటించారు. ఒక్క రూపాయి కూడా అవినీతి లేకుండా పాలన సాగిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.



చిత్తూరు జిల్లా సదుం మండలంలో రైతులతో ముచ్చటిస్తున్న జగన్

నాన్న ఒక అడుగు వేస్తే.. నేను రెండడుగులు వేస్తా

- ఏ ఆపరేషనైనా ఆరోగ్యశ్రీలో ఉచితం
- ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం.. పాదయాత్రలో జగన్

పుంగనూరు, జనవరి 5: "వచ్చే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాగానే పేద ప్రజలను ఆదుకుంటాం. రూ.1000 బిల్లు దాటిన కేసులకు, ఎంతటి ఆపరేషన్నెయినా ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా చేయిస్తాం" అని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. పాదయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లా సదుం మండలంలో శుక్రవారం నడిచారు. పొలాల వద్ద రైతులతో ముచ్చటించారు. కాసేపు వరి ధాన్యాన్ని తూర్పారబట్టారు. సదుం బస్టాండులో ఏర్పాటుచేసిన సభలో మాట్లాడారు. తాను గద్దెనెక్కగానే ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్ హయాంలో మూగ, చెవిటి పిల్లలకు రూ.4 లక్షల వ్యయంతో ఉచితంగా ఆపరేషన్లు చేయించేవారని, ఇప్పుడు ఆ స్కీంకు మంగళం పలికారని విమర్శించారు. "కేన్సర్ రోగులకు ఏడెనిమిది సార్లు కిమోథెరపీ అవసరం. చంద్రబాబు మాత్రం రెండు సార్లు చేయించుకోవడానికి మాత్రమే అనుమతిస్తున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్థులు వారానికి 2-3 సార్లు డయాలసిస్ చేయించుకోవాలి. ఏడాదికి ఒకసారే చేయించుకోవాలని నిబంధన పెట్టారు' అని విమర్శించారు. పేదవారికోసం నాడు వైఎస్ ఒకడుగు ముందుకేస్తే, ఆయన కుమారుడిగా తాను రెండడుగులు ముందుకేసి ప్రజలకు తోడుగా ఉంటానన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని చంద్రబాబును ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

ప్రకాశంలో వైసీపీకి మరో షాక్

- పరుచూరులో పోటీకి గొట్టిపాటి భరత్ దూరం?



ఒంగోలు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లాలో వైసీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీ పరుచూరు నియోజకవర్గ సమన్వయకర్త గొట్టిపాటి భరత్.. వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఆయన 4 రోజుల క్రితం పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌కు, గురువారం ఒంగోలులో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి బాలినేనిని శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా పరిశీలకుడు సజ్జల రామకృష్ణారెడ్డికి కూడా ఈ విషయాన్ని చెప్పినట్లు తెలిసింది. కుటుంబ రాజకీయ నేపథ్యం ఉన్న దర్శి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇప్పటికే పోటీ చేయబోనని స్పష్టం చేశారు. ఇప్పుడు భరత్ కూడా పోటీకి దూరంగా ఉంటానన్నట్లు సమాచారం. మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య గత ఎన్నికలకు ముందు ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన స్థానంలో భరత్‌ను జగన్ పరుచూరులో బరిలోకి దింపారు. ఓటమి అనంతరం వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా కూడా భరత్ పనిచేశారు. ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా వచ్చే ఎన్నికల్లో పోటీచేయలేనని జగన్‌కు ఆయన చెప్పారని ప్రచారం జరుగుతోంది. ఇది తెలియగానే పార్టీ టికెట్‌ను ఆశిస్తూ రాంబాబు అనే వ్యాపారవేత్త తనకు అవకాశం ఇవ్వాలని నాయకులను కలుస్తున్నారు. శుక్రవారం భరత్‌ను పలువురు అనుచరులు దీనిపై ప్రశ్నించగా.. 'మనకు జగనే బాస్.. ఆయనతోనే ఉంటాం' అని చెప్పారే తప్ప పోటీ చేస్తున్నదీ లేనిదీ ఆయన స్పష్టత ఇవ్వలేదని అంటున్నారు.

కాఫర్ డ్యాం.. రైట్ రైట్!

- డీడీఆర్‌సీ పచ్చజెండా
- ఎన్‌హెచ్‌పీసీ నివేదిక తిరస్కరణ
- తక్షణమే గ్రౌటింగ్ పనులకు ఆదేశం

అమరావతి/న్యూఢిల్లీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయి. కేంద్ర జల వనరుల శాఖ ఆదేశాల మేరకు ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణంపై నేషనల్ హైడ్రో పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) ఇచ్చిన అధ్యయన నివేదికను ఏబీ పాండ్యా అధ్యక్షతన శుక్రవారం ఢిల్లీలో జరిగిన డ్యాం డిజైన్ రివ్యూ కమిటీ (డీడీఆర్‌సీ) నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. గోదావరి నది చాలా పెద్దదని.. అలాంటి నదిపై నిర్మించే ఎగువ కాఫర్ డ్యాం, ప్రధాన ఆనకట్ట నిర్మాణాల విషయంలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేసింది. ఎగువ కాఫర్ డ్యాం డిజైన్లపై తాము గతంలోనే స్పష్టత ఇచ్చినందున.. ఆ డిజైన్ల మేరకే నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించింది. అంతేగాకుండా దాని నిర్మాణానికి వీలుగా జెట్ గ్రౌటింగ్ పనులు తక్షణమే ప్రారంభించాలని డీడీఆర్‌సీ ఆదేశించింది. డీడీఆర్‌సీ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు సలహాదారు భార్గవ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సీఈవో ఎస్‌కే హల్దర్, కార్యదర్శి ఆర్.కె. గుప్తా, పీపీఏ చీఫ్ ఇంజనీర్ ఏకే ప్రధాన్, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) సీఈ సిన్హా, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్), కేంద్ర జల సంఘం అధికారులు, రాష్ట్ర జల వనరులశాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు, ఎస్ఈ రమేశ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సాంకేతికంగా సాధ్యం కాదు..

సమావేశంలో ఎన్‌హెచ్‌పీసీ అధ్యయన నివేదికపై సవివరంగా చర్చ జరిగింది. ఎన్‌హెచ్‌పీసీ తరఫున అధికారులెవరూ హాజరు కాలేదు. నివేదికలో పేర్కొన్న విధంగా సగం వరకే ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణం, డయాఫ్రం వాల్ పొడిగింపుతో ప్రధాన డ్యాం నిర్మాణం సాంకేతికంగా సాధ్యం కాదని రాష్ట్ర జల వనరుల శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనివల్ల ప్రాజెక్టు భద్రతకు ముప్పువాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. పైగా గోదావరి లాంటి పెద్ద నదిలో సగం కాఫర్ డ్యాం నిర్మాణం ఆలోచనే సరికాదని విస్పష్టంగా తెలియజేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను నిర్మించాలంటూ గతంలో డీడీఆర్‌సీ ఇచ్చిన ఆదేశాల మేరకు నిర్మాణాలు సాగితేనే.. ప్రధాన డ్యాంను చిత్తడి లేకుండా.. కట్టుదిట్టంగా నిర్మించగలుగుతామని స్పష్టం చేసింది. రాష్ట్ర అభిప్రాయంతో డీడీఆర్‌సీ సభ్యులంతా ఏకీభవించారు. గోదావరి ప్రవాహం ఉధృతంగా ఉంటుందని.. ఇలాంటి నదిపై భద్రతా అంశాలను పాటించకుండా.. రక్షణకు ప్రాధాన్యం ఇవ్వకుండా.. పొదుపు చర్యలపై దృష్టిపెట్టడం సరికాదని, ఎన్‌హెచ్‌పీసీ నివేదిక నిరుపయోగమని డీడీఆర్‌సీ పేర్కొంది. ఎగువ కాఫర్ డ్యాంపై గతంలో తాను ఆమోదించిన డిజైన్ల మేరకే నిర్మాణాలు సాగించాలని సూచించింది. ఆ డిజైన్లను తక్షణమే సమర్పించాలని కాంట్రాక్టు సంస్థను ఆదేశించింది. సమావేశంలో నిర్ణయాలు ఇలా ఉన్నాయి.

- గోదావరి ప్రవాహం 28 లక్షల క్యూసెక్కుల వేగం సహజమే. అందువల్ల ఎన్‌హెచ్‌పీసీ నివేదికలో పేర్కొన్నట్లుగా 40 మీటర్ల ఎత్తులో ఎగువ కాఫర్ డ్యాం నిర్మించడం ఆమోదయోగ్యం కాదు. పైగా.. దీనివల్ల డ్యాంకు రక్షణ ఉండదు. 28లక్షల క్యూసెక్కుల ప్రవాహాన్ని తట్టుకోవాలంటే.. 42.5 మీటర్ల ఎత్తులో కాఫర్ డ్యాంను నిర్మించాల్సిందే.
- ఎగువ కాఫర్ డ్యాంను జాయింట్లుగా నిర్మించడం వల్ల గోదావరి ప్రవాహాన్ని తట్టుకో లేదు. సాంకేతికంగా ఇలా నిర్మించడం సరికాదు. విడిగా నిర్మాణం జరగాల్సిందే.
- ఇంతపెద్ద డ్యాం నిర్మాణంలో రూ.50 కోట్లో.. వంద కోట్లో పొదుపు చూడకూడదు. ప్రాజెక్టు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.

3డీ ప్రయోగ ఫలితాల నివేదిక రాలేదు

పోలవరం ప్రాజెక్టు 3-డీ నమూనాను పుణే ఐఐటీ రూపొందించింది. దీనిపై ప్రయోగాలు కూడా చేసింది. ఈ ప్రయోగ సమయంలో పీపీఏ, సీడబ్ల్యూసీ అధికారులూ పరిశీలించారు. ఈ పరీక్షలకు సంబంధించి తమకు ఇంకా లిఖితపూర్వకమైన నివేదిక రాలేదని సీడబ్ల్యూసీ పేర్కొంది. నివేదిక వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన డిజైన్లన్నిటినీ ఆమోదిస్తామని స్పష్టం చేసింది.

ఆంధ్రజ్యోతి కథనం నిజమైంది

ఎన్‌హెచ్‌పీసీ ఇచ్చిన నివేదికలోని అంశాలతో పోలవరం ప్రధాన ఆనకట్ట భద్రతకు ప్రమాదం తప్పదని 'ఆంధ్రజ్యోతి' గతంలోనే కథనం ప్రచురించింది. శుక్రవారం నాటి డీడీఆర్‌సీ సమావేశంలో ఎన్‌హెచ్‌పీసీ నివేదికను తిరస్కరించే అవకాశముందని కూడా తెలిపింది. ఇదే నిజమైంది. ఇక ఎగువ కాఫర్ డ్యాం సహా మిగిలిన పనుల్లోనూ వేగం పెరిగేందుకు వీలు కలిగింది. గేట్ల ఏర్పాటులోనూ ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని గురువారం నాటి డీడీఆర్‌సీ సమావేశం పేర్కొన్న సంగతి తెలిసిందే. అలాగే కొన్ని పనులను ప్రధాన కాంట్రాక్టు సంస్థ ట్రాన్స్‌ట్రాయ్ నుంచి తప్పించి కొత్త కాంట్రాక్టరుకు అప్పగించేందుకు వీలుగా రాష్ట్రప్రభుత్వం పిలిచిన టెండర్లను కూడా కేంద్రం ఆమోదించింది. గత 2-3 నెలలుగా ఏర్పడిన అవరోధాలన్నీ ఇలా ఒక్కటొక్కటిగా తొలగిపోతుండడంతో పనుల వేగంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టిసారించింది.

8 నుంచి జెట్ గ్రౌటింగ్ పనులు

- ప్రారంభించనున్న చంద్రబాబు

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పోలవరం ఎగువ కాఫర్ డ్యాం నిర్మాణంలో భాగంగా జెట్ గ్రౌటింగ్ పనులను ఈ నెల 8న ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. కెల్లర్ సంస్థ ఈ పనులు చేపడుతోంది. ఇంకోవైపు.. స్పిల్ వే, స్పిల్ చానల్ పనులకు పిలిచిన టెండర్లను తెరిచేందుకు కేంద్ర జల వనరుల శాఖ సరేనంది. దీనికి అనుమతి ఇచ్చేందుకు పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) త్వరగా సమావేశమవ్వాలని శుక్రవారం లేఖ రాసింది. ఒకట్రెండు రోజుల్లో భేటీ తేదీ ఖరారవుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

హంద్రీ-నీవా పనుల్లో చలనం

- 17 ఎకరాల భూసేకరణకు లైన్ క్లియర్
- పూర్తి పరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పు

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పనుల్లో చలనం వచ్చింది. భూసేకరణ పనుల్లో ఎదురైన న్యాయపరమైన చిక్కులు వీడిపోవడంతో పనులు వేగం పుంజుకోనున్నాయి. 17 ఎకరాల సేకరణకు సంబంధించి రైతులకు పూర్తి పరిహారం చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో పనుల పూర్తికి మార్గం సుగమమైంది. హంద్రీ-నీవా రెండో దశలో 340వ కిలోమీటరు వద్ద అనంతపురం జిల్లా పుట్టపర్తి వద్ద 16 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ భూమి హక్కుదార్లయిన నలుగురు రైతులు భూ సేకరణను వ్యతిరేకించి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. చిత్తూరు జిల్లా మదనపల్లె 173 కిలోమీటరు వద్ద ఒక ఎకరా భూమిని సేకరించాల్సి ఉంది. ఈ భూమిని సేకరిస్తే.. కుప్పం బ్రాంచి కెనాల్‌కు నీరందుతుంది. ఈ 17 ఎకరాలకూ పూర్తి పరిహారం చెల్లించి.. రైతులకు పునరావాసం కల్పించాలని హైకోర్టు గత నెల 29న ఆదేశించింది. పరిహారం చెల్లింపు మొత్తంలో సగాన్ని కోర్టు రిజిస్ట్రారు వద్ద జమ చేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం తక్షణమే రూ.3.63 కోట్లు విడుదల చేసింది. ఈ తీర్పుతో కరువు ప్రాంతాల్లో శాశ్వతంగా దాహార్తి తీరుతుందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



యంత్రాన్ని సీజ్ చేసినట్లు నోటీసు అంటిస్తున్న దేనా బ్యాంకు అధికారులు

మరో బ్యాంకుకు ట్రాన్స్‌ట్రాయ్ బకాయి

- దేనా బ్యాంకు నుంచి 87 కోట్ల రుణం
- వడ్డీతో కలిపి 120 కోట్లు బాకీ
- హైకోర్టు ఉత్తర్వులతో 3 యంత్రాలు సీజ్

పోలవరం, జనవరి 5: పోలవరం ప్రాజెక్టు ప్రధాన కాంట్రాక్టు సంస్థ అయిన ట్రాన్స్‌ట్రాయ్.. ఇంకో బ్యాంకుకు బకాయిపడింది. కెనరా బ్యాంకు ఇప్పటికే ఆ సంస్థపై దివాలా పిటిషన్ వేయగా.. తాజాగా హైదరాబాద్‌లోని దేనా బ్యాంకు తనకు ఆ సంస్థ రూ.120 కోట్లు బకాయిపడిందని పేర్కొంది. తమ వద్ద ట్రాన్స్‌ట్రాయ్ రూ.89 కోట్లు అప్పుగా తీసుకుందని.. వడ్డీతో కలిపి అది రూ.120 కోట్లకు చేరిందని తెలిపింది. తామిచ్చిన రుణంతో కొనుగోలు చేసిన యంత్రాలను హైకోర్టు ఉత్తర్వుల మేరకు సీజ్ చేశారు. బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ పి.ప్రకాశ్‌రావు, బ్యాంకు అధికారులు తమ న్యాయవాదులతో శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు ప్రాంతానికి చేరుకున్నారు. నిర్మాణ పనుల్లో ఉన్న యంత్రాల్లో తాము ఫైనాన్స్ చేసినవి ఎక్కడున్నాయో ప్రాజెక్టు ప్రాంతం మొత్తం తిరిగారు. స్పిల్‌వే, డయాఫ్రమ్‌వాల్, ఎర్త్‌వర్క్ ప్రాంతాల్లో పనులు చేస్తున్న యంత్రాల వద్దకు వెళ్లి పరిశీలించారు. యంత్రాలు సీజ్ చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న జంగారెడ్డిగూడెం ఆర్డీవో కె.మోహన్‌కుమార్ పోలవరం ఎస్ఐ కె.శ్రీహరిరావుతో అక్కడకు చేరుకున్నారు. బ్యాంకు అధికారులతో చర్చించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు వాహనాలను, యంత్రాలను సీజ్ చేయడానికి వచ్చామని బ్యాంకు అధికారులు తెలిపారు. ఆర్డీవో జిల్లా కలెక్టర్‌కు ఫోన్‌లో సమాచారం అందించారు. ప్రస్తుతం ఈ ప్రాంతం మొత్తం రెవెన్యూ, ఇరిగేషన్ పరిధిలో ఉందని.. ఇక్కడకు రావాలన్నా.. ఏమైనా సీజ్ చేయాలన్నా జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకోవాలని ఆర్డీవో అన్నారు. కోర్టు ఉత్తర్వులపై తమకు గౌరవముందని, అయితే కలెక్టర్‌కు, పోలవరం ప్రాజెక్ట్ ఎస్ఈ రమేశ్‌బాబుకు కనీస సమాచారం అందించకుండా ఇక్కడకు రావడం మంచి పద్ధతి కాదని చెప్పారు. దాంతో బ్యాంకు అధికారులు కూడా తమ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. తర్వాత వారు, వారి న్యాయవాదులు ఆర్డీవోతో చర్చించారు. అనంతరం బ్యాంకు అధికారి ప్రకాశరావు విలేకరులతో మాట్లాడుతూ.. ట్రాన్‌స్ట్రాయ్ 2017 సెప్టెంబరు నాటికి తమకు రూ.120 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు అడ్వొకేట్ కమిషనర్ డి.రాజారత్నంతో కలిసి ఇక్కడకు వచ్చామన్నారు. 64 యంత్రాలకు తమ బ్యాంకు ఫైనాన్స్ చేసిందని చెప్పారు. వాటిలో మూడు యంత్రాలను ప్రస్తుతం సీజ్ చేశామన్నారు. ఈ విషయంపై ఆర్డీవో స్పందించలేదు.

వంటిల్లు



జామజా!

జామకాయ కొరుక్కుని తినడంలో ఎంత మజా ఉంటుందో...దాంతో తయారు చేసిన వంటకాలు కూడా అంతే మజాగా ఉంటాయి. జామతో హాట్, స్వీట్, ఐస్‌క్రీమ్, జ్యూస్... ఇలా ఎన్నో చేయొచ్చు. ఈ సీజన్‌లో విరివిగా దొరికే జామకాయలతో కొన్ని వెరైటీలు మీకోసం...



జామ చీజ్

కావలసినవి: మిగల పండిన జామపళ్లు - ఐదు (రెండు ముక్కలుగా తరగాలి), చక్కెర- రెండు కప్పులు, నెయ్యి, నిమ్మరసం- ఒక్కోటి ఒక్కో టేబుల్‌స్పూను చొప్పున.

తయారీ:

- ప్రెషర్‌కుక్కర్‌లో ఒక కప్పు నీళ్లు, తరిగిపెట్టుకున్న జాంపండు ముక్కలను వేసి ఒక విజిల్ వచ్చేవరకూ స్టవ్ మీద ఉంచాలి.
- ప్రెషర్ వచ్చేశాక కుక్కర్‌లోంచి ముక్కలు తీసి చల్లార్చాలి.
- ఉడికిన జాంపండు ముక్కలను మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. దాన్ని ఫిల్టర్‌లో వడగట్టి గుజ్జును విడిగా పెట్టాలి.
- గుజ్జు ఎంత ఉందో అంతే నిష్పత్తిలో చక్కెర ఉండాలి.
- పెద్ద నాన్‌స్టిక్ పాన్‌లో గుజ్జు, చక్కెర, నిమ్మరసం, నెయ్యి వేసి బాగా కలిపి సన్నని మంటపై ఉంచి అడుగంటకుండా గరిటెతో కలుపుతూ 22 నిమిషాలు ఉడికించాలి.
- మిశ్రమం చిక్కబడిన తర్వాత నెయ్యి రాసిన అల్యూమినియం ట్రేలోకి మార్చి రెండు గంటలు అలాగే ఉంచాలి. తర్వాత ఆ మిశ్రమాన్ని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేయాలి. జామ పండు చీజ్ రెడీ.

తెప్లా

కావలసినవి: గోధుమపిండి- ఒక కప్పు, జామకాయ తురుము- ముప్పావు కప్పు, ధనియాలపొడి- రెండు టీస్పూన్లు, పసుపు, కారం- ఒక్కోటి ఒక్కో టీస్పూను చొప్పున, ఉప్పు-తగినంత, నూనె, కొత్తిమీర తరుగు- ఒక్కోటి ఒక్కో టేబుల్‌స్పూను చొప్పున, నిమ్మరసం- ఒక టీస్పూను, చక్కెర (మెత్తటి పొడిలా చేసి)- రెండు టీస్పూన్లు, అల్లం తరుగు, పచ్చిమిర్చి తరుగు - ఒక్కో టీస్పూను చొప్పున, మెంతి ఆకుల తరుగు - రెండు టేబుల్‌స్పూన్లు, నూనె-తగినంత.

తయారీ:

- లోతైన గిన్నెలో పైన చెప్పిన పదార్థాలన్నింటినీ వేసి మెత్తటి పిండిముద్దలా చేసి పది నిమిషాలు నానబెట్టాలి.
- తరువాత పిండిని పెద్ద ఉండలుగా చేసి పరాటా లేదా చపాతీల్లా వత్తాలి.



- చపాతీల్లా వత్తిన ఒక్కో తెప్లాను వేడి తవా మీద వేయాలి. చుట్టూరా నూనె చల్లి బంగారు రంగు వచ్చే వరకు రెండు వైపులా కాల్చాలి. వేడివేడిగా తింటే టేస్టీగా ఉంటాయి.

ఐస్‌క్రీమ్

కావలసినవి: చిక్కటిపాలు- ఒక కప్పు, మీగడ- రెండుంబావు కప్పులు, పండిన జామపళ్లు-మూడు (మీడియం సైజు), చక్కెర- ముప్పావు కప్పు, వెనీలా ఎసెన్స్-అర టీస్పూను, చక్కెర (జామపళ్ల గుజ్జు కోసం)- రెండు టేబుల్‌స్పూన్లు, టాపింగ్ కోసం... కారం- అర టీస్పూను, ఉప్పు-ముప్పావు టీస్పూను.

తయారీ:

- జామ ఐస్ క్రీమ్ తయారుచేయడానికి ఒకరోజు ముందే ఐస్‌క్రీమ్ కంటైనర్‌ని బాగా చల్లబర్చాలి.
- జామకాయ పైన ఉన్న తొక్క తీసి, గుజ్జులోని గింజల్ని కూడా తీసేయాలి. తరువాత జామపండును చిన్నముక్కలుగా తరగాలి.
- ఈ ముక్కల్ని మిక్సీలో వేసి చక్కెర వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి.
- ఐస్‌క్రీమ్ మేకర్‌లో పాలు, మీగడ, వెనిల్లా ఎసెన్స్, కొద్దిగా ఉప్పు, సిద్ధం చేసుకున్న జామపండు గుజ్జులను అందులో పోయాలి. అది బాగా కలిసిపోయి గడ్డలా తయారయ్యే వరకు మేకర్‌లోనే ఉంచాలి.
- మెత్తగా అయిన ఐస్‌క్రీమును ఫ్రీజర్ కంటైనర్ నుంచి తీసి పది గంటలు ఫ్రిజ్‌లో ఉంచాలి. తినేముందు ఉప్పు, కారం కలిపి ఐస్‌క్రీమ్ మీద కొద్దిగా చల్లుకుని తింటే స్పైసీగా, వెరైటీ రుచితో ఉంటుంది.



ఊరగాయ



కావలసినవి: జామకాయ ముక్కలు- ఒక కప్పు, ఆవాలు, జీలకర్ర,- ఒక్కోటి ఒక్కో టీస్పూను చొప్పున, మెంతులు- అర టీస్పూను, వేరుశెనగ నూనె-తగినంత, ఎండుమిర్చి-మూడు, కరివేపాకు- కొద్దిగా, ఇంగువ-చిటికెడు, చింతపండు గుజ్జు- అర కప్పు, పచ్చిమిర్చి (తరుగు)- మూడు, చక్కెర, పసుపు - ఒక్కో టీస్పూను చొప్పున, ఉప్పు- తగినంత, కారం- ఒక టేబుల్‌స్పూను, నిమ్మకాయ- ఒకటి (ముక్కలు తరిగి).

తయారీ:

- ఆవాలు, జీలకర్ర, మెంతులను రెండు నిమిషాలపాటు కళాయిలో నూనె లేకుండా వేగించాలి. ఇవి చల్లారాక మిక్సీలో గ్రైండ్ చేయాలి.
- ఒక పాన్‌లో వేరుశెనగనూనె పోసి అది వేడెక్కాక ఎండుమిర్చి, కరివేపాకు, జామకాయముక్కలు, ఇంగువ వేసి వేగించాలి. ఆ తర్వాత అందులోనే చింతపండు గుజ్జు, పచ్చిమిర్చి తరుగు, నిమ్మముక్కలు వేసి ఐదు నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత అందులో చక్కెర, పసుపు, ఉప్పు, కారాలు కూడా కలిపి మరికొంతసేపు ఉడికించాలి. చివరిగా మిక్సీ పట్టిన పొడిని వేసి మరికొద్దిసేపు (మూడునిమిషాలు) ఉడికించాలి. అంతే...నోరూరించే జామ ఊరగాయ రెడీ...

చట్నీ

కావలసినవి: జామ కాయలు- పావు కిలో, ఉప్పు-సరిపడా, నిమ్మరసం- ఒక టేబుల్‌స్పూను, పచ్చిమిర్చి ముక్కలు- రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం- ఒక టేబుల్ స్పూను (సన్నగా తరిగి), కారం- ఒక టీస్పూను, సన్నగా తరిగిన కొత్తిమీర-రెండు టేబుల్ స్పూన్లు.

తయారీ:

- జామ కాయ ముక్కలు, నిమ్మరసం, అల్లం, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, కారం, కొత్తిమీర తరుగులని మిక్సీలో గ్రైండ్ చేయాలి. జామ చట్నీ రెడీ.



జామ కూర

కావలసినవి: మిగల పండిన జామపండ్లు (తొక్కతీయకుండా)- ఆరు, క్యాప్సికం - ఒక కప్పు (పెద్ద ముక్కలు), నూనె- రెండు టీస్పూన్లు, ఆవాలు- ఒక టీస్పూను, ఇంగువ-పావు టీస్పూను, పసుపు- అర టీస్పూను, టొమాటో ముక్కలు- ఒక కప్పు (పెద్ద ముక్కలు), ధనియాల పొడి- ఒక టేబుల్‌స్పూను, కారం- రెండు టీస్పూన్లు, ఆమ్‌చూర్ పొడి- ఒకటేబుల్ స్పూను, చక్కెర- రెండు టీస్పూన్లు, ఉప్పు-తగినంత, కూరపై చల్లడానికి- కొత్తిమీర తరుగు- రెండు టేబుల్‌స్పూన్లు.

తయారీ:



- జామపండ్లను పెద్ద ముక్కలుగా తరగాలి.
- జామపళ్ల మధ్యలో ఉండే గుజ్జు తీసి ఆ ముక్కలతో పాటు అరకప్పు నీళ్లు మిక్సీలో పోసి మెత్తటి పేస్టు చేయాలి. ఆ పేస్టును వడగట్టి గుజ్జును విడిగా తీయాలి.
- నాన్‌స్టిక్ పాన్‌లో నూనె వేసి చిన్నమంటపై ఆవాలను వేగించాలి.
- అందులోనే ఇంగువ, పసుపు, జామపండు ముక్కలు, క్యాప్సికం ముక్కలు వేసి మూడు నిమిషాలు వేగించాలి.
- తర్వాత రెడీగా పెట్టుకున్న జామపండు గుజ్జు పేస్టు, టొమాటో ముక్కలు, ధనియాలపొడి, కారం, ఆమ్‌చూర్, చక్కెర, ఉప్పు, అరకప్పు నీళ్లు అందులో వేసి సన్నని మంటపై నాలుగు నిమిషాలు ఉడికించాలి. కూర అడుగంటకుండా మధ్య మధ్యలో కలపాలి.
- కూర చిక్కబడిన తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. ఆలు,మేతి లేదా పచ్చి బటానీ- కేరట్‌లతో చేసిన పరాటాలతో తింటే రుచిగా ఉంటుంది.

గుడ్‌ఫుడ్

శెనగలు శ్రేయస్కరం!

శెనగలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మొలకల రూపంలో తీసుకున్నా, ఉడికించి తీసుకున్నా మంచిదే. అందుకే వీటిని రోజూ ఏదో ఒక రూపంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది అంటున్నారు పోషకాహార నిపుణులు.



- వందగ్రాముల శెనగల్లో పిండి పదార్థం, కొవ్వు, మాంసకృత్తులు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, పీచు సమృద్ధిగా లభిస్తాయి. వీటిలోని మాంగనీస్, మెగ్నీషియం శరీరానికి కావాల్సిన శక్తిని అందించడంలో సహాయపడతాయి. రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. చిన్నారులకు ప్రతిరోజూ వీటితో చేసిన స్నాక్స్‌గా ఇవ్వడం మంచిది.
- మధుమేహం ఉన్న వారికి శెనగలు శ్రేయస్కరం. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయుల్ని అదుపు చేస్తాయి. వీటిల్లోని పీచు పదార్థం.. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. మలబద్ధకం, అజీర్తి వంటివి బాధించవు. సాధారణంగా మహిళలు ఎదుర్కొనే సమస్యల్లో రక్తహీనత ఒకటి, శెనగల్లో ఇనుము శాతం ఎక్కువగా ఉంటుంది. రోజూ వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి సరిపడా ఇనుము అందుతుంది. ఎర్రరక్త కణాలు వృద్ధి చెందుతాయి. రక్తహీనత దూరమవుతుంది. రక్తపోటుతో బాధపడే వారికి కూడా వీటివల్ల మేలు జరుగుతుంది. వీటితో కూర, పులుసు వంటివి చేసుకుని రుచిగా తినొచ్చు.
- శెనగల్ని నిత్యం తీసుకుంటే గుండెకు రక్తం సరఫరా మెరుగ్గా జరుగుతుంది. వీటిలో ఉండే పోషకాలు గుండెకు బలాన్ని ఇస్తాయి. వయసు పెరుగుతున్న కొద్దీ శెనగల్ని ఏదో ఒక రూపంలో తీసుకుంటే మంచిది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇవి సరైన ఆహారమే. వీటికి కొవ్వును కరిగించే శక్తి ఉంది. శెనగల్లో ఉండే ఫొలేట్లు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి.
- ఫిలిప్పీన్స్‌లో శెనగలను సిరప్‌లో నిల్వ చేసి, స్వీట్‌గా తింటారు. డిసర్ట్‌లో కూడా వాడతారు.

కిచెన్‌వేర్

ఎగ్ వైట్ సెపరేటర్



చాలా ఇళ్లల్లో గుడ్డు వాడకం కామన్. కొందరు పచ్చసొన మాత్రమే ఇష్టపడతారు. ఇంకొందరు గుడ్డులోని తెల్లసొనను మాత్రమే వాడతారు. ఇలాంటి సమయాల్లో ఇక్కడ కనిపిస్తున్న 'ఎగ్ వైట్ సెపరేటర్' బెటర్. దీంతో క్షణాల్లో తెల్లసొన, పచ్చసొనలను విడదీయొచ్చు. ఫ్యాట్ ఫ్రీ వంటకాలకు కూడా ఎంతో ఉపయోగకరం. అన్ని సైజు మగ్గులు లేదా బౌల్స్‌కూ ఈ ఎగ్ వైట్ సెపరేటర్ క్లిప్ చక్కగా అమరుతుంది. ఇది ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్ మెటీరియల్‌తో చేసింది. పైగా డిష్‌వాషర్ ఫ్రెండ్లీ. ఆన్‌లైన్లో దీని ధర 189 రూపాయలు.

ప్రముఖుల మాట

కేవలం డబ్బుంటే సరిపోదు. మంచి వ్యక్తిత్వం ఉంటేనే సమాజం గౌరవిస్తుంది.

- మోక్షగుండం విశ్వేశ్వరయ్య


భళి..భళిరా పులి



భారత జాతీయ జంతువు పెద్దపులి (రాయల్ బెంగాల్ టైగర్). 1973 ఏప్రిల్‌లో దీన్ని జాతీయ జంతువుగా గుర్తించారు. అంతకు ముందు 'నేషనల్ యానిమల్'గా సింహం ఉండేది. దేశంలో కనుమరుగు అవుతున్న పులులను పరిరక్షించేందుకు ప్రభుత్వం 1973లో 'ప్రాజెక్ట్ టైగర్' పథకాన్ని ప్రారంభించింది. వాయువ్య భారతదేశంలో తప్ప మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ ఇది కనిపిస్తుంది. నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లలో కూడా పెద్దపులులను చూడొచ్చు.

భారతీయ గూఢచారి

చదవండి



హాలీవుడ్ సినిమాలు చూస్తారా? అయితే మీకు షెర్లాక్ హోమ్స్ గురించి తెలిసే ఉండాలి. ఎన్నో అంతుచిక్కని రహస్యాలను, వాటి వెనక కారణాలను ఛేదించే డిటెక్టివ్‌గా అందరికీ పరిచయమైన వ్యక్తి. వెండితెర మీద మెరిసిన ఈ షెర్లాక్ హోమ్స్ పాత్ర సృష్టికర్త పేరు సర్ ఆర్థర్ కానన్ డోయల్. అడుగడుగునా ఉత్కంఠ రేకెత్తించేలా ఉండే ఈ కథలు థ్రిల్లర్ జానర్‌కి చిరునామాగా మారిపోయాయి. బెంగాలీ దర్శకుడు సత్యజిత్ రే కూడా ఈ షెర్లాక్‌హోమ్స్ క్యారెక్టర్ అంటే మహా ఇష్టం. ఇంతకీ ఈయన ఎవరనుకుంటున్నారా? భారతీయ సినిమా రంగం గర్వించదగ్గ దర్శకుడు సత్యజిత్ రే. తనదైన రచనలతో సాహితీరంగంలో కూడా ముద్ర వేశారు. చిన్నతనంలో తాను చదివిన 'షెర్లాక్ హోమ్స్' పుస్తకాలతో ఆయన ఓ డిటెక్టివ్ పాత్రను సృష్టించారు. దాని పేరు 'ఫెలూదా'. అసలు పేరు ప్రదోష్ చంద్ర మిత్ర. ఈ క్యారెక్టర్‌ను ఇండియన్ షెర్లాక్‌హోమ్స్ అనొచ్చు. ఈ క్యారెక్టర్ ఆధారంగా పలు కథలు రాశారాయన. వాటి సంకలనమే 'కంప్లీట్ ఎడ్వెంచర్స్ ఆఫ్ ఫెలూదా (వాల్యూమ్-1)', 'కంప్లీట్ ఎడ్వెంచర్స్ ఆఫ్ ఫెలూదా (వాల్యూమ్-2)'. మిస్టరీ, థ్రిల్లర్లను ఆస్వాదించాలంటే ఈ పుస్తకాలను చదివితీరాల్సిందే!

తేట తెలుగు

తనయుడు	=	కొడుకు, పుత్రుడు
అనలము	=	అగ్ని, జ్వలనము
తరువు	=	వృక్షము, చెట్టు
అంకురార్పణ	=	ఆరంభము, ప్రారంభము
జలధి	=	కడలి, సాగరము

బెలూన్ ఫౌంటెన్!

కిడ్ సైంటిస్ట్!



అవసరమైన వస్తువులు
- చిన్న వాటర్ బాటిల్
- వెనిగర్ - 1/2 కప్పు
- చిన్న బెలూన్
- బేకింగ్ సోడా
- గరాటు

ప్రయోగం చేసే విధానం
- వెనిగర్‌ను జాగ్రత్తగా బాటిల్‌లో పోయండి.
- బెలూన్ మూతిని వదులుగా చేసి అందులో గరాటును ఉంచి బేకింగ్‌సోడాను పోయండి.
- బేకింగ్ సోడా బయటకు రాకుండా బెలూన్ మూతిని, బాటిల్ మూతికి తొడగండి.
- ఇప్పుడు బెలూన్ మూతిని వదిలితే బేకింగ్ సోడా సీసాలోని వెనిగర్‌లో పడుతుంది.
- బేకింగ్ సోడా, వెనిగర్‌ల రసాయనిక చర్య వల్ల జివ్వుమని ఫౌంటెన్‌లా పైకి ఎగజిమ్ముతుంది. దీంతో సీసాపైన బిగించిన బెలూన్ కూడా ఉబ్బి ఆశ్చర్యపరుస్తుంది.

పొదుపు ఎందుకంటే..

నీతి కథ

సుబ్బయ్యశెట్టి ఆస్తిపరుడు. పిసినిగొట్టుకాడు కాని, పొదుపరి. ఒక రోజు అతని వద్దకు సూరయ్య అనే రైతు వచ్చి, పెద్ద పండుగ వస్తున్నదనీ, పాతిక రూపాయలు చేబదులు ఇవ్వమనీ అడిగాడు. సుబ్బయ్య ఇచ్చాడు.
ఆ సాయంకాలమే సుబ్బయ్య పండగకు తన భార్యకు చీరె కొందామని బట్టల దుకాణానికి వెళ్లాడు. అక్కడ సూరయ్య పాతిక రూపాయల వెల గల చీరె ఒకటి కొంటున్నాడు. సుబ్బయ్య దుకాణం వాణ్ణి పది, పన్నెండు రూపాయల ధరలో చీరెలు చూపమన్నాడు.



సూర్యయ్య అది చూసి,'ఏమండీ, శెట్టిగారూ? డబ్బు గలవారు మీరు కూడా అంత చౌకలో చీరె కొంటున్నారేమిటి? రెట్టింపు ధర పెడితే ఎంతో మంచి చీరెలున్నాయి గదా?" అని కాస్త హేళనగా అన్నాడు.
పొదుపు అవసరం, సూరయ్య. లేకపోతే ఎవరన్నా వచ్చి ఓ పాతిక రూపాయలు చేబదులు అడిగితే ఎక్కణ్ణుంచి తేగలను?" అన్నాడు సుబ్బయ్య.

- వసుంధర

కాగితంతో నక్క

పేపర్ కళ



- స్టెప్ 1 — చతురస్రాకారంలో ఉన్న కాగితాన్ని సగానికి మడవండి
- స్టెప్ 2 — కాగితాన్ని పై చిత్రంలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి
- స్టెప్ 3 — కాగితాన్ని వేరే వైపునకు తిప్పండి
- స్టెప్ 4 — మళ్లీ కాగితాన్ని సగానికి మడవండి
- స్టెప్ 5 — ఎడమవైపు ఉన్న కాగితాన్ని పై చిత్రంలో ఉన్న విధంగా ఫోల్డ్ చేయండి
- స్టెప్ 6 — అప్పుడు ఎడమవైపు రెండు మడతలు ఏర్పడతాయి. పై భాగాన్ని నక్కతల ఆకారంలోకి రావడానికి కిందకు ఫోల్డ్ చేసి, కళ్లు గీయండి.

చైనా కొత్త సంవత్సరం.. ప్రత్యేకతల సమాహారం!



ప్రపంచమంతా ఆంగ్ల సంవత్సరాదిని తమ సొంత కొత్త సంవత్సరంగా జరుపుకుంటున్నా చైనా మాత్రం దీనికి భిన్నం. తన మూలాలను మరచిపోకుండా సంప్రదాయాన్ని అనుసరించి తమ కొత్త ఏడాదిని చైనీయులు ఘనంగా జరుపుకుంటారు. సంబరాలు అంబరాన్నంటం అంటే ఏంటో కళ్లకు కట్టి నట్టు చూపుతారు.

చైనా ప్రజలు చాంద్రమానాన్ని అనుసరించి కొత్త సంవత్సరాన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16న చైనీయులు నూతన సంవత్సరం వస్తుంది. సాధారణంగా ఇది ఏటా జనవరి 21 నుంచి ఫిబ్రవరి 20 మధ్యలో వస్తుంది.

ఏడాదికో చిహ్నం...

చైనీయుల నూతన సంవత్సరానికి అనేక ప్రత్యేకతలున్నాయి. ప్రతి సంవత్సరానికి గుర్తుగా ఒక జంతువు ఉంటుంది. 12 ఏళ్ల రాశిచక్రం ఉంటుంది.
కుందేలు, ఎద్దు, పులి, ఎలుక, డ్రాగన్, పాము, గుర్రం, గొర్రె, కోడిపుంజు, కుక్క, పందిలాంటి 12 జంతువులు పన్నెండు సంవత్సరాలకు చిహ్నాలుగా ఉంటాయి. చైనీయులు ఏడాదంతా డ్రాగన్‌లను కొలుస్తారు. దాంతో పాటు ఆ ఏడాది గుర్తుగా ఇలా ప్రతి కొత్త సంవత్సరం నాడు ఒక్కో జంతువును కొలుస్తారు. తరువాత మళ్లీ తిరిగి ఈ రాశి ఈ చక్రం ప్రారంభమవుతుంది. గడచిన ఏడాది కోడిపుంజు. ఈ ఏడాది జంతువు కుక్క.


కొత్త సంవత్సరంతో కోలాహలం!

కొత్త సంవత్సరం వేడుకలను అక్కడి ప్రజలు చాలా ఉల్లాసంగా జరుపుకుంటారు. కొత్త సంవత్సరం చిహ్నంగా భావించే జంతువుల బొమ్మలను ఏర్పాటు చేస్తారు. ఆ ఏడాది గుర్తుగా ఉన్న జంతువులతో పలు రకాల ఆటల పోటీలు నిర్వహిస్తారు. గెలిచిన వాటికి బహుమతులను ఇస్తారు. రంగురంగుల విద్యుద్దీపాలతో ఇళ్లు, దేవాలయాలు, వీధులను అలంకరిస్తారు. డ్రాగన్ బొమ్మలను వీధుల్లో ఊరేగిస్తారు. కళాకారులు వాటి ముందు సంప్రదాయ నృత్యాలు చేస్తారు. పెద్దఎత్తున బాణాసంచా కాలుస్తారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్‌లో కళ్లు మిరుమిట్లు కొలిపే బాణాసంచా ప్రదర్శనను ఏర్పాటు చేస్తారు. ఫైర్ డ్రాగన్ డాన్స్‌లో యువకులు ఉత్సాహంగా పాల్గొంటారు. తావోయిజాన్ని అనుసరించే పూజారులు



దేవాలయాల్లో పూజలు చేస్తారు. యువతులు సంప్రదాయ దుస్తులను ధరించి నృత్యాలు చేస్తారు. ఈ ఏడాది చైనా కొత్త సంవత్సరాన్ని ప్రపంచం అంతటా ఘనంగా జరుపుకోవటానికి సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా లండన్‌లో భారీ ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు.

చుక్కలు కలిపేయండి!



తేడాలు గుర్తించండి



మేడిపండుతో లాభాలెన్నో..

మీకు మీరే డాక్టర్



- మేడి పండ్లను నీడన ఎండించి చేసిన చూర్ణానికి సమానంగా చక్కెర కలిపి, 10 గ్రాముల చొప్పున ప్రతి రోజూ సేవిస్తూ ఉంటే, రక్తదోషాలు తొలగిపోతాయి. రక్తశుద్ధి, రక్త వృద్ధి కలిగి చర్మం కాంతివంతమవుతుంది.
- మేడిపండ్ల చూర్ణాన్ని ప్రతి రాత్రి పడుకునే ముందు రెండు స్పూనులు సేవిస్తే మలబద్ధత తొలగిపోతుంది. లేదా తరుచూ మేడిపండ్లను తింటూ ఉన్నా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు.
- 60 గ్రాముల మేడి బెరడును నలగగొట్టి, 2 గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. ఆ తర్వాత వడబోసి అందులో ఒక స్పూను తేనె కలిపి ప్రతిరోజూ పరగడుపున సేవిస్తూ ఉంటే మధుమేహం అదుపులో ఉంటుంది
- 60 మి. లీ మేడి పండ్ల రసంలో అరస్పూను కరక్కాయ పొడి కలిపి ప్రతి రోజూ రెండు పూటలా సేవిస్తూ ఉంటే నడుము నొప్పి తగ్గుతుంది.
- మేడిచెట్టు బెరడు చూర్ణానికి సమంగా పటిక బెల్లం కలిపి, తులం మోతాదులో రోజుకు రెండు పూటలా సేవిస్తూ ఉంటే, తెల్లబట్ట సమస్య పోవడంతో పాటు పలురకాల గర్భాశయ వ్యాధులు నయమవుతాయి.
- 50 - 60 మి. లీ మేడిపండ్ల రసంలో కొద్దిగా తేనె చేర్చి సేవిస్తూ, పాల అన్నం మాత్రమే తింటూ ఉంటే అధిక రక్తస్రావ సమస్య తొలగిపోతుంది.
- 10 గ్రాముల మేడి పండ్ల రసాన్ని గానీ, 60 మి. లీ బెరడు కషాయాన్ని గానీ, 40 రోజుల పాటు క్రమం తప్పకుండా సేవిస్తే, అతి మూత్ర వ్యాధితో పాటు, మూత్రంలో రక్తం పడటం కూడా తగ్గుతుంది.
- మేడి చెట్టు జిగురుకు నాలుగు రెట్లు చక్కెర కలిపి 5 గ్రాముల మోతాదులో రెండు పూటలా సేవిస్తూ ఉంటే అధిక వేడి తగ్గుతుంది.
- 250 మి. లీ చెక్క కషాయంలో 3 గ్రాముల పొంగించిన పటిక చూర్ణం కలిపి రోజుకు మూడు పూటలా పుక్కిలిస్తూ ఉంటే నోటి అల్సర్లు మానిపోతాయి.

జోక్ కార్నర్

టీచర్: ఒక గంపలో పది మామిడిపళ్లున్నాయి. వాటిలో మూడు తీస్తే ఇంకెన్ని ఉంటాయి?
స్టూడెంట్: 10 ఉంటాయి టీచర్
టీచర్: అదెలా...
స్టూడెంట్: మూడు తీసినా కూడా అవి మామిడిపళ్లుగానే ఉంటాయి గానీ అరటిపళ్లు కావు కదా మేడమ్..
ఇప్పుడా స్టూడెంట్ లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తున్నాడు.




కొడుకు : అమ్మా! నీ అనుమతి లేకుండా నా స్నేహితులతో బయటకు వెళ్లి ఎంజాయ్ చేయాలంటే ఎంత వయసు రావాలి?
తల్లి : బుజ్జి కన్నా! ఇంకా మీ నాన్నకే అంత వయసు రాలేదు.

డైలీ సుడోకు - 70

					2		9	8
9		4	1		6		2	
6							7	
5			2					
4				3				9
					1			7
	9							2
	5		4		8	3		6
3	4		6					

ఎలా పూరించాలి?
ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.
నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.
ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 69 సమాధానం



ముత్యాల ముగ్గు



గిఫ్ట్ హ్యాంపర్ విజేత
కె. విజయలక్ష్మి
జి. కొత్తపల్లి
అనంతపురం

27 చుక్కలు
9 వరసలు
9 వచ్చే వరకు
సరిచుక్క

ప్రతిరోజూ విజేతలకు **టాటా-జెమినీ టీ** వారి నుంచి గిఫ్ట్ హ్యాంపర్ అందుతుంది.

మా చిరునామా: నవ్య, ముత్యాలముగ్గు, ఆంధ్రజ్యోతి కార్యాలయం,
రోడ్ నెంబర్ 70, హుడా హైట్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033.
navya@andhrajyothy.com




25 చుక్కలు
1 వచ్చేవరకు
ఎ. లావణ్య
చంద్రాపూర్
మహారాష్ట్ర



17 చుక్కలు
సరిచుక్క
1 వచ్చే వరకు
డి. శ్వేత
హైదరాబాద్



27 చుక్కలు
13 వరుసలు, 13 వచ్చే వరకు
యం. సోని
గాంధీనగర్,
శ్రీకాకుళం టౌన్



21 చుక్కలు,
3 వరుసలు
3 వచ్చేవరకు
సరిచుక్క
వై. కల్యాణి
సూళ్లూరు పేట,
నెల్లూరు.

అక్కినేని ఫౌండేషన్ వేరు... ఏఎఫ్ఏ వేరు!

తోటకూర ప్రసాద్



"అక్కినేని నాగేశ్వరరావుగారు చాలా రోజుల క్రితం ఇండియాలో 'అక్కినేని ఫౌండేషన్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. అది కుటుంబానికి చెందింది. అక్కినేని మరణానంతరం ఆయన ఎన్నారై అభిమానులు అమెరికాలో 'అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' (ఏఎఫ్ఏ) స్థాపించారు. రెండింటికీ సంబంధం లేదు" అని ఏఎఫ్ఏ వ్యవస్థాపకులు డా.ప్రసాద్ తోటకూర ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గుర్తింపు రద్దు చేసిన స్వచ్ఛంద సంస్థల్లో ఏఎఫ్ఏ కూడా ఉందని పేర్కొంటూ కొన్ని ప్రసార మాధ్యమాల్లో సంస్థ లోగోను ఇవ్వడంతో ఆయన వివరణ ఇచ్చారు. అమెరికాలో తాము నెలకొల్పిన ఏఎఫ్ఏకు భారత ప్రభుత్వ నిబంధనలు వర్తించవని కూడా ప్రసాద్ తోటకూర తెలిపారు. మరిన్ని వివరాలకు "www.akkinenifoundationofamerica.org ' ను సందర్శించవచ్చు.

మాస్ సెల్ఫీతో షురూ!



'మాస్' అంటే మీనింగ్ ఏంటి? ఎక్కువ మంది ఓ చోట గుంపుగా చేరడం! మరి, సినిమా లాంగ్వేజ్‌లో 'మాస్' అంటే?బి, సి సెంటర్ ప్రేక్షకులు. ఓ రకంగా నేల టికెట్ బ్యాచ్ అనుకోండి! ఇప్పుడీ సెల్ఫీలో గుంపుగా ఉన్నారు చూశారూ... వాళ్లంతా 'నేల టికెట్'కి నిఖార్సైన నిర్వచనం ఇచ్చే పనిలో పడ్డారని టాక్. రవితేజ హీరోగా కల్యాణ్‌కృష్ణ దర్శకత్వంలో ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామ్ తుళ్ళూరి ఓ సినిమా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. శుక్రవారం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో మొదలైంది. ఈ సందర్భంగా రవితేజ "ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణంలో దర్శకుడు కల్యాణ్‌కృష్ణతో చేస్తున్న సినిమా ఫస్ట్‌డే షూటింగులో..." అంటూ ఈ సెల్ఫీ ట్వీట్ చేశారు. అన్నట్టు... ఈ చిత్రానికి 'నేల టికెట్' టైటిల్ పరిశీలనలో ఉందట! మాళవికా శర్మ కథానాయికగా, ప్రవీణ్, ప్రియదర్శి తదితరులు ముఖ్యతారలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ముకేశ్.

దేనికీ పోటీ కాదు!



"ప్రతి ఏడాది సంక్రాంతికి మూడు నాలుగు చిత్రాలు విడుదలవుతున్నాయి. అన్నీ హిట్టవుతున్నాయి. గతేడాది కూడా పండక్కి విడుదలైన పెద్ద చిత్రాలతో పాటు ఓ చిన్న చిత్రమూ మంచి హిట్టయ్యింది. అందువల్ల, మా చిత్రం దేనికీ పోటీ అనుకోవడం లేదు" అన్నారు రాజ్ తరుణ్. ఆయన హీరోగా శ్రీరంజని దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన చిత్రం 'రంగులరాట్నం'. సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భగా రాజ్ తరుణ్ మాట్లాడుతూ "అన్నపూర్ణ సంస్థలో 'ఉయ్యాల జంపాలా' తర్వాత చేసిన చిత్రమిది. చాలా సంతోషంగా ఉంది. అందరూ కొత్తవాళ్లు అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రాన్ని నిర్మించారు. సెల్వ రాఘవన్ శిష్యురాలు శ్రీరంజని అమ్మాయి అయినా అబ్బాయిల మనస్తత్వాలను అర్థం చేసుకుని కథ రాశారు. తల్లి సెంటిమెంట్ నేపథ్యంలో నడిచే ప్రేమకథా చిత్రమిది. నేను మిడిల్ క్లాస్ అబ్బాయి పాత్రలో నటించా. ఇప్పటివరకూ నేను చేసిన పాత్రలతో పోలిస్తే విభిన్నమైన పాత్ర. ప్రేమికుల మధ్య వచ్చే సీన్లు కొత్తగా ఉంటాయి. సితారగారు తల్లిగా, చిత్ర శుక్లా ప్రేయసిగా, ప్రియదర్శి స్నేహితుడిగా నటించారు. కుటుంబంతో కలసి హాయిగా నవ్వుకుంటూ చూసేలా ఉంటుంది" అన్నారు.

- రాజ్‌తరుణ్

అలా ఎలా...? చంపేస్తుంది!



సమంత

ఎలా ఉంటుంది? ఎవరినైనా కత్తితో గొంతు కోసి చంపబోయే ముందు ఓ వ్యక్తి మానసిక స్థితి! లేదా అటువంటి సన్నివేశాల్లో నటించాల్సి వచ్చినప్పుడు నటీనటులు ఎలా ఫీలవుతారు? ఈసారి సమంత మనకు కనిపించినప్పుడు ఓ మాట అడగాల్సిందే. ఎందుకంటే... తమిళ 'సూపర్ డీలక్స్'లో ఇటువంటి పాత్ర చేస్తున్నారామె. 'పిజ్జా' ఫేమ్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సమంత పాత్రను పరిచయం చేస్తూ బుధవారం ఓ టీజర్‌ను విడుదల చేశారు. అందులో సమంత చంపబోతుంటే పక్కన ఎవరో వ్యక్తి గమనిస్తున్నట్టుంది. అతనెవరో మరి? టీజర్ చూస్తుంటే... సమంత ఇప్పటివరకూ నటించిన పాత్రలకు పూర్తి భిన్నమైన పాత్రను 'సూపర్ డీలక్స్'లో చేసినట్టు అర్థమవుతోంది. ఈ చిత్రం కాకుండా తెలుగులో 'రంగస్థలం', తమిళంలో 'ఇరుంబు తిరై', శివ కార్తికేయన్‌కి జోడీగా ఓ చిత్రం, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రూపొందుతోన్న 'మహానటి'లో సమంత నటిస్తున్నారు.

అనుష్కలాగా...



రషీకాదత్

మిస్ రాజస్థాన్ కాంపిటీషన్‌లో రన్నరప్‌గా నిలిచిన కన్నడభామ రషీకాదత్ 'నీవేనా నను పిలిచినది' చిత్రంతో తెలుగు తెరకు పరిచయంకానుంది. రొమాంటిక్ హారర్ కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రమిది. శనివారం పుట్టినరోజు జరుపుకుంటున్న ఆమె మాట్లాడుతూ "ముంబై థియేటర్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నా. 'ట్విస్ట్ వాలా లవ్' హిందీ సీరియల్‌లో మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు సినిమాతో కెరీర్ మలుచుకోవాలనీ, నటిగా మంచి గుర్తింపు తెచ్చుకోవాలనీ నా ఆశ. క్యారెక్టర్ డిమాండ్ చేస్తే గ్లామర్ పాత్రలూ చేస్తా. అనుష్కశెట్టి అంటే నాకు చాలా ఇష్టం. ఆమెలాగా మంచి నటి అన్న ఇమేజ్ తెచ్చుకోవాలనుకుంటున్నా. తెలుగులో ఓ సినిమా కోసం చర్చలు జరుగుతున్నాయి" అని అన్నారు.


సి.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ (ప్రై.) లిమిటెడ్
జనవరి
12
విడుదల
సంక్రాంతి కి
సందడి
జై సింహా
సి. కళ్యాణ్ కె.యస్. రవికుమార్
సి. వెంకటేశ్వరరావు - పత్స నాగరాజా చిరంతన్ భట్
యం.రత్నం సి.రాంప్రసాద్ రామ్-లక్ష్మణ్ ప్రవీణ్ ఆంథోని అన్‌బరివు వెంకట్ నారాయణరెడ్డి వంశీ శేఖర్
TO CHECK SHOW TIMINGS & BOOK MOVIE TICKETS, SCAN THIS QR CODE IN YOUR Paytm APP
USE CODE: SIMHA & GET UPTO Rs 100* CASHBACK
*T&C Apply. Min. 2 tickets. 50% Cashback. New users only.
ADITYA MUSIC
U/A

ఎయిర్ ఇండియాపై టాటా, సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఆసక్తి

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ విమాన సంస్థ ఎయిర్ ఇండియాలో వాటా కొనుగోలుకు టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ ఆసక్తిగా ఉన్నాయని విస్తారా సిఇఒ లెస్లీ థంగ్ తెలిపారు. విక్రయానికి పెట్టే ఎయిర్ ఇండియా ఆస్తులు తమ వ్యాపారానికి పనికి వస్తాయా అని పరిశీలించుకోనున్నట్లు చెప్పారు. అయితే, ఇరువురు కలిసే బిడ్డింగ్‌లో పాల్గొంటాయా..? అన్న విషయంలో మాత్రం స్పష్టత నివ్వలేదు. ప్రస్తుతానికైతే విమానాల సామర్థ్యాన్ని పెంచుకోవడంతో పాటు అంతర్జాతీయ మార్గాల్లో సేవల ప్రారంభంపైనే విస్తారా దృష్టి సారించనుందని థంగ్ అన్నారు.

విశ్వాస కల్పనే కీలకం



జిడిపి-2

జిడిపికి సానుకూలతలను నిన్నటి వ్యాసంలో చర్చించాం..ఇప్పుడు ప్రతికూలతలు, సవాళ్లు ఏవో చూద్దాం.

ప్రజల్లో వస్తుసేవలకు డిమాండు ఆశించినంతగా పెరగకపోవడం ఆర్థిక రంగానికి పెద్ద ప్రతికూలత. కీలక రంగాల వృద్ధికి ఎగుమతి రంగమే ఆలంబనగా నిలిచింది తప్పితే దేశీయ డిమాండు కాదన్నది వాస్తవం. పారిశ్రామిక రంగంలో వాస్తవిక సామర్థ్యాల వినియోగం తగ్గింది. కొత్త పెట్టుబడులు కూడా రావడంలేదు. పాత తేదీ నుంచి పన్ను డిమాండ్లు, డీమానిటైజేషన్, బ్యాంకులు తగినంతగా రుణాలందించకపోవడం, ఎన్‌పిఎల వ్యవహారం అనంతరం తనిఖీల రాజ్యం పెరగడం, సామర్థ్యాల వినియోగం తక్కువగా ఉండడం...ఇవన్నీ కొత్త పెట్టుబడులపై పారిశ్రామికవేత్తలు నిరాసక్తంగా ఉండడానికి కారణాలు. విస్తరణ కార్యకలాపాలపై పెట్టుబడులు జిడిపిలో వాటాపరంగా క్యూ1లో 32.2 శాతం ఉండగా క్యూ2లో 28.9 శాతానికి తగ్గాయి.

పెట్టుబడుల రేఖలో ఊర్ధ్వముఖ కదలిక వస్తే తప్ప ఆర్థిక రంగంలో పురోగమనం, ఉద్యోగ కల్పన కష్టం అవుతుంది. బ్యాంకు ఎన్‌పిఎలు గత మార్చి నాటికి 10 శాతం ఉండగా వచ్చే మార్చికి 11 శాతం వరకు పెరుగుతాయని ఆర్‌బిఐ అంచనా వేస్తోంది. ఈ కారణంగా రిస్క్‌కు దూరంగా ఉండాలనే ఉద్దేశంతో బ్యాంకులు రుణ వితరణకు ముందుకు రావడం లేదు. మరోపక్క బ్యాంకుల్లో కాసా (కరెంట్, ఎస్‌బి) డిపాజిట్లు గణనీయంగా తగ్గి వాటి లాభదాయకత ప్రభావితం అయింది. ప్రభుత్వం ఎఫ్‌ఆర్‌డిఐ బిల్లు ప్రవేశపెడితే తమ డిపాజిట్లు గల్లంతైపోతాయన్న భయాందోళనలు నెలకొనడం, ప్రభుత్వ రంగ బ్యాంకులు బలహీనం అన్న అభిప్రాయం ఏర్పడడం వల్ల ప్రజలు బ్యాంకులకు దూరంగా ఉంటున్నారు. డీమానిటైజేషన్ అనంతరం డిజిటల్ మోసాలు గణనీయంగా పెరగడం కూడా ఆందోళన రేకెత్తిస్తోంది.

జిఎస్‌టి ఇక్కట్లు

జిఎస్‌టి ప్రవేశపెట్టి ఆరు మాసాలు పూర్తయినా ఇంకా చాలా అంశాలు సద్దుబాటు కాలేదు. వసూళ్లు మొదటి మూడు నెలలు ప్రోత్సాహకరంగానే ఉన్నా వివిధ వస్తుసేవలపై రేట్ల తగ్గింపు వల్ల అక్టోబరు నుంచి తగ్గుముఖం పట్టాయి. పన్నుల మీద పన్నుల విధింపు తగ్గుతుంది గనుక జిఎస్‌టితో వసూళ్ల జోరు పెరుగుతుందని ప్రభుత్వం పెట్టుకున్న ఆశలు ఇంకా నెరవేరలేదు. ప్రభుత్వం అంచనా వేసిన రాబడి కన్నా నవంబరు చివరి నాటికి పన్ను వసూళ్లు 32 వేల కోట్ల రూపాయల మేరకు తగ్గాయి. ఈ ప్రభావం నేరుగా విత్త లోటుపై పడింది. నవంబరు చివరి నాటికే విత్త లోటు లక్ష్యాన్ని దాటిపోయి జిడిపిలో 112 శాతానికి చేరింది. పరిస్థితి చూస్తుంటే ఈ ఏడాది 3.2 శాతం విత్త లోటు లక్ష్యాన్ని చేరడం కష్టంగానే కనిపిస్తోంది. డిసెంబరు నుంచి మార్చి మధ్య కాలంలో అదనంగా 42 వేల కోట్ల రూపాయల మేరకు జిఎస్‌టి వసూళ్లు పెంచితే తప్ప విత్త లోటును నిర్దేశిత స్థాయికి కట్టడి చేయడం సాధ్యం కాదు. విత్త లోటును కట్టడి చేయడానికి ప్రభుత్వం వ్యయ నియంత్రణకు దిగితే ఆర్థిక వృద్ధికి అవరోధం ఏర్పడుతుంది. జిఎస్‌టి ఫైలింగ్‌లో ఇబ్బందులు కూడా ఇంకా పరిష్కారం కాలేదు.

అప్పుల ఊబిలో రాష్ట్రాలు

రాష్ట్రాల ఉమ్మడి రుణ భారం తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం గత మార్చి నుంచి ఇప్పటికి రాష్ట్రాలు 3.25 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశాయి. జిడిపిలో కేంద్ర రాష్ట్రాల ఉమ్మడి రుణ భారం 69.5 శాతానికి చేరింది. జిడిపి గణనీయంగా పెరిగితే తప్ప ఇంత పెద్ద రుణ భారం నుంచి బయటపడడం సాధ్యం కాదు.

కార్మిక శక్తి నిర్వీర్యం

తయారీ రంగానికి మూలస్తంభంగా పరిగణించే కార్మిక శక్తి నిర్వీర్య అయిపోయిందని తాజా గణాంకాలు తెలుపుతున్నాయి. అధిక ఉత్పాదకత ఇవ్వగల 40, 50 సంవత్సరాల మధ్య వయస్కులైన కార్మిక శక్తి తీవ్ర అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఏడాదికి 10 లక్షల మంది కేన్సర్ బారిన పడుతున్నారని, 30 లక్షల మంది హృద్రోగాల బారిన పడి పనుల నుంచి తప్పుకుంటున్నారని, హృద్రోగంతో మరణిస్తున్న వారిలో కూడా అధిక శాతం మంది 40 సంవత్సరాల లోపువారేనని ఆ లెక్కలు నిరూపిస్తున్నాయి. అనారోగ్యాల వల్ల కార్మికుల గైర్హాజరు కూడా చాలా పెరిగిపోయిందంటున్నారు. ఇది ఆర్థిక రంగానికి పెద్ద ప్రతిబంధకం. ప్రభుత్వం తక్షణం దృష్టి సారించాల్సిన అంశం.

ఆటో పరిశ్రమకు పెను సవాలు

వచ్చే రెండు మూడేళ్ల కాలంలో సాంప్రదాయిక ఆటోమొబైల్ పరిశ్రమ అంతరించిపోయే ముప్పును ఎదుర్కొంటోంది. 2018-19 నుంచి భారీ సంఖ్యలో ఎలక్ట్రిక్ కార్లు రంగప్రవేశం చేయబోతుండడమే ఇందుకు కారణం. ప్రస్తుతం శిలాజ ఇంధనాలతో పని చేసే కార్లు తయారుచేస్తున్న కంపెనీలన్నీ ఎలక్ట్రిక్ కార్ల తయారీలోకి ప్రవేశించకపోతే అవి ఖాయిలా పడే ప్రమాదం ఉంది. తద్వారా బ్యాంకుల ఎన్‌పిఎలు కూడా పెరగవచ్చు.

చైనాతో వాణిజ్య లోటు

చైనాతో వాణిజ్య లోటు పెరుగుదల కూడా ఆందోళన రేకెత్తిస్తున్న అంశం. ఇది ప్రస్తుతం మైనస్ 5,100 కోట్ల డాలర్లుంది. ప్రధానంగా చౌక బారు స్టీల్, యూరియా, ఫార్మా, టెలికాం, ఎలక్ట్రానిక్స్, కన్స్యూమర్ ఉత్పత్తులు మన మార్కెట్‌ను వెల్లువెత్తుతూ ఉండడం ఇందుకు కారణం. దీనికి ఒక పరిష్కారం చూడకపోతే ఆర్థిక రంగం వృద్ధికి పెనుముప్పుగా పరిణమించవచ్చు.

- దేశంలో నుంచి డాలర్లు వెలుపలికి పోతూ ఉండడం మరో ప్రమాదకర పరిణామం. 2004లో ప్రవేశపెట్టిన లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్) కింద వర్తమాన ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబరు నెలల మధ్య కాలంలోనే 1.1 కోట్ల డాలర్లు వెలుపలికి పోయాయి. గత ఏడాదితో పోల్చితే ఇది 38 శాతం ఎక్కువ. ఇలా ఎందుకు జరుగుతోంది, మన ఆర్థిక రంగంపై నమ్మకం లేక నిధులు వెలుపలికి తీసుకుపోతున్నారా అన్నది పరిశీలించాల్సి ఉంది.

కిం కర్తవ్యం...?

ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే ఆర్థిక రంగంలో సానుకూలతలను మరింత సుస్థిరం చేసుకునే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం తప్పనిసరి. ప్రధానంగా బ్యాంకింగ్ రంగం సమస్యల పరిష్కారానికి గట్టిగా కృషి చేయాలి. బ్యాంకర్లు, పారిశ్రామికవేత్తలందరినీ దొంగలుగా పరిగణించే ధోరణులు విడనాడి అందరిలోనూ విశ్వాసం పెంచే చర్యలు, చైనా నుంచి నాసిరకం దిగుమతుల కట్టడి చర్యలు తక్షణం తీసుకోవాలి. స్టాక్ మార్కెట్ బుడగలా పేలిపోకుండా కనిపెట్టుకుంటూ అటు ప్రజల్లోను, ఇటు పారిశ్రామిక, బ్యాంకింగ్ రంగాల్లోను విశ్వాసాన్ని పాదుగొల్పే చర్యలు తీసుకుంటే ఆర్థిక రంగం పురోగమనం తథ్యం.

– కె నరసింహమూర్తి, ఆర్థిక విశ్లేషకుడు

స్టాక్ మార్కెట్‌కు పొంచి ఉన్న ముప్పు..?

కంపెనీల విలువలు అదుపు తప్పి పెరిగిపోవడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది స్టాక్ మార్కెట్ 13.07 శాతం పెరిగింది. లిస్టింగ్ అయిన కంపెనీల మార్కెట్ విలువ 150.7 లక్షల కోట్ల రూపాయలయింది. గత ఏడాది జిడిపిలో వాటాపరంగా లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ 72 శాతం ఉండగా ఈ ఏడాది 95 నుంచి 99 శాతానికి చేరింది. సాధారణంగా ఇది 100 నుంచి 120 శాతం ఉంటే స్టాక్ మార్కెట్ వృద్ధిని రిస్కీగాను, అది దాటితే బుడగగా పరిగణిస్తారు. 2007 తర్వాత స్టాక్ మార్కెట్లో ఇంత వృద్ధి చోటు చేసుకోవడం ఇదే ప్రథమం కావడం వల్ల దీన్ని బుడగగా పరిగణించాలా లేక మ్యూచువల్ ఫండ్లలోకి వచ్చిన పెట్టుబడులు ఊతంగా ఏర్పడిన వృద్ధి కావడం వల్ల ఇది నిలదొక్కుకుంటుందా అనేది వేచి చూడాలి. ఆర్‌బిఐ పాలసీ రేట్లు పెంచినా, ఎనిమిది రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి వ్యతిరేకంగా తీర్పు వచ్చినా, క్రూడాయిల్ ధరలు మరింతగా పెరిగినా, అమెరికా-కొరియా మధ్య యుద్ధం చెలరేగినా మార్కెట్ పడిపోయే ప్రమాదం ఉంది. స్టాక్ మార్కెట్‌లో సగటు పిఇ ఇప్పటికే 18.45 అయింది. మార్కెట్‌లో సగటు ధరకి, ఎర్నింగ్‌కి గల తేడానే పిఇగా వ్యవహరిస్తారు. ఏదైనా కంపెనీ ఒక రూపాయి రాబడి పొందిందనుకుంటే షేరు ధర దానికి 18 రెట్లు అధికంగా ఉన్నదన్న మాట. ఇంత పిఇ అత్యంత ప్రమాదకరం.

దేశీ ఫార్మాకు అమెరికా దెబ్బ



న్యూఢిల్లీ: డిసెంబరు త్రైమాసికంలో దేశీయ ఫార్మా రంగ రాబడులు స్తబ్దుగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా వ్యాపారం తగ్గుముఖం పట్టడం, డాలర్‌తో పోల్చితే రూపాయి పెరుగుదల కారణంగా దేశీయ ఫార్మా కంపెనీల రాబడులు స్తబ్దుగా లేదా నిలకడగా ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు ఎడల్‌వీస్ సెక్యూరిటీస్ నివేదిక వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికంలో నిలకడగా ఉండటమే కాకుండా స్థూల లాభం, పన్ను చెల్లింపు తర్వాతి లాభం వరుసగా 15 శాతం, 19 శాతం తగ్గొచ్చని భావిస్తున్నట్లు ఎడల్‌వీస్ తెలిపింది. డాలర్ సహా బ్రెజిలియన్ రియల్, జపనీస్ యెన్, సౌతాఫ్రికన్ రాండ్‌లతో పోల్చితే రూపాయి బలపడటం ఫార్మా కంపెనీలను తీవ్రంగా దెబ్బకొట్టనుందని పేర్కొంది. మరోవైపు అమెరికాలో త్వరితగతిన అనుమతులు రాకపోవటం, ధరల ఒత్తిడి కారణంగా అమెరికా రాబడులు 11 శాతం తగ్గవచ్చని భావిస్తున్నట్లు తెలిపింది. అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యుఎస్ ఎఫ్‌డిఎ) అత్యధికంగా 246 ఔషధాలకు అనుమతులు ఇచ్చినప్పటికీ గట్టి పోటీ, ధరల ఒత్తిడి కారణంగా మొత్తం రాబడులపై ప్రభావం పడనుందని తెలిపింది. అయితే ఇదే సమయంలో దేశీయ విక్రయాలు మాత్రం 12 శాతం వృద్ధి చెందుతాయని అంచనా వేస్తుండటం ఒక్కటే భారత ఫార్మా రంగానికి ఊరటనిచ్చే విషయమని ఎడల్‌వీస్ సెక్యూరిటీస్ నివేదిక వెల్లడించింది. కాగా అమెరికాలో కస్టమర్ కన్సాలిడేషన్, పోటీ వాతావరణం కారణంగా 2017-18 ఆర్థిక సంవత్సరం ఫార్మా రంగానికి అంతగా కలిసిరాకపోవచ్చని నివేదిక తెలిపింది.

కమర్షియల్ స్పేస్‌కు ప్రాధాన్యమివ్వాలి

క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఐటీ మంత్రి నారా లోకేష్.. మీడియా పార్ట్‌నర్‌గా "ఏబీఎన్-ఆంధ్రజ్యోతి"



క్రెడాయ్ ప్రాపర్టీ షోలో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేశ్

విజయవాడ (ఆంధ్రజ్యోతి) "అమరావతికి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. కానీ కమర్షియల్ స్పేస్ దొరకడం కష్టంగా మారింది. లక్ష ఉద్యోగాల్లో భాగంగా 60 వేల ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయి. కానీ అందుకు 60 లక్షల చదరపు అడుగుల స్థలం కావాలి. నిర్మాణదారులు కూడా కమర్షియల్ స్పేస్ నిర్మాణం చేపట్టాలి." అని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విజయవాడలో క్రెడాయ్ ఐదో ప్రాపర్టీ షోను శుక్రవారం ఆయన ప్రారంభించారు. 'ఆంధ్రజ్యోతి, ఏబిఎన్' సంస్థలు మీడియా పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోన్న ఈ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. షో నిర్వహిస్తున్న ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను లోకేశ్ ఆసక్తిగా పరిశీలించారు. రియల్టీ డెవలప్‌మెంట్‌కు ఊతం ఇచ్చేందుకు, ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా రెంటల్ గ్యారెంటీ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. కమర్షియల్, ఆఫీస్ స్పేస్ అందుబాటులో లేకపోతే కంపెనీలు వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొనే తొలిసారిగా రెంటల్ గ్యారెంటీ స్కీమ్ తీసుకొచ్చామని చెప్పారు. 2019 నాటికి లక్ష ఉద్యోగాలే ధ్యేయమని, అందులో విశాఖలో 60 శాతం, అమరావతిలో 25 శాతం, రాయలసీమలో 15 శాతం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

హౌజింగ్‌పై రూ. 10 వేల కోట్లు

సిఆర్‌డిఎ పరిధిలో రూ. 10 వేల కోట్లతో మూడు కోట్ల చదరపు అడుగుల విస్తీర్ణంలో హౌజింగ్ నిర్మాణం జరుగుతుందని ఆయన అన్నారు. క్రెడాయ్ సంస్థ ద్వారా ఒక వర్కింగ్ గ్రూపును ఏర్పాటు చేయాలని, మంత్రి నారాయణతో కూడా చర్చించి నిర్మాణదారుల సమస్యలను పరిష్కరిస్తామని లోకేశ్ చెప్పారు. సొంత ఇల్లు దగ్గరుండి నిర్మాణం చేపట్టాక ఆ కష్టమేంటో పూర్తి స్థాయిలో తెలిసిందని, అలాంటిది కొన్ని వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన బిల్డర్ల సమస్యలు అర్థం చేసుకోగలనని ఆయన పేర్కొన్నారు. నేరుగా నిర్మించే భవనాలకు ఆన్‌లైన్ అనుమతులు అందుతున్నా.. మోడ్రన్ భవనాలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. జీఎస్‌టీ, డీమానిటైజేషన్, సిమెంట్ ధరల పెంపు తదితర సమస్యలు తెలిసినవేనని, తద్వారా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విద్యుత్ శాఖ మంత్రి కళావెంకట్రావు, స్థానిక ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరావు, బోడే ప్రసాద్, మేయర్ కోనేరు శ్రీధర్, ఆంధ్రజ్యోతి విజయవాడ మేనేజర్ వేమూరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

కడపలో స్టీల్ ప్లాంట్ !

» అవకాశాలను పరిశీలించిన మెకాన్ బృందం

కడప (ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు మెకాన్ సంస్థ ప్రతినిధుల బృందాన్ని జిల్లాకు పంపింది. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములు, వనరులు, అవకాశాలపై పరిశీలన చేపట్టేందుకు 15 మంది సభ్యులు గల మెకాన్ బృందం శుక్రవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించింది. రాష్ట్ర విభజన ఒప్పందంలో పొందుపరచిన మేరకు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలంటూ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి చౌదరి బీరేందర్‌సింగ్‌లను ఇటీవల బిజెపి, టిడిపి నాయకులు కలిశారు. ఆ మేరకు వారు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి మెకాన్ సంస్థ ప్రతినిధులను పంపిస్తామని, వారి నివేదిక మేరకు చర్యలు చేపడతామని చెప్పారు. ఆ మేరకు శుక్రవారం మెకాన్ ప్రతినిధులు జిల్లాలోని మైలవరం మండలంలోని ఎం.కంబాలదిన్నె ప్రాంతంలో 3015 ఎకరాల భూమిని పరిశీలించారు. అక్కడ నుంచి దానికి సమీపంలో ఏర్పాటు కానున్న విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. ఆ తరువాత నీటి వసతి కోసం మైలవరం రిజర్వాయరును పరిశీలించారు. అనంతరం కడప సమీపంలోని కొప్పర్తి పారిశ్రామికవాడను కూడా పరిశీలించారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు సానుకూల పరిస్థితులు ఉన్నాయని మెకాన్ ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

ఎఫ్‌సిఐ ఆస్తులు ఆర్‌ఎఫ్‌సిఎల్‌కు బదిలీ

» 99 ఏళ్ల లీజు అగ్రిమెంట్

కోల్‌సిటీ (గోదావరిఖని) : ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) రామగుండం యూనిట్‌కు సంబంధించి ఆస్తులు అధికారికంగా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్)కు బదిలీ అయ్యాయి. ఈ మేరకు ఇటీవలే ఎఫ్‌సిఐ యాజమాన్యం ఆస్తులకు సంబంధించి ఆర్‌ఎఫ్‌సిఎల్ యాజమాన్యానికి 99సంవత్సరాలకు లీజు అగ్రిమెంట్ చేసింది. దీంతో ప్రస్తుతం ఎఫ్‌సిఐ పేర ఉన్న భూములు, భవనాలు, క్వార్టర్లు, ఇతర నిర్మాణాలు పూర్తిగా ఆర్‌ఎఫ్‌సిఎల్‌కు బదిలీ అవుతాయి. ఎఫ్‌సిఐ పునరుద్ధరణలో భాగంగా రామగుండం యూనిట్‌ను నేషనల్ ఫెర్టిలైజర్స్ (ఎన్‌ఎఫ్‌ఎల్), ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ (ఇఐఎల్) ఆధ్వర్యంలో నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు 2015 జనవరి 14న ఎన్‌ఎఫ్‌ఎల్, ఇఐఎల్, ఎఫ్‌సిఐల మధ్య జాయింట్ వెంచర్ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా ఎన్‌ఎఫ్‌ఎల్, ఇఐఎల్ 26 శాతం చొప్పున వాటాను కలిగి ఉంటాయి. ఎఫ్‌సిఐకి ఆస్తుల కింద 11 శాతం వాటా ఇస్తారు. ఈ మూడు సంస్థలు సంయుక్తంగా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ పేరిట కొత్త ఎరువుల కర్మాగాన్ని నిర్మిస్తోంది. రూ.6 వేల కోట్లతో నిర్మిస్తున్న ఆర్‌ఎఫ్‌సిఎల్‌కు ఫైనాన్షియల్ క్లోజర్ పూర్తయ్యింది.

పెట్టుబడుల ఉపసంహరణపై నిర్దిష్టమైన నిర్ణయం లేదు..

ఆర్‌ఐఎన్‌ఎల్ సిఎండి మధుసూదన్



విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): విశాఖ ఉక్కు కర్మాగారం (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్-ఆర్‌ఐఎన్‌ఎల్)లో 10 శాతం పెట్టుబడుల ఉపసంహరణపై ఇంతవరకు నిర్దిష్టమైన నిర్ణయం ఏమీ లేదని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి మధుసూదన్ స్పష్టం చేశారు. శుక్రవారం నాడిక్కడ ఒక సదస్సులో ఆయన పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ.. పెట్టుబడుల ఉపసంహరణ అనేది పూర్తిగా ప్రభుత్వానికి సంబంధించిన నిర్ణయమని, ఇందులో ఆర్‌ఐఎన్‌ఎల్‌కు ఎటువంటి ప్రమేయం, పాత్ర ఉండదని పేర్కొన్నారు. అయితే ఉపసంహరణ నిర్ణయం తీసుకునే ముందు పలు అంశాలను కూలంకషంగా పరిశీలించాల్సి ఉందన్నారు. మార్కెట్ పరిస్థితులు, సంస్థ ఆర్థిక స్థితి, స్టాక్ మార్కెట్ ఒడిదుడుకులు, ప్లాంటు విస్తరణ పనులు, అంతర్జాతీయ ఉక్కు పరిశ్రమ ఔట్‌లుక్, కంపెనీలో అంతర్గత విషయాలు అన్నీ పరిశీలించాకే ఒక అవగాహనకు వస్తారని వివరించారు. పెట్టుబడుల ఉపసంహరణ ఆర్‌ఐఎన్‌ఎల్‌కు నష్టమా?లాభమా? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ, పది శాతం వాటాలను వెనక్కి తీసుకుంటే కంపెనీ పనితీరును ప్రత్యేకంగా గమనిస్తారని, దీనివల్ల ఫలితాలు బాగుంటాయన్నారు.

పెరుగుతున్న ఉత్పత్తి వ్యయం

గత మూడు నెలలుగా ఉక్కు మార్కెట్ స్థిరపడి, రికవరీ అవుతోందని మధుసూదన్ వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌ఐఎన్‌ఎల్ తృతీయ త్రైమాసిక ఫలితాలు బాగున్నాయని, చివరి త్రైమాసికంలో కూడా ఇదే ట్రెండ్ కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబరులో అంతర్జాతీయంగా బొగ్గు ధరలు భారీగా పెరిగాయని, అలాగే ఎన్‌ఎండిసి ముడి ఇనుము ధరలను పెంచిందన్నారు. ఇటీవల ఒడిశాలో గనులకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ముడి ఇనుము ధరలు కూడా స్థిరత్వం సాధించాయని, ఈ నేపథ్యంలో ఉక్కు ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని విశ్లేషించారు.

నేడు అపర్ణ టైల్స్ ఫ్యాక్టరీ ప్రారంభం

కాకినాడ (ఆంధ్రజ్యోతి): తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురంలో అపర్ణ టైల్స్ ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను పంచాయతీరాజ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ శనివారం నాడిక్కడ ప్రారంభించనున్నారని కంపెనీ డైరెక్టర్ వెల్లడించారు. ఉదయం పది గంటలకు లాంఛనంగా ఈ ప్లాంట్‌ను ప్రారంభిస్తారని తెలిపారు.

వృద్ధి రేటు నాలుగేళ్ల కనిష్ఠం

6.5 శాతానికి తగ్గొచ్చని కేంద్ర గణాంకాల శాఖ అంచనా

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017-18)లో దేశ వృద్ధి రేటు నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి 6.5 శాతానికి పరిమితం కావచ్చని స్వయానా కేంద్ర గణాంక శాఖ (సిఎస్ఓ) అంటున్నది. మోదీ సర్కారు హయాంలో ఇదే కనిష్ఠ వృద్ధి కానుంది. వ్యవసాయం, వస్తు తయారీ రంగాల పేలవ పనితీరు ఈసారి స్థూల దేశీయోత్పత్తి(జిడిపి) వృద్ధి మరింత క్షీణించడానికి కారణం కానుందని సిఎస్ఓ అంటోంది. మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్ పనితీరుపై జిఎస్‌టి అమలు కూడా ప్రభావం చూపిందని ప్రధాన గణాంక అధికారి టిసిఎ అనంత్ అన్నారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో 8 శాతంగా ఉన్న వృద్ధిరేటు గతసారి (2016-17) 7.1 శాతానికి పడిపోయింది. 2014-15లో 7.5 శాతంగా నమోదైంది. "గత ఆర్థిక సంవత్సరంలో 7.1 శాతంగా ఉన్న వృద్ధిరేటు ఈసారి 6.5 శాతానికి జారుకోవచ్చు" అని 2017-18 ఆర్థిక సంవత్సరానికి జాతీయ ఆదాయ మొదటి దఫా ముందస్తు అంచనాల విడుదల సందర్భంగా సిఎస్ఓ పేర్కొంది.

- 2017-18లో గ్రాస్ వేల్యూ యాడెడ్ (జివిఎ) 6.1 శాతంగా నమోదు కావచ్చని అంచనా. గతసారి 6.6 శాతంగా ఉంది.
- నవంబరు 8, 2016న ప్రకటించిన పెద్ద నోట్ల రద్దు నిర్ణయంతో పాటు గత ఏడాది జిఎస్‌టి అమలుతో ఆర్థిక వ్యవస్థలో కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలిగింది.
- సిఎస్ఓ అంచనాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాల వృద్ధి 2.1 శాతానికి తగ్గవచ్చు.



- 2016-17లో ఈ రంగ వృద్ధి 4.9 శాతంగా నమోదైంది. అలాగే తయారీ రంగ వృద్ధి రేటు గత ఆర్థిక సంవత్సరంలో నమోదైన 7.9 శాతం నుంచి ఈసారి 4.6 శాతానికి క్షీణించవచ్చని అంచనా.
- ఆర్థిక సంవత్సరం మొత్తానికి జిడిపి వృద్ధి 6.5 శాతం పరిమితం కానుందంటే, ఏడాది రెండో అర్థ భాగంలో 7 శాతంగా నమోదు కావచ్చని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ అన్నారు. అంటే, వృద్ధి పునరుద్ధరణ బాట పట్టిందనడానికి ఇదే ధ్రువీకరణ అని గార్గ్ ట్వీట్ చేశారు.

తలసరి ఆదాయం రూ. 1.11 లక్షలు

» 8.3 శాతం పెరగవచ్చన్న సిఎస్ఓ

ప్రస్తుత ధరల ఆధారంగా చూస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతీయుల తలసరి ఆదాయం 8.3 శాతం పెరిగి రూ.1,11,782కు చేరుకోవచ్చని కేంద్ర గణాంక శాఖ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరం (2016-17)లో తలసరి ఆదాయం 9.7 శాతం వృద్ధి చెంది రూ.1,03,219గా నమోదైంది. 2011-12 ధరల ఆధారంగా చూస్తే.. 2017-18 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం 5.3 శాతం ఎగబాకి రూ.86,660కి చేరుకోవచ్చని అంచనా. 2016-17లో మాత్రం 5.7 శాతం వృద్ధి చెంది రూ.82,269గా నమోదైంది. దేశంలో ప్రజల జీవన ప్రమాణాలకు అద్దంపట్టే అంశాల్లో తలసరి ఆదాయమే కీలకం.

పిఇసికి రూ. 82.11 కోట్ల టోకరా

» ఎన్‌సిఎస్ షుగర్స్, సిడబ్ల్యుసి అధికారులపై సిబిఐ కేసు

» హైదరాబాద్, విశాఖపట్నంలో సోదాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ సంస్థ ప్రాజెక్ట్ అండ్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్ (పిఇసి) లిమిటెడ్‌ను రూ.82.11 కోట్లు మోసగించిన కేసులో హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఎన్‌సిఎస్ షుగర్స్ లిమిటెడ్, కేంద్ర గిడ్డంగుల సంస్థ (సిడబ్ల్యుసి) అధికారులపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) కేసు నమోదు చేసింది. పిఇసి పలు వ్యాపార సంస్థలకు అవసరాల నిమిత్తం రుణ సదుపాయం సమకూరుస్తుంది. ఇందులో భాగంగానే ఎన్‌సిఎస్‌కు ఆర్థిక సహాయం అందించింది. పిఇసి ఇచ్చిన ఆర్థిక సహాయంతో ముడి చక్కెర కొనుగోలు చేసిన ఎన్‌సిఎస్.. కేంద్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయనగరం జిల్లా బొబ్బిలిలోని ఓ గోదాములో భద్రపరిచింది. ముడి చక్కెర గోదాములో నిల్వ చేసిన కొద్ది రోజులకు 2013 మే నుంచి జూలై మధ్య కాలంలో ఎన్‌సిఎస్ సంస్థ.. పిఇసికి ఐదు చెక్కులు ఇచ్చింది. అయితే ఇవి బౌన్స్ కావడంతో పిఇసి సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఎన్‌సిఎస్ తమ నుంచి తీసుకున్న ఆర్థిక సహాయానికి ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని, తమకు రావాల్సిన మొత్తం ఇచ్చేంత వరకు గోదాములో ఉన్న ముడి చక్కర ఎగుమతులు నిలిపివేయాల్సిందిగా కోరుతూ ఆ మేరకు కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చుకున్నారు. కోర్టు ఆదేశాల్ని పక్కన బెట్టి 2016 మే 18 నుంచి 23వరకు ఐదు రోజుల వ్యవధిలో పిఇసి నోటీసులో లేకుండా రూ. 82.11 కోట్లు విలువైన ముడి చక్కెరను కేంద్ర గిడ్డంగుల సంస్థ అధికారుల సహకారంతో ఎన్‌సిఎస్ ఎగుమతి చేశారు. విషయం తెలుసుకున్న సిఇసి చీఫ్ విజిలెన్స్ అధికారి సంజయ్ భూస్‌రెడ్డి ఈ విషయమై గత మార్చిలో ఢిల్లీలోని సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్కడి అధికారులు కేసు దర్యాప్తును హైదరాబాద్ సిబిఐకి బదిలీ చేశారు. దీంతో ఐపిసి సెక్షన్ 409, 420 రెడ్‌విత్ 120బితో పాటు అవినీతి నిరోధక చట్టంలోని 3(2) రెడ్‌విత్ 13(1) ప్రకారం సిబిఐ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పిఇసి చీఫ్ విజిలెన్స్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రాథమిక విచారణలో లభించిన ఆధారాల మేరకు హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఎన్‌సిఎస్ షుగర్స్ లిమిటెడ్ ఎండి ఎన్ నాగేశ్వర రావు, డైరెక్టర్ జి కన్నబాబు, సిడబ్ల్యుసి విశాఖపట్నం విభాగం మేనేజర్ డి లక్ష్మణరావు, సూపరింటెండెంట్ బిబి రాజేంద్రప్రసాద్, విశ్రాంత సూపరింటెండ్ పి కృష్ణమోహన్‌తో పాటు మరికొందరిపై సిబిఐ కేసు నమోదు చేసింది. కేసు దర్యాప్తులో భాగంగా బషీర్‌బాగ్‌లోని ఎన్‌సిఎస్ కార్యాలయంతోపాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ఇళ్లల్లోనూ సిబిఐ అధికారులు సోదాలు నిర్వహించారు. సోదాల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకు అధికారులు తెలిపారు.

పగ్గాలు వేస్తే ధరలు పెరుగుతాయి..

న్యూఢిల్లీ : విమాన టికెట్ల ధరలకు గరిష్ఠ పరిమితి విధించినట్టయితే ధరలు మరింతగా పెరిగిపోతాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతి రాజు హెచ్చరించారు. రవాణా, టూరిజం, సాంస్కృతిక రంగాలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ కమిటీ దేశంలో విమాన టికెట్ల ధరలకు గరిష్ఠ పరిమితి విధించాలని, టికెట్ రద్దు చార్జీలను బేస్ ధరలో 50 శాతానికి పరిమితం చేయాలని సూచించింది. విమానయాన సంస్థలు అడ్వాన్స్ బుకింగ్ ధరల కన్నా పది రెట్లు అధిక ధరలను టికెట్లపై వసూలు చేస్తున్నాయని, ఏ రంగంపై అయినా నియంత్రణలు తొలగించారంటే వారికి దోచుకునే స్వేచ్ఛ ఇచ్చారని అర్థం కాదని కమిటీ వ్యాఖ్యానించింది. దీనిపై స్పందిస్తూ ఏడాది మొత్తం మీద తాము నిర్వహించిన అధ్యయనంలో కొన్ని సెక్టార్లలో మాత్రం 1.7 శాతం కేసుల్లోనే ధరలు పెరిగినట్టు తేలిందని మంత్రి చెప్పారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
184.85	54.05	85	25		
34153.85	10558.85	29575	38725	63.37	67.67

మేలిమి 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

త్వరలో కొత్త పది రూపాయల నోటు

ముంబై : రిజర్వ్ బ్యాంక్ త్వరలో మహాత్మాగాంధీ సిరీస్‌లో చాక్లెట్ బ్రౌన్ రంగులో కొత్త పది రూపాయల నోట్లను ప్రవేశపెట్టనుంది. ఈ నోట్లకు ముందు భాగంలో ఎప్పటిలాగానే మహాత్మాగాంధీ బొమ్మ, అశోక స్తూపం ఉంటాయి. వెనుక భాగంలో భారత సంస్కృతికి దర్పణం పట్టే కోణార్క్ సూర్య దేవాలయాన్ని ముద్రించారు. ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సంతకంతో మహాత్మా గాంధీ కొత్త సిరీస్‌లో 10 రూపాయల నోట్లు త్వరలో విడుదల చేయనున్నట్టు ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. వెనుక భాగంలో కోణార్క్ సూర్య దేవాలయంతో పాటు స్వచ్ఛభారత్ లోగో, నినాదం, లాంగ్వేజ్ ప్యానెల్, నోట్ల ముద్రణ సంవత్సరం ఉంటాయి. ఈ కొత్త నోట్లతో పాటుగా ఇప్పటివరకు మార్కెట్లో ఉన్న అన్ని 10 రూపాయల నోట్లు చలామణిలో ఉంటాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.



కనీస నిల్వ, పెనాల్టీపై పునరాలోచన

రెండింటినీ తగ్గించే అవకాశం

ముంబై : సేవింగ్స్ (పొదుపు) ఖాతాలో నెలవారీగా ఉంచాల్సిన కనీస సగటు నిల్వను భారీగా పెంచడంతోపాటు కనీస నిల్వ లేకుంటే ముక్కుపిండి జరిమానాను వసూలు చేస్తుండటంతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) పునరాలోచనలో పడింది. కనీస నిల్వ మొత్తంతోపాటు జరిమానాగా విధించే చార్జీలను తగ్గించే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు శుక్రవారం నాడు ఎస్‌బిఐ మేనేజింగ్ డైరెక్టర్ (రిటైల్, డిజిటల్ బ్యాంకింగ్) పికె గుప్తా తెలిపారు. నెలవారీ సగటు నిల్వ అంశాన్ని తాము సమీక్షిస్తున్నామని, గత అక్టోబరులో కొంత మేర తగ్గించామని చెప్పారు. మళ్లీ ఇప్పుడు సగటు నిల్వ అంశాన్ని సమగ్రంగా సమీక్షిస్తున్నామని తెలిపారు. ఖాతాలో కనీస నిల్వ, జరిమానాలకు సంబంధించి త్వరలోనే ప్రకటన చేస్తామన్నారు. సేవింగ్స్ ఖాతాల్లో నెలవారీగా సగటు నిల్వ ఉంచనందుకు కస్టమర్లకు జరిమానా విధించినందు వల్ల ఎస్‌బిఐకి 1,771 కోట్ల రూపాయలకు పైగా లాభం వచ్చింది. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐపై అన్ని వైపుల నుంచి విమర్శలు వస్తున్నాయి.

SBI: Instantly NEW, Yet Instantly RECOGNISABLE! SBI

ప్రస్తుతం ఎస్‌బిఐలో 40.5 కోట్లకు పైగా సేవింగ్స్ ఖాతాదారులున్నారు. సేవింగ్స్ ఖాతాల్లో నెలవారీ సగటు నిల్వను పెంచడం తోపాటు నిర్దేశిత నిల్వ లేకుంటే జరిమానా విధించే పద్ధతిని గత ఏప్రిల్ నుంచి ఎస్‌బిఐ అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లోని ఎస్‌బిఐ ఖాతాదారులు నెలవారీగా సగటు నిల్వ కింద తమ ఖాతాల్లో 3,000 రూపాయలు ఉంచాలి. లేకుంటే 30-50 రూపాయలు, పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 1,000 రూపాయలు తప్పనిసరి. లేకుంటే (20-40 రూపాయలు, పన్ను) జరిమానా చెల్లించాల్సిందే. అయితే చాలా మంది ఖాతాదారులు నిర్దేశిత నిల్వను తమ ఖాతాల్లో ఉంచలేకపోయారు. ఫలితంగా గత ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు మధ్య కాలంలో ఎస్‌బిఐ వారికి జరిమానాలు విధించడం వల్ల 1,771.67 కోట్ల రూపాయలు వచ్చాయి. ఇది ఎస్‌బిఐ ద్వితీయ త్రైమాసికంలో ఆర్జించిన లాభంకన్నా ఎక్కువ కావడం గమనార్హం.



రెనో క్విడ్‌లో 2018 ఎడిషన్

» గరిష్ఠ ధర రూ.3.87 లక్షలు

న్యూఢిల్లీ: దేశీయ వాహన మార్కెట్లోకి రెనో క్విడ్‌లో కొత్త వేరియెంట్ విడుదలైంది. దీని ధర రూ.2.67 లక్షల నుంచి రూ.3.87 లక్షల (ఢిల్లీ షోరూం) స్థాయిలో ఉంది. క్విడ్ లివ్ ఫర్ మోర్ రీలోడెడ్ 2018 ఎడిషన్ పేరుతో ఎంట్రీ ఇచ్చిన ఈ కారులో రివర్స్ పార్కింగ్ సెన్సర్లతోసహా 10 కొత్త ఫీచర్లను పొందుపర్చినట్లు రెనో ఇండియా శుక్రవారం విడుదల చేసిన స్టేట్‌మెంట్‌లో వెల్లడించింది. కొత్త ఏడాది ఎడిషన్ 0.8ఎల్, 1.0ఎల్ ఎస్‌సిఇ(స్మార్ట్‌కంట్రోల్ ఎఫిషియెన్సీ) పవర్ ట్రెయిన్స్‌తోపాటు మాన్యువల్ అండ్ ఆటోమేటెడ్ ట్రాన్స్‌మిషన్ ఫీచర్లతో లభించనుంది.

కొత్త ఏడాది తొలి ర్యాలీ

క్యూ3 ఆదాయాల ఆశలతో కొత్త రికార్డులు.. సెన్సెక్స్ 184 పాయింట్లు అప్

ముంబై : అంతర్జాతీయ మార్కెట్ల నుంచి అందిన బుల్లిష్ సంకేతాలతో పాటు కార్పొరేట్ రంగం మూడో త్రైమాసికం ఫలితాలు ప్రోత్సాహకరంగానే ఉండవచ్చునన్న అంచనాలు కొద్ది రోజులుగా స్తబ్దంగా ఉన్న మార్కెట్లో ఉత్తేజం నింపాయి. అమెరికాకు చెందిన డోజోన్స్ పారిశ్రామిక ఇండెక్స్ తొలిసారిగా 25000 పాయింట్ల స్థాయిని తాకడం, బ్యాంకులకు అదనంగా 80 వేల కోట్ల రూపాయల మూలధనం అందించేందుకు ప్రభుత్వం పార్లమెంటులో తీర్మానం ప్రవేశపెట్టడం కూడా మార్కెట్ సెంటిమెంట్ పుంజుకునేందుకు దోహదపడింది. విదేశీ ఇన్వెస్టర్లు, దేశీయ ఇన్వెస్టర్లు నిలకడగా కొనుగోళ్లు సాగిస్తూ ఉండడంతో ఏర్పడిన లిక్విడిటీ కూడా మార్కెట్ ర్యాలీకి దోహదపడింది. ఈ సానుకూలతల నడుమ 2018 సంవత్సరంలో తొలిసారిగా స్టాక్ ఇండెక్స్‌లు కొత్త రికార్డులు నమోదు చేశాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లు కూడా ఈ ర్యాలీలో భాగస్వాములయ్యాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 34188.85 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకి చివరికి 184.21 పాయింట్ల లాభంతో 34153.85 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 10566.10 పాయింట్లను తాకి చివరికి 54.05 పాయింట్ల లాభంతో 10558.85 పాయింట్ల వద్ద క్లోజయింది. ఇండెక్స్‌లు రెండూ డిసెంబరు చివరి వారంలో సాధించిన రికార్డులన్నింటినీ చెరిపేసి కొత్త రికార్డులు నెలకొల్పాయి. స్టాక్ ఇండెక్స్‌లు వరుసగా ఐదో వారం లాభాల్లో ముగిశాయి. ఈ వారంలో సెన్సెక్స్ 97.02 పాయింట్లు, నిఫ్టీ 28.15 పాయింట్లు లాభపడ్డాయి.

ఐడియా దూకుడు


వొడాఫోన్‌తో విలీనానికి ముందే 6,750 కోట్ల రూపాయలు సమీకరించనున్నట్టు ప్రకటించడంతో ఐడియా సెల్యులార్ షేరు 11 శాతం లాభపడింది. ఈ షేరు లాభాలతో ముగియడం వరుసగా ఇది రెండో రోజు. బిఎస్ఇలో ఈ షేరు 10.67 శాతం పెరిగి 115.65 రూపాయల వద్ద ముగియగా ఎన్ఎస్ఇలో 10.76 శాతం లాభపడి 115.80 రూపాయల వద్ద ముగిసింది. బిఎస్ఇలో ఇంట్రాడేలో ఈ షేరు 13 శాతం లాభపడి 118 రూపాయల వరకు దూసుకుపోయింది.

- సెన్సెక్స్ షేర్లలో యస్ బ్యాంక్ 5.03 శాతం లాభంతో ర్యాలీలో కీలక పాత్ర పోషించింది. అదానీ పోర్ట్స్ (3.71 శాతం) భారతి ఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంక్, డాక్టర్ రెడ్డీస్, హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్, ఏషియన్ పెయింట్స్, టిసిఎస్, టాటా స్టీల్, ఐటిసి, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి, బజాజ్ ఆటో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, కోల్ ఇండియా, రిలయన్స్, కోటక్ బ్యాంక్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్, ఎన్‌టిపిసి, మహీంద్రా షేర్లు 3 శాతానికి పైగా లాభపడిన షేర్లలో ఉన్నాయి.
- రంగాల వారీగా బిఎస్ఇ టెలికాం ఇండెక్స్ గరిష్ఠంగా 2.75 శాతం లాభపడగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసిజి, హెల్త్‌కేర్, ఆటో ఇండెక్స్‌లు కూడా లాభాల్లో పాలు పంచుకున్నాయి.



- ఇంత ఉత్సాహపూరిత వాతావరణంలో కూడా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్, ఐఒసి షేర్లు ఒక శాతం పైగా నష్టాలతో ముగిశాయి.
- సెబి గణాంకాల ప్రకారం గురువారం విదేశీ ఇన్వెస్టర్లు 212.05 కోట్ల రూపాయలు, దేశీయ ఇన్వెస్టర్లు 325.24 కోట్ల రూపాయల విలువ గల షేర్లు కొనుగోలు చేశారు.
- ఉత్తమ్ గాల్వాలో 2.38 శాతం వాటాలను విక్రయించినట్టు ఎరిస్కా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ప్రకటించింది. బుధవారం ఈ లావాదేవీ జరిగిందని, ఒక్కో షేరు 21.76 రూపాయలకు విక్రయించామని ఉత్తమ్ గాల్వా బిఎస్ఇకి పంపిన ప్రకటనలో తెలిపింది.

ఈ ఏడాది రూ.2.2 లక్షల కోట్లు



దేశీయ స్టాక్‌మార్కెట్లోకి ఈ ఏడాది ఎఫ్‌పిఐలు వెల్లువెత్తుతాయని ఇక్రా అంచనా వేసింది. గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు నాలుగు రెట్లు పెరిగి 2.2 లక్షల కోట్లు రావచ్చునని తాజా నివేదికలో తెలిపింది. 2016-17 సంవత్సరంలో దేశీయ మార్కెట్లలోకి వచ్చిన విదేశీ పెట్టుబడులు 48,400 కోట్ల రూపాయలే. ప్రధానంగా డెట్‌లోకి పెట్టుబడులు వచ్చే ఆస్కారం ఉన్నట్టు ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కార్తిక్ శ్రీనివాసన్ అంచనా వేశారు.

ఎల్ అండ్ టి హైడ్రోకు రూ.1,483 కోట్ల ఆర్డర్

ఎల్ అండ్ టి అనుబంధ సంస్థ ఎల్ అండ్ టి హైడ్రోకార్బన్ ఇంజనీరింగ్‌కు ప్రభుత్వ రంగ ఆయిల్ దిగ్గజం ఓఎన్‌జిసి నుంచి 1,483 కోట్ల రూపాయల ఆర్డర్ లభించింది. ఈ కాంట్రాక్టును 2019 మే నాటికి పూర్తి చేయాల్సి ఉంటుందని ఎల్ అండ్ టి తెలిపింది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	30,540	---	---	30,380	29,590
క్రితం ముగింపు	30,360	30,400	30,430	---	29,460
22 క్యారెట్లు	28,280	---	---	28,150	28,180
క్రితం ముగింపు	28,110	28,300	27,990	---	28,060
వెండి (కిలో)	39,900	---	---	39,800	42,000
క్రితం ముగింపు	39,600	40,200	39,800	---	41,900

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.55 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	395.00	చిత్తూరు	398.00
వరంగల్	397.00	చెన్నై	405.00
విజయవాడ	393.00	నమక్కల్	395.00
గోదావరి	393.00	బెంగళూరు	395.00
విశాఖపట్నం	400.00	ముంబై	437.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	86.00	విజయవాడ	86.00
కరీంనగర్	88.00	గుంటూరు	86.00
వరంగల్	86.00	ఒంగోలు	88.00
మహబూబ్‌నగర్	86.00	చిత్తూరు	70.00
కర్నూలు	86.00	నెల్లూరు	79.00
విశాఖపట్నం	82.00	అనంతపురం	81.00
గోదావరి	84.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	57.64	66.83
పౌండ్	78.17	90.66
యూరో	69.58	80.71
ఆస్ట్రేలియా డాలర్	45.26	52.36
బహ్రెయిన్ దినార్	156.09	178.87
కువైట్ దినార్	173.71	216.25
ఒమని రియాల్	152.85	174.88
సౌదీ రియాల్	15.32	18.17
సింగపూర్ డాలర్	43.43	51.44
యుఎఇ దిరమ్	15.69	18.34



ఈ ఏడాది దేశీ ఐటి వ్యయం 2.33 లక్షల కోట్లు

న్యూఢిల్లీ : ఈ ఏడాదిలో దేశీయంగా ఐటి వ్యయం 11.6 శాతం మేర పెరిగి 2,33,273 కోట్ల రూపాయలకు చేరుకునే అవకాశం ఉందని కోఅజ్ ఏజ్ కన్సల్టింగ్ అంచనా వేస్తోంది. ప్రభుత్వం డిజిటల్ సర్వీసులను ప్రోత్సహిస్తున్న నేపథ్యంలో ఐటి వ్యయం వృద్ధికి అవకాశం ఏర్పడుతోందని తెలిపింది. గత ఏడాదిలో దేశీయ ఐటి వ్యయంలో వృద్ధి 12.9 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. అయితే 10.3 శాతం మాత్రమే వృద్ధి నమోదైంది. పెద్ద నోట్ల రద్దు, జిఎస్‌టి అమలు ఇందుకు కారణం. అయితే వీటి ప్రభావం తాత్కాలికమేనని కోఅజ్ ఏజ్ కన్సల్టింగ్ వ్యవస్థాపకుడు, సిఇఒ కపిల్ దేవ్ సింగ్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు దీర్ఘ కాలంలో దేశ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతాయన్నారు. ఎంటర్‌ప్రైజ్, ప్రభుత్వ విభాగాల ఐటి వ్యయంలో 25 శాతం అనలిటిక్స్, మొబిలిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, ఇంకా ఆధునిక డిజిటల్ టెక్నాలజీల కోసం నమోదు కావచ్చని అంచనా. బడా, మధ్యస్థాయి ఇండియన్ కంపెనీలకు చెందిన సిఐఒలు లేదా ఐటి హెడ్‌ల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. బిగ్ డేటా అనలిటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెషీన్ లర్నింగ్ అండ్ బోట్స్ వంటి ఆధునిక డిజిటల్ టెక్నాలజీలను సమకూర్చుకోవాలని చూస్తున్నట్లు ఈ అధ్యయనంలో పాల్గొన్న 60 శాతం సంస్థలు ఆసక్తిని వెల్లడించాయి.

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు (BSE)

ADITYA SPIN. 8.31(8.13)2547
AGRO TECH FO 747.95(727.5)3333
AISHWARYA TE 9.25(7.71)188418
ALPHAGEO (I) 931.9(928.85)5685
ALU FLUORIDE 140.7(139.4)22803
AMAR RAJA BA 862.3(839.85)40063
ANDHRA BANK 58.65(59.45)209443
ANDHRA CEMEN 14.54(13.98)252011
ANDHRA PETRO 64.25(61.2)156981
ANJANI PORTL 266.05(247.8)14970
ASTRA MICRO 121.3(118.9)81318
AUROB.PHARMA 671.1(668.65)94188
AVANTEL LTD 530(509.05)25259
AVANTI FEEDS 2694.1(2547.85)24922
B.N.RATHI SE 53(54.05)18281
BALAJI AMINE 660.45(618.85)39958
BAMBINO AGRO 321.5(317.65)3784
BARTRONICSIN 16.71(15.92)120120
BHAGIRA.CHEM 357.85(345.95)16381
BHAGYA INL 50.7(51.85)23896
BHARATFIN 1034.35(1001.3)51878
BNR UDYOG 30.2(30.85)90
CAMBRIDGE 86.3(84.65)425
CAT TECHN. 1.24(1.22)7704
CCHHL 19.05(20.05)192560
CCL PRODUCTS 302.75(299.8)8619
CELESTIAL 21.5(21.6)34064
CIL SECURITS 39.45(37.65)5165
COROM INTER 568(576.1)7436
CUBEX TUBING 28.8(28.15)2673
CYBERMATE 3.62(3.45)108487
CYIENT 576.4(575.9)122639
DANLAW TECH. 84.65(80.65)27877
DECAN CEMENT 644.45(602.65)14391
DHAN ROTO SP 44.4(44.95)1211
DIAMONPOWER 21.1(22.25)182059
DIVI'S LAB. 1105.15(1103.15)19494
DIVYA.GRANIT 111.45(106.15)3305
DQ ENT 19.8(18.9)65360
DR.REDDY'S 2467.35(2409.5)70815
EMPEE SUGARS 5.4(5.5)38394
EVEREST ORG. 149.1(138.05)31804
FACOR ALLOYS 4.28(4.15)1206000
FIRSTOBJ 15.35(15.6)5443
FOURTH GEN. 1.7(1.62)2340
GATI LTD. 138.85(137.1)302838
GAYATRI PROJ 214.95(212.75)67975
GENNEX LAB 6.1(6.04)536901
GMR INFRASTR 21.25(21.15)3360277
GODAVARI DRU 43.4(42.25)3915
GOLDST INFRA 209.05(205.85)44704
GOLDSTONE EN 14.1(14.65)29436
GRANULES (I) 139.35(134.9)234268
GVK POWERINF 20.1(20.1)1148405
HBL P SYS 73.5(72.8)194685
HERITGFOOD 830.95(825.2)2066
HINDUSTN BIO .42(.4)2435
I.C.S.A. IND 4.98(4.9)265929
INCAP LTD. 128.95(124.85)6364
IPAPPM 346.55(332.45)72438
IVRCL LTD 6.19(6.51)785335
KAKATIYA CEM 413.25(402.1)38991
KALLAM SPG. 26.15(26.8)40494
KARAN WOO-SN 1.1(1.05)2750
KAVERI SEED 538.85(534.55)82234
KCP LTD 157.95(161.35)107166
KERNEX MICRO 46(46.85)14514
KNR CONST 313.3(309.2)20314
KREBS BIOCHM 157(160.05)3271
LANCO INFRA 1.7(1.62)1800985
LOKESH MACH 78.7(78.7)136806
MADHUCON PRJ 36.85(36.85)45733
MOLD-TEK TEC 76.65(74.5)6354
MOSCHIP SEMI 42.2(39.65)478987
MSR INDIA 35.2(36.25)25626
N C L IND. 278(282.05)26555
NACLIND 63.9(64)103163
NATCO PHARM 998.9(974.15)35668
NCC 131.9(132.6)405370
NEHA INTER. 10.56(10.81)85315
NETTLINX LTD 88.55(84.25)29862
NEULAND LAB. 845.4(869.55)12436
NIHAR INFO 13.6(14.01)560
NILE LTD. 927.95(931.25)6593
NTL 5.37(5.12)37035
OIL COUNTRY 62.25(62.3)73747
PADMALAYA TE 5.8(5.8)25104
PALRED 91.5(92.4)5717
PANYAM CEMEN 65.6(62.75)128707
PENNAR STEEL 76.7(68.45)1551380
PFL INFOTECH 9.25(8.82)3491
PHYTOCHEM I. 73.75(74.9)15159
PITTI LAMIN. 103.75(103.55)19891
POKARNA LTD 247.6(221.65)121127
PRAJAY ENGS. 17.59(16.76)112767
PREMIER EXPL 446.9(462.8)1864
PRISM CEMENT 135.4(120.95)505502
RAIN 421.2(431.85)555425
RAJ PACKAGIN 39(37.8)2550
REG.CERAMIC 8.93(9.4)11939
RESTILE CER. 10.4(10.03)24167
SAGAR CEM. 1095.8(1104.5)18847
SAMKRG PIST. 354.1(348.65)8743
SAMPRE NUTRI 87.6(87.45)43284
SANGHI IND. 138.75(137.5)168913
SATVAH.ISPAT 37.25(35.35)132393
SAVEN TECHNO 24(24.55)4566
SMPL 1.69(1.73)36810
SMS PHARMACE 100.2(101.4)23695
SREE RAYALA 227.15(225.15)6671
STEEL EXCH 43.95(46.25)17095
SUJANA INDUS .93(.89)703603
SURANATP 6.43(6.28)27789
SURYACHAKRA 1.49(1.42)283993
SURYAMBA SP 75.05(74)5756
SURYAVA SPIN 8.91(8.49)2699
SURYLAK.COTT 107.5(97.15)106824
SUVEN LIFE S 215.1(215.3)134016
TAJ GVK HOTL 181.35(180.5)6970
TANLA 41.2(41.2)192706
TRANSCORP IN 56.65(59.55)34780
TRANSGENE BI 2.44(2.36)53105
TRANSPORT CO 294.55(289.9)4878
USHER AGRO 8.75(9)22852
VICEROY HOTE 20.4(19.75)319115
VIJAY TEXTIL 44.8(44.2)8153
VIMTA LABS 173.25(172.8)5127
VIRAT CRANE 47.4(45.15)16496
VIRINCHI 139.25(132.65)79136
VISAKA IND. 755.7(774.4)60685
VISTA PHARMA 45.7(43.55)19319
VIVIMED LABS 105.95(104.45)202556
VST INDUS. 3177.55(3149.2)198
WATERBASE 386.35(381.85)432467
XLENERGY 3.81(3.85)15995
YBRANTDIGI 5.99(5.84)2513738
ZEN TECH 153.6(152.15)114668
ZENOTECH 51.25(48.9)35549

ఎన్ఎస్ఇ-500 (NSE) — షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 737.55(740.4)61779
AARTIIND 1170.6(1149.35)77402
ABAN 215.55(209.6)3929454
ABB 1435.1(1433.3)99155
ABFRL 177.5(171.35)1111510
ABGSHIP 13.6(13.65)20397
ACC 1809.95(1801.35)312489
ADANIENT 193.15(183.3)11521764
ADANIPORTS 423.8(409.85)5448214
ADANIPOWER 46.4(44.25)47663047
ADANITRANS 209.65(212.6)1147372
AEGISCHEM 294.85(289.2)205864
AHLUCONT 387.05(373.5)90942
AIAENG 1597.75(1572.4)124100
AJANTPHARM 1523.15(1483.35)283516
AKZOINDIA 1864.85(1856.75)9003
ALBK 73.05(73.6)2095696
ALLCARGO 215.55(212.25)923276
ALOKTEXT 3.9(4)5967459
AMARAJABAT 862(839.75)638787
AMBUJACEM 273.9(273.45)1304360
AMTEKAUTO 28.65(28.7)385909
ANANTRAJ 78.95(73.95)15773837
ANDHRABANK 58.7(59.4)2694216
APARINDS 839.55(832.75)17685
APLLTD 526.85(524.95)23478
APOLLOHOSP 1196.3(1160.1)232491
APOLLOTYRE 280.6(270.9)5282717
ARVIND 447.55(452.1)1575673
ASHIANA 191.05(186.35)606110
ASHOKA 251.9(250.15)224290
ASHOKLEY 127.45(126.95)8969607
ASIANPAINT 1185.25(1172.05)1151320
ASTRAL 824.45(811)37459
ASTRAZEN 1247.9(1233)14601
ATUL 2809.1(2836.6)13108
AUROPHARMA 671.15(668.3)1520200
AVANTIFEED 2695(2547.4)250773
AXISBANK 563.25(559.9)3249056
BAJAJ-AUTO 3279.85(3264.45)113508
BAJAJCORP 491.2(487.6)30571
BAJAJELEC 567.65(540.35)2190561
BAJAJFINSV 5127.2(5062.55)151818
BAJAJHIND 17.3(17.05)5805402
BAJAJHLDNG 2829.8(2828.5)10840
BALKRISIND 1210.7(1205.3)457154
BALLARPUR 18.3(18.45)3176005
BALMLAWRIE 279.3(273.5)194398
BALRAMCHIN 139.9(137.15)2291139
BANKBARODA 161.8(163.9)11233822
BANKINDIA 172.25(174.65)2954958
BASF 2132.15(2142.5)13711
BATAINDIA 764.8(767.35)418312
BBTC 1610.4(1613.55)109023
BEML 1550(1530.8)402933
BERGEPAINT 266.35(265.65)556172
BFUTILITIE 521.25(528.55)909116
BGRENERGY 140.4(141.25)159134
BHARATFIN 1034.9(1003.65)746721
BHARATFORG 738.85(726.95)1719262
BHARTIARTL 540(523)7218024
BHEL 102.35(100.75)19274135
BHUSANSTL 68.95(68.7)3289373
BIOCON 540.95(541.65)816697
BIRLACORPN 1244.25(1210.35)78913
BLISSGVS 210.95(210.1)755865
BLUEDART 4728(4631.65)18277
BLUESTARCO 819.75(815)22450
BOMDYEING 277.9(279.1)1755114
BOSCHLTD 19693.15(19652.65)15105
BPCL 487.7(491.5)2939239
BRFL 95.95(101)312989
BRIGADE 308.25(307.65)50061
BRITANNIA 4644.1(4626.4)132058
CADILAHC 440.2(431.5)1383248
CANBK 364.85(362.55)1993083
CAPF 727(728)319355
CARERATING 1328.35(1330)195830
CASTEXTECH 7.05(6.85)1321011
CASTROLIND 195(191.45)4128764
CCL 302(299.25)265331
CEATLTD 1977.5(1941.15)675479
CENTRALBK 76.05(76.75)844943
CENTURYPLY 344.3(349.2)184844
CENTURYTEX 1435(1436.75)592765
CERA 3793.6(3756.25)2848
CESC 1087.25(1090.05)585509
CHAMBLFERT 159.15(160.65)374070
CHENNPETRO 422.85(423.3)513644
CHOLAFIN 1308.1(1309.5)210100
CIPLA 615.15(616.75)1072254
CLNINDIA 608.3(612.9)25182
COALINDIA 278.75(277.8)3344950
COLPAL 1100.7(1094.35)311773
CONCOR 1379.3(1376.3)130239
COROMANDEL 569.85(576.2)76157
CORPBANK 41.15(41.3)294229
COX&KINGS 272.6(270)195427
CRISIL 1919.25(1895.35)30002
CUB 176(176.7)613721
CUMMINSIND 957.2(972.95)275586
CYIENT 578.05(576.1)81126
DABUR 358.2(355)1200209
DALMIABHA 3103.55(3101.05)199969
DBCORP 360.55(355.95)85174
DBREALTY 74.75(71.2)3051403
DCBBANK 196.75(194.85)820335
DCMSHRIRAM 563.4(556.8)125445
DEEPAKFERT 431.45(426.2)170213
DELTACORP 303.4(306.4)1103865
DEN 110.3(109.15)469687
DENABANK 26.7(26.95)4589290
DHANUKA 791.9(773.75)61438
DHFL 611.5(588.55)3966512
DISHTV 84.65(84.55)3580315
DIVISLAB 1107.65(1106.55)568810
DLF 259.95(257.5)7238574
DREDGECORP 872.05(884)417026
DRREDDY 2473.4(2410.8)639900
DYNAMATECH 2307(2243.45)6921
ECLERX 1537.75(1549.8)54666
EDELWEISS 292.7(285.35)2816594
EICHERMOT 29237(28570.75)52777
EIDPARRY 382.8(379.75)187512
EIHOTEL 154(151.35)162418
ELECTCAST 42.35(42.15)2692384
ELGIEQUIP 311(303.3)160756
EMAMILTD 1327.95(1328.65)51120
ENGINERSIN 200.2(199.5)1541725
EROSMEDIA 241.7(227.25)3841694
ESCORTS 795.1(788.55)1289966
ESSDEE 65.4(62.3)52943
ESSELPACK 291(289.5)24073
EVEREADY 445(440.65)63085
EXIDEIND 227.1(222.1)1687260
FCONSUMER 75.15(75.65)3399924
FDC 243.15(243.9)140307
FEDERALBNK 112.1(108.65)11491142
FINCABLES 713.6(696.6)44561
FINPIPE 664.15(663.15)45997
FLFL 384.4(388.15)114644
FORTIS 163.3(164.05)7027626
FSL 41.4(40.5)4916516
GAIL 494.4(496.7)1170141
GATI 139.25(136.8)1749010
GDL 239.5(234.55)117516
GEPIL 781.05(768.55)29514
GESHIP 411.65(407.5)75103
GET&D 460.5(456.25)73127
GILLETTE 6725(6749.8)4911
GLAXO 2488.2(2477.55)12309
GLENMARK 591.6(589.4)823697
GLOBOFFS 40.9(41.6)38891
GMDCLTD 172.25(168.55)601118
GMRINFRA 21.2(21.05)36937018
GODFRYPHLP 1019.25(988.7)245562
GODREJCP 990.05(989.45)223136
GODREJIND 616.3(612.45)407281
GODREJPROP 725.25(714.75)158709
GPPL 137.3(138.85)728835
GRANULES 139.45(135.15)2411578
GREAVESCOT 141.45(141.85)818806
GREENPLY 371.25(371.25)142847
GRINDWELL 556.75(551.9)15033
GRUH 500.4(495.15)142132
GSFC 154.3(152.05)2184348
GSKCONS 6398.45(6402.8)1933
GSPL 223(219.05)612476
GUJFLUORO 885.65(894.25)33742
GUJGASLTD 870.9(849.55)71001
GULFOILLUB 973.25(999.35)15748
GVKPIL 20.05(20)4177184
HATHWAY 40(39.75)146271
HAVELLS 566.05(562.85)1638665
HCC 41.95(41.65)8479972
HCL-INSYS 59.8(59.45)4110562
HCLTECH 900.05(893.1)746146
HDFC 1725.2(1703.2)2302884
HDFCBANK 1863.6(1859.9)717717
HDFCBANK 1865(1880)75000
HDIL 63.95(62.15)24187288
HEIDELBERG 168.65(164.65)1318710
HEROMOTOCO 3744.65(3738.9)234199
HEXAWARE 358.7(352)1180162
HFCL 33.1(33.9)11968476
HIMATSEIDE 398.45(394.35)201376
HINDALCO 276.4(279.8)7084973
HINDCOPPER 99.5(99.9)4228939
HINDPETRO 415(418.85)3595907
HINDUNILVR 1356.55(1352.25)568451
HINDZINC 313.8(317.85)1255238
HMT 41.95(43)5437
HMVL 250.7(255.9)35336
HONAUT 18772.45(18821.3)1061
HOTELEELA 22.55(23.4)1383161
HSIL 493.8(495.1)37243
HTMEDIA 108.1(103.4)6243461
IBREALEST 221.25(219.25)4868931
IBULHSGFIN 1198.95(1183.95)1208082
ICICIBANK 312.9(314.7)6366054
ICRA 3932.05(3886.6)1925
IDBI 63.8(64.4)5704149
IDEA 115.8(104.55)79361220
IDFC 64.45(61.7)10466801
IFBIND 1432.65(1423.45)34522
IFCI 30.6(29.2)37744897
IGARASHI 847.2(849.9)17556
IIFL 694.1(670.45)146306
IL&FSTRANS 94.35(94.2)1153993
INDHOTEL 132.8(125.9)3416479
INDIACEM 199.05(190.35)11848536
INDIANB 379.25(380.15)750983
INDOCO 276.7(278.85)37729
INDUSINDBK 1698.2(1646.6)1134406
INEOSSTYRO 1078.3(1066.05)18138
INFRATEL 372.6(379.05)1576172
INFY 1012(1015.4)5512988
INGERRAND 888.6(873.6)54867
INOXLEISUR 287.85(281.75)71346
INOXWIND 144.5(143.55)184498
INTELLECT 172.25(174.9)501231
IOB 24.15(23.05)5906944
IOC 383.85(387.3)3073155
IPAPPM 347.3(330.85)550938
IPCALAB 583.55(580.15)119346
IRB 243.6(236.75)2671591
ITC 262.9(261.55)9211954
J&KBANK 81.65(81.55)326451
JAGRAN 180.5(177.65)1612094
JAICORPLTD 205.2(202.75)6864179
JBCHEPHARM 329.1(331.75)50065
JBFIND 228.55(228.65)153521
JCHAC 2691.15(2673.05)5571
JETAIRWAYS 870.55(865.2)3235147
JINDALPOLY 414.35(419.05)80427
JINDALSTEL 239.05(244.55)22890636
JISLJALEQS 134.85(136.25)13697522
JKCEMENT 1134.65(1123.95)31172
JKIL 317.95(314.35)67457
JKLAKSHMI 447.6(447.9)120445
JKTYRE 154.9(150.6)3239153
JMFINANCIL 157.35(157.35)675327
JPASSOCIAT 25.1(24.4)67847289
JPINFRATEC 23.25(23.1)5620207
JPPOWER 8.25(8.15)9119559
JSWENERGY 91.6(91.05)5196211
JSWHL 1784.35(1778.7)10834
JUBILANT 770.3(787.15)227074
JUBLFOOD 1904.35(1838.75)1270276
JUSTDIAL 551.25(516.05)7161243
JYOTHYLAB 385.15(380.45)292691
KALPATPOWR 488.95(486.15)156948
KANSAINER 566.95(563.9)41126
KEC 373.5(372.75)382564
KESORAMIND 158.7(143.05)8705793
KIRLOSENG 387.55(386.85)20066
KITEX 312.95(306.05)222025
KOLTEPATIL 372.7(357.5)757601
KOTAKBANK 1003.05(1000.4)2147402
KPIT 202.25(203.8)2096910
KRBL 623.55(611.85)221350
KSCL 538.8(534.4)377986
KSK 16.25(15.5)1039775
KTKBANK 157.7(155.45)5646084
KWALITY 116.8(112.95)2393829
L&TFH 175.15(172.4)4094056
LAKSHVILAS 148.6(148.2)593215
LAOPALA 630.15(635.4)6272
LAXMIMACH 6508.25(5951.95)59217
LICHSGFIN 571.25(567.6)1746240
LITL 1.6(1.55)1125603
LT 1314.9(1315.7)2418902
LUPIN 900.15(878.15)2694063
M&M 756.35(756)1255982
M&MFIN 484.3(478.75)2175919
MAGMA 172.25(170.45)57540
MAHINDCIE 253.85(255.2)361044
MAHLIFE 459.6(453.85)128792
MANAPPURAM 120(119.8)4135304
MANPASAND 485.75(475.05)243669
MARICO 326.95(323.35)1392301
MARKSANS 41.75(40.25)8634924
MARUTI 9433.85(9386.25)732512
MAYURUNIQ 525.35(505.75)66293
MCDOWELL-N 3953.25(3688.85)1226707
MCLEODRUSS 191.2(195.95)559269
MERCK 1346.45(1361)51392
MHRIL 359.05(341.15)257798
MINDACORP 213.85(213.3)621673
MINDTREE 602.3(599.9)908732
MMTC 70.85(71.2)2201857
MOIL 245.4(242.35)970113
MONSANTO 2499.85(2493.55)4611
MOTHERSUMI 381(375.35)3591700
MOTILALOFS 1576.15(1495)366282
MPHASIS 714(715.85)107123
MRF 72905.9(71219.85)9189
MRPL 128.55(128.2)1124339
MTNL 28.95(29.35)3800327
MUTHOOTFIN 471.65(461.95)508207
NATCOPHARM 998.8(975.7)409314
NATIONALUM 87.35(88.05)7996016
NAUKRI 1414.5(1377.3)201861
NAVKARCORP 205.35(205.95)1146015
NCC 132.05(132.65)4058801
NETWORK18 60.6(60.25)5203993
NHPC 33.55(33.75)8775202
NIITTECH 669.5(653.15)424659
NITINFIRE 9.05(8.25)1006643
NLCINDIA 111.55(110.9)2324252
NMDC 158.55(154.75)6408793
NTPC 177.5(177.1)10359225
OBEROIRLTY 489.7(487.45)552213
OFSS 4101.65(4060.75)68647
OIL 380.5(381.55)577285
OMAXE 228.8(228.3)577441
ONGC 198.45(199.5)6812787
ORIENTBANK 124.3(124)2225337
ORIENTCEM 175.65(168.8)882669
ORISSAMINE 2044.5(2056.25)8899
PAGEIND 24454.85(24595.7)16188
PARSVNATH 29(29.65)424715
PCJEWELLER 492(486.6)2945382
PEL 2853.5(2819.3)103510
PERSISTENT 719.6(708.5)382387
PETRONET 252.15(252.7)1632589
PFC 125.05(125.3)3271513
PFIZER 2049.5(2040.75)14299
PFS 38.15(37.85)2067622
PGHH 9326.25(9309.5)5368
PHOENIXLTD 575.1(580.6)339513
PIDILITIND 910.2(905.6)416415
PIIND 981.3(983.8)74244
PNB 176(176.45)15500426
POLARIS 394.85(385.7)177535
POWERGRID 201.25(200.35)2769503
PRAJIND 122.85(120.15)8619699
PRESTIGE 335.05(338.6)112158
PRISMCEM 134.9(120.85)4453504
PTC 119.75(120.4)1171852
PUNJLLOYD 26.5(26.15)4640057
PURVA 163.05(163.9)347098
PVR 1419(1399)305612
RADICO 319.1(308)4396180
RAIN 421.1(432.75)3463199
RAJESHEXPO 820.55(847.75)784342
RALLIS 274.65(274.55)620881
RAMCOCEM 800.25(801.35)248081
RAMCOSYS 541(558.35)91046
RATNAMANI 1088.2(1104.05)49947
RAYMOND 1109.5(1097.3)632508
RCF 103.45(103.7)5272376
RCOM 34(33.3)423033249
RECLTD 161.45(161.95)4050226
REDINGTON 183(183)225725
RELAXO 679.55(680.4)25489
RELCAPITAL 600.8(596.35)6704346
RELIANCE 923.25(920.3)3401905
RELINFRA 578.15(565.55)4467467
RENUKA 16.9(17.1)2968594
REPCOHOME 715.2(696.45)288143
RIIL 638.15(620.85)2107320
RKFORGE 864.35(859.85)62850
RNAVAL 57.2(57.65)17732072
ROLTA 78.9(77.65)7087331
RPOWER 58.7(58.45)28059455
RTNPOWER 7.6(7.75)22788187
RUCHISOYA 18.9(19)2697649
SADBHAV 413.8(414.7)194467
SADBHIN 140.4(142.35)155162
SAIL 97.4(97.9)19505394
SANOFI 4648.35(4671.55)2161
SBIN 306.35(308.5)14580575
SCHAEFFLER 5799.45(5806.35)1085
SCHNEIDER 129.35(129.45)255413
SCI 96.25(96.5)1719588
SHARDACROP 467.3(469.05)25262
SHILPAMED 606.8(621.7)66102
SHK 291.55(289.55)124363
SHOPERSTOP 536.8(531.95)153601
SHREECEM 18964.5(17978.35)26615
SHRIRAMCIT 2124.6(2135.8)6325
SIEMENS 1286.7(1277.05)178651
SIMPLEXINF 585.25(591.4)158337
SINTEX 27(26.6)6580426
SITINET 25.45(25.4)127384
SJVN 38.15(38.5)8676113
SKFINDIA 1884.15(1882.3)6454
SMLISUZU 927.95(915.55)58793
SNOWMAN 60.15(60.8)5411019
SOBHA 605.55(610)279488
SOMANYCERA 942.3(953.1)35699
SONATSOFTW 277.75(268.3)339289
SOUTHBANK 32.9(31.3)26131714
SPARC 508.15(509.6)227451
SREINFRA 98(99.8)5327175
SRF 1954.65(1934.4)191711
SRTRANSFIN 1480.05(1468.85)699800
STAR 819.35(822.05)337230
STCINDIA 179.1(182.4)21691
SUNDARMFIN 1868.55(1855.4)17325
SUNDRMFAST 566.05(569.2)127650
SUNPHARMA 578.75(581.2)4600683
SUNTV 1037.95(1028.2)1065076
SUPREMEIND 1351.45(1293.05)65816
SUVEN 216(215.25)934476
SUZLON 15.55(15.8)40521579
SWANENERGY 193.55(194.35)1037322
SYMPHONY 1960.5(1728.15)122305
SYNDIBANK 79.5(80.65)2862032
SYNGENE 573.2(570.65)99552
TAKE 169.8(170.1)1255012
TATACHEM 757.6(754.4)844578
TATACOFFEE 167.7(166)1379031
TATACOMM 672.2(674.7)447487
TATAELXSI 1005.85(998.35)699783
TATAGLOBAL 312.95(312.25)1896601
TATAMOTORS 431.6(429.95)7021611
TATAMTRDVR 253.7(255)2139946
TATAPOWER 99.55(99.6)11646646
TATASPONGE 1015.2(1010)203261
TATASTEEL 770.7(760.25)7136203
TBZ 122.95(121.9)350862
TCS 2689.2(2657.1)576853
TECHM 525.45(522.55)1756809
TECHNO 420.15(395.55)604024
TEXRAIL 114.1(113.4)882112
THERMAX 1236.75(1237.45)42328
THOMASCOOK 249.5(249.45)315823
TIDEWATER 7545.35(7613.05)8286
TIMKEN 923.55(886.65)94127
TITAN 909.7(892.9)4036882
TNPL 480(462.5)368458
TORNTPHARM 1420.75(1393.9)271607
TORNTPOWER 280.45(280.6)1060647
TREEHOUSE 15.05(15.1)53729
TRIDENT 90.25(89.7)1242908
TRITURBINE 132.4(130.5)160919
TTKPRESTIG 8042.4(7718.45)18475
TTML 7(7)1283136
TV18BRDCST 63.6(60)14813244
TVSMOTOR 766.95(766.55)472957
TVSSRICHAK 3824.9(3806.3)8656
TVTODAY 429.55(429)78760
UBL 1151.35(1078.85)1422783
UCOBANK 32.8(33.3)1980612
UFLEX 488.65(479.25)177400
ULTRACEMCO 4395.8(4345.5)165179
UNICHEMLAB 351.3(347.35)735299
UNIONBANK 145.3(147.5)3766980
UNITECH 9.95(9.5)189709284
UPL 774.2(781.65)887317
VAIBHAVGBL 708.95(717.1)24182
VAKRANGEE 404.55(411.75)2832564
VEDL 339.55(339.1)9693755
VIDEOIND 24.85(23.7)16903765
VIJAYABANK 68(67.95)2094100
VINATIORGA 998.75(998.45)9519
VIPIND 352.05(360.75)992091
VOLTAS 646.35(645.7)1027065
VRLLOG 428.85(435.45)87299
VSTIND 3205.2(3155.85)643
VTL 1426.7(1448.25)36038
WABAG 630.75(633.5)52522
WABCOINDIA 7485.45(7461.75)2124
WELCORP 152.2(144.8)1655604
WELSPUNIND 71.15(70.95)4210698
WHIRLPOOL 1569.75(1544.05)14239
WIPRO 309.55(311.65)1613205
WOCKPHARMA 937(926.7)1246677
WONDERLA 391.55(364.05)283950
ZEEL 586.85(580)1568108
ZEELEARN 45.15(45.75)314549
ZENSARTECH 868.4(863)3910
ZYDUSWELL 1033.95(1003.05)13712

ఆ స్వామే రక్షించాడు

» ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్య

» మెట్లమార్గంలో తిరుమలకు



తిరుమల, జనవరి 5: జగద్రక్షకుడైన శ్రీవేంకటేశ్వర స్వామే తనను రక్షించాడని సీనియర్ ఐఏఎస్ అధికారి, టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. 'ఎమ్మార్' వ్యవహారంలో సీబీఐ కేసును హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో ఆయన శుక్రవారం సాయంత్రం శ్రీవారిమెట్టు మార్గం ద్వారా కాలినడకన తిరుమల చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తనకు తెలిసిన, తెలియని అనేక మంది ప్రార్థనలతో, స్వామి అనుగ్రహంతో తనను హైకోర్టు నిర్దోషిగా ప్రకటించిందన్నారు. ఉద్దేశపూర్వకంగా తాను ఏ తప్పూ చేయలేన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంతకుముందు దక్కిన ఆదరణ ఇకపైనా ఉంటుందని ఆశిస్తున్నానన్నారు. ఎల్వీ తిరుమల ప్రధాన కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి పుష్కరిణిలో స్నానం చేసి వరాహస్వామిని దర్శించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఫారము-7

30/2013 చట్టం లోని సెక్షన్ (1) 19 మరియు రూలు (1) 25 ప్రకారం

రూఢీ ప్రకటన

ఆర్.సి.బి1/23/2016 Gazette No. 86/KST/2017, Dated : 21-12-2017

క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కృష్ణాజిల్లా మండవల్లి మండలం భైరవపట్నం గ్రామములో గల ఎ. 0.67 సెంట్లు భూమి ప్రజాహిత కార్యక్రమాల నిమిత్తం అనగా **"విజయవాడ-గుడివాడ-భీమవరం-నిడదవోలు రైల్వే స్టేషన్‌ల మధ్య విద్యుత్ తో కూడిన రెండు రైల్వే లైన్ల నిర్మాణమునకు గాను"** అవసరమని అనుగుణమైన ప్రభుత్వముగా అధీకృతులైన కృష్ణాజిల్లా కలెక్టరు గారు భావించుచున్నందున, చట్టం ప్రకారము సదరు 15 లోని సెక్షన్ 30/2013 భూములయందు ఆసక్తి గల వ్యక్తుల నుండి ఏ విధమైన అభ్యంతరములు రానందున చట్టం 30/2013 కేంద్ర చట్టం (30/2013లోని సెక్షన్ 19(1) ప్రకారము ఈ డిక్లరేషన్ చేయుచున్నారు.

దిగువ షెడ్యూలులో పేర్కొనిన ఎ. 0.67 సెంట్లు భూమి, చట్టం 30/2013 కేంద్ర చట్టం 30/2013లోని సెక్షన్ 19 (1) ప్రకారము డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) యస్.సి. రైల్వే, విజయవాడ వారిచే ప్రజాహిత కార్యక్రమాలకు అనగా **"విజయవాడ-గుడివాడ-భీమవరం-నిడదవోలు రైల్వే స్టేషన్ ల మధ్య విద్యుత్ తో కూడిన రెండు రైల్వే లైన్ల నిర్మాణమునకు గాను"** అంతే మొత్తము కొద్ది ఎక్కువ లేక తక్కువ భూమి అవసరమని కృష్ణాజిల్లా కలెక్టరు గారు ధ్రువీకరించుచున్నారు.

షెడ్యూలు

గ్రామము: భైరవపట్నం మండలము: మండవల్లి జిల్లా: కృష్ణా

వ నెం.	సర్వే నెం./ సబ్ డివిజన్	మొత్తం విస్తీర్ణం (ఎ. లలో)	సేకరించవలసిన విస్తీర్ణము (ఎ.లలో)	ఆసక్తిగల వ్యక్తుల పేర్లు మరియు చిరునామా	హద్దులు: ఉత్తరం	దక్షిణము	తూర్పు	పడమర	చెట్లు కట్టడములు ఏమైనా
1	44/4ఎ	0.01	0.01	విశ్వనాథ కృష్ణమూర్తి	42	44/4బి	44/4సి	44/1	--
2	44/4సి	0.05	0.05	దంతులూరి శ్రీనివాసరాజు	42	44/4బి	44/5ఎ	44/4ఎ	--
3	44/5ఎ	0.02	0.02	దంతులూరి శ్రీనివాసరాజు	42	44/5బి	44/8	44/4సి	--
4	45/1ఎ	0.01	0.01	ఇందుకూరి సత్యనారాయణరాజు	46	45/1బి	45/2ఎ	44	--
5	45/2ఎ	0.04	0.04	వెంకటసత్య జయలక్ష్మి బాయిల్ రైస్ మిల్	46	45/2బి	45/3ఎ	45/1ఎ	ప్రహరీగోడ మరియు కొబ్బరి చెట్లు-11
6	45/3ఎ	0.02	0.02	వెంకటసత్య జయలక్ష్మి బాయిల్ రైస్ మిల్	46	45/3బి	45/4ఎ	45/2ఎ	ప్రహరీ గోడ
7	45/4ఎ	0.03	0.03	ఇందుకూరి సత్యనారాయణ రాజు	46	45/4బి	96	45/3ఎ	ప్రహరీగోడ మరియు కొబ్బరి చెట్లు-2
8	96/1ఎ	0.13	0.13	ఇందుకూరి త్రిమూర్తి రాజు	95	96/1బి	96/2ఎ	45	వేపచెట్లు-2 కొబ్బరి చెట్లు-7 మరియు తాడిచెట్లు-2
9	96/2ఎ	0.10	0.10	ఇందుకూరి వెంకట శ్రీకృష్ణంరాజు	95	96/2బి	96/3ఎ	96/1ఎ	కొబ్బరి చెట్లు-8
10	96/3ఎ	0.09	0.09	ఇందుకూరి వెంకట శ్రీకృష్ణంరాజు	95	96/3బి	96/4ఎ	96/2ఎ	కొబ్బరి చెట్లు-7
11	96/4ఎ	0.09	0.09	ఇందుకూరి వెంకట శ్రీకృష్ణంరాజు	94	96/4బి	96/5ఎ	96/3ఎ	కొబ్బరి చెట్లు-6
12	96/5ఎ	0.06	0.06	ఇందుకూరి వెంకట శ్రీకృష్ణంరాజు	94	96/5బి	96/6ఎ	96/4ఎ	కొబ్బరి చెట్లు-6
13	96/6ఎ	0.02	0.02	బోయిన వెంకటేశ్వరరావు	94	96/6బి	98	96/5ఎ	తాటాకు ఇల్లు
		మొత్తం	0.67						

రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు భూసేకరణ అధికారి, గుడివాడ నందు సదరు భూముల ప్లాను ఉంచినందున పనిదినములలో కార్యాలయ వేళలందు పరిశీలించుకొనవచ్చును.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా యితర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగమును మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- బి. లక్ష్మీకాంతం, IAS కలెక్టర్, కృష్ణాజిల్లా.

పక్షుల ఆకలి తీర్చే 'గుడి'



గుడిలో వేదమంత్రాలు, భజనలు, గంటల చప్పుళ్లు వినిపిస్తాయి. కానీ తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం పల్లపువీధి రామాలయంలో కోయిల రాగాలు, పిచ్చుకల కిచకిచలు, గోడపిట్టల అరుపులు, ఉడత కూతలు, రామచిలుకల పలుకులు వినిపిస్తాయి. ఎందుకంటారా.. పక్షుల ఆకలి తీర్చేందుకు ఆ ఊరి గ్రామస్థులు తాము పండించిన వరికంకులను గుడి చుట్టూ కుచ్చెల్లా వేలాడదీసి ఉంచుతారు. ఇలా 50 ఏళ్లుగా పక్షులు తమ ఆకలిని తీర్చుకుంటున్నాయి.

-ప్రత్తిపాడు, తూర్పుగోదావరి జిల్లా

గల్ఫ్ వెళ్లేవారికి నైపుణ్య శిక్షణ

» రాష్ట్రంలో 3 కేంద్రాలు ఏర్పాటు.. ఏటా 24 వేల మందికి తర్ఫీదు

» యూఏఈతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం

» బాధితులకు ఏపీఎన్ఆర్‌టీ సాయం

అమరావతి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్‌లో ఉద్యోగాల కోసం వెళ్లే యువతకు తగిన శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలో మూడు అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటుకానున్నాయి. ఏటా 24 వేల మందికి శిక్షణ ఇస్తారు. మొదటిది రాజధాని అమరావతిలో ఏర్పాటుకానుంది. దీనికోసం రూ.4 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఏప్రిల్ నాటికి కేంద్రం ఏర్పాటు, శిక్షణ ప్రారంభిస్తారు. గల్ఫ్ దేశాలకు ఎక్కువగా వెళ్లే రాయలసీమ ప్రాంతంలోని కడప, ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళంలో మరో కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కేంద్రంలో ఏటా 8 వేల మందికి శిక్షణ ఇస్తారు. ఏపీఎన్ఆర్‌టీ వీటిని నిర్వహిస్తుంది. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, అక్కడికి వెళ్లాక ఇబ్బంది పడకుండా, వెనక్కి వచ్చే దారిలేక సతమతం అవ్వకుండా ఏపీకి-యూఏఈకి మధ్య ఒప్పందం కుదిరింది. సొంతంగా యూఏఈకి వెళ్లేందుకు ఎంపికైనా...వారికి కూడా తగిన శిక్షణ ఇస్తారు. గల్ఫ్‌లో మెకానిక్‌లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు, తాపీమేస్త్రీలు, రాడ్ బెండింగ్ వర్కర్లకు డిమాండ్ ఉంది. ఒక్కోసారి తగిన నైపుణ్యం లేకపోవడం వల్ల అనుకున్నంత జీతాలు ఇవ్వడం లేదు. సరైన శిక్షణ, నైపుణ్యంతో వెళ్తే మామూలుగా ఇచ్చే జీతం కంటే 10-20శాతం ఎక్కువ వచ్చే అవకాశాలున్నాయని ఇటీవల గల్ఫ్ దేశాలకు ఏపీఎన్ఆర్‌టీ ఛైర్మన్ వేమూరి రవికుమార్ వెళ్లినప్పుడు అక్కడి కంపెనీలే చెప్పాయి.

ప్రవాసులకు ప్రమాద బీమా!

ప్రవాసాంధ్రులకు ఏపీఎన్ఆర్‌టీ బీమా కల్పించనుంది. ఇటీవల ప్రకటించిన ప్రవాసుల సంక్షేమం, అభివృద్ధి విధానం కింద, ఇందుకు అవసరమైన రూ.25 కోట్లను ప్రభుత్వం శుక్రవారం మంజూరు చేసింది. గల్ఫ్ దేశాలే కాకుండా సింగపూర్, మలేషియాలకు వెళ్లి చిరుద్యోగాలు చేసుకుంటున్న ప్రవాసులకు, అమెరికా వెళ్లి చదువుకుంటున్న విద్యార్థులకూ బీమా కల్పిస్తామని ఏపీఎన్ఆర్‌టీ చైర్మన్ రవికుమార్ తెలిపారు. మూడేళ్లపాటు బీమాకు అవసరమైన ప్రీమియం రూ.225ను ఏపీఎన్ఆర్‌టీ చెల్లిస్తుంది. లబ్ధిదారు మూడేళ్లకు కలిపి రూ.150 చెల్లిస్తే చాలు. ఈ పథకం కింద లీగల్ బీమా, ఆరోగ్య బీమా, డెత్ బెనిఫిట్‌లు ఉంటాయి. ఏజెంట్లు, కాంట్రాక్టర్లు ఉద్యోగాల పేరిట ఎవరినైనా గల్ఫ్‌కు తీసుకెళ్లి మోసం చేసిన సందర్భాల్లో...అక్కడి భారతీయ ఎంబసీ సర్టిఫై చేస్తే వెంటనే బాధితులను రాష్ట్రానికి తీసుకొచ్చే బాధ్యతను ఏపీఎన్ఆర్‌టీ తీసుకుంటుంది. ప్రయాణ ఖర్చులను భరిస్తుంది. అత్యవసర సహాయం కింద రూ.25 వేల వరకు సాయం చేస్తుంది. న్యాయపరంగా అండగా ఉంటుంది. ఈ మొత్తాన్ని మళ్లీ లీగల్ బీమా నుంచి ఏపీఎన్ఆర్‌టీ తీసుకుంటుంది. లక్ష వరకు ఆరోగ్య బీమా ఉంటుంది. ఒకవేళ ఎవరైనా చనిపోతే రూ.10 లక్షల బీమా మొత్తాన్ని వారి కుటుంబసభ్యులకు అందిస్తారు.

త్రినాథరావునే ఎస్పీపీగా నియమించాలి

వాకపల్లి బాధితుల కేసులో హైకోర్టు స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా, వాకపల్లి అత్యాచార బాధితుల కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్(ఎస్పీపీ)గా డాక్టర్ పల్లా త్రినాథరావును వారం రోజుల్లోగా నియమించాలని ఏపీ ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. పల్లా త్రినాథరావుపై డిసెంబరు 29న కేసు నమోదైందని, దానికీ వాకపల్లి అత్యాచార బాధితుల కేసుకూ సంబంధం ఉందని, ఆయన్ను స్పెషల్ పీపీగా నియమించడానికి వీల్లేదంటూ ప్రభుత్వం తరఫు న్యాయవాది చేసిన వాదనలను కోర్టు తోసిపుచ్చింది. 'ఎంతో మంది ప్రభుత్వ అధికారుల మీద కేసులున్నాయిగా... వారు విధుల్లో కొనసాగడం లేదా?' అని ప్రశ్నించింది. బాధితులు త్రినాథరావును స్పెషల్ పీపీగా నియమించాలని అక్టోబరులో విజ్ఞప్తి చేస్తే దానిపై చర్యలు తీసుకోకుండా డిసెంబరు చివరిలో ఎఫ్ఐఆర్ ఉందని అభ్యంతరం చెప్పడాన్ని హైకోర్టు తప్పు పట్టింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం. సత్యనారాయణమూర్తి శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. ఎస్పీపీని నియమించాలని కోరుతూ వాకపల్లి అత్యాచార బాధితులు పంగి శ్రీదేవి, మరో 8 మంది హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంలో హైకోర్టు గురువారమే పల్లా త్రినాథరావును స్పెషల్ పీపీగా నియమించాలని ఆదేశించింది. అయితే... ఆయనపై క్రిమినల్ కేసులు ఉన్నాయని హోంశాఖ తరఫు న్యాయవాది అభ్యంతరం చెబుతూ పిటిషన్ వేయగా కోర్టు పై విధంగా తీర్పునిచ్చింది.

ప్రతి లక్ష మందికి 48 కాలేజీలు!

న్యూఢిల్లీ, జనవరి5(ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యకు సంబంధించి అఖిలభారత సర్వే 2016-17 నివేదికను కేంద్ర మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ విడుదల చేశారు. శుక్రవారం ఢిల్లీలో సర్వే ఫలితాలను వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్నత విద్య అందిస్తున్న యూనివర్సిటీలు, కళాశాలలు, విద్యాసంస్థల వివరాలు క్రోడీకరించి నివేదికను సిద్ధం చేసినట్లు ప్రకటించారు. మొత్తం 864 యూనివర్సిటీలు, 40,026 కళాశాలలు, 11669 స్టాండ్ ఎలోన్ ఇనిస్టిట్యూట్లలోని వివరాలు పొందుపరిచారు. ఈ నివేదిక ప్రకారం ఏపీలో ప్రతి లక్షమందికి 48 కళాశాలలు అందుబాటులో ఉన్నాయి. ఈ సర్వేకు ఏపీ నుంచి ప్రొఫెసర్ పి.నరసింహరావు, రాష్ట్ర ఎస్సీఈఆర్‌టీ డైరెక్టర్ దామోదర్ రావు సహకరించారు.

సమాచార కమిషనర్ల నియామకంపై 12న భేటీ

అమరావతి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సమాచార కమిషనర్ల ఎంపిక-నియామకం కోసం ఉన్నతస్థాయి త్రిసభ్య కమిటీ ఈ నెల 12న భేటీ కానుంది. ఈ కమిటీలో సీఎం చంద్రబాబుతో పాటు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ఉన్నారు. ఒక ప్రధాన సమాచార కమిషనర్, ముగ్గురు సమాచార కమిషనర్లను ఈ కమిటీ ఎంపికచేస్తుంది. గత నెలలో ఈ సమావేశం జరగాల్సి ఉన్నా ప్రతిపక్ష నేత తాను హాజరుకాలేనని, తనకు బదులుగా మరొకరు హాజరవుతారని చెప్పడంతో సమావేశం వాయిదా వేశారు. సభ్యులు తప్ప, వారికి బదులు మరొకరు హాజరయ్యే అవకాశం లేదు. కోరం ప్రకారం ఇద్దరు సమావేశానికి హాజరైనా సరిపోతుంది. అయితే ఒకసారి చూద్దామనే ఉద్దేశంతో ప్రభుత్వం గతంలో వాయిదా వేసి, ఇప్పుడు సమావేశం తేదీని ప్రకటించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

O/o స్పెషల్ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి.నెం: C1/28/17 తేది: 04.01.2018

ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముల్కై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం క్రింద ప్రధాన కాలువ పై ఉప కాలువ - 4 పై 14 ఆర్ మైనర్ నిర్మాణ నిమిత్తం అవసరమైనవని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2015-16నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముల్కై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం క్రింద ప్రధాన కాలువ పై ఉపకాలువ - 4 పై 14ఆర్ మైనర్ నిర్మాణ నిర్మాణం కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప.గో మండలం : కొయ్యలగూడెం గ్రామం : గవరవరం

క్రమ సంఖ్య	సర్వే నెం/ స.డి.నెం	మొత్తం విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం	వర్గీకరణ	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామ	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు	
1	2	3	4	5	6	7				8	
1	11/1బి	1.43	0.13	స.పుంజ	కొలిచి వెంకటాచార్యులు తండ్రి కృష్ణావతారం	V.No.43 Parimpudi	11/2బి	11/1సి	11/1ఎ	జామాయిల్ తోట, టాటి-9	--
2	11/2బి	2.47	0.31	స.పుంజ	అమిరిశెట్టి రామారావు తండ్రి నారాయుడు	11/1బి	11/3బి	11/2సి	11/2ఎ	మొక్కజొన్న తోట	--
3	11/3బి	2.60	0.37	స.పుంజ	అన్నంరెడ్డి రామకృష్ణ తండ్రి సత్యం	11/2ఎ	13	11/3సి	33/3ఎ	పొగాకు పంట, తాటి-10	--
4	13/2బి	13.12	0.95	స.పుంజ	గూడపాటి నాగ వెంకట రత్నాజీ తండ్రి సుబ్బారావు	11	14	13/2సి	13/2ఎ	జామ-1, పొగాకు పంట, పశుగ్రాసం, ఉసిరి-1	--
5	14/2సి2	1.34	0.22	స.పుంజ	గూడపాటి నరసింహారావు తండ్రి పుత్రయ్య	14/3	14/2డి2	15	14/2సి1	--	--
6	14/2డి2	1.47	0.08	స.పుంజ	గూడపాటి నరసింహారావు తండ్రి పుత్రయ్య	14/2సి2	15	15	14/2డి1	--	--
7	15/1బి	6.85	0.50	స.పుంజ	గూడపాటి నాగ వెంకట రత్నాజీ తండ్రి సుబ్బారావు	14	16	15/1సి	15/1ఎ, 14	చెరుకు పంట (0.12), పొగాకు పంట (0.38)	--
8	16/1బి	6.84	0.61	స.పుంజ	గూడపాటి వివేక స్వామి తండ్రి పుత్రయ్య	15	18	16/1సి	16/1ఎ	పొగాకు పంట, మామిడి మొక్కలు-2	--
9	18/2	13.75	0.60	స.పుంజ	యాగంటి రాంబాబు తండ్రి కృష్ణారావు	16	19	18/3	18/1	పొగాకు పంట (0.20) చెరుకు పంట (0.40), తాటి-1	--
10	19/1బి	18.00	0.65	స.పుంజ	గారపాటి నరసింహారావు తండ్రి గంగరాజు	18	19/1సి, 160	19/1సి	19/1ఎ	చెరుకు పంట	--
11	160/1ఎ2	14.25	0.82	స.పుంజ	గోపిన రామచంద్రుడు తండ్రి వెంకటేశ్వరరావు	19	160/1బి2, 160/1ఎ3	160/1ఎ3	160/1ఎ1	ఖాళీ	--
12	160/1బి2		0.57	స.పుంజ	గోపిన వెంకన్న చౌదరి తండ్రి గోపాలకృష్ణ	160/1బి1, 1ఎ2	161	160/1బి3	160/1బి1	చెరుకు పంట తాటి-1	--
13	161/2	8.62	0.22	స.పుంజ	యాగంటి సుధాకర్ తండ్రి కృష్ణారావు	160	161/4	161/3	161/1	తాటి-2	--
14	161/4		0.20	స.పుంజ	యాగంటి హరిబాబు తండ్రి కృష్ణారావు	161/2	161/5	161/3	161/1	--	--
15	161/5		0.21	స.పుంజ	యాగంటి రాంబాబు తండ్రి కృష్ణారావు	161/4	162	161/3	161/1	--	--
16	162/1	9.28	0.03	స.పుంజ	గోపిన కృష్ణ తండ్రి వెంకటేశ్వర రావు	161	162/2	162	V.No.43 Kethavaram	వేప-1	కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్-1
	మొత్తం		6.47								

ఈ భూముల ప్లాన్లు శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్ నెం.1 కొవ్వూరు వారి కార్యాలయం నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు గాని నిర్వాసితులైన కుటుంబములు ఎవ్వరూనూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

రజనీకి సీఎం యోగం లేదు : కర్ణాటక జ్యోతిష్యుడు

చెన్నై, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు సర్పదోషం ఉన్నందువల్ల సీఎం అయ్యే యోగం లేదని కర్ణాటకకు చెందిన ప్రకాశ్ అమ్మునాయ్ అనే జ్యోతిష్యుడు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం రజనీ జాతక విశేషాల గురించి మీడియాతో మాట్లాడారు. మకరరాశికి చెందిన రజనీ సింహలగ్నంలో జన్మించడం వల్ల ప్రత్యర్థులెవ్వరూ పోటీ పడి ఆయనను ఓడించలేరన్నారు. అయితే, రజనీకి దగ్గరగా ఉన్న వారితో అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

O/o స్పెషల్ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి.నెం: C1/581/17 తేది: 04.01.2018

ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్-19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముల్కై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ నిర్మాణ నిమిత్తం అవసరమైనవని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2015-16నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముల్కై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ నిర్మాణం కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : పశ్చిమ గోదావరి మండలం : కొయ్యలగూడెం గ్రామం : దిప్పకాయలపాడు

క్రమ సంఖ్య	సర్వే నెం/ స.డి.నెం	మొత్తం విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం	వర్గీకరణ	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామ	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు	
1	2	3	4	5	6	7				8	
1	1/1బి	1.31	0.27	స.పుంజ	అల్లూరి వెంకట సంజీవ్ తండ్రి ఇంద్ర కుమార్	1/1ఎ	1/2	V.No20 కన్నాపురం	V.No.గోపా రామన్నపాలెం	--	--
2	1/3ఎ	54.68	0.91	స.పుంజ	అల్లూరి వెంకట సంజీవ్ తండ్రి ఇంద్ర కుమార్	1/2	1/3బి	V.No20 కన్నాపురం	V.No.గోపా రామన్నపాలెం	--	--
	మొత్తం		1.18								

ఈ భూముల ప్లాన్లు శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్ నెం.1 కొవ్వూరు వారి కార్యాలయం నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన ప్రాజెక్ట్ ప్రభావిత కుటుంబములు గాని నిర్వాసితులైన కుటుంబములు ఎవ్వరూనూ లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

O/o స్పెషల్ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి.నెం: C1/583/17 తేది: 04.01.2018

ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన భూములను మరియు వాటి విస్తీర్ణంలను ప్రజా ప్రయోజనముల్కై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం Additional Land Acquisition Area of Main Canal నిర్మాణ నిమిత్తం అవసరమైనవని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావించినందున, 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013 వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ స్పెషల్ కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19 (1) విభాగంననుసరించి ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనముల్కై అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం Additional Land Acquisition Area of Main Canal నిర్మాణ కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : పశ్చిమగోదావరి మండలం : కొయ్యలగూడెం గ్రామం : కన్నాపురం

క్రమ సంఖ్య	సర్వే నెం/ స.డి. నెం.	మొత్తం విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం	వర్గీకరణ	సంబంధిత ఆసామి పేరు మరియు చిరునామ	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు	
1	61/1బి1బి	0.53	0.05	స. నంజ	షేక్ మస్తాన్	61/1బి 1ఎ	61/1ఎ2	61/1సి 1ఎ	61/1ఎ 1ఎ	--	--
2	61/1సి1బి	1.22	0.30	స. నంజ	వల్లభనేని వెంకటలక్ష్మి భర్త సత్యనారాయణ	61/1సి 1ఎ	61/1ఎ2	61/1ఎ2	61/1బి 1ఎ	పొగాకు పంట	పైపులైన్, డ్రిప్
3	61/1డి2ఎ	0.13	0.13	స. నంజ	వల్లభనేని వెంకటలక్ష్మి భర్త సత్యనారాయణ	61/1ఎ2	61/1డి 1బి	61/1ఇ 2ఎ	61/1డి 2ఎ	పొగాకు పంట	పైపులైన్, డ్రిప్
4	61/1ఇ2ఎ	0.59	0.15	స. నంజ	శ్రీరాముల వీర బ్రహ్మాచారి తండ్రి వీరభద్రాచారి	61/1ఎ2	61/1ఇ 2బి	61/1ఈ 2ఎ	61/1డి2 ఎ	పొగాకు పంట	పైపులైన్, డ్రిప్
5	61/1ఈ2ఎ	5.05	0.10	స. నంజ	గ్రంధి లక్ష్మీకాంత శిరీష భర్త కాశీవిశ్వనాధం	61/1ఎ2	61/1ఈ 2బి	62	61/1ఇ 2ఎ	--	--
6	44/2ఎ2	0.36	0.01	స. పుంజ	గుడిమెట్ల సత్యవతి భర్త సత్యనారాయణ	44/2ఎ1	44/2బి	44/3ఎ2	45	పొగాకు పంట	--
7	44/3ఎ1	0.66	0.04	స. పుంజ	గుడిమెట్ల సత్యవతి భర్త సత్యనారాయణ	44/3ఎ1	44/3బి	61	44/2ఎ2	పొగాకు పంట	--
8	46/3బి1	0.17	0.08	స. పుంజ	పిన్నమనేని అప్పారావు తండ్రి వెంకయ్య	46/3ఎ	46/3బి2	61	47	పొగాకు పంట	--
9	46/3సి1	1.76	0.34	స. పుంజ	అల్లూరి ఉమాజయంతి భర్త వెంకటసత్యనారాయణ	46/3ఎ	46/3సి2	47	42	పొగాకు పంట	--
10	47/1బి1	0.35	0.06	స. పుంజ	షేక్ సయ్యద్ బాజీ తండ్రి షేక్ సిలార్	47/1ఎ	47/1బి2	46	46	పొగాకు పంట	--
11	47/2ఎ	0.52	0.01	స. పుంజ	షేక్ మహబూబ్ సుభాని తండ్రి షేక్ సిలార్	47/1బి1	47/2బి	47/2బి	46	పొగాకు పంట	--
12	45/1ఎ2	2.42	0.05	స. పుంజ	అప్పసాని సత్యనారాయణ తండ్రి హరినాథ్‌బాబు	45/1ఎ1	45/1బి	45/2ఎ2	45/1ఎ2	పొగాకు పంట	--
13	45/2ఎ2	0.98	0.02	స. పుంజ	షేక్ ముత్తంబీబి తండ్రి హుస్సేన్ సాహెబ్	45/2ఎ1	45/2బి	44	45/1ఎ2	పొగాకు పంట	--
14	42/3ఎ2	1.75	0.16	స. పుంజ	యాలమాటి శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ	42/3ఎ1	42/3బి	45	35	వరి పంట	--
15			0.14	స. పుంజ	అప్పసాని పద్మావతి భర్త సత్యనారాయణ					పొగాకు పంట	--
16	42/3సి1	0.21	0.09	స. పుంజ	యాలమాటి శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ	42/3బి	42/3సి2	46	33	వరి పంట	పైపులైన్
17	35/1బి	0.37	0.17	స. పుంజ	గునుపూడి మహాలక్ష్మి భర్త చిన్నబ్రహ్మయ్య	35/1ఎ	35/2	42	34	పొగాకు పంట	--
18	32/1బి1	0.08	0.03	స. పుంజ	కునుమూరి నారాయణరాజు తండ్రి సీతారామరాజు	32/1ఎ	32/1బి2	32/3బి1	21	పొగాకు పంట	--
19	32/3బి1	1.39	0.17	స. పుంజ	యాలమాటి శ్రీనివాస్ తండ్రి సత్యనారాయణ	32/1ఎ	32/3బి2	33	32/1బి1	పొగాకు పంట	--
20	31/3బి	1.57	0.05	స. పుంజ	వల్లభనేని లక్ష్మీకాంతం భర్త నాగేశ్వరరావు	31/3ఎ	31/8	31/4ఎ2	21	పొగాకు పంట	పైపులైన్, డ్రిప్
21	31/4ఎ2	0.78	0.16	స. పుంజ	వల్లభనేని లక్ష్మీకాంతం భర్త నాగేశ్వరరావు	31/4ఎ1	31/4బి	31/7ఎ2	31/3బి	పొగాకు పంట	పైపులైన్, డ్రిప్
22	31/7ఎ2	0.93	0.06	స. పుంజ	యాలమాటి వెంకటసునీత తండ్రి శ్రీనివాసు	31/7ఎ1	31/7బి	29	31/4ఎ2	--	--
23			0.06		ముప్పినసెట్టి సత్యనారాయణ తండ్రి కృష్ణమ్మ					--	--
24	21/1బి7బి	1.30	0.01	స. పుంజ	దుగ్గిరాల చంద్రశేఖర్ తండ్రి వెంకటేశ్వరరావు	21/1బి 7ఎ	V.No.30	21/1బి8 ఎ2	21/1బి 7బి	--	--
25	21/1బి8ఎ2	5.35	0.46	స. పుంజ	ఇందుకూరి భారతి భర్త సత్యనారాయణరాజు	21/1బి 8ఎ1	21/1బి 8బి	21/1బి 10ఎ2	21/1బి 7బి	పొగాకు పంట	--
26	21/1బి 10ఎ2	1.58	0.20	స. పుంజ	పిన్నమనేని ఆనందరావు తండ్రి సూరన్న	21/1బి 10ఎ	21/1బి 8బి	21/1సి 1బి	21/1బి 8ఎ2	పొగాకు పంట	--
27	21/1సి1బి		0.23	స. పుంజ	భూదాన భూమి	21/1సి 1ఎ	21/1బి 8బి	21/1డి 1బి	21/1బి 8ఎ2	పొగాకు పంట	--
28	21/1డి1బి	1.19	0.26	స. పుంజ	దేవోతుల ధర్మరాజు తండ్రి సుబ్బన్న	21/1డి 1ఎ1	21/1బి 8బి	21/1బి 18ఎ2	21/1సి 1బి	పొగాకు పంట	--
29	21/1ఇ1	0.04	0.04	స. పుంజ	అల్లూరి రేవతి భర్త భగవాన్‌చంద్ర బోస్	21/1బి1 8ఎ1	21/1బి 8బి	21/1బి 18ఎ2	21/1డి 1బి	పొగాకు పంట	--
30	21/1బి18 ఎ2	4.20	0.31	స. పుంజ	వల్లభనేని లక్ష్మీకాంతం భర్త నాగేశ్వరరావు	21/1బి1 8ఎ1	21/1బి 8బి	31	21/1ఇ1	పొగాకు పంట	--
31	21/1సి3ఎ	0.10	0.10	స. పుంజ	భూదాన భూమి	21/1బి 8బి	21/1సి 3బి	21/1డి 3బి	V.No.17 Dippakayalapadu	పొగాకు పంట	--
32	21/1డి3ఎ	1.38	0.29	స. పుంజ	దేవోతుల ధర్మరాజు తండ్రి సుబ్బన్న	21/1బి 8బి	21/1డి 3బి	21/1ఇ 3ఎ	21/1ఇ1	పొగాకు పంట	--
33	21/1ఇ3ఎ	1.81	0.23	స. పుంజ	వీరమళ్ళ వెంకటసత్యదుర్గా ప్రసాద్ తండ్రి గోవిందరావు	21/1బి 8బి	21/1ఇ 3బి	21/1ఎఫ్ 2ఎ	21/1డి 3ఎ	--	--
34	21/1ఎఫ్ 2ఎ	2.67	0.19	స. పుంజ	వీరమళ్ళ వెంకటసత్యదుర్గా ప్రసాద్ తండ్రి గోవిందరావు	21/1బి 8బి	21/1ఎఫ్ 2బి	21/1బి 18సి1	21/1ఇ 1ఎ	చెరుకు పంట	పైపులైన్
35					గద్దే సత్యవేణి భర్త శ్రీను					ఖాళీస్థలం	--
36	21/1బి 18సి1	2.66	0.18	స. పుంజ	వల్లభనేని శ్రీనివాస్ తండ్రి సూర్యనారాయణ	21/1బి 8బి	21/1బి1 8సి2	33	21/1ఇ	--	--
37	29/3బి	0.87	0.04	స. పుంజ	ముప్పినసెట్టి సత్యనారాయణ తండ్రి కృష్ణమ్మ	29/3ఎ	33	33	31	--	--
38	28/2	2.98	0.07	స. పుంజ	రెడ్డి వెంకటరావు తండ్రి రామన్న	28/1	33	34	33	--	--
	మొత్తం		5.04								

ఈ భూముల ప్లాన్లు శ్రీ ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్ 1, కొవ్వూరు వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణ వలన ప్రాజెక్టు ప్రభావిత కుటుంబములు గాని మరియు నిర్వాసితులైన కుటుంబములు ఎవ్వరును లేరు.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

జాతీయ వైద్య కమిషన్ బిల్లు - 2017ను బిల్లును కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వైద్య విద్యలో ప్రమాణాలు పెంచడంతోపాటు దేశంలో వైద్య విద్యను నియంత్రించే భారతీయ వైద్య మండలి (ఎంసీఐ) స్థానంలో 'జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ)'ను ఏర్పాటు చేయడానికి ఈ బిల్లును ఉద్దేశించారు. వైద్య విద్యలో ప్రవేశాలు, పరీక్షలతోపాటు, ఆరోగ్య రంగంలో ఎన్నో కీలక అంశాలను ఈ బిల్లులో పొందుపరిచారు. వైద్యరంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే ఈ బిల్లుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎంబీబీఎస్, పీజీ మెడికల్ కోర్సుల మీద కూడా దీని ప్రభావం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఎన్‌ఎంసీకి సంబంధించిన ముఖ్యమైన విషయాలను తెలుసుకుందాం..



కరెంట్ టాపిక్

వైద్య విద్యకు పరీక్ష

నేషనల్ మెడికల్ కమిషన్

జాతీయ మెడికల్ కమిషన్ బిల్లు ప్రకారం పరీక్షలు, ప్రమాణాల పర్యవేక్షణకు స్వతంత్ర మండళ్లు ఏర్పాటవు తాయి. ఇవి రెండు స్థాయిల్లో వైద్య విద్యార్థుల పరీక్షల నిర్వహణను, సంబంధిత విద్యాసంస్థల ప్రమాణాల మదింపును, వైద్యుల నమోదును పర్యవేక్షిస్తాయి. వైద్య విద్యలో ప్రవేశానికి దేశ వ్యాప్తంగా ఒకే ఉమ్మడి పరీక్షను నిర్వహించడం, వైద్య పట్టభద్రులు వైద్యం చేయడానికి ముందు లైసెన్సు పొందడానికి మరో పరీక్షలో ఉత్తీర్ణులు కావడం ఇతర కీలక అంశాలు. మెడికల్ కాలేజీలు కొత్తగా సీట్లు పెంచుకోవాలన్నా, పీజీ కోర్సులు ప్రారం భించాలన్నా అనుమతి పొందాల్సిన అవసరం లేకపోవడం ఈ బిల్లులోని మరో ముఖ్య అంశం.

సంస్కరణల్లో భాగంగా ఎన్‌ఎంసీ

దేశంలో వైద్య విద్యను నియంత్రించే భారతీయ వైద్య మండలి (ఎంసీఐ) అనేక వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. వైద్య విద్యా సంస్థలకు గుర్తింపు ఇవ్వటంలో పారదర్శకతను పాటించకపోడం, సరైన ప్రమాణాలు లేకుండానే గుర్తింపు ఇవ్వడం, కొన్ని సందర్భాల్లో సత్వర గుర్తింపు కోసం ఎంసీఐ సభ్యులు లంచాలు తీసుకుంటారనే ఆరోపణలు సర్వసాధారణంగా మారాయి. అంతేకాకుండా దేశంలో నాణ్యమైన వైద్యుల కొరత, వైద్య విద్యలో ప్రమాణాలు లోపిస్తుండటం కూడా ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ నేపథ్యంలో దేశంలో వైద్య విద్య నాణ్యతను పెంచడంతోపాటు ఈ రంగంలో అనేక సంస్కరణలు తీసుకురావల్సిన అవసరాన్ని నీతి ఆయోగ్ గుర్తించింది. అందులో భాగంగానే జాతీయ వైద్య కమిషన్ (ఎన్‌ఎంసీ) తెరపైకి వచ్చింది.

బిల్లులోని ముఖ్యాంశాలు

- హోమియో, ఆయుర్వేద, యునాని, సిద్ధ (ఆయుష్) కోర్సులు చేసిన డాక్టర్లను ఓ బ్రిడ్జి కోర్సు చేశాక ఆధునిక వైద్యం చేపట్టేందుకు అనుమతించాలన్న నిబంధనను ఈ బిల్లులో చేర్చారు.
- నేషనల్ మెడికల్ కమిషన్‌కు ఛైర్మన్‌తోపాటు సభ్యులను ప్రభుత్వం నామినేట్ చేస్తుంది.
- ఈ బిల్లు ద్వారా గ్రాడ్యుయేషన్ వైద్య విద్యకు ఒక బోర్డు, పీజీ వైద్య విద్యకు మరో బోర్డు, వైద్య విద్యా సంస్థల గుర్తింపు, సమీక్షకు ఒక బోర్డు, వైద్యుల రిజిస్ట్రేషన్ కోసం మరో బోర్డు ఏర్పాటవుతాయి.
- వైద్య కళాశాలలు పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించుకునేందుకు, సీట్లను పెంచుకునేందుకు ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఇకపై ఉండదు. దీనివల్ల మరిన్ని పీజీ మెడికల్ సీట్లు అందుబాటులోకి రావచ్చు.
- వైద్య విద్యలో ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు.

ఎన్‌ఎంసీ స్వరూపం

ప్రతిపాదిత బిల్లు ప్రకారం జాతీయ వైద్య కమిషన్‌లో 25 మంది సభ్యులు ఉంటారు. వీరిలో ఛైర్‌పర్సన్, 12 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు, 11 మంది పార్ట్ టైమ్ సభ్యులు, ఎక్స్ అఫిషియో మెంబర్ సెక్రటరీ ఉంటారు. ఇందులో ప్రెసిడెంట్ - అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు, ప్రెసిడెంట్ - పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు, డైరెక్టర్ జనరల్- హెల్త్ సర్వీసెస్, డైరెక్టర్ జనరల్ - ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ తదితరులు ఎక్స్ అఫిషియో సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరి పదవీ కాలం నాలుగేళ్లు. ఈ సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. దీనికోసం ఏడుగురు సభ్యులతో కూడిన సెర్చ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీలో క్యాబినెట్ సెక్రటరీ, వైద్య రంగంలోని నిపుణులు ముగ్గురు సభ్యులుగా ఉంటారు. వైద్య విద్యా సంస్థలు, మెడికల్ ప్రొఫెషనల్స్‌కు సంబంధించిన విధానాల రూపకల్పన, పర్యవేక్షణ ఆరోగ్య రంగానికి సంబంధించి కావల్సిన నిపుణులు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలను మదింపు చేయడం, ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీల్లో 40 శాతం సీట్ల ఫీజు వసూలుకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించడం వంటివి ఎన్‌ఎంసీ ప్రధాన బాధ్యతలు.

నేషనల్ లైసెన్సియేట్ ఎగ్జామినేషన్

వైద్య పట్టభద్రులు ప్రాక్టీస్ చేయడానికి ముందు లైసెన్సు పొందడానికి మరో పరీక్షలో ఉత్తీర్ణులు కావాల్సి ఉంటుంది. దీన్ని నేషనల్ లైసెన్సియేట్ ఎగ్జామినేషన్‌గా వ్యవహరిస్తారు. అంటే ఎంబీబీఎస్ తరవాత ప్రాక్టీస్ చేయాలంటే మరో పరీక్షలో అర్హత సాధించాల్సి ఉంటుంది. పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి కూడా నేషనల్ లైసెన్సియేట్ ఎగ్జామినేషన్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు. ఇందుకోసం నిర్వహించే ఉమ్మడి కౌన్సిలింగ్ మార్గదర్శకాలను కూడా ఎన్‌ఎంసీ రూపొందిస్తుంది. అంటే ఎంబీబీఎస్ తరవాత పీజీలో ప్రవేశం కోసం ప్రత్యేకంగా ఎటువంటి పరీక్షలు రాయాల్సిన అవసరం లేదు. లైసెన్సియేట్ ఎగ్జామినేషన్‌ను ఒక ప్రత్యేక సంస్థ ద్వారా నిర్వహిస్తారు. ఈ బిల్లు అమల్లోకి వచ్చిన మూడేళ్లలోపు ఈ పరీక్ష నిర్వహణ ప్రారంభమవుతుంది.

కరిక్యులమ్ కూడా

ఎంబీబీఎస్ కరిక్యులమ్ కూడా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రాక్టికల్స్ ద్వారా అవసరమైన నైపుణ్యాలను పెంచుకునే విధంగా కరిక్యులమ్‌ను సరళంగా రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం నుంచే క్లినికల్ ప్రాక్టీస్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నారు. క్లినికల్ ప్రాక్టీస్‌ను క్లాస్ రూమ్, హాస్పిటల్, కమ్యూనిటీ విభాగాలుగా విభజించే అవకాశం ఉంది. జనరల్ సెన్సివిటీ, మెంటల్ స్ట్రెస్, ఎథిక్స్, ప్రొఫెషనలిజం అంశాలకు సంబంధించిన మాడ్యుల్స్‌ను సిలబస్‌లో చేర్చే అవకాశం ఉంది. ఆరోగ్య రంగం, మెడికల్ ఎథిక్స్, ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి విషయాలపై అవగాహన కల్పించే రెండు నెలల ఫౌండేషన్ కోర్సును కూడా సిలబస్‌లో అంతర్భాగం చేయాలని భావిస్తున్నారు.

మెడికల్ అడ్వయిజరీ కౌన్సిల్

జాతీయ వైద్య కమిషన్‌కు సమాంతరంగా కేంద్ర ప్రభుత్వం మెడికల్ అడ్వయిజరీ కౌన్సిల్‌ను కూడా ఏర్పాటు చేస్తుంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి వచ్చే అభిప్రాయాలను ఎంఎన్‌సీ ముందు ఉంచ డానికి మెడికల్ అడ్వయిజరీ కౌన్సిల్ మాధ్యమంగా పని చేస్తుంది.

స్టేట్ మెడికల్ కమిషన్లు

జాతీయ వైద్య కమిషన్ బిల్లు అమల్లోకి మూడు సంవత్సరాల్లోపు రాష్ట్రస్థాయిలో స్టేట్ మెడికల్ కమిషన్‌లను ఏర్పాటు చేయాలి. వైద్యుల వృత్తిపరంగా, నైతికంగా ఎటువంటి దుశ్చర్యలకు పాల్పడినా వారిపై చర్య తీసుకునే అధికారం ఈ స్టేట్ మెడికల్ కమిషన్‌లకు ఉంటుంది.

స్టాండింగ్ కమిటీకి బిల్లు

జాతీయ వైద్య కమిషన్ బిల్లును స్టాండింగ్ కమిటీకి నివేదించాలని కేంద్ర ప్రభుత్వం జనవరి 2న నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాలకు ముందు నివేదిక సమర్పించాలని స్టాండింగ్ కమిటీని లోక్‌సభ కోరింది. ఇందులో ఎంబీబీఎస్, పీజీ మెడికల్ కోర్సుల ప్రవేశాలు, పరీక్షల విషయంలో మార్పులు ఏమేరకు ఉంటాయనేది వేచిచూడాలి.

60 శాతం సీట్ల ఫీజు

జాతీయ వైద్య కమిషన్ బిల్లును ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వ్యతిరేకిస్తోంది. ఈ బిల్లు చట్టమైతే వైద్యరంగంతో సంబంధం లేనివారికి వైద్యులు జవాబుదారీగా ఉండాల్సి వస్తోందని ఐఎంఏ ఆరోపించింది. హోమియో, ఆయుర్వేద కోర్సులు చేసిన డాక్టర్లను బ్రిడ్జి కోర్సు చేశాక ఆధునిక వైద్యం చేపట్టేందుకు అనుమతించడం, ప్రాక్టీస్ చేయాలంటే లైసెన్సియేట్ ఎగ్జామ్ రాయాలనే నిబంధనను ప్రవేశపెట్టడాన్ని ఐఎంఏ తీవ్రంగా పరిగణినిస్తుంది.

- బిల్లు ప్రకారం 40 శాతం సీట్లకు మాత్రమే ఫీజు నిర్ణయిస్తే మిగతా 60 శాతం సీట్ల ఫీజులను ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలు ఇష్టానుసారంగా పెంచేస్తాయని తద్వారా వెనుకబడిన విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందనే అభిప్రా యాన్ని వ్యక్తం చేసింది. ఈ బిల్లులో ప్రతిపాదించిన ఆర్థిక జరిమానాల కారణంగా అవినీతి మరింత పెరిగే అవకాశం ఉందని ఐఎంఏ భావన.
- **యూజీకి ఉమ్మడి పరీక్ష:** దేశ వ్యాప్తంగా అండర్‌గ్రాడ్యుయేట్ స్థాయిలో వైద్యవిద్యలో ప్రవేశానికి నీట్ పరీక్షను ఇంగ్లీష్‌తోపాటు గుర్తింపు పొందిన అన్ని భాషల్లో ఎన్‌ఎంసీ నిర్వహిస్తుంది. ఇందుకు అవసరమైన మార్గదర్శకాలను, కౌన్సిలింగ్ విధానాలను కూడా ఎంఎన్‌సీ రూపొందిస్తుంది.
- **హోమియోపై మరో కమిషన్:** ఎన్‌ఎంసీ మాదిరి గానే భారత జాతీయ వైద్యవిధానాలు, హోమియో పతి కమిషన్ ఏర్పాటుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్‌లు తాజాగా ప్రతిపాదించాయి.

స్వతంత్ర మండళ్లు - బాధ్యతలు

ఎంఎన్‌సీ పర్యవేక్షణలో వివిధ స్థాయిల్లో పలు స్వతంత్ర మండళ్లు ఏర్పాటవుతాయి. వీటికి స్వయంప్రతిపత్తి హోదా ఉంటుంది. వాటి వివరాలు..

- **అండర్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు (యూజీఎంఈబీ), పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు (పీజీఎంఈబీ):** ఈ రెండు సంస్థలు అండర్‌గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ స్థాయిల్లో మెడికల్ కాలేజీలు ప్రమాణాలను పాటించేలా చూడటం, కరిక్యుల మ్‌ను రూపొందించటం, విద్యా సంస్థల గుర్తింపు కోసం మార్గదర్శకాలను తయారు చేయటం వంటి విధులను నిర్వహిస్తాయి.
- **మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు (ఎంఏఆర్‌బీ):** నూతన మెడికల్ కాలేజ్‌ల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం, సంబంధిత వ్యవహారాలను పర్యవేక్షించడం ఎంఏఆర్‌బీ ప్రధాన విధి. అంతే కాకుండా యూజీఎంఈబీ, పీజీఎంఈబీ ప్రమాణాలను పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకునే అధికారం ఎంఏఆర్‌బీకు ఉంటుంది.
- **ఎథిక్స్ అండ్ మెడికల్ రిజిస్ట్రేషన్ బోర్డు:** ఇది జాతీయ స్థాయిలో ఒక రిజిస్టర్‌ను నిర్వహిస్తుంది. మెడికల్ ప్రాక్టీషనర్స్ అందరూ విధిగా ఇందులో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. రిజిస్టర్‌లో నమోదు చేసుకున్న వారికే ప్రాక్టీస్ చేసే అధికారం ఉంటుంది. అంతేకాకుండా బ్రిడ్జ్ కోర్సు పూర్తి చేసిన ఆయుష్ వైద్యుల నేషనల్ రిజిస్టర్‌ను సైతం నిర్వహిస్తుంది. వైద్యుల నైతిక ప్రవర్తన విధానా లను కూడా ఈ సంస్థ రూపొందిస్తుంది.

శక్తికి మూలం.. సూర్యుడు

మడ అడవుల్లోని సైప్రస్ వంటి వృక్షాలు, మొక్కలు ఉప్పునీటి సమస్యను ఎదుర్కోవడానికి విభిన్న మార్గాలను అవలంబిస్తాయి. వీటి వేర్ల వ్యవస్థలో శ్వాస వేర్లు అభివృద్ధి చెంది శ్వాసక్రియకు తోడ్పడతాయి.

అడవి ఆవరణ వ్యవస్థ: అడవుల్లో ప్రత్యేకమైన వాతావరణం ఉంటుంది. ప్రపంచమంతా వ్యాపించిన అడవులు మనకు ఆర్థికంగా, పర్యావరణపరంగా విలువైన సేవలను అందిస్తున్నాయి.

వృక్షజాలం/ ఉత్పత్తిదారులు: అడవుల్లో ఎక్కువగా వృక్షాలే అయినప్పటికీ కొంత మేరకు పొదలు, తీగ మొక్కలు, నేలపై పాకే మొక్కలు కూడా ఉంటాయి

జంతుజాలం / వినియోగదారులు

ఇందులో శాఖాహారులు, మాంసాహారులు, సర్వభక్షకాలు, కీటకాలను తినే జీవులు, జింకలు, ఉడుతలు, గబ్బిలాలు, ముంగిసలు వంటి రకరకాల జంతువులు, తృతీయ శ్రేణి మాంసాహారులైన సింహాలు, పులులు, పాములు, పక్షులు, బల్లులు, నక్కలు కూడా ఉంటాయి.

విచ్ఛిన్నకారులు

చనిపోయి కుళ్లిన మొక్కలు జంతువుల శరీరాలపై శిలీంధ్రాలు, బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు అధికంగా పెరుగుతాయి.

ఆవరణ వ్యవస్థలో శక్తి ప్రవాహం

సజీవులన్నింటికీ సూర్యుని ద్వారా శక్తి లభిస్తుంది. కాబట్టి ఆవరణ వ్యవస్థలో శక్తికి మూలం సూర్యుడు అని చెప్పవచ్చు. వాతావరణంలోకి శోషించి అంతరిక్షంలోకి వెదజల్లే సౌరశక్తి 57 శాతం వరకు ఉంటుంది. భూమి వేడెక్కడానికి, నీటి ఆవిరి కోసం 35 శాతం మేర సౌరశక్తి వినియోగమవుతుంది. 8 శాతం వరకు సూర్యరశ్మి మొక్కలకు చేరుతుండగా దానిలో 80 నుంచి 85 శాతాన్ని మాత్రమే అవి శోషించుకుంటాయి. ఇలా శోషించుకున్న శక్తిలో 50 శాతాన్ని కిరణజన్య సంయోగ క్రియలో



టార్గెట్ టిఆర్‌టి బయాలజీ

ఉపయోగించుకుంటాయి. మొక్కలు సౌరశక్తి సహాయంతో ఆహార పదార్థాలను స్థితి శక్తి రూపంలో నిల్వ చేసుకుంటాయి. మొక్కల్లోని శక్తి 'ఆహారపు గొలుసు' రూపంలో ఆవరణ వ్యవస్థలోకి ప్రవహిస్తుంది. శక్తి బదిలీ సమయంలో శ్వాసక్రియ తదితర విధానాలతో స్థితి శక్తి 80-90 శాతం వరకు ఉష్ణ రూపంలో విడుదల వుతుంది.

నీటి ఆవరణ వ్యవస్థలో అనుకూలనాలు

జలావరణ వ్యవస్థను ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి మంచి నీటి ఆవరణ వ్యవస్థ, ఉప్పునీటి ఆవరణ వ్యవస్థ. కొలనులు, సరస్సులు, నదులు మంచి నీటికి ఆవాసాలు కాగా సముద్రాలు, మహా సముద్రాలు ఉప్పు నీటికి నిలయాలు. నీటిలో జీవించే జీవుల్లో కొన్నింటికి శరీర లోపలి భాగంలో ప్రత్యేకమైన గాలి గదులు ఉంటాయి. ఇవి నీటి ఆవాసానికి అనుగుణంగా వివిధ స్థాయిల్లో తేలడానికి, ఈదడానికి ఉపకరిస్తాయి.

- తాబేళ్లు, చేపలు నీటిలో ఈదడానికి 'తెడ్ల' వంటి వాజాలు ఉంటాయి.
- చేపలు, డాల్ఫిన్స్ వంటి జలచరాల శరీరాల్లో 'ఫ్లోటర్స్' అనే గాలి తిత్తులు (జీర్ణమండలంలోని ప్రత్యేక నిర్మాణం) ఉండటంతో ఇవి నీటిలో నివసించ గల్గుతున్నాయి.
- ప్లవకాలు కణాలతో ఉండే 'నూనె బిందువుల' సహాయంతో నీటిపై తేలుతాయి.

సముద్ర ఆవరణ వ్యవస్థ

ఇది అత్యధిక జీవరాశులకు ఆవాసమని చెప్పవచ్చు. కొన్ని జీవులు మిలియన్ల సంవత్సరాల క్రితమే సముద్రం నుంచి ఏర్పడినప్పటికీ ఇవి భూమిపై చేరి క్రమంగా స్థిరపడ్డాయి.

- భూమి మీద మూడు వంతులు నీరే ఉంటుంది.
- సముద్రంలో ఉండే అధిక లవణ శాతం పెద్ద శరీరాలు ఉన్న రాకాసి స్క్విడ్‌లు, తిమింగలాలకు అనుకూలిస్తాయి.
- సముద్రంలో ప్రతి 10 మీటర్లకు ఒక అట్మాస్ఫియర్ చొప్పున పీడనం పెరుగుతుంది. 1 అట్మాస్ఫియర్ = 10^5 న్యూటన్ / మీ^{2}
- సముద్రంలో సీల్ లాంటి జంతువులు ఒక మైలు లోపలికి ఈదుతాయి. కొన్ని తిమింగలాలు ఇంకా లోతుకు వెళతాయి. ఇవి చేపలను పోలిన క్షీరదాలు.
- కొన్ని సముద్ర జీవుల్లో శరీర ప్లవనాన్ని సమతాస్థితిలో ఉంచడానికి ఊత తిత్తులు ఉంటాయి.

ఉదా: తిమింగలాలు, సీల్.

- సముద్ర అడుగు భాగంలో కూడా విభిన్నమైన జీవులు ఉంటాయి.
- సముద్ర చరాల శరీరంలో జరిగే మంచినీటి, ఉప్పునీటి ప్రతి చర్యల నియంత్రణకు మూత్రపిండాలు, మొప్పలు ఉపయోగపడతాయి.
- చర్మం ద్వారా వాయువులను గ్రహించే జలచరాలను సీ అనిమోన్లు అంటారు.
- లవణీయత, ఉష్ణోగ్రత, వెలుతురు, పీడనం వంటి కారకాలకు సముద్ర జీవులు అనుకూలతలను ఏర్పరచుకుంటాయి.

సముద్ర జీవుల అనుకూలతలు

- సముద్ర జీవులకు ఉష్ణ బంధకంగా పని చేసే బ్లబ్బర్లు అనే కొవ్వు పొర ఉంటుంది.
- కొన్ని చేపలకు శరీరంలోని రక్తం గడ్డ కట్టకుండా ప్రవహించేలా చేసేందుకు 'యాంటి ఫ్రీజింగ్' అనే పదార్థం ఉంటుంది.
- బర్నకిల్స్, ఆల్చిప్పలు వంటివి అభివృద్ధి చెందిన అంగాలతో ఉంటాయి. వీటి సహాయంతో అవి సముద్రంలోని రాళ్లను అంటిపెట్టుకొంటాయి.
- ప్రకాశవంతమైన రంగులున్న 'క్లౌన్‌ఫిష్' సముద్ర అనిమోన్లతో సహజీవన సంబంధాలు ఏర్పరచుకొని భక్షకాల నుంచి రక్షణ పొందుతాయి.



కనుముక్కల నాగేంద్ర బాబు

జాబ్ కార్నర్

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ- అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: **125**
- అర్హత: సంబంధిత విభాగంలో పీజీతోపాటు నెట్/ స్లెట్/ పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 2, 2018
- వెబ్‌సైట్: www.svuniversity.edu.in

జేఎన్‌టీయూ - అనంతపురం

అనంతపురంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జేఎన్‌టీయూ), వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: **97**
- పోస్టింగ్ ఇచ్చే క్యాంపస్‌లు: పులివెందుల, కలికిరి, అనంతపురం.
- పోస్టులు - ఖాళీలు: అసోసియేట్ ప్రొఫెసర్స్ - 8, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ - 89
- క్యాంపస్‌ల వారీగా ఖాళీలు: అసోసియేట్ ప్రొఫెసర్ (పులివెందుల - 3, కలికిరి - 5), అసిస్టెంట్ ప్రొఫెసర్ (అనంతపురం - 27, పులివెందుల - 21, కలికిరి - 41)
- విభాగాలవారీ ఖాళీలు: అసోసియేట్ ప్రొఫెసర్ (హ్యూమానిటీస్ - మేనేజ్‌మెంట్ - 2, సివిల్ - 2, మెకానికల్ - 2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ - 1, ఫుడ్ టెక్నాలజీ - 1), అసిస్టెంట్ ప్రొఫెసర్ (లైబ్రరీ సైన్స్ - 2, కెమిస్ట్రీ - 3, ఫిజిక్స్ - 3, కెమికల్ - 2, సివిల్ - 14, కంప్యూటర్ సైన్స్ - 12, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ - 11, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ - 12, మెకానికల్ - 13, ఇంగ్లీష్ - 5, కామర్స్ - 2, ఎకనామిక్స్ - 2, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 1, మేథమెటిక్స్ - 2, ఫుడ్ టెక్నాలజీ - 5)
- అర్హత: సంబంధిత విభాగంలో 55 శాతం మార్కులతో పీజీ లేదా పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి. నెట్/ సెట్/ స్లెట్‌లో అర్హత తప్పనిసరి.
- ఎంపిక: రాత పరీక్ష ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 29, 2018
- వెబ్‌సైట్: www.jntua.ac.in

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ

అనంతపురంలోని శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ - అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: **83**
- విభాగాల వారీగా ఖాళీలు: తెలుగు - 3, కామర్స్ - 2, ఎకనామిక్స్- 7, ఇంగ్లీష్ - 4, హిస్టరీ - 2, లా 2, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ - 2, మేనేజ్‌మెంట్ - 1, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ - 7, రూరల్ డెవలప్‌మెంట్ అండ్ సోషల్ వర్క్ - 5, సోషియాలజీ - 4, బయో కెమిస్ట్రీ - 2, బోటనీ - 3, కెమిస్ట్రీ - 2, కంప్యూటర్ సైన్స్ టెక్నాలజీ - 1, జాగ్రఫీ - 3, ఇన్‌స్ట్రుమెంటేషన్ - 5, మేథమెటిక్స్ - 6, మైక్రోబయాలజీ - 4, ఫార్మసీ - 1, ఫిజిక్స్ - 1, పాలిమర్ సైన్స్ - 5, స్టాటిస్టిక్స్ - 3, జువాలజీ - 3, సివిల్ - 1, కంప్యూటర్ సైన్స్ - 1, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ - 1, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ - 1, మెకానికల్ - 1.
- అర్హత: కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణులై నెట్/ సెట్/ స్లెట్ అర్హత సాధించి ఉండాలి. పీహెచ్‌డీ/ ఎంఫిల్ అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా.
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 26, 2018
- దరఖాస్తు కాపీ చేరేందుకు చివరి తేదీ: జనవరి 31, 2018
- వెబ్‌సైట్: www.skuniversity.ac.in

నర్సింగ్ ఆఫీసర్లు

భోపాల్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) - గ్రూప్ బి విభాగంలో నాన్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: **700**
- పోస్టులు - ఖాళీలు: సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ - 100, నర్సింగ్ ఆఫీసర్ - 600
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఫిబ్రవరి 5, 2018
- వెబ్‌సైట్: www.aiimsbhopal.edu.in

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - యాంత్రిక్ పోస్టుల భర్తీకి పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: మెట్రిక్యులేషన్ / 10వ తరగతి ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో డిప్లొమా (ఎలక్ట్రికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్ - రేడియో/ పవర్ ఇంజనీరింగ్) పూర్తి చేసి ఉండాలి.
- వయసు: 18 - 22 ఏళ్లు
- వేతనం: నెలకు రూ.29,200 బేసిక్‌తోపాటు రూ.6,200 యాంత్రిక్ పే, నిబంధనలమేరకు డీఏ ఇస్తారు.
- ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: జనవరి 12, 2018
- దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 19, 2018
- వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

ఇండియన్ ఆయిల్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని బరౌని రిఫైనరీ వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం ఖాళీలు: **58**
- పోస్టులు - ఖాళీలు: జూనియర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ (ప్రొడక్షన్ - 37, బాయిలర్ - 3, టర్బైన్ - 3, ఎలక్ట్రికల్ - 5, ఎఫ్ అండ్ ఎస్ - 1), జూనియర్ కంట్రోల్ రూమ్ ఆపరేటర్ - 3, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్ - 4, జూనియర్ మెటీరియల్స్ అసిస్టెంట్ - 1, జూనియర్ నర్సింగ్ అసిస్టెంట్-1
- అర్హత: సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా/ బీఎస్సీ (ఎంపిసి / నర్సింగ్)తోపాటు అప్రెంటీస్‌షిప్ పూర్తి చేసి ఉండాలి. ఏడాది అనుభవం తప్పనిసరి.
- వయసు: 18 నుంచి 26 ఏళ్లు.
- ఎంపిక: రాత పరీక్ష, స్కిల్/ ప్రొఫిషియెన్సీ/ ఫిజికల్ టెస్ట్ ఆధారంగా.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జనవరి 20, 2018
- దరఖాస్తు కాపీ చేరేందుకు చివరి తేదీ: జనవరి 31, 2018
- వెబ్‌సైట్: www.iocrefrecruit.in




పెద్దనోట్ల రద్దు తదితర కారణాలతో కొన్నేళ్లపాటు నిస్తేజంగా ఉన్న కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు ప్రాంతాలు.. ముఖ్యంగా నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో స్థిరాస్తి రంగం క్రమేపీ పుంజుకుంటోంది. చురుగ్గా సాగుతున్న రాజధాని నిర్మాణ పనులు ఇందుకు ప్రధానంగా దోహదపడుతుండగా, ఆయా ప్రాంతాల్లోని స్థానిక అంశాలు, అక్కడికి త్వరలో రాబోతున్న వివిధ ప్రాజెక్టులూ గణనీయ పాత్ర పోషిస్తున్నాయి. అమరావతికి దాదాపు అన్ని వైపులా రియల్టీ రంగం రోజురోజుకూ ఊపందుకుంటున్నప్పటికీ, ఆ జోరు దానికి బాగా చేరువలో ఉన్న ప్రదేశాల్లో అధికంగానూ, ఇతర ప్రాంతాల్లో తక్కువగానూ ఉంది. ఎపి సిఆర్‌డిఎ ఆవిర్భవించిన తర్వాత క్రమబద్ధమైన అభివృద్ధి సాధించేందుకంటూ దాదాపు రెండున్నరేళ్లు దాని పరిధిలోని పలు వెంచర్లకు అనుమతులివ్వని రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యన అలాంటి 99 ప్రాజెక్టులకు అప్రూవల్స్ ఇవ్వాల్సిందిగా జారీ చేసిన ఆదేశాలు కూడా రాజధాని చుట్టూరా రియల్టీ రంగం తిరిగి పట్టాలెక్కేందుకు తోడ్పడ్డాయి.

అమరావతికి నలువైపులా..

పుంజుకుంటున్న స్థిరాస్తుల రంగం.. 99 ప్రాజెక్టులకు సర్కారు గ్రీన్ సిగ్నల్





మూడు మహా నగరాలు..

అమరావతిని కలుపుకుంటూ, ఉత్తరం వైపున ఉన్న విజయవాడ, దక్షిణ దిశలో ఉన్న గుంటూరు క్రమంగా విస్తరిస్తూ వచ్చే పదేళ్లలో మూడు మహానగరాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని రియల్ వర్గాల అంచనా. గుంటూరు- విజయవాడ మధ్య జాతీయ రహదారి పొడవునా ప్రస్తుతం నిర్మాణ కార్యకలాపాలు పెరిగాయి. కనకదుర్గమ్మ వారధి మొదలుకుని నంబూరు వరకూ, (ఓల్డ్ మద్రాస్ హైవేలో) ప్రకాశం బ్యారేజీకి ఆవల ఉన్న తాడేపల్లి నుంచి కాజ పరిసరాల వరకూ గత కొంతకాలంగా ఎటు చూసినా బహుళ అంతస్థుల అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, గ్రూప్ హౌజ్‌లతో పాటు ఇండివిడ్యువల్ గృహాల నిర్మాణాలు పెద్దఎత్తున కనిపిస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలే కాకుండా దేశంలోనే పేరొందిన వివిధ సుప్రసిద్ధ నిర్మాణ సంస్థలు తమ దృష్టిని ఈ ప్రాంతంపై కేంద్రీకరిస్తూండడంతో రానున్న కొన్ని నెలల్లో వేలాది ఫ్లాట్లు అందుబాటులోకి రానున్నాయి. వీటి ధరలు కూడా ప్రజలకు చాలావరకూ అందుబాటులోనే ఉన్నాయి. చదరపు అడుగు రూ.3500 నుంచి ప్రారంభమవుతోంది. విజయవాడ, గుంటూరు నగరాలతో పోల్చితే ధరలు తక్కువగా ఉండడంతో ఇతర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలు వీటివైపు మొగ్గు చూపుతున్నారు. ఈ ప్రాంతం హైవేకు సమీపంలో ఉండటం, విజయవాడ, అమరావతి, గుంటూరుకు వెళ్లేందుకు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో కొత్త ప్రాజెక్టులు కూడా వచ్చే అవకాశం ఉంది.

గుంటూరు టాప్..

అమరావతికి చుట్టూ గుంటూరు జిల్లాలో గుంటూరు, మంగళగిరి, సత్తెనపల్లి తదితర ప్రాంతాలుండగా, కృష్ణా జిల్లాలో విజయవాడ, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట ఉన్నాయి. గుంటూరు, విజయవాడ నగరాల్లోనూ, వాటికి చేరువలో ఉన్న ప్రదేశాల్లో స్థిరాస్తి రంగంలో ఏటేటా కనిపించే అభివృద్ధికి 'అమరావతి ఫ్యాక్టర్' తోడయింది. ఇప్పటికే ధరలు అధికంగా ఉన్న విజయవాడ పరిధిలో ప్లాట్ల ధరలకు డిమాండ్ బాగా ఉంది. నగరానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో మాత్రం ధరలు స్థిరంగానే ఉన్నాయి. గుంటూరు పరిస్థితి మాత్రం వేరుగా ఉంది. ఇన్నర్ రింగ్ రోడ్డు పరిసరాలతో పాటు అమరావతి మార్గాల్లో ఉన్న రియల్ ఎస్టేట్ వెంచర్లలో ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.

ఆ గ్రామాలు..ప్రత్యామ్నాయాలు..

రాజధానికి అతి చేరువలో ఉండి, పూలింగ్ పరిధిలోకి రాని తాడికొండ, పెదపరిమి, (పాత) అమరావతి, ధరణికోట వంటి కృష్ణానదికి గుంటూరు వైపున ఉన్న గ్రామాలతో పాటు నదికి ఆవల, కృష్ణా జిల్లాలో ఉన్న కంచికచర్ల, నందిగామ, ఇబ్రహీంపట్నం, గొల్లపూడిలోనూ రియల్టీ వడివడిగా అడుగులు వేస్తోంది. వీటితోపాటు గుంటూరు జిల్లాలోని పెద్దకూరపాడు, సత్తెనపల్లి పరిసరాల్లోనూ పలు వెంచర్లు వెలుస్తున్నాయి. రాజధానిలోని 29 గ్రామాల్లో రైతులకిచ్చిన రిటర్నబుల్ ప్లాట్ల ధరలు సామాన్యులు భరించలేని స్థాయిలో ఉన్నాయి. దాంతో మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలు, ధరలు తక్కువగా ఉన్న అమరావతికి చేరువలో ఉన్న గ్రామాల వైపు దృష్టి సారిస్తున్నారు.

ప్రస్తుతం (పాత) అమరావతి, ధరణికోట, తాడికొండ, పెదపరిమి ఇత్యాది గ్రామాల్లోని ఎపిసిఆర్‌డిఎ అప్రూవ్డ్ లేఔట్లలో చదరపు గజం రూ.8,000 నుంచి రూ.10,000 మధ్యనే లభిస్తోంది. భవిష్యత్తులో ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్లు వస్తాయని, కృష్ణా నదిపై కొత్త వంతెనలు నిర్మితమై తమను రాజధానికి బాగా చేరువ చేస్తాయని భావిస్తున్న కంచికచర్ల, నందిగామ రియల్టర్లు అవే మాటలను చెబుతూ తమ ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ప్లాట్ల ధరలు చదరపు గజం రూ.7,000 నుంచి రూ.9,000కు అటూఇటూగా ఉన్నాయి. అయితే ఇబ్రహీంపట్నం, కొండపల్లి, గొల్లపూడిల్లో మాత్రం అవి అటు విజయవాడకు, ఇటు అమరావతికి సమీపంలో, అదీ రెండు జాతీయ రహదారుల (మచిలీపట్నం- హైదరాబాద్, విజయవాడ-జగదల్‌పూర్)కు దగ్గరగా ఉండడం వల్ల ఇక్కడ మాత్రం ఇళ్ల స్థలాలు, అపార్ట్‌మెంట్ల ధరలు ఇతర ప్రాంతాలతో పోల్చితే అధికంగా ఉన్నాయి.

- అమరావతి (ఆంధ్రజ్యోతి)

హాట్‌కేక్.. మంగళగిరి..!



రాజధాని పరిధిలో లేనప్పటికీ అమరావతికి అత్యంత చేరువగా ఉండడం వల్ల బాగా లబ్ధి పొందిన ప్రదేశాల్లో విజయవాడ- గుంటూరు మధ్య ఉన్న మంగళగిరిని ప్రముఖంగా పేర్కొనవచ్చు. కొన్నేళ్ల క్రితం వరకూ మందకొడిగా ఉన్న ఈ పట్టణంలోని స్థిరాస్తి రంగం అమరావతి పుణ్యమాని వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఎఐఎంఎస్, డిజిపి కార్యాలయం, ఐటీ పార్క్ ఇత్యాదివి దీనికి చేరువగా ఏర్పాటవడంతోపాటు రాజధానికి దారి తీసే వివిధ ప్రధాన మార్గాలు దీనిమీదుగా సాగుతుండటం మంగళగిరి దశను మార్చాయని చెప్పాలి. దీంతోపాటు ఈ పట్టణానికి సమీపంలో ఉన్న కంతేరు, చినకాకాని తదితర గ్రామాల్లోనూ రియల్టీ రంగం పుంజుకుంది.

తేరుకుంటున్న గన్నవరం..

కొన్నేళ్ల క్రితం (రాజధాని కృష్ణా జిల్లాలో వస్తుందన్న ఊహాగానాల సమయంలో) ఉవ్వెత్తున ఎగసిన గన్నవరం, నూజివీడు రియల్టీ రంగం రాజధానిగా అమరావతి ప్రకటనతో ఒక్కసారిగా నీరసించిన సంగతి తెలిసిందే. అయితే గన్నవరం ఎయిర్ పోర్ట్.. అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చెందుతుండడం, విఖ్యాత ఐటీ సంస్థ హెచ్‌సిఎల్ తన భారీ క్యాంపస్‌ను గన్నవరం పరిసరాల్లో స్థాపించబోతుండడం, మేధా ఐటీ సెజ్‌కు వస్తున్న సాఫ్ట్‌వేర్ సంస్థల సంఖ్య పెరుగుతుండడంతో మరొక టవర్‌కు శంకుస్థాపన జరగడం, వీరపనేనిగూడెం పరిసరాల్లో ఎపిఐఐసి ఇండస్ట్రియల్ పార్క్, తోటపల్లి వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రానుండటంతో గన్నవరంలో స్థిరాస్తి రంగం ఇప్పుడిప్పుడే తిరిగి పుంజుకుంటోంది. హనుమాన్ జంక్షన్‌కు సమీపంలోని మల్లవల్లి వద్ద భారీ స్థాయిలో ఏర్పాటు కానున్న ఇండస్ట్రియల్ పార్క్‌కు అశోక్ లేలాండ్, హెరిటేజ్, మోహన్ స్పిన్‌టెక్స్‌లతో సహా ఎన్నెన్నో చిన్న, పెద్ద పరిశ్రమలు వచ్చి, భవిష్యత్తులో వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్న అంచనాతో దానికి చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల్లో రియల్టీలో కదలిక వచ్చింది.



విశాఖలో

కమర్షియల్ స్పేస్ కరువు



గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్లకే డిమాండ్

చ.అ.రూ.110-రూ.140

2వ ఫ్లోర్ నుంచి రూ.40

మధురవాడకు విస్తరిస్తున్న వ్యాపారం

విశాఖపట్నంలోనూ ఇదే పరిస్థితి. తూర్పు తీరంలో మహా నగరంగా విస్తరిస్తున్న వైజాగ్‌లో కమర్షియల్ స్పేస్‌కు కొరత కనిపిస్తోంది. డిమాండ్‌కు తగిన విధంగా సప్లయ్ లేకపోవడంతో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శివారు ప్రాంతాలను వదిలి కోర్ నగరాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటే వైశాల్యం తక్కువగా ఉండటం, ఇప్పటికే ఎక్కడికక్కడ భారీ రెసిడెన్షియల్ భవంతులు నిర్మాణం కావడంతో వ్యాపార నిర్వహణకు అవసరమైన స్థలానికి డిమాండ్ బాగా పెరుగుతోంది. ముఖ్యంగా సిటీలో, ముఖ్య వ్యాపార కూడలిలో స్పేస్ కావాలంటే దొరకడం లేదు. ఎక్కడైనా రెసిడెన్షియల్ బిల్డింగ్ పడగొట్టి కమర్షియల్ బిల్డింగ్ నిర్మిస్తే గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోరు మాత్రం హాట్‌కేకులా అద్దెకు వెళ్లిపోతున్నాయి. 2వ ఫ్లోర్ నుంచి బాగా అద్దె తగ్గించి ఇస్తే తప్ప ఎవరూ తీసుకోవడం లేదు.



"అమరావతికి ఐటీ కంపెనీలు వస్తున్నాయి. కానీ కమర్షియల్ స్పేస్ దొరకడం కష్టంగా మారింది. లక్ష ఉద్యోగాల్లో భాగంగా 60 వేల ఉద్యోగాలు సిద్ధంగా ఉన్నాయి. కానీ అందుకు 60 లక్షల చదరపు అడుగుల స్థలం కావాలి. నిర్మాణదారులు కూడా కమర్షియల్ స్పేస్ నిర్మాణం చేపట్టాలి."

- విజయవాడ ప్రాపర్టీషోలో మంత్రి నారా లోకేశ్

1000 ఎస్ఎఫ్‌టికి అద్దె రూ. లక్ష..

విశాఖలో డాబా గార్డెన్స్, జగదాంబ సెంటర్, సిరిపురం, ద్వారకా నగర్ ప్రధానమైన వ్యాపార కూడళ్లు. ఈ ప్రాంతాల్లో ఎక్కడైనా గ్రౌండ్, మొదటి ఫ్లోర్‌లో షాప్ పెట్టాలనుకుంటే చదరపు అడుగుకు రూ.110 నుంచి రూ.140 వరకు అద్దె చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు 1000 చ.అ. స్థలం తీసుకుంటే దానికి నెలకు రూ.1.1 లక్షల నుంచి రూ.1.4 లక్షల వరకు అద్దె చెల్లించాలి. ఆరు నెలల అద్దె అడ్వాన్స్‌గా ఇవ్వాలి. అద్దెపై 18 శాతం జిఎస్‌టి అంటే సుమారు రూ.20 వేలు వ్యాపారే చెల్లించుకోవాలి. ఇదికాకుండా షాపు నిర్వహణ వ్యయం నెలకు చదరపు అడుగుకు రూ.5, మాల్ అయితే కామన్ ఏరియా నిర్వహణకు మరికొంత వెచ్చించాలి. ఈ రెండింటికి రూ.10 వేలు అవుతుంది. విద్యుత్ బిల్లు యూనిట్‌కు రూ.10 వసూలు చేస్తున్నారు. అంటే వెయ్యి చదరపు అడుగుల స్థలంలో షాపు నిర్వహిస్తే నెలకు సగటున రూ.1.5 లక్షల వ్యయం భరించడానికి సిద్ధంగా ఉండాలి. గ్రౌండ్, మొదటి ఫ్లోర్లలో ఎక్కువగా రెడీమేడ్ దుకాణాలు, డిపార్ట్‌మెంటల్ స్టోర్స్, మెడికల్స్, బ్యూటీ పార్లర్లు, సెలూన్లు ఏర్పాటవుతున్నాయి. 2వ ఫ్లోరు నుంచి పై వరకు ఆఫీసుల కోసం అద్దెకు ఇచ్చుకోవాల్సి వస్తోంది.

కొత్త ట్రెండ్..

ఫస్ట్ ఫ్లోర్ తర్వాత టాప్ ఫ్లోర్‌కు మళ్లీ డిమాండ్ ఉంటోంది. 'రూఫ్‌టాప్ రెస్టారెంట్' పేర్లతో కొత్త హోటళ్లను తక్కువ పెట్టుబడితో పెడుతున్నారు. 2వ ఫ్లోర్ నుంచి పై ఫ్లోర్ వరకు చదరపు అడుగుకు రూ.40 అద్దె వసూలు చేస్తున్నారు. పై అంతస్తుల్లో వ్యాపార సంస్థలను ఏర్పాటు చేస్తే కస్టమర్లను ఆకర్షించడం కష్టమన్న భావనతో వ్యాపారవేత్తలు 2-3 అంతస్తుల వైపు మొగ్గుచూపడం లేదు. చారిత్రక, భౌగోళిక కారణాల వల్ల కొన్ని ప్రాంతాలు ప్రత్యేక వాణిజ్య హబ్‌గా రూపొందుతున్నాయి. వైజాగ్ కీలకమైన వాణిజ్య, పారిశ్రామిక కేంద్రంగా ఎదుగుతున్న నేపథ్యంలో కమర్షియల్ స్పేస్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్‌కు మంచి అవకాశాలున్నాయి. నెల్లూరు-వైజాగ్ ఇండస్ట్రియల్ కారిడార్, కాకినాడ-వైజాగ్ పారిశ్రామిక కారిడార్‌లో సందడి మొదలైతే వైజాగ్‌లో కమర్షియల్ రియల్ ఎస్టేట్ డిమాండ్ తారాస్థాయిని చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం కోర్ సిటీలో, ప్రధాన వ్యాపార కూడళ్లలో ఉన్న రెసిడెన్షియల్ స్పేస్‌ను కమర్షియల్‌గా రీ డెవలప్ చేసే అవకాశాలున్నాయి.

జెడ్‌పి ఏరియా అంతా ఆస్పత్రులే

కలెక్టర్ కార్యాలయం పక్కన, వెనుక, జిల్లా పరిషత్ (జెడ్‌పి) ప్రాంతంలో అన్నీ ప్రైవేట్ ఆస్పత్రులే వెలుస్తున్నాయి. ఇక్కడికి సమీపాన కింగ్‌జార్జి ప్రభుత్వ ఆస్పత్రి ఉండటంతో వైద్యులు అంతా సమీపంలోనే సొంత ఆస్పత్రుల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ప్రధాన ప్రాంతాలతో పోటీ పడుతూ ఇక్కడ కూడా గజం స్థలం రూ.లక్ష పైనే పలుకుతోంది. ఇక్కడ వాణిజ్య భవంతులు నిర్మిస్తే మొత్తం భవనం అంతా ఆస్పత్రికే తీసుకుంటున్నారు. ఈ ప్రాంతం హెల్త్‌కేర్ హబ్‌గా మారుతోంది.

మధురవాడకు ఆటోమొబైల్స్

నగరానికి ఎనిమిది కిలోమీటర్ల దూరానున్న మధురవాడలో కమర్షియల్ స్పేస్ ధరలు అందుబాటులో ఉండటంతో ఆటోమొబైల్స్ షోరూములన్నీ అటు వైపు వెళ్లిపోతున్నాయి. టాటా మోటార్స్, హోండా వంటి సంస్థలు అక్కడ షోరూమ్‌తో పాటు వర్క్‌షాపు ఏర్పాటు చేసుకుంటున్నాయి. తక్కువ నిర్వహణ వ్యయంతో నడిచే డి-మార్ట్ వంటి సంస్థలు కూడా సిటీలో కాకుండా మధురవాడ వైపే మొగ్గుచూపుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం డిటిసి పాలసీ కింద ఐటీ సంస్థలకు ప్లగ్ అండ్ ప్లేతో స్పేస్ ఇవ్వడానికి కమర్షియల్ స్పేస్ లీజుకు తీసుకుంటోంది.

కొంటే కొన్నారు గానీ..

ఎక్కడ కొన్నారు?

లొకేషన్ చాలా కీలకం గురూ

రాము, రాజేష్ మంచి మిత్రులు. మూడు, నాలుగేళ్ల క్రితం రాజధానిపై స్పెక్యులేషన్ సాగుతున్నప్పుడు రాము అగిరిపల్లిలో కొంత స్థలం కొన్నాడు. రాజేష్ జాగ్రత్తగా ఆలోచించి వెలగపూడిలో ఇన్వెస్ట్ చేశాడు. ఇప్పుడు వారి ఇన్వెస్ట్‌మెంట్ల విలువ మధ్య అంతరాన్ని గురించి ఆలోచిస్తూ రాము బాధపడని రోజు లేదు.

రియల్ మైండ్

ఇంటి స్థలం, ఇండిపెండెంట్ ఇల్లు, విల్లా అపార్ట్‌మెంట్.. ఏదైనా సరే కొనేముందు లొకేషన్‌పై దృష్టి సారించాలి. మీరు కొనే స్థలం లేదా ఇంటి నుంచి ఏం ఆశిస్తున్నారో ముందే ఒక స్పష్టత ఉండాలి. ఎవరో చెప్పారనో, ఇంకెవరో కొన్నారనో ప్లాట్లు, ఫ్లాట్లు కొంటే ఆనక తీరిగ్గా చింతించక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకం టే సొంత ఇంటి ద్వారా ఒక కుటుంబం కోరుకునే ప్రయోజనాలు మరొక కుటుంబపు అవసరాలతో మక్కీకి మక్కీ ఏకీభవించవు. భవిష్యత్తులో మన ఇన్వెస్ట్‌మెంట్ విలువలో పెరుగుదల ఎలా ఉంటుందనే విషయం స్థిరాస్తి కొనుగోలులో అత్యంత కీలకం.

'మెరిసేదంతా' మంచిది కాదు...!

కళ్లు చెదరగొట్టేలా, ఆకర్షణీయంగా ఉన్న రియల్టీ సంస్థల బ్రోచర్లనో, ప్రకటనలనో గుడ్డిగా నమ్మి కొనుగోలు నిర్ణయాలు తీసుకోవద్దు. తమకు కావలసిన అన్ని వివరాలనూ పూర్తిగా తెలుసుకోవడంతోపాటు ఏమన్నా అనుమానాలు కలిగినట్లయితే నివృత్తి చేసుకోవడమూ అత్యావశ్యకం. గూగుల్ మ్యాప్స్, ఆన్‌లైన్ ఇత్యాది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆసరాగా, ఎక్కడి నుంచైనా ఏ ప్రదేశానికి సంబంధించిన వివరాలనైనా సులభంగా, శీఘ్రంగా తెలుసుకోగలిగే అవకాశం అందుబాటులోకి వచ్చినందున వాటినీ వినియోగించుకోవడం శ్రేయస్కరం. నగరాలు, పట్టణాల్లో ఈ మధ్యకాలంలో తరచుగా జరుగుతున్న ప్రాపర్టీ షోలకు హాజరై, వివిధ సంస్థల వెంచర్లు, ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు, ధరలు తెలుసుకుని, వాటి ఆధారంగా మన అవసరాలు, బడ్జెట్, ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్న ప్రాజెక్టులను గుర్తించాలి. ఆయా రియల్టీ సంస్థలు గతంలో డెవలప్ చేసిన ఇళ్ల స్థలాల వెంచర్లు, అపార్ట్‌మెంట్ల గురించి వాకబు చేసి, అక్కడ కొనుగోలు చేసిన వారితో మాట్లాడి తెలుసుకోవటం మంచిది.

అభివృద్ధి ప్రాజెక్టుల గురించీ అవగాహన ప్రధానమే..

ఇదే సమయంలో తమ ఊరులో ఏ వైపు అభివృద్ధి వేగంగా చోటు చేసుకుంటోంది, అందుకు కారణాలేమిటి, మరే దిశలో ఆశించిన విధంగా ప్రగతి ఎందుకు జరగలేదు అనే విషయాలపైనా కనీస పరిజ్ఞానం ఉంటే మంచిది. లేని పక్షంలో డెవలప్‌మెంట్ ఒకవైపు జరుగుతుంటే మనం మరొక వైపు మిగిలిపోవాల్సిన దుస్థితి తలెత్తుతుంది.

ఎవరి అవసరాలు వారివే..

ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర వర్గాల వారు తమ కార్యాలయాలు, పని ప్రదేశాలకు సాధ్యమైనంత సులభంగానూ, త్వరగానూ చేరగలిగేందుకు వీలు కల్పించే ప్రదేశాలను ఎంచుకోవాలి. కాస్త దూరమెక్కువైనా పర్లేదు.. తక్కువ ధరలో ఇళ్ల స్థలం లేదా ఫ్లాట్ పొందాలనుకునే వారు నగరం, పట్టణాల శివార్లలో, ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలను ఎంచుకుంటే మేలు. తమకు కొంత శ్రమ, ఇబ్బందులు కలిగినా తమ పిల్లలు చదువుకునే విద్యాసంస్థలకు సమీపంలో ఉండడం మంచిదనుకునే వారు వాటికి చేరువలో ఉండే చోట్లకు ప్రాధాన్యమివ్వాలి. ఇప్పటికే ఒక చోట స్వగృహం కలిగి ఉండి, అదనపు గృహాలను సమకూర్చుకోవాలనుకునే వారు వాటిపై తాము పెట్టిన పెట్టుబడికి తగిన ప్రతిఫలం అద్దె రూపేణా లభించే ప్రాంతాలను అందుకు సెలెక్ట్ చేసుకోవాలి. ఇక.. కుటుంబ బాధ్యతలు తీరిపోయి, నగర వాతావరణానికి దూరంగా, ప్రశాంతంగా ఉండాలనుకునే వారు అందుకు వీలు కల్పించే ప్రదేశాలను ఎంచుకోవాలి. కనీసావసరాలైన వైద్యం, విద్య, రవాణా ఇత్యాది సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో తెలుసుకోవాలి.

కన్నతల్లిని బంగళా పైనుంచి తోసేశాడు

- గుజరాత్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ అమానుషం
- ఆమె అనారోగ్యంతో విసుగు చెంది దారుణం
- ఆత్మహత్యగా చిత్రీకరణ..

3 నెలలకు బయటపడిన ఘోరం

రాజ్‌కోట్, జనవరి 5: స్వచ్ఛమైన ప్రేమకు ప్రతిరూపం అమ్మ.. తన గోరుముద్దలతో ఆకలి తీర్చే అమృతం అమ్మ.. అందుకే.. అమృతాన్ని తాను తీసుకున్నా కూడా అంతకన్నా మధురమైన ప్రేమను పంచే అమ్మను మనకిచ్చాడు ఆ దేవుడు! అంతటి అమ్మ... వృద్ధాప్య సమస్యలతో బాధపడుతుంటే ఆమెకు అన్ని విధాలా సేవ చేయడం కుమారుడి ధర్మం!! ఆ కుమారుడికి మాత్రం కన్నతల్లే భారమైంది. మాతృమూర్తి అనారోగ్య సమస్యలు అతడికి విసుగు తెప్పించాయి. నవ మాసాలు మోసి, కనిపెంచి, విద్యాబుద్ధులు చెప్పించి జీవితంలో స్థిరపడేలా చేసిందనే ఇంగితం మరిచి మాతృమూర్తినే దారుణంగా హత్యచేశాడు! తానుంటున్న ఫ్లాట్‌లోనే తల్లిని టెర్రస్‌పైకి తీసుకెళ్లి, అక్కడి నుంచి ఆమెను కిందకు తోసేశాడు. తన తల్లి ఆత్మహత్య చేసుకుందని అందరినీ నమ్మించాడు. అయితే, అతడి పాపం దాగలేదు. మూడు నెలల తర్వాత ఆమెది హత్యగా తేలడంతో ఇప్పుడు కటకటాలు లెక్కపెడుతున్నాడా కొడుకు. గుజరాత్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దిగ్భ్రాంతి కలిగించే విషయం ఏమిటంటే.. ఈ ఘాతుకానికి పాల్పడింది విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం నేర్పాల్సిన బాధ్యతలో ఉన్న ఓ అధ్యాపకుడు!! ఈ మేరకు రాజ్‌కోట్‌కు చెందిన సందీప్ నత్వానీ (36) అనే నిందితుడిని గురువారం పోలీసులు అరెస్టు చేశారు. సందీప్ స్థానికంగా ఓ ఫార్మసీ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్. అతడి తల్లి జయశ్రీ బెన్ వినోద్‌భాయి నత్వానీ(64) చాన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. సహాయకులు లేకుండా నడవలేని స్థితి. ఆమె విషయంలో సందీప్‌కు, అతడి భార్యకు మధ్య ఎన్నోసార్లు గొడవలు జరిగాయి. అమ్మను అడ్డుతొలగించుకుంటే.. ఇంట్లో ప్రశాంతంగా ఉండొచ్చని సందీప్ భావించాడు. నిరుడు సెప్టెంబరు 29న తానుంటున్న అపార్ట్‌మెంట్ టెర్రస్‌పైకి తల్లిని తీసుకెళ్లి అక్కడ నుంచి తోసి ఏమీ తెలియనట్టు ఇంట్లోకి వచ్చాడు. కొద్దిసేపటికి ఓ వ్యక్తి వచ్చి.. రక్తపు మడుగులో తల్లి పడివుందంటూ చెప్పడంతో లేని ఏడుపు నటిస్తూ పరుగు పరుగున అక్కడికి వెళ్లాడు. తీవ్ర అనారోగ్య సమస్యలతో తాను ఇంటికి భారమవుతున్నానని తన తల్లి బాధపడేదని, అందుకే ఆత్మహత్య చేసుకుందని పోలీసులకు చెప్పాడు. అయితే, జయశ్రీ బెన్ మృతిపై అనుమానాలు వ్యక్తం చేసిన ఆమె బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసును మళ్లీ తెరిచారు. ఆమె చనిపోయిన రోజునాటి అపార్ట్‌మెంట్ సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. అందులో సందీప్ స్వయంగా తల్లిని టెర్రస్‌పైకి తోడ్కొని వెళుతున్నట్టు కనిపించింది. సందీప్‌ను పోలీసులు మరోసారి విచారించారు. అయితే, తనకేమీ తెలియదని అతడు బుకాయించాడు. ఎండలోకి తీసుకెళ్లేందుకే తాను ఆమెను ఆ రోజు టెర్రస్‌పైకి తీసుకెళ్లినట్టు చెప్పాడు. తర్వాత పోలీసులు అమె మెడికల్ రికార్డులను పరిశీలించారు. కనీసం నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు టెర్రస్‌పై 2.5 ఫీట్ల రెయిలింగ్ మీద నుంచి దూకడం ఎలా సాధ్యమైందని సందీప్‌ను ప్రశ్నించారు. ఇలా పలు కోణాల్లో పోలీసులు తమదైన శైలిలో విచారించేసరికి సందీప్ నేరాన్ని అంగీకరించాడు. తల్లి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతుండడంతో విసుగు చెందే ఆమెను హత్య చేసినట్టు ఒప్పుకొన్నాడు.



తల్లిని సందీప్ టెర్రస్‌పైకి తీసుకెళుతున్నట్టుగా సీసీ ఫుటేజీలో రికార్డయిన దృశ్యాలు



బోస్టన్‌లో ఓ వీధిలో మంచు తుఫానులో నడిచి వెళ్తున్న పాదచారి

ఈశాన్య అమెరికా నెత్తిన 'బాంబు'

వణికిస్తున్న మంచు తుఫాను.. అంధకారంలో 80వేల ఇళ్లు

- ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం

న్యూయార్క్, జనవరి 5: భీకరమైన మంచు తుఫానుతో ఈశాన్య అమెరికా, ఆగ్నేయ అమెరికా గజగజ వణికిపోతున్నాయి. తుఫాను దెబ్బకు న్యూయార్క్, వర్జీనియా, బోస్టన్ తదితర ప్రాంతాల్లో 80 వేల ఇళ్లలో అంధకారం నెలకొంది. దట్టమైన మంచు పేరుకుపోయి రైల్వే, రోడ్డు రవాణా వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి. దాదాపు 5వేల విమానాలు రద్దయ్యాయి. మియామీ నుంచి న్యూయార్క్‌కు 300 మంది ప్రయాణికులతో వస్తున్న రైలు సవన్నా సమీపంలో పట్టాలు తప్పింది. ఇక, హైవేలపై మంచు కారణంగా ప్రమాదాలు జరిగి నలుగురు చనిపోగా, తుఫాను కారణంగా 14 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. కరెంటు లేక, రాకపోకలు సాగించే అవకాశాలు మృగ్యమై జనజీవనం అస్తవ్యస్తంగా మారడంతో ప్రభుత్వం 'అత్యవసర పరిస్థితి' ప్రకటించింది. సహాయక చర్యల కోసం 500 బృందాలను ఏర్పాటు చేసింది. కాగా, వాతావరణ శాఖ ఈ తుఫానుకు 'బాంబ్ సైక్లోన్' అని పేరు పెట్టింది.

ట్రంప్ మెంటల్

అమెరికాలో దుమారం రేపుతున్న పుస్తకం.. ట్రంప్‌ను తిట్టిపోస్తున్న మాజీ సహాయకులు, మీడియా



వాషింగ్టన్, జనవరి 5: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మానసిక స్థితి సరిగా లేదా? ఆయన అధ్యక్ష పదవికి పూర్తిగా అనర్హుడా?... అంటే అవునేనే అంటోంది ఓ పుస్తకం. ఆయన జీవితాన్ని, వ్యవహార సరళిని చాలా దగ్గర నుంచి పరిశీలించి రాసిన ఆ పుస్తకం పేరు "ఫైర్ అండ్ ఫ్యూరీ: ఇన్‌సైడ్ ది ట్రంప్ వైట్‌హౌస్" ఇపుడు అమెరికాలో ప్రకంపనలు రేపుతోంది. దీని రచయిత మైఖేల్ వోల్ఫ్. ఈ పుస్తకం నిండా అబద్ధాలు, అభూత కల్పనలు ఉన్నాయని, అవేవీ నిజం కాదని, వోల్ఫ్‌కు తానెన్నడూ ఇంటర్వ్యూ ఇవ్వలేదని, శ్వేతసౌధంలో ప్రవేశించడానికి అనుమతి కూడా ఇవ్వలేదని ట్రంప్ కొట్టిపారేశారు. కానీ వోల్ఫ్ మాత్రం తాను రాసిన దానికి కట్టుబడి ఉన్నానని, రాసినదంతా ముమ్మాటికీ నిజమని చెబుతున్నారు. ఆయన రాజీనామా చెయ్యాలన్న వాదనలు ఇప్పుడిప్పుడే మొదలయ్యాయి. ట్రంప్‌నకు వ్యూహకర్తగా పనిచేసిన స్టీవ్ బానన్ సహకారంతో వైట్‌హౌస్‌లో ఏం జరుగుతోందో వోల్ఫ్ తెలుసుకోగలిగారు. వోల్ఫ్ 30సార్లు రిక్వెస్ట్ పంపినా అతనికి అనుమతి దొరకకపోవడంతో బానన్ ద్వారా అన్నీ కూపీ లాగాడు. బానన్‌ను కొన్ని నెలల కిందటే ట్రంప్ డిస్మిస్ చేశారు.

ఇంతకీ ఆ పుస్తకంలో ఏముంది? వోల్ఫ్ పుస్తకంలో రాసిన అంశాలేంటేంటి?... ఇదీ ఇప్పుడు ఆసక్తికరం.

- ట్రంప్ అధ్యక్షపదవికి అనర్హుడు. ఎందుకంటే ఏ అంశం పైనా, విధాన నిర్ణయంపైనా ఆయన పట్టుమని పదినిమిషాలు కూడా దృష్టి నిలపలేకపోతున్నారు.
- ఆయనకు అత్యంత సన్నిహితులు చెబుతున్న మాట ప్రకారం ఆయనది పూర్తిగా ఓ చిన్న పిల్లాడి మనస్తత్వం. ఎందుకంటే పిల్లల దృష్టి ఒకేదానిపై స్థిరంగా ఉండదు.
- గతంలో ఒకే విషయాన్ని అరగంటలో పదిసార్లు చెప్పేవారు.. ఇపుడు పదినిమిషాల్లో పదిమార్లు చెబుతున్నారు.
- ఆయనకు కీలక వ్యక్తులు కూడా గుర్తుండడం లేదు. ఫాక్స్ న్యూస్ చీఫ్ రోజర్, ప్రతినిధుల సభ మాజీ స్పీకర్ జాన్ బొయినర్‌లను ఆయన గుర్తుపట్టలేకపోయారు.
- 2016 జూన్‌లో రష్యా లాయర్‌తో జూనియర్ ట్రంప్ సమావేశం దేశద్రోహంగా భావించవచ్చు అని డొనాల్డ్ ట్రంప్‌కు వ్యూహకర్తగా వ్యవహరించిన స్టీవ్ బానన్ చెప్పారు. ఆ తరువాత జేర్డ్ కుష్నర్, పాల్ మనఫోర్ట్ లాంటి ప్రచార విభాగ అధికారులు కూడా రష్యన్లతో సమావేశమయ్యారు. చివరకు ట్రంప్ కూడా రష్యా అధికారులను, రష్యా న్యాయవాదిని కలిశారు. ఆఖరికి ట్రంప్ ప్రైవేట్ లీగల్ టీమ్ ప్రతినిధి మార్క్ కొరాలో కూడా న్యాయపరమైన దర్యాప్తు జరక్కుండా ట్రంప్ అడ్డుపడుతున్నారని వ్యాఖ్యానించారు.
- రాజ్యాంగంలోని కీలక అంశాలను విడమర్చి చెప్పినా ఆయన అర్థం చేసుకోలేదు. మొదటి డిబేట్‌కు ముందు 8రోజుల పాటు ఆయనకు శామ్ నన్‌బెర్గ్ అనే నిపుణుడి చేత అన్నీ చెప్పించారు.
- స్నేహితుడి పెళ్ళాన్ని పక్కలో పిలిపించుకోవడమనేది గొప్ప అనుభూతి.. జీవితం సార్థకమవుతుంది.. అని ఆయన అంటూండేవాడు. ఓ స్నేహితుడి భార్యను అలాగే రప్పించుకోడానికి ప్రయత్నించాడు కూడా! నువ్వు కోరుకునే సౌఖ్యం నీ మొగుడి దగ్గరలేదు.. అని ఆమెతో ట్రంప్ అన్నాడు.
- అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే రోజున ట్రంప్ తన భార్య మెలానియాతో తీవ్రంగా గొడవపడ్డారు. ఆమె కళ్ళ నీళ్ళ పర్యంతమయ్యేట్లు చేశారు.
- ఇవాంకా తన తండ్రి జుట్టు రంగును వెక్కిరించేది. ఆ జుట్టులో ఆయన బఫూన్ లా ఉన్నాడని అనేది. ఇవాంకాకు తానే తొలి మహిళా అధ్యక్షురాలినై చరిత్ర సృష్టించాలనీ ఓ ఆరాటం, కల ఉన్నాయి. ఆమె అత్యాశ ఉన్న ఓ మహిళ.
- మీడియా కింగ్ రూపర్ట్ మర్డాక్‌తో ట్రంప్ నిత్యం ఫోన్లో చాలా సేపు మాట్లాడతారు. దాదాపు ఆయన అమెరికా అధ్యక్ష వ్యవహారాల్లో ఓ భాగమైపోయారు. హెచ్1బీ వీసాల విషయంలో మర్డాక్- ట్రంప్‌ను విమర్శించినట్లు వార్తలొచ్చాయి.

ట్రంప్ నిర్ణయం రాక్షసం

హెచ్ 1బీపై అమెరికా కాంగ్రెస్ సభ్యుల నిరసన

వాషింగ్టన్, జనవరి 5: హెచ్1బీ వీసాల వ్యవహారంలో ట్రంప్ సర్కారు అనుసరిస్తున్న వైఖరిని పలువురు కాంగ్రెస్ సభ్యులు తప్పుబడుతున్నారు. "గడువు ముగిసిన వీసాలు పొడిగించరాదన్న నిర్ణయం రాక్షసం.. దీని వల్ల అనేక కుటుంబాలు చెల్లాచెదురవుతాయి. నిపుణులు మన దేశం నుంచి వెళ్ళిపోతారు. భారత్‌లాంటి దేశంతో సంబంధాలు దెబ్బతింటాయి" అని విమర్శించారు కాంగ్రెస్ సభ్యురాలు తులసీ గబార్డ్. ఆమెకు కాంగ్రెస్‌లో ప్రభావాన్విత వ్యక్తి. "దేశీయంగా నైపుణ్యాభివృద్ధి జరగాల్సిందే. అయితే వీసాల పొడిగింపు నిరాకరణ వల్ల కంపెనీలు మరింతగా విదేశాలపై దృష్టిపెడతాయి. ఇక్కడ పెట్టుబడులు తగ్గిపోతాయి. అది అమెరికా ఆర్థికవ్యవస్థ ఎదగడానికి మోకాలడ్డినట్లే" అన్నారు మరో సభ్యుడు రాజా కృష్ణమూర్తి. హోంల్యాండ్ సెక్యూరిటీ పరిధిలో ఉన్న వీసాల పొడిగింపు నిరాకరణ ప్రతిపాదన 'ఇమిగ్రేషన్-వ్యతిరేకం' అని వ్యాఖ్యానించారు ఇంకొక సభ్యుడు రో ఖన్నా. "వలస వచ్చినవారికి, వారి పిల్లలకు అమెరికాలో చోటు లేదు అని ట్రంప్ అనడం తప్పు మాత్రమే కాదు, మూర్ఖత్వం కూడా" అన్నారు.

పాక్‌పై అమెరికా కొరడా

- 12 వేల కోట్ల సైనిక సాయం కట్
- మిలిటరీ సరఫరాలూ నిలిపివేత
- భారత్-అమెరికా మిలాఖత్: పాక్

వాషింగ్టన్/ఇస్లామాబాద్, జనవరి 5: అమెరికా మాటనిలబెట్టుకుంది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకోకుండా వారికి ఆశ్రయమిస్తున్న పాకిస్థాన్‌పై కొరడా ఝుళిపించింది. 12,663 కోట్ల రూపాయల విలువ చేసే సైనిక సాయం మొత్తాన్నీ ఒక్కసారిగా నిలిపివేసి షాకిచ్చింది. ఉగ్రవాదంపై పోరులో సహకారం ముసుగులో ఇప్పటిదాకా రూ. 2.10 లక్షల కోట్లకు పైగా సాయం కింద తీసుకున్న పాక్.. ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికన్ సైనికులను చంపుతున్న తాలిబాన్, హకానీ నెట్‌వర్క్ ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సంవత్సరం రోజున మండిపడిన సంగతి తెలిసిందే. దానికి అనుగుణంగా శుక్రవారం అన్ని రకాల సైనిక సాయాలనూ నిలిపేస్తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. కాగా, అమెరికా సైనిక సాయాన్ని ఆపేయడంతో కంగుతిన్న పాకిస్థాన్ తన ఉక్రోషాన్ని భారత్‌పై వెళ్లగక్కింది. భారత్ అబద్ధాలకోరు, మోసకారి అని పాక్ విదేశాంగ మంత్రి ఖ్వాజా అసిఫ్ ఆరోపించారు. భారత్, అమెరికా మిలాఖత్ అయ్యాయన్నారు. ఉగ్రవాదంపై పోరులో సహకరించినందుకు అమెరికా తమకు 900 కోట్ల డాలర్లు ఇవ్వాల్సి ఉందని చెప్పారు. మరోవైపు, పాక్‌లోని సింధ్ రాష్ట్రంలో ఇద్దరు హిందూ వ్యాపారులను శుక్రవారం గుర్తుతెలియని దుండగులు కాల్చిచంపారు. సోదరులైన దిలీప్‌కుమార్, చందర్ మహేశ్వరి తమ దుకాణంలో ఉండగా దుండగులు కాల్చి చంపారు.


ఆర్థికసాయం నిలిపివేతపై ఆగ్రహిస్తూ లాహోర్‌లో ట్రంప్ పోస్టర్‌ను తగలబెడుతున్న పాక్ ఆందోళనకారులు



సురక్షిత పోర్టుగా కృష్ణ పట్నం: సీఎస్

ముత్తుకూరు: కోస్టు గార్డు, మెరైన్, పోలీసు శాఖల పరస్పర సమన్వయంతోనే తీరప్రాంత రక్షణ సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్ కుమార్ పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పోర్టులో శుక్రవారం ఐసీజీఎస్ సీ-436 గస్తీ నౌకను కోస్టుగార్డు విభాగానికి అప్పగించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టు దేశంలోని సురక్షిత పోర్టుల్లో ఒకటిగా అభివృద్ధి చెందిందన్నారు.

పాస్‌పోర్టు దరఖాస్తుల్లో వెసులుబాటు

హైదరాబాద్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పాస్‌పోర్ట్ దరఖాస్తుల్లో... ఇకపై తల్లి, లేదా తండ్రి ఒక్కరి పేరును పేర్కొంటే చాలని పాస్‌పోర్ట్ కార్యాలయం పేర్కొంది. సాధువులు, సన్యాసులు అయితే.. తమ దైవం పేరునే సంబంధిత కాలమ్‌లో పేర్కొనవచ్చని తెలిపింది. దరఖాస్తుతో పాటు జతపరచాల్సిన ప్రతుల(అనెక్షర్స్) సంఖ్యను కూడా 15 నుంచి 2 కి తగ్గించినట్లు వివరించింది. గతంలో ప్రతీ అనెక్షర్‌లో నోటరీ ఇవ్వాల్సి ఉండేది. కానీ.. ప్రస్తుతం వాటి స్థానంలో సెల్ఫ్ డిక్లరేషన్ ఇస్తే సరిపోతుందని పేర్కొంది. ఇక అభ్యర్థులు వివాహ ధ్రువీకరణ పత్రం, జీవిత భాగస్వామి పేరును పేర్కొనాల్సిన అవసరం లేదని తెలిపింది. ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక సమీకరణాల నేపథ్యంలో కేంద్ర విదేశాంగ శాఖ ఈ వెసులుబాట్లను కల్పించినట్లు పేర్కొంది.

24 ఏళ్ల తర్వాత నిందితుడి అరెస్టు!

చెన్నై, జనవరి 5(ఆంధ్రజ్యోతి): చెన్నై ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంపై బాంబు దాడికేసులో దాదాపు 24 ఏళ్ల తర్వాత ప్రధాన నిందితుడిని సీబీఐ శుక్రవారం అరెస్టు చేసింది. 1993, ఆగస్టు 8న చెట్‌పెట్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయంపై బాంబు దాడి జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకడైన ముస్తాక్ అహ్మద్(55) 24 ఏళ్లుగా సీబీఐకి చిక్కకుండా అజ్ఞాతంలో ఉన్నాడు. ఎట్టకేలకు శుక్రవారం చెన్నై శివారులో చిక్కడంతో అరెస్ట్ చేశారు.

సొంత నగరాన్ని పేల్చేసుకున్న ఉత్తర కొరియా!

లండన్: వరుస క్షిపణి ప్రయోగాలతో బెంబేలెత్తిస్తున్న ఉత్తర కొరియాకు చేదు అనుభవం ఎదురైంది. ఉత్తర కొరియా క్షిపణి ప్రయోగం విఫలం కావడంతో..అది తమ సొంత నగరం టోక్చోన్‌ను ధ్వంసం చేసింది. హ్వాసంగ్-12 మధ్యతరహా బాలిస్టిక్ క్షిపణిని గత ఏడాది ఏప్రిల్ 28న ప్రయోగించినపుడు ఈ ప్రమాదం జరిగిందని అమెరికా వెల్లడించింది.

మోదీ ఫొటో పెట్టం: ఉత్తరాఖండ్ మదర్సాలు

డెహ్రాడూన్, జనవరి 5: ఉత్తరాఖండ్‌లోని మదర్సాలు తమ గదిలో ప్రధాని మోదీ ఫొటో పెట్టేందుకు నిరాకరించాయి. ప్రధాని మోదీ ఫొటోను లోపల పెట్టి, 2022నాటికి ఆయన ప్రణాళికను అమలుపరుస్తామని మదర్సా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించాలని నిరుడు స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు ఆదేశాలిచ్చారు.

లాలూకు శిక్ష మళ్లీ వాయిదా.. నేడు ఖరారు

రాంచీ, జనవరి 5: దాణా కేసులో దోషిగా ఉన్న ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్, మరో 10 మందికి శిక్ష ఖరారును సీబీఐ ప్రత్యేక కోర్టు శనివారానికి వాయిదా వేసింది. ఇప్పటివరకూ తీర్పు ప్రకటించకుండా వాయిదా వేయడం బుధవారం నుంచి ఇది మూడోసారి.

అంబేడ్కర్ చెబితే శిలాశాసనం కాదు

- కమ్యూనిస్టులు మనకు సహజ మిత్రులు
- కాన్షీరాం రాజకీయాల వల్లే కష్టాలు: జిగ్నేశ్



న్యూఢిల్లీ/భోపాల్, జనవరి 5: అంబేడ్కర్ వ్యాఖ్యలు దళితులకు శిలా శాసనాలేవీ కాదని గుజరాత్ దళిత నేత జిగ్నేశ్ మేవానీ గత ఆగస్టులో చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. "కుల రహిత, దోపిడీ రహిత సమాజాన్ని నిర్మించాలని తపిస్తున్న కమ్యూనిస్టులు దళితులకు సహజ మిత్రులు" అని చెబుతూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. "కమ్యూనిస్టుల విషయంలో బాబా సాహెబ్ అంబేడ్కర్ భిన్నమైన వైఖరి తీసుకుంటే దాన్ని మీరు శిలాశాసనంగా తీసుకోవాల్సిన అవసరం లేదు. కారల్ మార్క్స్ మాటలను గానీ, తన మాటలను గానీ శిలాశాసనంగా తీసుకోనక్కరలేదని స్వయంగా అంబేడ్కరే చెప్పారు" అని మేవానీ ప్రస్తావించారు. కాన్షీరాం, మాయావతిలు పాతికేళ్లపాటు దళిత ఐడెంటిటీ రాజకీయాలు చేయడం వల్లే ఈ దుస్థితిలో ఉన్నామని వ్యాఖ్యానించారు. దీనిపై అంబేడ్కర్ మనుమడు ప్రకాశ్ అంబేడ్కర్ స్పందిస్తూ, దళిత ప్రముఖులను ఈ విధంగా అవమానించడం తగదన్నారు. కాగా, దళితులను రెచ్చగొట్టేలా పుణెలో ప్రసంగం చేశారని గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ, జేఎన్‌యూ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్‌పై గురువారం కేసు నమోదైంది.

హిందూ హాఫీజ్‌లు పుట్టుకొస్తారు..

మత రాజకీయాలను ఆపకపోతే హిందువుల్లో 'ఎంతో మంది హాఫీజ్ సయీద్‌లు' తయారవుతారని దళిత నాయకుడు ప్రకాశ్ అంబేడ్కర్ వ్యాఖ్యానించారు. పట్టించుకోకపోతే మత రాజకీయాలు నియంత్రించలేని విధంగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా సహ వ్యవస్థాపకుడు హాఫీజ్ పేరును ఉటంకించారు. మతం పేరిట మనుగడలోకి వస్తున్న కొత్త వ్యవస్థ హిట్లర్ పాలనను తలపిస్తోందని ప్రకాశ్ విమర్శించారు.

మధ్యప్రదేశ్, గుజరాత్‌కు 'దళిత' సెగ

ముంబై, జనవరి 5: భీమా కొరెగావ్ హింసాకాండ మహారాష్ట్రలోని పుణె నుంచి పక్క రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, గుజరాత్‌లకూ వ్యాపించింది. 2 రాష్ట్రాల్లోనూ గురువారం దహనకాండ, రాళ్లు రువ్వడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆ రాష్ట్రాలతో పాటు యూపీలో హైఅలర్ట్ ప్రకటించారు.

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

- ముగిసిన శీతాకాల సమరం
- 29 నుంచి బడ్జెట్ సమావేశాలు

న్యూఢిల్లీ, జనవరి 5: పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. కీలకమైన తలాక్ బిల్లును లోక్‌సభ ఆమోదించినా, విపక్షాలు అడ్డుకోవడంతో రాజ్యసభలో పెండింగ్‌లో పడింది. దీంతో వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు భవితవ్యం తేలనుంది. మరోవైపు, రాజ్యసభ చివరి రోజు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. సభను నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ విపక్ష సభ్యులు కూర్చున్న ప్రదేశానికి వెళ్లారు. అక్కడ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను పలకరించారు. కరచాలనం చేసి కుశలప్రశ్నలు అడిగారు. గుజరాత్ ఎన్నికల సమయంలో మన్మోహన్‌పై మోదీ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఆ వివాదం తర్వాత మాజీ ప్రధానితో మోదీ మాట్లాడటం ఇది రెండోసారి. అక్కడే ఉన్న డిప్యూటీ చైర్మన్ కురియన్, త్వరలో రిటైర్ అవుతున్న ఎంపీ కరణ్‌సింగ్‌ను ప్రధాని పలకరించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 29 నుంచి మొదలు కానున్నాయి. ఆ రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

తప్పుదోవ పట్టిస్తే 50 లక్షల జరిమానా

లోక్‌సభకు వినియోగదారుల రక్షణ బిల్లు

న్యూఢిల్లీ, జనవరి 5: సెలెబ్రిటీలకు ఓ హెచ్చరిక! వాణిజ్య ప్రకటనల్లో ప్రజలను తప్పుదోవ పట్టిస్తే జైలు పాలు కావడమే కాదు... రూ.50 లక్షల జరిమానా కట్టాల్సి ఉంటుంది. మూడేళ్ల వరకు వారిపై నిషేధం విధించొచ్చు. వినియోదారుల రక్షణ బిల్లు-2018 పార్లమెంటు ఆమోదం పొంది చట్టంగా రూపొందితే ఈ కఠిన నిబంధనలు, శిక్షలు అమలులోకి వస్తాయి. అంతే కాదు... 31 ఏళ్ల నాటి పాత చట్టం తెరమరుగు అవుతుంది. ఈ బిల్లును కేంద్ర మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

పెద్దల సభలో సమయస్ఫూర్తి

- మెప్పించి ఒప్పించిన వెంకయ్య



న్యూఢిల్లీ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు సారథ్యంలో రాజ్యసభ సమావేశాలు ఫలప్రదంగా ముగిశాయి. చైర్మన్‌గా వెంకయ్య తొలి పూర్తిస్థాయి సమావేశాలు ఇవే. సహనంతో, సమయస్ఫూర్తితో, వ్యవహరించి క్లిష్టమైన అంశాలను సైతం పరిష్కరించి సభ సజావుగా జరగడానికి కృషి చేసి అందరి మన్ననలు పొందారు. సంఖ్యా బలంతో సంబంధం లేకుండా అన్ని పార్టీల ఎంపీలకు మాట్లాడే అవకాశం ఇవ్వడానికి ప్రాధాన్యం ఇచ్చారు. శుక్రవారం సమావేశాలు ముగిసిన సందర్భంగా డిప్యూటీ చైర్మన్ పీజే కురియన్ విలేకరులతో మాట్లాడుతూ...'వెంకయ్య వచ్చాకా చాలా మారింది. సమస్యలు పరిష్కరిస్తున్నారు. ఆయన సారథ్యంలో గతానికి భిన్నంగా సభ సజావుగా జరుగుతుంది' అని వ్యాఖ్యానించారు.

ఆట సాగేనా..ఆగేనా..?

- ఈసారి పండగ 'బరి'పై సందిగ్ధత.. 'సంప్రదాయ' పందేలపైనే ఆశలు



భీమవరం రూరల్, జనవరి 5: "కోడిపందేలు ఆపాల్సిందే"నన్న హైకోర్టు తీర్పుతో, సంక్రాంతి 'బరి'పై సందిగ్ధత నెలకొంది. ఈసారి కచ్చితంగా కోడిపందేలు లేనట్టేనని కొందరు అంచనా వేస్తుంటే, పండగ దగ్గర పడేసరికి తమకు వాతావరణం సానుకూలం అవుతుందని మరికొందరు ధీమాతో ఉన్నారు. యేటా పశ్చిమగోదావరి జిల్లాలో 450 బరులు ఏర్పాటవుతాయి. సంక్రాంతి మూడు రోజులూ కోట్ల రూపాయల విలువైన పందేలు కడతారు. నిజానికి, ఈసారి పెద్దఎత్తున పందేం ఆడేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. గత ఏడాది పెద్ద నోట్ల రద్దు కారణంగా అంతగా కోడి పందెం సాగలేదన్న అభిప్రాయం వారిలో ఉంది. దీంతో, పండగకు రెండు నెలల ముందునుంచే, ఈ జిల్లాలో పెద్ద పెద్ద బరులు ఏర్పాటు చేయడం మొదలయింది. నిర్వాహకులు జాతి పుంజులపై లక్షల రూపాయలు ఖర్చుపెట్టుకొన్నారు. భీమవరం, ఉండి, పాలకొల్లు, ఆకివీడు, కాళ్ల, వీరవాసరం, కొణితివాడ, ఆచంట, పెనుమంట్ర, నర్సాపురం, మొగల్తూరు, యలమంచిలి, కలగంపూడి, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, గణపవరం, ఉంగుటూరు ప్రాంతాల్లో పందెం కోళ్లకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నారు. హైకోర్టు తీర్పు ప్రభావం ఈ ప్రాంతాల్లో కనిపిస్తోంది. సంప్రదాయ పందేలకు కోర్టు అడ్డు చెప్పబోదన్న ఆశతో చాలా మంది నిర్వాహకులు ఉన్నారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో స్టే తీసుకురావడానికి జరుగుతున్న ప్రయత్నాలపై గంపెడు ఆశలు నిలుపుకొన్నారు.

ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్
చెన్నై స్మాషర్స్ x అహ్మదాబాద్ స్మాష్ మాస్టర్స్
రా. 7.20 నుంచి
STAR SPORTS 1

న్యూజిలాండ్ x పాకిస్థాన్
తొలి వన్డే
తెల్లవారుజాము 03.30 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్-1లో...

రెజ్లింగ్‌లో చిరంజీవి రెడ్డికి కాంస్యం



పీలేరు: జాతీయస్థాయి అండర్ -19 స్కూల్ గేమ్స్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ లో ఆంధ్రప్రదేశ్ యువ రెజ్లర్ చిరంజీవి రెడ్డి మెరిశాడు. మూడ్రోజుల క్రితం మొదలైన ఈ టోర్నీలో గ్రీకో-రోమన్ 42కిలోల విభాగంలో చిరంజీవిరెడ్డి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రకాశం జిల్లా దర్శికి చెందిన చిరంజీవి ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. చిరంజీవిని స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షాజహాన్, ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పురుషోత్తం అభినందించారు.

జాతీయ సైక్లింగ్‌లో తనిష్క్‌కు కాంస్యం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి: న్యూఢిల్లీలో జరుగుతున్న 47వ జాతీయ సీనియర్, జూనియర్ ట్రాక్ సైక్లింగ్ చాంపియన్ షిప్‌లో తెలంగాణ కుర్రాడు తనిష్క్ పతకంతో సత్తాచాటాడు. సబ్ జూనియర్ 5 కిలోమీటర్ల స్క్రాచ్‌రేస్ విభాగంలో తనిష్క్ మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకున్నాడు.



చెస్ ఒలింపియాడ్‌కు సిద్ధం

చెన్నై: ఈ ఏడాది సెప్టెంబరులో జార్జియాలో జరిగే చెస్ ఒలింపియాడ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించేందుకు విశ్వనాథన్ ఆనంద్ సంసిద్ధత వ్యక్తం జేశాడు. ఇటీవల ప్రపంచ ర్యాపిడ్ చెస్ టైటిల్ గెలుపొందిన ఆనంద్‌ను ఆలిండియా చెస్ ఫెడరేషన్, తమిళనాడు చెస్ అసోసియేషన్ శుక్రవారం ఇక్కడ సన్మానించాయి. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ, ఒలింపియాడ్‌కు సిద్ధమన్నాడు.

సుశీల్‌కు నోటీసు



న్యూఢిల్లీ: కామన్వెల్త్ క్రీడల ఎంపిక పోటీల సందర్భంగా గతనెల 29న జరిగిన గొడవకు సంబంధించి రెజ్లర్ సుశీల్ కుమార్‌కు రెజ్లింగ్ సమాఖ్య శుక్రవారం నోటీసు జారీ చేసింది. ఈ పోటీల సందర్భంగా సుశీల్ మద్దతుదారులు తనపై, తన సోదరుడు నవీన్‌పై దాడి చేశారని మరో రెజ్లర్ ప్రవీణ్ రాణా రెజ్లింగ్ సమాఖ్యకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశాడు. ఈ ఉదంతంపై విచారణ ప్రారంభించిన రెజ్లింగ్ సమాఖ్య..ప్రవీణ్ ఆరోపణలపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని సుశీల్‌ను ఆ నోటీసులో ఆదేశించింది.



మాస్టర్ అథ్లెటిక్స్ విజేత ఆనందరావు

శ్రీకాకుళం సిటీ: ఎర్రన్నాయుడు స్మారక మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం ప్రారంభమైంది. ఈ పోటీల్లో 13 జిల్లాలనుంచి వచ్చిన వెటరన్ క్రీడాకారులు తమ సత్తా చాటారు. ప్రధానంగా 90 ప్లస్ విభాగంలో గుంటూరుకు చెందిన ఆనందరావు షాట్‌పుట్‌లో విజేతగా నిలిచాడు. 900మంది అథ్లెట్లు హాజరుకాగా, వీరిలో 300మంది మహిళలు ఉన్నారు.

బెంగళూరుకు వారియర్స్ షాక్

చెన్నై: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్)లో వరుస విజయాలతో జోరుమీదున్న బెంగళూరు బ్లాస్టర్స్‌కు షాక్ తగిలింది. శుక్రవారం పోరులో నార్త్ ఈస్టర్న్ వారియర్స్ జట్టు 3-2 ఆధిక్యంతో బెంగళూరు బ్లాస్టర్స్‌పై గెలిచింది. తొలుత పురుషుల డబుల్స్ మ్యాచ్ బెంగళూరు సొంతమైంది. తర్వాత జరిగిన బెంగళూరు ట్రంప్ మ్యాచ్ పురుషుల సింగిల్స్‌లో వారియర్స్ ఆటగాడు జయరామ్ నెగ్గాడు. మహిళల సింగిల్స్ (వారియర్స్ ట్రంప్ మ్యాచ్)లో మిచెల్లీ నెగ్గి వారియర్స్ ఆధిక్యాన్ని 3-0కు పెంచింది. తర్వాత పురుషుల సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ బెంగళూరు గెలిచినా ఫలితం లేకపోయింది. అప్పటికే ట్రంప్ మ్యాచ్ కోల్పోయిన కారణంగా బెంగళూరు 2 పాయింట్లకే పరిమితమైంది.

మేరీకోమ్‌కు గాయం



రోహ్‌తక్: ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ మేరీకోమ్ జాతీయ మహిళా బాక్సింగ్ పోటీలకు గాయం కారణంగా దూరమైంది. వారంపాటు జరిగే ఈ చాంపియన్‌షిప్‌ను కామన్వెల్త్, ఆసియా క్రీడలకు సెలక్షన్ ట్రయల్స్‌గా భావిస్తున్నారు. సరితాదేవి, సర్జుబాలా సహా మొత్తం 300 మందికిపైగా ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.

సీన్ రివర్స్ అంటే ఇదే.. సిరీస్‌కు ముందు బౌన్సీ పిచ్‌పై భారత బ్యాట్స్‌మెన్‌కు చుక్కలు కనిపిస్తాయేమో అని అంతా భావించారు. కానీ, అదే బౌన్స్‌తో ప్రత్యర్థి దిమ్మ తిరిగేలా సమాధానమిచ్చేందుకు టీమిండియా బౌలర్లు కూడా కసితో ఉన్నారని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. బహుశా.. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ కూడా వారిని ఎదుర్కోవడంలో కసరత్తు చేసినట్టు కనిపించలేదు. కానీ న్యూలాండ్స్ పిచ్‌పై తన స్వింగ్ పవర్ ఏమిటో సఫారీలకు రుచి చూపించాడు పేసర్ భువనేశ్వర్. అతడి నిప్పులు చెరిగే బంతులకు ఆతిథ్య జట్టు 12 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి బిక్కమొహం వేసింది. అయితే డు ప్లెసిస్, డివిల్లీర్స్ పుణ్యమా అని కోలుకున్న సఫారీ జట్టు ఓ వైపు వికెట్లు పడుతున్నా పరుగుల వేటను మాత్రం ధాటిగా కొనసాగించింది. మిడిలార్డర్, టెయిలెండర్లు తలా ఓ చేయి వేయడంతో సీమింగ్ ట్రాక్‌పై కూడా మెరుగైన స్కోరే సాధించగలిగింది.

ఆ తర్వాత తమ తొలి ఇన్నింగ్స్‌లో భారత టాప్ ఆర్డర్ మాత్రం దారుణంగా చతికిలపడింది. ఓపిగ్గా ఆడాల్సిన చోట చెత్త షాట్లకు పోయి తగిన మూల్యం చెల్లించుకుని 28 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది.

దీంతో ఓవరాల్‌గా మొదటిరోజే 13 వికెట్లు నేలకూలాయి.

మధ్యాహ్నం 2 గంటల నుంచి
SONY TEN 1-3



తొలి రోజు ఇద్దరిదీ..

- పేసర్ల హవా
- దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్ 286
- భువనేశ్వర్‌కు నాలుగు వికెట్లు
- భారత్ 28/3



భువనేశ్వర్ (4/87)

కేప్‌టౌన్: తొలి టెస్టులో భాగంగా ఇరుజట్ల పేసర్లు మొదటి రోజే పండగ చేసుకున్నారు. ముందుగా పేసర్ భువనేశ్వర్ (4/87) తడాఖా చూపడంతో దక్షిణాఫ్రికా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైనా.. భారత బ్యాట్స్‌మెన్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో తడబడుతున్నారు. శుక్రవారం ఆట ముగిసేసరికి సఫారీ పేస్ త్రయం ధాటికి తొలి ఇన్నింగ్స్‌లో 11 ఓవర్లలో మూడు వికెట్లకు 28 పరుగులు చేసింది. విజయ్ (1), ధవన్ (16), కోహ్లీ (5) నిరాశపరిచారు. క్రీజులో పుజారా (5), రోహిత్ (0) ఉన్నారు. ఫిలాండర్, స్టెయిన్, మోర్కెల్ తలా ఓ వికెట్ తీశారు. అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్యజట్టు తొలి ఇన్నింగ్స్‌లో 73.1 ఓవర్లలో 286 పరుగులకు ఆలౌట్ అయ్యింది. డివిల్లీర్స్ (84 బంతుల్లో 11 ఫోర్లతో 65), కెప్టెన్ డు ప్లెసిస్ (104 బంతుల్లో 12 ఫోర్లతో 62) అర్ధ సెంచరీలు సాధించారు. డి కాక్ (40 బంతుల్లో 7 ఫోర్లతో 43) ఫర్వాలేదనిపించాడు. స్పిన్నర్ అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి. బుమ్రా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు.

వణికించిన భువీ.. ఆదుకున్న డు ప్లెసిస్, డివిల్లీర్స్

టాస్ ఓడి ఫీల్డింగ్‌కు దిగిన భారత్‌కు పేసర్ భువనేశ్వర్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ మూడో బంతికే డీన్ ఎల్గర్‌ను డకౌట్ చేయగా ఆ తర్వాతి ఓవర్‌లోనే మర్‌క్రామ్‌ను ఎల్బీగా పంపాడు. ఇక తన మూడో ఓవర్‌లో ఆమ్లా ఓ పేలవషాట్ ఆడడంతో కీపర్ సాహా క్యాచ్ తీసుకున్నాడు. దీంతో ప్రొటీస్ 12 రన్స్‌కే 3వికెట్లు కోల్పోయింది. ఈ దశలో సీనియర్ బ్యాట్స్‌మెన్ డు ప్లెసిస్, డివిల్లీర్స్ జట్టును ఆదుకున్నారు. ఈ ఇద్దరు కాసేపు భారత బౌలింగ్ దూకుడుకు ఎదురొడ్డి నిలిచారు. అటు డివిల్లీర్స్ తన సహజశైలిలో చెలరేగాడు. భువీ వేసిన తొమ్మిదో ఓవర్‌లో ఐదు బంతుల్లో నాలుగు ఫోర్లు బాదడంతో 17 రన్స్ వచ్చాయి. ఆ తర్వాత షమి బౌలింగ్ లోనే వరుస బౌండరీలతో జోరు చూపిన డివిల్లీర్స్ 55 బంతుల్లోనే అర్ధసెంచరీ అందుకున్నాడు. ఆ తర్వాత లంచ్ సెషన్ చివరి అర్ధగంటలో డివిల్లీర్స్, డు ప్లెసిస్ వేగంగా ఆడడంతో ఓవర్‌కు నాలుగు రన్‌రేట్‌తో స్కోరు సాగింది. అలాగే మొత్తంగా 19 బౌండరీలు నమోదు కావడం విశేషం.

చెలరేగిన బౌలర్లు: లంచ్ బ్రేక్ తర్వాత భారత్ మరోసారి విరుచుకుపడింది. ముందుగా డివిల్లీర్స్‌ను బుమ్రా ఓ అద్భుత బంతితో పెవిలియన్‌కు చేర్చి తొలి వికెట్‌ను సాధించాడు. దీంతో నాలుగో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత డు ప్లెసిస్ 98 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్న మరుసటి ఓవర్‌లోనే పాండ్యా బౌలింగ్‌లో అవుటయ్యాడు. కానీ ఆ తర్వాత డి కాక్.. బుమ్రా బౌలింగ్‌లో వరుసగా మూడు ఫోర్లు బాది స్కోరు తగ్గకుండా చూశాడు. ఇతడికి ఫిలాం డర్ సహకారం అందించాడు. కానీ 45వ ఓవర్‌లో భువీ బౌలింగ్‌లో అవుట్‌సైడ్ ఎడ్జ్ తీసుకున్న బంతి సాహా చేతుల్లో పడడంతో డి కాక్ అవుటయ్యాడు. కేశవ్ (47 బంతుల్లో 3 ఫోర్లు, ఓ సిక్స్‌తో 35) ఖాతా తెరవకముందు ఇచ్చిన తేలికైన క్యాచ్‌ను మూడో స్లిప్‌లో ధవన్ విఫలం చేశాడు. ఆ తర్వాత తను షమి బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు, అశ్విన్ బౌలింగ్‌లో ఓ సిక్స్‌తో సత్తా చూపుతూ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. ఫిలాండర్ (23) వికెట్‌తో జట్టు టీ బ్రేక్‌కు వెళ్లింది. ఇక చివరి సెషన్‌లో 20 ఓవర్లపాటు ముగ్గురు టెయిలెండర్లు భారత బౌలర్లను విసిగించారు. 59వ ఓవర్‌లో రబడా (66 బంతుల్లో 1 సిక్స్‌తో 26) ఓ సిక్స్ బాదగా 63వ ఓవర్‌లో కేశవ్ రనౌట్‌గా వెనుదిరిగాడు. అటు రబాడ మాత్రం భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నా.. 70వ ఓవర్ లో అశ్విన్ బౌలింగ్‌లో సాహాకు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఆ తర్వాత మరో రెండు ఓవర్లకే చివరి వికెట్ పడడంతో దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ ముగిసింది.

భారత్ తడబాటు: ప్రత్యర్థిని తొలిరోజే కట్టడి చేశామన్న ఆనందంలో మొదటి ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ కూడా ఆరంభంలోనే తడబాటుకు గురైంది. తొలి ఓవర్‌లో ధవన్ రెండు ఫోర్లు బాదాడు. అయితే ఐదో ఓవర్‌లో విజయ్ (1) గల్లీలో క్యాచ్ ఇవ్వగా ఆరో ఓవర్‌లో ధవన్ (13 బంతుల్లో 3 ఫోర్లతో 16) నిర్లక్ష్యపు షాట్ ఆడడంతో స్టెయిన్ రిటర్న్ క్యాచ్ అందుకున్నాడు. ఆ తర్వాత మోర్కెల్ తన ఓవర్ తొలి బంతికే కెప్టెన్ కోహ్లీ (5)ని అవుట్ చేయడంతో 27 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. అవుట్‌సైడ్‌కు ఆవల బంతిని ఎదుర్కో వడంతో కోహ్లీ వైఫల్యం మరోసారి బయటపడింది.

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: ఎల్గర్ (సి) సాహా (బి) భువనేశ్వర్ 0; మర్‌క్రామ్ (ఎల్బీ) భువనేశ్వర్ 5; ఆమ్లా (సి) సాహా (బి) భువనేశ్వర్ 3; డివిల్లీర్స్ (బి) బుమ్రా 65; డు ప్లెసిస్ (సి) సాహా (బి) పాండ్యా 62; డి కాక్ (సి) సాహా (బి) భువనేశ్వర్ 43; ఫిలాండర్ (బి) షమీ 23; కేశవ్ (రనౌట్) 35; రబాడ (సి) సాహా (బి) అశ్విన్ 26; స్టెయిన్ నాటౌట్ 16; మోర్కెల్ (ఎల్బీ) అశ్విన్ 2; **ఎక్స్‌ట్రాలు 6; మొత్తం: 73.1 ఓవర్లలో 286 పరుగులకు ఆలౌట్. వికెట్ల పతనం:** 1-0, 2-7, 3-12, 4-126, 5-142, 6-202, 7-221, 8-258, 9-280, 10-286.**బౌలింగ్:** భువనేశ్వర్ 19-4-87-4; షమి 16 -6-47-1; బుమ్రా 19-1-73-1; పాండ్యా 12-1-53-1; అశ్విన్ 7..1-1-21-2.

భారత్ తొలి ఇన్నింగ్స్: విజయ్ (సి) ఎల్గర్ (బి) ఫిలాండర్ 1; ధవన్ (సి అండ్ బి) స్టెయిన్ 16; పుజారా బ్యాటింగ్ 5; కోహ్లీ (సి) డి కాక్ (బి) మోర్కెల్ 5; రోహిత్ బ్యాటింగ్ 0; **ఎక్స్‌ట్రాలు 1; మొత్తం: 11 ఓవర్లలో మూడు వికెట్లకు 28. వికెట్ల పతనం:** 1-16, 2-18, 3-27. **బౌలింగ్:** ఫిలాండర్ 4-1-13-1; స్టెయిన్ 4-1-13-1; మోర్కెల్ 2-2-0-1; రబాడ 1-0-1-0.

ఆసీస్ దీటుగా..

సోనీ సిక్స్‌లో- ఉ.5 నుంచి

సిడ్నీ: యాషెస్ ఐదో, చివరి టెస్ట్‌లో ఇంగ్లండ్‌కు ఆసీస్ దీటైన జవాబిస్తోంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 346 స్కోరుకు బదులుగా శుక్రవారం, రెండోరోజు ఆట ముగిసే సరికి కంగారూలు మొదటి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లకు 193 పరుగులు చేశారు. ఉస్మాన్ ఖవాజా (91 బ్యాటింగ్), కెప్టెన్ స్మిత్ (44 బ్యాటింగ్) క్రీజులో నిలిచారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు అభేద్యంగా 107 పరుగులు జోడించారు. ప్రత్యర్థి తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఆస్ట్రేలియా ఇంకా 153 పరుగులు వెనుకంజలో నిలిచింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 233/5తో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్..మరో 113 పరుగులు జోడించి మిగిలిన ఐదు వికెట్లు కోల్పోయింది. డేవిడ్ మలాన్ (62) తన ఓవర్‌నైట్ స్కోరుకు మరో ఏడు పరుగులే జోడించి నిష్క్రమించాడు.

స్మిత్ మరో ఘనత: స్మిత్ కొత్త సంవత్సరంలో మరో అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా ఆరు వేల పరుగులు సాధించిన రెండో బ్యాట్స్‌మన్‌గా రికార్డుల కెక్కాడు. 111 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయి చేరుకున్న అతడు..లెజెండరీ డాన్ బ్రాడ్‌మన్ తర్వాతి స్థానంలో నిలవడం విశేషం. లెగ్‌స్పిన్నర్ క్రేన్ బౌలింగ్‌లో సింగిల్ సాధించి 26 పరుగులకు చేరుకున్నప్పుడు స్మిత్ ఈ రికార్డు నెలకొల్పాడు.

సంక్షిప్తస్కోర్లు : ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 346 (రూట్ 83, మలాన్ 62, కమిన్స్ 4/80, హాజెల్‌వుడ్ 2/65), ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ (వార్నర్ 56, ఖవాజా 91*, స్మిత్ 44*).

ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు సెరెనా దూరం

మెల్‌బోర్న్: సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆరంభానికి ముందే కళ తప్పుతోంది. ఇప్పటికే ఆండీ మర్రే, కీ నిషికోరిలాంటి స్టార్ ఆటగాళ్లంతా టోర్నీకి దూరమవగా.. తాజాగా మహిళల డిఫెండింగ్ చాంపియన్ సెరెనా విలియమ్స్ కూడా తప్పుకొంది. గతేడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గాక మరే టోర్నీ ఆడని సెరెనా.. ఆ తర్వాత ఓ పాపకు జన్మనివ్వడంతో ఆ సీజన్ మొత్తం ఆటకు దూరంగా ఉంది. ఈ ఏడాది అబుదాబి ఈవెంట్‌తో పునరాగమనం చేసిన సెరెనా.. ఆ టోర్నీలో అనూహ్యంగా ఆరంభంలోనే ఓటమిపాలైంది. దీంతో తనలోని అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించేందుకు పూర్తిగా సన్నద్ధమవ్వలేదన్న కారణంతో ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి వైదొలుగుతున్నట్టు 36ఏళ్ల సెరెనా శుక్రవారం ప్రకటించింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ ఈనెల 15న మొదలవనుంది.

ఫైనల్లో సిమోన్ x కెవిన్

పుణె: టాటా ఓపెన్ మహారాష్ట్ర ఏటీపీ ఈవెంట్‌లో ఫ్రాన్స్‌కు చెందిన అన్‌సీడెడ్ ఆటగాడు గిలెస్ సిమోన్ అదరగొట్టాడు. టోర్నీ టాప్‌సీడ్, టైటిల్ ఫేవరెట్ అయిన మారిన్ సిలిచ్‌కు షాకిచ్చి సింగిల్స్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. శుక్రవారం హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో సిమోన్ 1-6, 6-3, 6-2తో ప్రపంచ ఆరో ర్యాంకరైన క్రొయేషియా స్టార్ సిలిచ్‌ను చిత్తుచేశాడు. ఫైనల్లో కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా)తో సిమోన్ తలపడతాడు. మరో సెమీస్‌లో కెవిన్ 6-7 (6), 7-6(2), 6-1తో పెయిరె (ఫ్రాన్స్)పై గెలిచాడు.

విజేతలు మహారాష్ట్ర, హిమాచల్

- **జాతీయ సీనియర్ కబడ్డీ**

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ విజేతలుగా నిలిచాయి. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవా రం జరిగిన పురుషుల ఫైనల్లో మహారాష్ట్ర డిఫెండింగ్ చాంపియన్ సర్వీసెస్‌ను 34-29 తేడాతో ఓడించింది. అంతకు ముందు జరిగిన మహిళల ఫైనల్లో హిమాచల్ ప్రదేశ్ 38-25 పాయింట్లతో ఇండియన్ రైల్వేస్‌ను చిత్తుచేసింది. ఈ విభాగం సెమీస్‌లో ఓడిన పంజాబ్, హర్యానా జట్లు మూడోస్థానంలో నిలిచాయి. సెమీస్‌లో రైల్వేస్ 30-23తో పంజాబ్‌పై, హిమాచల్ 30-26తో హర్యానాపై గెలుపొందాయి. అంతకు ముందు జరిగిన పురుషుల సెమీస్‌లో మహారాష్ట్ర 35-34తో కర్ణాటకపై ఉత్కంఠ విజయం సాధించింది. మరో సెమీస్‌లో సర్వీసెస్ 32-28తో గతేడాది రన్నరప్ హరియాణాను ఓడించింది. ఫస్టాఫ్‌లో 20-12తో ఆధిక్యంలో నిలిచిన సర్వీసెస్ సెకండాఫ్‌లో ప్రత్యర్థి కాస్త పోటీ ఇచ్చినా ఏ మాత్రం పట్టువిడవకుండా పోరాడి గెలిచింది. డిఫెండర్ సుర్జీత్ 5 టాకిల్ పాయింట్లతో సర్వీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.



అన్యమతస్తులను సాగనంపుతాం

- 44 మందికి నోటీసులు.. వెళ్లకపోతే కఠిన చర్యలు
- టీటీడీ ఈవో సింఘాల్ హెచ్చరిక
- బ్రేక్ దర్శనం టికెట్ ధరలు పెంచుతాం
- కొండపై హోటళ్లకు త్వరలో టెండర్లు
- ఎస్వీబీసీ ఆరోపణలపై నెలాఖరులో నిర్ణయం

తిరుమల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న అన్యమతస్తులపై కఠిన చర్యలు తీసుకోబోతున్నట్లు ఈవో ఏకే సింఘాల్ చెప్పారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...1989కి ముందు ఏ మతస్తులైనా టీటీడీలో ఉద్యోగిగా చేరే వెసులుబాటు ఉండేదని తెలిపారు. 2007 నుంచి టీటీడీలో ఏ పోస్టుకైనా హిందువే అయి ఉండాలనే నిబంధన అమల్లోకి వచ్చిందని వివరించారు. ఉద్యోగుల్లో అన్యమతస్తుల విషయమై తాము విచారణ చేపట్టగా 1989 నుంచి 2007 వరకు 39 మంది, ఆ తర్వాత ఐదుగురు చేరినట్లు గుర్తించామన్నారు. ఆ 44 మందికి నోటీసులు ఇచ్చామన్నారు. ఇందులో ఎక్కువ మంది శాశ్వత, కారుణ్య, కొత్త నియామకాల ద్వారా వచ్చారన్నారు. ఇదే స్కేల్ వచ్చే ప్రభుత్వ సర్వీసులకు వీరిని పంపిస్తామన్నారు. కాదని నిరాకరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇకపై తిరుమలలో అన్యమతప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. టీటీడీ క్వార్టర్స్‌లో నివాసం ఉంటూ చర్చికి వెళ్లడం అభ్యంతరకరమేనని డిప్యూటీ ఈవో స్నేహలత విషయంలో అంగీకరించారు. టీటీడీలో పనిచేసే ప్రతి ఉద్యోగికి తిలకధారణ, సాంప్రదాయ వస్త్రధారణ ఉండేలా నిబంధనలను కఠినతరం చేస్తామన్నారు. తిరుమల వచ్చే భక్తుల వేషధారణల్లో అన్యమతానికి సంబంధించిన దృశ్యాలు కనిపిస్తేనే డిక్లరేషన్ ఇవ్వాలని కోరతామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవా టికెట్లు

తిరుమల వీఐపీ బ్రేకు దర్శనం టికెట్ల ధరలను పెంచనున్నట్లు టీటీడీ ఈవో ఏకే సింఘాల్ తెలిపారు. 2006లో వీఐపీ టికెట్ల ధరలు పెరిగాయని, పదేళ్లు గడిచినా పెంచకపోవడం ఆలోచించాల్సిన విషయమన్నారు. ప్రస్తుత డిమాండు దృష్ట్యా వీఐపీ టికెట్ల ధరలు పెంచాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. తిరుమలలోని హోటళ్లకు త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. అందులో కొన్నింటికి స్టార్‌హోటల్ స్థాయి కల్పిస్తామని, మరికొన్నింటిని లాటరీ విధానంలో ఖరారు చేస్తామని, ఇంకొన్నింటిలో తామే అన్నదానం చేస్తామన్నారు. కాగా, ఏప్రిల్ నెలకు సంబంధించి 56,593 ఆర్జిత సేవా టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినట్లు సింఘాల్ చెప్పారు. తిరుపతిలో టైమ్‌స్లాట్ కౌంటర్ల కోసం 2,500 గదులతో వసతి సముదాయాలను నిర్మిస్తామన్నారు. టీటీడీ వార్షిక బడ్జెట్ నివేదికను 15వ తేదీన ప్రభుత్వానికి పంపుతున్నట్లు ఈవో వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే ఐదు శాతం నిధులు అదనంగా ప్రవేశపెట్టాలని ప్రాథమిక నిర్ధారణకు వచ్చామన్నారు. ఎస్వీబీసీకి సంబంధించిన ఆరోపణలపై సీవీఎస్వో రవికృష్ణ విచారణ జరిపి నివేదిక ఇచ్చారన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈవో నరసింహారావును వివరణ కోరామన్నారు.



అల్జీమర్స్‌కు చెక్ పెట్టండిలా

ఐఏఎస్ అధికారిగా నాలుగు దశాబ్దాలపాటు ప్రజలకు సేవలందించిన జన్నత్ హుస్సేన్.. కేంద్ర మాజీమంత్రి జార్జ్ ఫెర్నాండెజ్.. ఇటీవలికాలంలో ఇలా అల్జీమర్స్ బారిన పడుతున్నవారి సంఖ్య పెరుగుతోంది. మనిషి జ్ఞాపకాలను మాయం చేసి, మెదడు పనితీరును దారుణంగా దెబ్బతీసే వ్యాధి ఇది. ఇప్పటి దాకా అందుబాటులో ఉన్న అధ్యయనాల ప్రకారం- ఒక శాతం కేసుల్లో మాత్రమే అల్జీమర్స్ జన్యుపరంగా సంక్రమిస్తుంది. మిగిలిన 99 శాతం కేసుల్లో మెదడులో వచ్చిన మార్పుల వల్ల ఈ వ్యాధి వస్తుంది. అయితే అల్జీమర్స్ ఒక్కసారిగా వచ్చి మీద పడిపోదు. క్రమేపీ మెదడు పనితీరు దెబ్బతింటూ ఉంటుంది. ఈ క్రమంలో కనిపించే లక్షణాలను చాలామంది పట్టించుకోరు. వృద్ధాప్యం వల్ల వచ్చే మతిమరపు అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. బీపీ, మెదడువాపు వ్యాధి వంటివి వచ్చినప్పుడు సరైన చికిత్స తీసుకోకపోతే వారికి వృద్ధాప్యంలో అల్జీమర్స్ ముప్పు ఉంటుందని ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ ప్రసాదరావు పేర్కొన్నారు. అల్జీమర్స్ తగ్గటానికి మందులు అందుబాటులో లేవని, లక్షణాలను మేనేజ్ చేయటానికి మాత్రమే మందులు ఉపయోగిస్తామని ఆయన వివరించారు.

- స్పెషల్ డెస్క్, హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

నిర్ధరణ ఇలా...

ఎంఆర్ఐ, పెట్ స్కానింగ్ ద్వారా దీనిని గుర్తిస్తారు. రక్త పరీక్షలు చేసి కూడా నిర్ధారిస్తారు

పండ్లు, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్

పండ్లు ఎక్కువగా తినేవారికి అల్జీమర్స్ ముప్పు తక్కువని అమెరికాలో ఇటీవల చేసిన ఒక అధ్యయనంలో తేలింది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా తీసుకుంటే అల్జీమర్స్ వచ్చే అవకాశాలు తక్కువ ఉంటాయని నిపుణుల అభి ప్రాయం. చేపలు, తృణధాన్యాలు తరచుగా తీసుకుంటే మంచిది.



మిరప.. మిరియాలు.. బెస్ట్

ఇప్పటి దాకా జరిగిన అధ్యయనాల్లో శీతల దేశాల్లో తినే ఆహారం కన్నా.. సమశీతోష్ణస్థితి ఉన్న దేశాల్లో తినే ఆహారం వల్ల అల్జీమర్స్ వచ్చే అవకాశం తక్కువ అని తేలింది. మిరప, మిరియాలు వంటివి ఎక్కువ తినటం వల్ల అల్జీమర్స్ వచ్చే అవకాశాలు తక్కువని అధ్యయనాలు చెబుతున్నాయి.

బీపీతో జర భద్రం

కొందరికి బీపీ ఎక్కువగా ఉంటుంది. అది మనుషుల మెదడుపై తీవ్రప్రభావం చూపుతుంది. ఎక్కువ కాలం సరైన చికిత్స చేయించుకోకపోతే.. మెదడులోని రసాయనాల కూర్పులో మార్పులతో అల్జీమర్స్ వచ్చే అవకాశం ఉంది.

-ప్రసాదరావు, న్యూరాలజిస్టు

లక్షణాలు ఇవీ..

- జ్ఞాపకశక్తి నశిస్తుంది. కానీ.. బాగా పాత ఘటనలు, జ్ఞాపకాలు మాత్రం గుర్తుంటాయి.
- మాటల్లో తేడా, తడబాటు వస్తాయి. అనర్గళంగా మాట్లాడలేరు.
- ఒక పదానికి బదులు మరో పదం వాడతారు.
- ఇప్పుడే జరిగిన ఘటనలను వెంటనే మరిచిపోతారు
- బయటకు వెళ్లిన సమయంలో ఇంటి దారి మరిచి, మరో మార్గంలో వెళ్తారు.
- ఏకాగ్రత లోపిస్తోంది. తెలియకుండా మూత్ర విసర్జన అయిపోతుంది.

- మెదడుకు పదును.. కంటికి నిద్ర.. బోర్డు గేములు ఆడటం, సుడోకు, పజిల్స్ వంటివాటిని పూర్తిచేయడం ద్వారా మెదడును చురుకుగా ఉంచుకోవాలి. దీనివల్ల జ్ఞాపక శక్తికి సంబంధించిన నరాలు నిర్వీర్యం కాకుండా ఉంటాయి.
- ఇష్టమైన పుస్తకాలు చదవాలి. మానసికంగా, శారీరకంగా చురుగ్గా ఉండాలి.
- మద్యం, పొగతాగడం మానివేయాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి.
- విటమిన్ బి12 ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. క్యారెట్లు, ఆకుకూరలు, కూరగాయలు విరివిగా తీసుకోవాలి.
- రాత్రి సమయంలో తప్పని సరిగ్గా 8 గంటలు నిద్ర పోవాలి.
- వ్యాయమం, ధ్యానం, యోగా వంటివి నిత్యం చేయాలి.
- ఉదయం పూట వాకింగ్ చేయడం మంచిది. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలి.
- బీపీ, షుగర్, థైరాయిడ్, బి-12 లోపం వంటి సమస్యలుంటే వాటిని నియంత్రణలో పెట్టుకోవాలి.

- మోహన్‌రావు, న్యూరాలజిస్టు, అపోలో ఆస్పత్రి

ప్రధాని భార్యకు భద్రత తొలగించాలి

మియాపూర్/హైదరాబాద్, జనవరి 5: 'ప్రధాని మోదీ భార్య యశోదబెన్‌కు జెడ్ కేటగిరీ భద్రతను తొలగించి ఆమెకు స్వేచ్ఛనివ్వాలి. లేకుంటే ఆమెను భార్యగా అంగీకరించాలి' అని డిమాండ్ చేస్తూ అఖండ భారత ఉద్యమ వ్యవస్థాపకురాలు డాక్టర్ పాలెపు సుశీల ఆరు రోజులుగా నిరాహార దీక్ష చేపట్టారు. మియాపూర్‌లోని న్యూహఫీజ్‌పేటలో క్లినిక్ నడుపుతున్న ఈమె మీడియాతో మాట్లాడుతూ యశోదబెన్‌తో తన పెళ్లి చెల్లదని మోదీ అన్నపుడు.. ఆమెకు జెడ్ కేటగిరీ భద్రత ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ విషయమై మోదీ స్పందించాలని డిమాండ్ చేశారు.











Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.